సంపుటము–XXI
సమావేశము–XI - 14వ శాసన సభ
నంబరు. 4

వెల : రూ. 17–00
20 మార్చి, 2018
మంగళవారం (పదవ రోజు)
(శక సంవత్సరము–1940
చైత్రము – 3)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT
విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ సమావేశం (ఉ.గం. 9.00లకు)	....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01–43
3.	స్వల్పవ్యవధి ప్రశ్నలు – సమాధానాలు	....	43–47
4.	నిబంధన 74 క్రింద ప్రకటన – చర్చ (విశాఖపట్నం జిల్లాలో కొన్ని గ్రామాలలో గృహ నిర్మాణం కోసం వక్ఫ్ బోర్డుచేసిన ఆక్షేపణలకు సంబంధించి)	....	47–72
5.	సభ సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	72–72
6.	ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టుట a) The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2018 b) The Andhra Pradesh Mutually aided Co-operative Societies (Amendment) Bill, 2018.	....	72–72
7.	ఆర్థిక పద్దులు సభకు సమర్పణ	....	73–74
8.	గౌరవ సభాపతిచే ప్రకటన (UNICEF have arranged lecture on Sustainable Development Goals)	....	74–74
9.	శూన్యగంట (జీరో అవర్)	....	74–80
10.	స్వల్పవ్యవధి చర్చ (Investments, Industrial Development and Employment Generation)	....	81–132
11.	సభ వాయిదా (మ. గం. 3 ని.లకు)	....	132–132

J.No. 160/18

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	:	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	:	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శులు	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

– – –

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

వెలగపూడి, అమరావతి

2018వ సంవత్సరం మార్చి 20వ తేది, మంగళవారం

(14వ శాసనసభ పదకొండవ సమావేశం)

***

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు).

***

మిస్టర్ స్పీకర్ ప్రశ్న నెం. క్వశ్చన్ అవర్ . క్వశ్చన్ నెం. 3561 (81) మినిస్టర్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్

పేరుబండ, వకుళామాత దేవాలయం వద్ద ప్రజలకు జీవనోపాధి

ప్రశ్ననెం.3561 (81)

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన దేవాదాయాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) పేరుబందలోని వకులమాత దేవస్థానంపై ఆధారపడి జీవిస్తున్న ప్రజలను వారున్న స్థలాల నుండి బలవంతంగా ఖాళీ చేయించిన విషయం ప్రభుత్వానికి తెలుసా ;

బి) ప్రభుత్వం లేదా టిటిడి వారి కుటుంబాలకు ఏదేని జీవనోపాధిని కల్పించిందా ;

సి) అయితే, ఆ వివరాలేమిటి ; లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి ;

డి) ఎప్పటిలోగా వారికి జీవనోపాధిని కల్పించడమవుతుంది ?

గౌరవనీయులైన దేవాదాయాల శాఖ మంత్రి గారు తరపున
శ్రీ కె. అచ్చెన్నాయుడు గారి సమాధానం

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ ప్రశ్న నెం. 3847 (82) మినిస్టర్ ఫర్ ఫైనాన్స్

ప్రశ్న నెం. 3847 (82)   రాష్ట్రంలో క్షయ వ్యాధి వ్యాప్తి

శ్రీ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి – ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) ప్రస్తుత సంవత్సరంలో క్షయ వ్యాధి కారణంగా మరణాల విషయంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉందన్న విషయం వాస్తవమేనా?

బి) అయితే, సదరు వ్యాధి వ్యాపించడానికి గల కారణాలు ఏమిటి?

సి) వాటిని నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి తరఫున)
(శ్రీ యనమల రామకృష్ణుడు) గారి సమాధానం

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

శ్రీ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, ఎం.ఎల్.ఏ అడిగిన ప్రశ్ననెం. 3847 లోని (సి) ఖండానికి సంబంధించి వివరణ :

టి.బి.ని నిర్మూలించడానికి టి.బి లక్షణాలు ఉన్న అలాగే టి.బి రోగులందరికీ ముందుగా రోగ నిర్ధారణ చేసి, తొలి దశలోనే చికిత్స ప్రారంభించి, చికిత్స తోడ్పాటును కొనసాగించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టి.బి కార్యక్రమాన్ని అమలు చేయడమయింది.

రాష్ట్రంలో 13 జిల్లా టి.బి కేంద్రాలు, 234 ఉప జిల్లా స్థాయి మరియు 610 కఫం పరీక్ష కేంద్రాలను (రోగ నిర్ధారణ చేసే మైక్రోస్కోపి కేంద్రాలు) ఏర్పాటు చేయడమయింది. ఎక్స్‌రే వంటి రెగ్యులర్ పరీక్షలకు అదనంగా రాష్ట్రంలో 43 సిబిఎన్ ఎటి కేంద్రాలు మరియు 3 కల్చర్ ల్యాబ్ లు వంటి అత్యంత నిర్ధారిత, సెన్సిటివ్ మరియు అధునాతన నూతన అణు సంబంధిత రోగ నిర్ధారణ మొడాలిటీలను ఏర్పాటు చేయడమయింది. చికిత్సకు కట్టుబాటు వ్యవధిని 6 నెలల నుండి 8 నెలలకు పెంచడానికి నిర్ణయించిన మోతాదు కాంబినేషన్ లో రోజువారీ ఆహార నియమంతో రోగులందరికి ఉచిత చికిత్సను అందించడమవుతున్నది. 99 డిఓటిఎస్, నిక్షయ్ మరియు నిక్షయ్ ఔషధి మొదలైనటువంటి ఐసిటి ఆధారిత విధానాల ద్వారా చికిత్సకు కట్టుబాటును పర్యవేక్షించడమవుతున్నది. అందుబాటులోలేని ప్రాంతాలలో ఉన్న టి.బి రోగులకు 289 చంద్రన్న సంచార చికిత్సా మొబైల్ వ్యాన్ ల ద్వారా రోగ నిర్ధారణ చేయడమవుతున్నది. పట్టణ మురికివాడ ప్రజలకు 222 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల ద్వారా రోగ నిర్ధారణ చేసి, చికిత్సను అందించడమవుతున్నది. ప్రస్తుతమున్న రోగ నిర్ధారణ మరియు చికిత్సా కేంద్రాలకు 122 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను జత చేయడమయింది. సంబంధిత కార్యక్రమాలను సమ్మిళతం చేయడం ద్వారా హెచ్

ఐవి, మధుమేహం, పోషకాహారలోపం వంటి హైరిస్క్ గ్రూపులలో టిబిని గుర్తించడంపై దృష్టి పెట్టడమవుతుంది.

చికిత్స పూర్తయ్యేంతవరకు టిబి రోగులకు నెలకు రూ. 500/-లు చొప్పున పౌష్టికాహార మద్దతును అందించడానికి ప్రణాళికను రూపొందించడమయింది. 2018 సంవత్సరంలో 20 శాతం కొత్త రోగులలో టి.బిని తగ్గించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

మిస్టర్ స్పీకర్: నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి గారు.

శ్రీ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి (అనపర్తి): అధ్యక్షా, టి.బి మరణాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టి.బి వ్యాధి ఎక్కువగా ప్రబలుతున్న సంగతి వాస్తవం. మంత్రిగారు రెండవ స్థానంలో లేదని చెప్పడం జరిగింది. రెండవ స్థానంలో ఉన్నా లేకపోయినా టి.బి మరణాలు మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఉన్నాయనే మాట అయితే వాస్తవం. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో HIV ఉంది. HIV పేషెంట్స్‌లో దాదాపు 80శాతం మంది టి.బి వ్యాధితో బాధపడుతున్నారనేది కూడా తెలుస్తోంది. Low immunity గానీ, పోషకాహారలోపం గానీ, మందులు సక్రమంగా సరఫరా కాకపోవడం వల్ల గానీ, ఈ వ్యాధి తీవ్రంగా ప్రబలుతోంది. ప్రధానంగా నిరుపేదల్లో ఈ వ్యాధి ఎక్కువగా ఉంది. ఈవ్యాధి ఒకరి నుంచి మరొకరికి వైరల్ ఇన్‌ఫెక్షన్ ద్వారా వస్తున్నాయి. ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో అయితే ఒకరి నుంచి దాదాపుగా 12మందికి ప్రబలుతున్నట్లుగాను, అదేవిధంగా పల్లెల్లో ఈ వ్యాధి ఒకరి నుంచి నలుగురికి ప్రబలుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రతి లక్ష మంది జనాభాలో 130 మంది ఈ టీ.బీ వ్యాధితో బాధపడుతున్నట్లుగా తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం కూడా పదివేల కొత్త కేసులు నమోదు అవుతున్నట్లుగా మనకు గణాంకాలు చెబుతున్నాయి. ఇవన్నీ ప్రభుత్వ ఆసుపత్రులు చెబుతున్న గణాంకాలు తప్ప ప్రయివేటు ఆసుపత్రులకు సంబంధించి మనకు ఎటువంటి గణాంకాలు అందుబాటులో లేని పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న గణాంకాలను ఆధారంగా చేసుకొని మనం మాట్లాడగలుగుతున్నాం. ఈమధ్యకాలంలో నేను మా నియోజకవర్గంలో పెద్దాడ గ్రామంలోనున్న పీహెచ్‌సీ విజిట్‌కు వెళితే ఆ పరిధిలోనే 33 కేసులు ఉన్నట్లు డాక్టర్స్ చెప్పారు.

గతంలో 20 సంవత్సరాల క్రితం ఈ క్షయ వ్యాధి తీవ్రంగా ఉండేది. కానీ రానురాను దీనిని రూపుమాపగల్గినా ఈమధ్యకాలంలో తీవ్రంగా ప్రబలుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఈమధ్యకాలంలో ప్రధానమంత్రి ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి దీనిపై చర్చించడం జరిగింది. దీనిపై మనం తక్షణ చర్యలు

తీసుకోకపోతే ఈ వ్యాధి తీవ్రంగా ప్రబలుతుంది. ప్రజలు అనేక ఇబ్బందులు పడతారు. కాబట్టి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారు

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, టీ.బీ. ని నివారించడానికి గాని, ప్రజలకు టీ.బీ రాకుండా కాపాడేందుకు గాని వరల్డ్ బ్యాంకు మరియు నేషనల్ హెల్త్ మిషన్ సహకారంతో టీ.బీ ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్ శాంక్షన్ అయింది. ఇది ప్రతీచోటా ఇంకా ఎస్టాబ్లిష్‌మెంట్ అయినట్టు లేదు. ప్రోగ్రామ్ ఆఫీసెస్ గాని, మెడికల్ ఆఫీసెస్ గాని, సూపర్‌వైజర్స్ గాని, దాంట్లో తగిన స్థాయిలో నియమించట్లేదు. దానివలన ఈ యూనిట్ పూర్తిగా ఎస్టాబ్లిష్‌మెంట్ కాలేదు, ఎఫెక్టివ్‌గా లేదు, మానిటరింగు లేదు. దీనిని ఎఫెక్టివ్‌గా మానిటరింగ్ చేసేదానికి ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకొంటోంది? అదేవిధంగా ఫీల్డ్ లెవెల్లో చూస్తే, టీ.బీ సూపర్‌వైజర్సు, ల్యాబ్ టెక్నీషన్సు, టీ.బీ ఆఫీసర్స్ 50 శాతం పైగా ఖాళీలున్నాయన్న మాట వాస్తవమా? వీటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? అంతేకాకుండా, సెంట్రల్ గవర్నమెంటు ఈ టీ.బీ భారిన పడిన రోగులకు రూ.500 లు నెలకు ఇస్తామని చెప్పటం జరిగింది. అది ఏమైనా ఇస్తున్నారా? అదేవిధంగా ఈ ప్రైవేటు ప్రాక్టీసర్స్ వచ్చి వాళ్ల ఇంటిమేషన్ ఇస్తే రూ.1,000లు ఇస్తామని చెప్పారు. వాళ్ల మానిటరింగ్ గాని, ట్రాకింగ్ గాని ఉంటుంది కాబట్టి ఇది noticeable decease కాబట్టి దీనిని DM&HO కి తెలియజెప్పే విధానం ఏమైనా ఉందా? అదేవిధంగా ఈ టీ.బీ రాకుండా పల్లెటూళ్లల్లో అవేర్‌నెస్ కలుగజేయడానికి ఏమైనా కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపడుతోందా? వీటికి తగిన సమాధానం చెప్పాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిష్టరుగారూ before you answer I would like to say some thing. This is a real serious problem in your place once upon a time. చాలా prevalent గా ఉండేది. మధ్యలో తగ్గినా HIV rate పెరిగే కొలది ఇది కూడా పెరుగుతుంది. Both are interlinked. దీని నేపథ్యంలో ప్రోబ్లం ఏంటంటే, మైనింగ్ వర్కర్స్, కాటన్ మిల్స్, జిన్నింగ్ మిల్స్‌లో పనిచేసే వాళ్లు, వీళ్లందరూ they are more vulnerable to this. తర్వాత అతి ముఖ్యమైనది ఏంటంటే, ట్రీట్‌మెంట్ తీసుకునేటప్పుడు 10 రోజులో, 15 రోజులో వాడిన తర్వాత తగ్గినట్టు కనిపిస్తుంది. Symptoms ఇక రావు. కాబట్టి ట్రీట్‌మెంట్ మానేస్తున్నారు. మళ్లీ రికరెన్స్ వస్తుంది. ఇట్లాంటి సమస్యలకు రెగ్యులర్‌గా ట్రీట్‌మెంట్ తీసుకోవడం ఒకటి, రెండవది కాస్త న్యూట్రిషన్ పెంచడం, మూడవది అవేర్‌నెస్ క్రియేట్

చేయడం, కొంచెం సీరియస్‌గా తీసుకుంటే బాగుంటుంది, దీంట్లో International Organization, WHO లాంటివి కూడా హెల్ప్ చేస్తాయి. కాబట్టి kindly instruct your officers to take care of these three things. One is regular treatment, second is bring in awareness among the people, third is, nutrition to be provided along with the treatment. మినిస్టరుగారు, now, you can speak.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖా మంత్రి)ః అధ్యక్షా, మీరు చెప్పినటువంటిది రెగ్యులర్ ట్రీట్‌మెంట్. టి.బి అటాక్ అయిన తరువాత కోర్సు అంతా వాడకపోయినట్లయితే మళ్లీ వస్తుందనేటువంటిది సత్యం. రెగ్యులర్ ట్రీట్‌మెంట్ ఇచ్చేటప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులు చర్య తీసుకోవాలి. పేషంట్‌కి కొంత రిలీఫ్ రాగానే తగ్గిపోయింద నే భావన అతనిలో ఉంటుంది. తగ్గిపోయింది కదా ఇక మందులు వాడుకోనటువంటి tendency కూడా ఉంటుంది. ఆ tendency పేషంట్‌లో మారడానికి awareness ప్రోగ్రామ్ కావాలి. నేషనల్ లెవల్లో, ఇంటర్నేషనల్ లెవల్లో చాలా సంస్థలు ఉన్నాయి. వీళ్లందరి కో–ఆపరేషన్ కూడా తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వం తరఫున వీటి మీద అన్ని చర్యలు తీసుకున్నాం. గత సంవత్సరం చూసినట్లయితే 84,636 పేషంట్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఐడెంటిఫై అయ్యారు. వాళ్లలో 91శాతం వరకు cure అయిపోయిందని డిపార్ట్‌మెంట్ చెబుతోంది. ఈ సంవత్సరం చూస్తే 6,443 ఇప్పటికి ఐడెంటిఫై చేశారు. వీళ్లందరికీ ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రైవేటు ఆసుపత్రుల్లో నంబర్ కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రైవేటులో కూడా ఎక్కడెక్కడ పేషెంట్లు ఉన్నారని కొద్దిగా difficult అయినా కూడా ఐడెంటిఫై చేయవలసిన అవసరముంది, ఐడెంటిఫై చేస్తాం. మీరు అన్నట్టుగా మాములుగా మైన్స్‌లో పని చేసే వారికి, కాటన్ మిల్స్ దగ్గర పనిచేసే వాళ్లకి జనరల్‌గా బ్యాక్టీరియా గాల్లో ఉంటుంది. కాబట్టి ఎక్కడో ఒకచోట బ్యాక్టీరియా అటాక్ అవుతుంది. ఎప్పుడైతే ఇమ్యూనిటీ తగ్గిందో ఆ ఇమ్యూనిటీ తగ్గడం వల్ల ఇమ్మీడియట్‌గా బ్యాక్టీరియా అటాక్ అవడం, తగ్గుతున్నటువంటి మళ్లీ పెరగుతున్నటువంటి టి.బి పేషంట్లు. దీని మీద అన్ని చర్యలు తీసుకుంటారు. ఈ సంవత్సరం బడ్జెటులో 78కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. గత సంవత్సరం 38కోట్ల రూపాయలు పెట్టాం. దీంట్లో60ః40 కేంద్ర ప్రభుత్వం 60శాతం మరియు రాష్ట్ర ప్రభుత్వం 40శాతం పే చేస్తుంది. రూ.500 ఇవ్వాలనే నిర్ణయం తీసుకోవడం జరిగిందా అని ప్రభుత్వ చీఫ్ విప్ గారు అడిగారు.. ఇంకా ఒకొక్క పేషంట్‌కి న్యూట్రిషియన్ సపోర్టు కింద రూ.500లు ఇస్తే బాగుంటుందనేది ప్రభుత్వం ఆలోచిస్తుందని, తొందరగానే తీసుకుంటాం. ఈ సంవత్సరం టి.బిని 20శాతం వరకు reduce చేయడానికి టార్గెట్‌గా పెట్టుకోవడం జరిగింది. ఇప్పటికే చాలా కార్యక్రమాలు చేపట్టారు. బ్యాక్టీరియా weakness వల్ల వచ్చేటువంటి జబ్బు ఇంకా further గా

intensify చేయవలసిన అవసరముంది. Awareness అనేది చాలా ముఖ్యం. 2,089 చంద్రన్న సంచార చికిత్స మొబైల్ వ్యాన్స్ పెట్టారు. అదేవిధంగా 222 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు కూడా ఉన్నాయి. అదేవిధంగా ఆసుపత్రిలో కూడా ట్రీట్ చేస్తున్నారు. అదేవిధంగా హెచ్ఐవికి దీనికి కనెక్షన్ ఉండవచ్చు. మీరు చెప్పిన సలహాలు కూడా తీసుకొని ప్రభుత్వం వెంటనే దీనిమీద awareness programme ని రెగ్యులర్‌గా ఇస్తూ, పేషెంట్‌కి awareness కల్పించి ట్రీట్‌మెంట్ తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ ః 3750 (83) మినిస్టర్ ఫర్ ఫైనాన్స్

సభ్యులు శ్రీ పాశిం సునీల్ కుమార్ – ఎమ్మెల్యే **ఆశా వర్కర్ల వేతనాల పెంపు**

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2005 లో ప్రజలలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించి దానిని నివారించడంలో భాగంగా శిక్షణను ఇచ్చిన తరువాత నియమించిన ఆశాలకు నెలకు రూ.1500/- లను చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా?

బి) అయితే, ఎయిడ్స్ నివారణలో కీలకపాత్ర పోషిస్తున్నందున వారి వేతనాలను రూ.1500 నుండి రూ.10,000/- లకు పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

గౌరవనీయులైన ఆరోగ్య మరియు వైద్య విద్య శాఖ మంత్రిగారి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి తరపున (శ్రీ యనమల రామకృష్ణుడు) గారి సమాధానం

ఎ) ప్రజలలో ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడానికి ఆశాల సేవలను ఉపయోగించుకోవడానికి సంబంధించి ప్రభుత్వం ఎటువంటి కార్యక్రమాన్ని చేపట్టలేదు.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.9.10

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః అధ్యక్షా, సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కోసం, ఆ వ్యాధిగ్రస్తులకు ఆశా వర్కర్లు ప్రత్యేకంగా సహాయ సహకారాలు అందించడం ఆశా వర్కర్ల దైనందిన కార్యక్రమంలో అతి ముఖ్యమైన కార్యక్రమం. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో మాట్లాడాలన్నా వారికి ఏదైనా సహాయ సహకారాలు అందించాలన్నా వారి కుటుంబ సభ్యులే వారికి దూరంగా ఉండే పరిస్థితి ఉంది. ఆ విషయాన్ని మనం సమాజంలో గమనిస్తుంటాం. దానికోసం ప్రభుత్వం ఆశా వర్కర్ల పేరుతో కొంత మందిని నియమించి వారి ద్వారా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సేవలు చేయడంతోబాటు వారి బాగోగులు చూడడంతో చాలావరకు మన రాష్ట్రంలో ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన అయినది. దానికి మూలం ప్రభుత్వ నిర్ణయాలను ఆశా వర్కర్లు తూ. చ. తప్పకుండా అమలుచేయడంవలనే జరిగింది. ఆశా వర్కర్లకు అందుకోసం కేవలం నెలకు వేతనంగా రూ.1500 ఇస్తున్నాం. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు అందిస్తున్న సేవలను మనం కొలవలేం. వారంతా ప్రభుత్వానికి రెండు కళ్లుగా పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో చాలా వర్గాలకు అనగా శ్రామిక వర్గానికి, మహిళా వర్గానికి, పేదవర్గాలకు అనేక రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం తప్పకుండా ఆశా వర్కర్లకు కూడా వేతనం పెంచే విధంగా కాస్త ఆలోచించమని మీద్వారా ఆర్థికశాఖ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఇందాకే నా సమాధానంలో చెప్పడం జరిగింది. ఆశా వర్కర్లను వారు చెప్పిన విషయాలకు వినియోగించడంలేదు. ఇతర విధానాలలో వినియోగించడానికి వారిని నియమించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా వారిని నియమించడం జరిగింది. వారికి జీతాలు పెంచే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో లేదు. వారు దాదాపు ఎనిమిది రకాలైన పనులు చేస్తున్నారు. కానీ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సహాయం అందించేందుకు వారిని అప్పగించలేదు. మన రాష్ట్రంలో దాదాపు 42,664 మంది పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఆశా వర్కర్లుగా పనిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పనులు మాత్రమే వారు చేస్తున్నారు. వారికి వేతనం పెంపు గురించి ప్రభుత్వం ఏమీ ఆలోచించడంలేదు. వారు చేసే పనులను బట్టి వారికి వేతనం చెల్లిస్తున్నది. ఆ పేమెంట్ల వివరాలు కూడా నేను సభకు సమర్పించాను. ఉదాహరణకు ఆశా డే రెవ్యూ మీటింగులకు హాజరైనందుకు రోజుకు రూ.150 ఇస్తున్నారు. వారు చేసే పనులనుబట్టి ఇస్తారు తప్ప కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి వీరికి వేతనం రాదు. వారి కోరికలున్నాయి కానీ అవి ప్రభుత్వ పరిశీలనలో లేవు.

శ్రీ బోడె ప్రసాద్ (పెనమలూరు)ః అధ్యక్షా, ఆశా వర్కర్లు డెలివరీలు తదితరాల మీద వారు జీవిస్తున్నారు. చాలా తక్కువ భత్యంతో వారు పనిచేస్తున్నారు. గర్భవతులను చెకప్‌ల కోసం ఆసుపత్రులకు తీసుకెళ్లినపుడు అరవై రూపాయలు, బరువు పెరిగినపుడు అరవై రూపాయలు, ప్రభుత్వాసుపత్రులకు తీసుకెళ్లి ప్రసవాలు చేపిస్తే రూ.300 వారికి చెల్లిస్తున్నారు. మేం నియోజకవర్గంలో పర్యటించినపుడు తమకు జీతాలు చాలా తక్కువగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేస్తూ జీతాలు పెంచమని వారు కోరుతున్నారు. మాలో అనుభవం ఉన్నవారికి రెండో ఎ.ఎన్.ఎం.లుగా గుర్తించమని,

కొత్తగా నియామకాలు చేసే బదులు మాతోనే ఎ.ఎన్.ఎం. పనులు చేయించుకుంటే మాకు అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నారు. కాబట్టి వారికి కూడా ఎంతో కొంత జీతాలు పెంచితే వారు కూడా సంతోషంగా ఉంటారని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పాశిం సునీల్ కుమార్ (గూడూరు)ః అధ్యక్షా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2005లో ఎయిడ్స్ వ్యాధి నివారణలో భాగంగా విస్తృత ప్రచారం కోసం తగిన శిక్షణ ఇచ్చి వెయ్యి మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఒక ఆశా వర్కరును నియమించడం జరిగింది. వారికి గౌరవవేతనం కానీ, జీతభత్యాలు గానీ ఇచ్చే పరిస్థితి లేదు. వారికి గౌరవ వేతనంగా రూ.1500 ఇస్తున్నాం. పొదుపు లక్ష్మి మహిళలలో నుంచి 8వ తరగతి పాసైన 25 సం.ల నుంచి 45 సం.ల వయసులోపు నాయకత్వ లక్షణాలున్నవారిని గుర్తించి ఆశా వర్కర్లుగా నియమించారు. వారు నిత్యం గ్రామాలలో తిరుగుతూ పిల్లలకు టీకాలు వేయించడం, బాలింతలకు ఆరోగ్యం విషయంలో సలహాలివ్వడంతోబాటు ప్రసవ సమయంలో వారిని ఆసుపత్రులకు తీసుకువెళ్లడం, జనన మరణాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు గ్రామాలలో పర్యటించి తగ్గుముఖం పట్టేందుకు ఆరోగ్యకరమైన సలహాలు ఇవ్వడంలో వారు కష్టపడి పనిచేస్తున్నారు. వారి కష్టం వెలకట్టలేనిది. గ్రామస్థాయిలో వారు చేస్తున్న సేవలను మన మందరం గుర్తించాలి. వారికి కేవలం నెలకు రూ.1500లు ఇవ్వడం చాలా ఆలోచించాల్సిన విషయం. వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతోబాటు వారి పనికి తగిన వేతనం కచ్చితంగా ఇవ్వాల్సిన అవసరముంది. సంవత్సరానికి రెండు యూనిఫామ్స్ వారికి ఇవ్వాలి. వారికి ఎఫ్.టి.ఎ. నెలకు రూ.1000లు మంజూరు చేసి వారి వేతనాన్ని బడ్జెట్‌కు లోబడి ఇవ్వాలి. కేంద్రం కూడా మన రాష్ట్రానికి సరిగా సహకరించడంలేదు కాబట్టి మంత్రిగ్రారు కొంచెం ఆశా వర్కర్ల గురించి ఆలోచించి వారు నిత్య పేదలకోసం పనిచేసేవారు కాబట్టి, వారికి ఉద్యోగభద్రత కల్పించడంతోబాటు వారికి వేతనం పెంచాల్సిన అవసరముంది. వారికి నెలకు రూ.10వేలు చెల్లిస్తే వారు చాలా సంతోషపడతారు. వారు పొదుపు మహిళలు కాబట్టి వారందరూ ప్రభుత్వంపట్ల విధేయతగా, విశ్వాసంగా ఉన్నారు కాబట్టి ఇలాంటివారి పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది కాబట్టి బడ్జెట్‌కు లోబడి వీరికి వేతనం పెంచాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఆశా వర్కర్లకు ప్రభుత్వం కేటాయించిన పనులు చేయడం వల్ల వారికి నెలకు రూ.3వేల నుంచి రూ.5వేలు వస్తున్నాయి. వారు ప్రభుత్వోద్యోగులు కాదు. కొన్ని సేవలను వారిద్వారా పొందడంకోసం వారు అందిస్తున్న సేవలకు ఒక్కో సేవకు ఇంత మొత్తం అన్ని ఉన్నందున వారు అందిస్తున్న సేవలకు వారికి నెలకు రూ.3వేల నుంచి రూ.5వేలు వస్తున్నాయి. వారిని ఎఎన్ఎంలుగా మార్చాలంటే కనీసం వారికి ఆరు నెలలు శిక్షణ అందించాలి. వైద్య ఆరోగ్య శాఖలో ఆ ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయి. వారు కేంద్ర ప్రభుత్వం పథకంలో పనిచేస్తున్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటా కూడా అందులో ఉంది కాబట్టి కాబట్టి కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి వారికి జీతాలు

చెల్లించడం వీలుకాదు. వారు పనిచేసిన దానికి ఇన్సెంటివ్స్ ఇస్తున్నారు. ప్రస్తుతానికి అదే కొనసాగుతుంది. వారి కోరికలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మీద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం.3617, డెప్యూటీ చీఫ్ మినిస్టర్ ఫర్ రెవెన్యూ

ప్రశ్న నెం .3617 (84) శ్రీకాకుళం జిల్లా, రామకృష్ణాపురం గ్రామంలరో భూమి అన్యాక్రాంతం

శ్రీ అశోక్ బెందాళం – ఎమ్మెల్యే

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా;

అ) శ్రీకాకుళం జిల్లాలో పలాస మునిసిపల్ కౌన్సిల్ సరిహద్దులలో ఉన్న రామకృష్ణాపురం గ్రామంలో సుమారు 558 ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే, సదరు భూములకోసం ఎప్పుడు మరియు ఏ ప్రమాణంపై పట్టాలను జారీ చేశారు;

ఇ) సదరు అన్యాక్రాంతం కాని భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ) (శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి): అధ్యక్షా, ఈ ప్రశ్నకు సభలో ఉంచిన సమాధానానికి కొంత మార్పు చేయడం జరిగింది. ముందుగా దానికి మీ అనుమతి కోరుతున్నాను.

అ నుంచి ఇ వరకు) పలాస మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో 1978 నుంచి 1998 మధ్య కాలంలో బిఎస్ఓ–15 నిబంధన ప్రకారం 580 ఎకరాల భూమికి పట్టాలు జారీచేయడమైనది. అందులో ఎ.102.16 సెంట్ల భూమిని భారత పవర్ గ్రిడ్ కార్పోరేషన్ లిమిటెడ్‌కు 760/400 సబ్‌స్టేషన్ నిర్మాణంకొరకు అసైన్‌దారులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఎలియనేట్ చేయడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అసైన్ చేయబడిన భూమిని ప్రజాప్రయోజనాలకోసం తిరిగి స్వాధీనం చేసుకొనే వెసులుబాటు అసైన్ చేసేటపుడు నిబంధన పొందుపరచడం జరిగింది. అట్లు స్వాధీనం చేసుకున్న భూమికి పరిహారం పట్టా భూములకు చెల్లింపు చేసినట్లుగానే చెల్లింపు జరుగుతుంది.

9.20 AM

శ్రీ బెందాళం అశోక్ (ఇచ్ఛాపురం): ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు శ్రీకాకుళం జిల్లాలోనే ఇది ఒక పెద్ద స్కాముకి సంబంధించి ఈ ప్రశ్న వేయడం జరిగింది. ఎందుకంటే ఏదైతే పవర్ గ్రిడ్ కార్పోరేషన్‌కు ఇచ్చామని చెప్పిన 102 ఎకరాలు మినహాయిస్తే మిగిలిన మొత్తం భూమిలో కేవలం పదుల సంఖ్యలో ఉన్న కొంత మంది మాత్రమే ఈ భూమిలో ఉండటం జరిగింది. ముఖ్యంగా చూస్తే ఏవైతే ఈ రామకృష్ణాపురం భూములున్నాయో ఇవి హైవేకి పక్కన, పలాస మునిసిపాలిటీకి దగ్గరలో ఉన్న చాలా పెద్ద ఏరియా ఇది. ముఖ్యమంత్రి గారు హార్టీకల్చర్ హబ్‌ను ఇక్కడ అభివృద్ధి చేద్దాము, ఎందుకంటే ఇక్కడ క్యాజు, కోకోనట్ చాలా ఎక్కువగా ఉందని చెప్పిన పరిస్థితి. అలాగే ఆఫ్‌షోర్ నిర్వాసితులకు కూడా రిహాబిలిటేషన్ కోసం ఇక్కడ ఒక ఏరియాను చూడాలనే ఒక ప్రయత్నం కూడా జరిగిన పరిస్థితుల్లో ఈ అవకతవకలన్నీ బయట పడిన పరిస్థితి ఉంది. అందుకని మీద్వారా గౌరవ మంత్రివర్యులను నేను అడిగేది ఏమిటంటే అసలు ఎంత మంది చేతుల్లో ఈ భూములున్నాయి, ఒకవేళ ఇక్కడ అన్యాయం జరిగిందని అనుకుంటే ఎన్నిరోజుల్లో మీరు దీనిమీద ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి పేదవాళ్లకు ఈ భూమిని అందించే ప్రయత్నం చేస్తారని తమరి ద్వారా నేను గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస): అధ్యక్షా, రామకృష్ణాపురం అనేది పలాస మునిసిపాలిటీ లిమిట్స్‌లో ఉన్నటు వంటిది. నేషనల్ హైవేకి ఆనుకుని ఉంటుంది. ఈరోజు దానిని ప్రభుత్వ విలువ పరంగా చూస్తే ఆ ల్యాండ్ విలువ చాలా ఎక్కువ ఉన్న పరిస్థితి. అయితే ఇది 1972 నుంచి 1998 కాలంలో అస్సైన్డ్ చేశామని అన్నారు. నా మొట్టమొదటి ప్రశ్న ఏమిటంటే మీరు ఎవరికి అస్సైన్డ్ చేశారు? అసైన్‌మెంటు పొందిన వ్యక్తులు అర్హత ఉన్న వ్యక్తులకు ఇచ్చారా, అనర్హులకు ఇచ్చారా? మూడవది ఎంత అసైన్‌మెంటు, ఎంత మంది లబ్ధిదారులకు, ఎవరెవరికి, ఎంత విస్తీర్ణం గల భూమిని ఇచ్చారు? అంటే ఒక వ్యక్తికి పది ఎకరాలు, ఒక వ్యక్తికి 20 ఎకరాలు, ఒకే వ్యక్తికి 30 ఎకరాలు ఆ విధంగా ఇచ్చే అధికారం బి.ఎస్.ఒ. స్టాండర్డ్స్ ప్రకారం మనకున్న అసైన్‌మెంటు యాక్టు ప్రకారం ఇచ్చే పరిస్థితి ఉందా అని గౌరవ మంత్రి గారు చెప్పవలసిన అవసరముంది.

అధ్యక్షా, రెండవ విషయం. ఏదైతే మీరు మనమే అసైన్‌మెంటు చేసి కొంత మంది లబ్ధిదారులకు ఇచ్చి, ఈరోజు ప్రభుత్వ అవసరాల కోసం పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం కోసం 102 ఎకరాలు తీసుకున్నారని సభ దృష్టికి మంత్రి గారు తీసుకువచ్చారు. మిగిలిన విస్తీర్ణం ఎవరి చేతుల్లో ఉంది? ఎంజాయ్‌మెంటు ఏమన్నా చేశారా? ఆ భూమిపైన ఉన్నవాళ్లు ఆరోజు అసైన్‌మెంటు పొందిన వాళ్లున్నారా, లేదా ఇందులో చేతులు మారాయా? ఆ వివరాలన్నీ మంత్రి గారు సభకు తెలియచేయాలని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, మూడవది. ప్రభుత్వం కార్యక్రమాలు చేయాలంటే శ్రీకాకుళం జిల్లాలో భూమి లేదు. ప్రభుత్వం ఏదైనా ఒక ఇనిస్టిట్యూషన్ తీసుకురావాలంటే జిల్లాలో ల్యాండ్ లేదు కాబట్టి ఇన్‌స్టిట్యూషన్స్ ఏమీ రాని పరిస్థితి. శ్రీకాకుళం జిల్లాలో కొబ్బరి పరిశోధనా కేంద్రం పెట్టాలంటే భూమి లేదు. అలాగే

సిపిఆర్ఒ పెట్టాలంటే భూమి లేదు. చిన్నవి గానీ, పెద్దవి గానీ ఏ ఇనిస్టిట్యూషన్ పెట్టాలన్నా ఎక్కడా భూమి లేకుండా చేశారు. ఈ ఇర్రెగ్యులర్ అసైన్‌మెంట్స్ గతంలో ఎవరైతే కొందరు స్వార్ధపరుల చేతుల్లోకి వెళ్లిపోయాయో ఈ భూములను ప్రభుత్వం వెంటనే రెజ్యూమ్ చేసుకోవాలి. ఇది కూడా ఒక టౌమ్‌బౌండ్ పెట్టాలి. నేను గతంలో కూడా ఇదే సభలో పొందూరు మండలంలో జరిగిన దానిపైన రైజ్ చేశాను. కానీ ఇంత వరకూ ఫీల్డ్‌లో ఎటువంటి చర్యలు జరగలేదు. కాబట్టి ప్రభుత్వం దీనిపైన టైమ్ బౌండెడ్‌గా ఎన్నిరోజుల్లో దీనిని పూర్తి చేస్తారు, మరలా ఎన్ని రోజుల్లో ఈ సభకు సమాధానం తెలియచేస్తారో గౌరవ మంత్రివర్యులు చెప్పాలని నేను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి (పత్తికొండ): అధ్యక్షా, నా సమాధానంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అసైన్డ్ చేయబడిన భూమిని ప్రజా ప్రయోజనాల కోసం తిరిగి స్వాధీనం చేసుకునే వెసులుబాటు అసైన్‌మెంటు చేసేటప్పుడే నిబంధనలు పొందుపరచడం జరుగుతుందని చెప్పాను. గౌరవ శాసనసభ్యులు అశోక్ గారు వేసిన ప్రశ్న ఇది. కూన రవికుమార్ గారు కూడా శ్రీకాకుళంలో జరిగిన కొన్ని అవకతవకల గురించి చెప్పడం జరిగింది. గౌరవ శాసనసభ్యులు పట్టాల జారీలో జరిగిన అవకతవకల గురించి చెబుతున్నారు. ఈ విషయంలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో స్పెషల్ టీముతో సమగ్ర దర్యాప్తు జరిపిస్తాం. ఎవరైనా సరే నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా చేసి ఉంటే ఎంతటి వారైనా సరే వారిపైన యాక్షన్ తప్పనిసరిగా తీసుకుంటాము. కానీ టైము లిమిట్ పెట్టాలని సభ్యులు అడిగారు. నిబంధనలకు విరుద్ధంగా అసైన్ చేయబడినవి ఉంటే లేదా అసైన్డ్ భూములు పిఓటి చట్టానికి విరుద్ధంగా బదలాయింపు జరిగి ఉంటే, చర్యలు తీసుకుంటాము. టైము లిమిట్ పెట్టండని వారు చెబుతున్నారు. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుపుతున్నాం కాబట్టి కనీసం మూడు లేదా ఆరు నెలల్లో దర్యాప్తు మొత్తం జరిపించి సభా దృష్టికి తీసుకువస్తాను.

MR.SPEAKER: Question No.3893 (85) Minister for Finance.

ప్రశ్న నెం.3893(85) రాష్ట్రంలో జీవన్‌దాన్ కార్యక్రమం

డా. ఆకుల సత్యనారాయణ – ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో జీవన్‌దాన్ క్రింద అనుమతిని ఇచ్చిన ఆసుపత్రుల సంఖ్య ఎంత;

ఆ) జీవన్‌దాన్ క్రింద చేస్తున్న అవయవాల మార్పిడిని ఎన్‌టిఆర్ వైద్యసేవ పరిధిలోకి తీసుకురావాలని ఉద్దేశించడమవుతున్నదా?

ఆర్థిక, శాసన వ్యవహారాలు, వాణిజ్యపన్నుల శాఖా మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు) (గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరపున) ః

అ) రాష్ట్రంలో జీవన్‌దాన్ క్రింద 39 ఆసుపత్రులను నమోదు చేయడమయింది. ఈ ఆసుపత్రుల జాబితాను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) సమాధానాన్ని సభా సమక్షంలో ఉంచడమయింది.

రాష్ట్రంలో "జీవన్ దాన్" కార్యక్రమానికి సంబంధించి గౌరవనీయులైన శాసనసభ సభ్యులు
డా. ఆకుల సత్యనారాయణ ఇచ్చిన నోటీసు ప్రశ్న నెం. 3893 లోని (ఎ) ఖండానికి సమాధానం

వరుస సంఖ్య	ఆసుపత్రి పేరు	నమోదు చేసినవి
1.	ఆయుష్ హాస్పిటల్స్, శ్రీ రామచంద్ర నగర్, సిద్ధార్థ మెడికల్ కాలేజ్ వద్ద, విజయవాడ	కిడ్నీ, లివర్
2.	ఆంధ్రా హాస్పిటల్స్, సివిఆర్ కాంప్లెక్స్, ప్రకాశం రోడ్, విజయవాడ	కిడ్నీ
3.	అనంతపూర్ ఆర్థోపెడిక్ సెంటర్, అరవింద్ నగర్, అనంతపురము	ఎన్.టి.ఓ.హెచ్.సి.
4.	అపోలో హాస్పిటల్స్, హెల్త్ సిటీ, చిన్నగదిలి, విశాఖపట్నం	కిడ్నీ, లివర్, హార్ట్, లంగ్
5.	అపోలో హాస్పిటల్స్, ముత్ కూర్ రోడ్, పినాకిని నగర్, నెల్లూరు	కిడ్నీ
6.	అపోలో హాస్పిటల్స్, రాంనగర్, వాల్టేర్ మెయిన్ రోడ్, విశాఖపట్నం	కిడ్నీ
7.	అపోలో హాస్పిటల్స్, కాకినాడ	ఎన్.టి.ఓ.హెచ్.సి.
8.	అరవింద్ కిడ్నీ సెంటర్, నెల్లూరు	కిడ్నీ
9.	అరుణ్ కిడ్నీ సెంటర్, సూర్యారావు పేట, విజయవాడ	కిడ్నీ
10.	అశ్విని హాస్పిటల్, ఆర్.టి.సి. బస్టాండు వద్ద, గుంటూరు	కిడ్నీ
11.	కేర్ హాస్పిటల్, మహారాణిపేట, కెజిహెచ్ సెంటర్ గేటు ఎదురుగా, విశాఖపట్నం	కిడ్నీ, లివర్, హార్ట్, లంగ్
12.	డా. పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్స్, ఎన్.హెచ్ రోడ్, చిన్నఅవుట్ పల్లి, గన్నవరం	కిడ్నీ
13.	ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, కర్నూలు	కిడ్నీ
14.	ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, గుంటూరు, రైల్వే స్టేషన్ వద్ద	కిడ్నీ, హార్ట్
15.	జిఎస్ఎల్ జనరల్ హాస్పిటల్, రాజమండ్రి	ఎన్.టి.ఓ.హెచ్.సి.
16.	గుంటూరు సిటీ హాస్పిటల్, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు	కిడ్నీ
17.	ఐ.ఎన్.హెచ్.ఎస్ కళ్యాణి, గాంధీగ్రాం, విశాఖపట్నం	ఎన్.టి.ఓ.హెచ్.సి.
18.	కామినేని హాస్పిటల్స్, 100 అడుగుల రోడ్, పోరంకి, విజయవాడ	కిడ్నీ
19.	కెజిహెచ్ విశాఖపట్నం	కిడ్నీ
20.	కృష్ణా ఇన్ స్టిట్యూట్ మెడికల్ సైన్స్, దర్గామిట్ట రోడ్, నెల్లూరు	కిడ్నీ
21.	మణిపాల్ హాస్పిటల్, మహారాణిపేట, విశాఖపట్నం	కిడ్నీ, లివర్

22.	మణిపాల్ హాస్పిటల్, వారధి వద్ద, తాడేపల్లి, విజయవాడ	కిడ్నీ, లివర్
23.	మెట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నక్కల రోడ్ క్రాస్ జంక్షన్, సూర్యారావు పేట, విజయవాడ	ఎన్.టి.ఓ.హెచ్.సి.
24.	నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్, నెల్లూరు	కిడ్నీ, హార్ట్, లంగ్
25.	ఎన్ఆర్ఐ జనరల్ హాస్పిటల్, చిన్నకాకాని, మంగళగిరి, గుంటూరు జిల్లా	కిడ్నీ
26.	ఓమ్ని ఆర్.కె. హాస్పిటల్, విశాఖపట్నం	కిడ్నీ
27.	పిన్నాకిల్ హాస్పిటల్స్, ఏపిఐఐసి, హెల్త్ సిటీ, చిన్నగడిలి, విశాఖపట్నం	కిడ్నీ, లివర్
28.	క్వీన్స్ ఎన్.ఆర్.ఐ హాస్పిటల్, గురుద్వారా లేన్, సీతమ్మధార, విశాఖపట్నం	కిడ్నీ, లివర్
29.	రమేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కలెక్టర్ ఆఫీస్ రోడ్, గుంటూరు	కిడ్నీ, లివర్, హార్ట్
30.	సెంటిని హాస్పిటల్, వినాయక థియేటర్ వద్ద, విజయవాడ	కిడ్నీ
31.	సెవెన్ హిల్స్ హెల్త్ కేర్ హాస్పిటల్, రోక్ డాలో, విశాఖపట్నం	కిడ్నీ, లివర్
32.	సింహపురి హాస్పిటల్, నెల్లూరు	కిడ్నీ
33.	శ్రద్ధ హాస్పిటల్, కలెక్టర్ ఆఫీసర్ జంక్షన్, విశాఖపట్నం	కిడ్నీ
34.	శ్రీ లక్ష్మి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శనక్కాయల ఫ్యాక్టరీ సెంటర్, కొత్తపేట, గుంటూరు	కిడ్నీ
35.	శ్రీ స్వరూప సూపర్ హాస్పిటల్, పుష్పా సెంటర్ వద్ద, కాళేశ్వరరావు రోడ్, విజయవాడ	కిడ్నీ
36.	శ్రీ వెంకటేశ్వర ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, తిరుపతి	కిడ్నీ
37.	సన్ రైజ్ హాస్పిటల్స్, సూర్యారావుపేట, విజయవాడ	కిడ్నీ
38.	వేదాంత హాస్పిటల్స్, బెస్ట్ ప్రైస్ వద్ద, మంగళగిరి రోడ్, గుంటూరు	కిడ్నీ
39.	విజయ సూపర్ స్పెషాలిటీ, కొత్త స్వాతి ప్రెస్, సూర్యారావుపేట, విజయవాడ	కిడ్నీ

రాష్ట్రంలో "జీవన్‌దాన్" కార్యక్రమానికి సంబంధించి గౌరవ శాసనసభ్యులు డా॥ ఆకుల సత్యనారాయణగారు ఇచ్చిన నోటీసు ప్రశ్న నెం. 3893 లోని (బి) ఖండానికి సమాధానం

21-12-2015 తేదీగల ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ (ఐ.1) శాఖ, జి.ఓ.ఆర్‌టి.నెం. 739 ప్రకారంగా, డా. ఎన్‌టిఆర్ వైద్య సేవ మరియు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇహెచ్‌ఎస్) క్రింద గుండె, ఊపిరితిత్తులు మరియు గుండె-ఊపిరితిత్తుల మార్పిడిని చేర్చడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. గుండె మార్పిడి ప్రోటోకాల్స్‌ను రూపొందించడమయింది. ఆన్‌లైన్‌లో దాని అమలు ప్రాసెస్‌లో ఉంది. జీవన్‌దాన్ ఆమోదం పొందిన తరువాత అర్హులైన ఇహెచ్‌ఎస్ మరియు ఎన్‌టిఆర్ వైద్య సేవా లబ్ధిదారులకు బ్రెయిన్‌డెడ్ రోగుల నుండి గుండె మార్పిడి కోసం ప్రోటోకాల్స్‌ను రూపొందించడమయింది.

ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుండి ప్రాంతీయ అవయవ మార్పిడి ఆథరైజేషన్ కమిటీ ఆమోదం తరువాత సజీవ సంబంధిత దాతకు సంబంధించిన మూత్రపిండాల మార్పిడి లభ్యంగా ఉంది. అయితే, జీవన్‌దాన్ నుండి ఆమోదాన్ని పొందిన తరువాత ప్యాకేజీ ధరను పెంచే అభ్యర్థనతో సజీవ సంబంధిత దాత మార్పిడి ప్యాకేజీ ద్వారా కెడావర్ మార్పిడిని చేయవచ్చు.

ఆథరైజేషన్ కమిటీ / జీవన్‌దాన్ నుండి ఆమోదం పొందిన తరువాత సజీవ సంబంధిత మరియు కెడావర్ (మరణించిన వ్యక్తి నుండి) మార్పిడి కోసం పరపతి లేఖను జారీ చేసిన తరువాత ఇహెచ్‌ఎస్ క్రింద కాలేయం మార్పిడి చేయడమవుతుంది.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: ధన్యవాదాలు అధ్యక్ష. ఎన్ని ఆసుపత్రులకు అనుమతి ఇచ్చారు అన్న విషయం మీద మంత్రి గారు చాలా చక్కటి వివరణ ఇచ్చారు. తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలంలోని సఖినేటిపల్లిలో పిహెచ్‌సీ చాలా కాలం నుంచి ఉంది. అది శిథిలావస్థలో ఉంది. పైనున్న రూఫ్ అంతా రాలిపోతున్నది. అక్కడ ఎంఆర్‌ఓ ఆఫీసు, ఎండిఓ ఆఫీసు అరుగుల మీద వచ్చిన రోగులను ఉంచి, వైద్యం చేస్తున్న విషయాన్ని నేను ప్రభుత్వం దృష్టికి, ముఖ్యంగా జిల్లా యంత్రాంగం దృష్టికి నేను చాలాసార్లు తీసుకువచ్చాను. మంజూరైన ఆసుపత్రులు ఎన్నైతే మంత్రి గారు ప్రకటించారో అందులో ఈ సఖినేటిపల్లి పిహెచ్‌సి ఉందో, లేదో సభ అయిన తరువాత నేను మంత్రి గారి వద్దకు వెళతాను. దయచేసి ఆ విషయాన్ని మీద్వారా తెలియచేయవలసిందిగా నేను ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారూ, జీవన్‌దాన్ అనేది ప్రభుత్వంలో ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన అంశము. వేలాది మంది ప్రతీ సంవత్సరం అర్థాంతరంగా మరణిస్తున్నారు. వాళ్ల యొక్క

అవయవాలు, అనుమతితో తీసుకుని వ్యాధిగ్రస్తులైన వ్యక్తులకు అమర్చినట్లైతే చాలా విలువైన ప్రాణాలను కాపాడటానికి అవకాశం ఉంటుంది. దురదృష్టమేమిటంటే డిమాండ్‌కు తగ్గట్టు అంటే ఎంత మందికి అవసరమో, ఆమేరకు అవయవాలు అందుబాటులో ఉన్నప్పటికీ కూడా చేయలేని పరిస్థితి ఉంది. Only 5% of the people who are having brain-dead వారి అవయవాలు తీసుకుంటున్నాం. దీనికి విస్తృతమైన ప్రచారం చేయవలసిన అవసరముంది. జీవన్‌దాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వంలో ఒక ఆర్గనైజేషన్ ద్వారా నడుపుతున్నారు. ఇంకా దానికి నిధుల కొరత ఉంది. ప్రచారం కొరత ఉంది. ముఖ్యంగా దీనిని సి.ఎస్.ఆర్. యాక్టివిటీ క్రింద తీసుకుంటే బాగుంటుందని నా ఉద్దేశం. సి.ఎస్.ఆర్. అంటే పారిశ్రామికవేత్తలు Corporate Social Responsibility లో ఇచ్చే ప్రోగ్రామ్స్‌లో ఈ జీవన్‌దాన్ లేదు. దానిని రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ఇన్‌క్లూడ్ చేసినట్లైతే నిధుల కొరత కొంత వరకైనా తగ్గించవచ్చు. ఎందుకంటే బ్రెయిన్‌డెడ్ వ్యక్తి నుంచి అవయవాలు తీసుకున్నట్లైతే సుమారు ఆరు, ఏడు మంది రోగగ్రస్తులను మనం కాపాడటానికి అవకాశం ఉంటుంది. ఉడతాభక్తిగా గత సంవత్సరం నేను ఒక కార్యక్రమంలో జీవన్‌దాన్ అవయవాల దానానికి సంబంధించి ప్లెడ్జ్ తీసుకుంటే, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ఎంటర్ కావడం జరిగింది. అంటే ఇది ఒక ముఖ్యమైన కార్యక్రమం అని చెప్పడానికి చెబుతున్నాను. దానిమీద ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. Now, I request the Minister to answer the question.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, సభాధ్యక్షులు చెప్పినదానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. సభ్యులు అడిగిన ప్రశ్న అవయవాల మార్పిడికి సంబంధించి ముఖ్యంగా బ్రెయిన్‌డెడ్ రోగుల నుంచి చేసే కార్యక్రమం. దాదాపుగా 39 ఆసుపత్రుల వరకు గుర్తించడం జరిగింది. దీంట్లో ఎన్‌టిఆర్ వైద్యసేవ క్రింద, దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న కుటుంబాలకు గుండె మార్పిడి ఆపరేషన్ చేస్తున్నారు. అధ్యక్షా, మీరన్నట్లుగా ఎవేర్‌నెస్ ప్రోగ్రామ్ రావాలి. అదేవిధంగా సి.ఎస్.ఆర్.లో ఎంత వరకు మనం టేకప్ చేయాలనేది కూడా పరిశీలిస్తాం. ఇప్పటి వరకు 107 మంది దాతలు అవయవాలు దానం చేశారు. కిడ్నీలు 198, గుండె 35, లంగ్స్ 21, లివర్ 95, కార్నియా 214, పాంక్రియాసిస్ 3, మొత్తం అన్ని అవయవాలకు సంబంధించి ఇప్పటి వరకూ 551 అవయవాలు దానం చేశారు.

9.30 AM

అదే విధంగా ఇంకా 494 మంది వెయిటింగ్ లిస్ట్ ఉంది. మీరు చెప్పినట్లు సిఎస్ఆర్ గురించి దానిని ఏ విధంగా ఉపయోగించుకోగలరనే విషయంలో ఒక్కసారి ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్లి, ఎందుకంటే ఆ పోర్ట్‌ఫోలియోని వారే హేండిల్ చేస్తున్నారు కాబట్టి ఆ డీటెయిల్స్‌ని వారి దృష్టికి తీసుకెళ్లి బ్రీఫ్ చేయడం జరుగుతుంది.

ప్రశ్న నెం.3773(86) **రాష్ట్రంలో ప్రకృతి సేద్యం**

డా. నిమ్మల రామానాయుడు –ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ప్రకృతి సేద్యం ప్రాముఖ్యాన్ని ప్రభుత్వం గుర్తించిందా?

ఆ) ప్రకృతి సేద్యం క్రిందకు వచ్చిన సాగు భూమి యొక్క జిల్లావారీ వివరాలు ఏమిటి?

ఇ) రాష్ట్రంలో ప్రకృతి సేద్యం చేయాలని రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి)గారి సమాధానం

అ) అవునండీ.

ఆ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమైనది.

ఇ) జీరో బడ్జెటు సహజ సాగు (ప్రకృతి సేద్యం) ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

1. రైతు నుండి రైతుకు విజ్ఞాన వ్యాప్తి. ఉత్తమ విధానాల రైతులు (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్) రైతుల పరిజ్ఞానాన్ని రైతులకు అందిస్తున్నారు. వారికి చేయూతనిస్తున్నారు.
2. కమ్యూనిటీ వీడియోల ద్వారా జెడ్.బి.ఎస్.ఎఫ్ యొక్క మంచి విధానాలను వ్యాపింప చేయడం మరియు గ్రామాలలో రాత్రి సమయంలో పి.ఇ.సి.ఓ ప్రాజెక్టుల ద్వారా వాటిని రైతులకు తెలియజేయడం.
3. శ్రీ సుభాష్ పాలేకర్ ద్వారా జీరో బడ్జెటు సహజ సాగుపై శిక్షణా శిబిరాలను నిర్వహించడం.
4. జెడ్.బి.ఎస్.ఎఫ్ రైతు ఎస్.హెచ్.జిల ఏర్పాటు మరియు ప్రోత్సాహం మరియు వారిలో సహజ సాగును ప్రోత్సహించడం.

ప్రశ్న నెం. 3773లోని (బి) ఖండానికి సమాధానం

వరుస సంఖ్య	జిల్లాపేరు	జీరో బడ్జెట్ సహజ వ్యవసాయాన్ని అనుసరిస్తున్న రైతులు	
		రైతుల సంఖ్య	విస్తీర్ణం (హెక్టార్లు)
1	శ్రీకాకుళం	8109	2297.17
2	విజయనగరం	9145	2581.07

3	విశాఖపట్నం	9536	3172.49
4	తూర్పు గోదావరి	13759	5364.24
5	పశ్చిమ గోదావరి	20353	10933.63
6	కృష్ణా	16766	6380.00
7	గుంటూరు	12249	5644.08
8	ప్రకాశం	17714	7464.46
9	నెల్లూరు	8863	4406.05
10	చిత్తూరు	7610	2744.00
11	కడప	14018	5515.50
12	అనంతపురం	9964	4263.00
13	కర్నూలు	14948	6164.88
	మొత్తం	**163034**	**66930.55**

డా. నిమ్మల రామానాయుడు (పాలకొల్లు): ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు వ్యవసాయ రంగంలో హరిత విప్లవం వచ్చిన తర్వాత రైతులు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల మీద ఎక్కువగా ఆధారపడి విచక్షణారహితంగా పంటల మీద వాటిని వాడటం వలన ఖర్చులు పెరిగి వ్యవసాయం భారమవుతున్న పరిస్థితి ఉంది. రెండో ప్రక్క భూమి మరియు వాతావరణం కలుషితమైపోతున్న పరిస్థితి. అంతకు మించి ఇవాళ అత్యంత ప్రాముఖ్యమైన ప్రజారోగ్యం మీద కూడా ఈ క్రిమిసంహారక మందులు / రసాయనిక ఎరువులు తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్న పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, తెలుగుదేశం ప్రభుత్వం ఈ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడమనేది చాలా సంతోషకరమైన, అభినందించాల్సిన విషయం. ఆహార భద్రతను, ఆరోగ్య భద్రతను, ఆదాయ భద్రతను కూడా ఇచ్చే ఈ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేటప్పుడు దీని మీద స్పష్టమైన అవగాహనను రైతులకు కల్పించాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు ఈ ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే వ్యవసాయ విధానాల మీద శాస్త్రీయత గానీ, ఒక రీసెర్చ్ డేటా బేస్ గానీ ఉందా అని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఎందుకంటే ఇవాళ ప్రకృతి వ్యవసాయంలో చెబుతున్నారు. ఘనజీవామృతం, అగ్ని అస్త్రం, బ్రహ్మాస్త్రం, నీమాస్త్రం, పొగాకు కాషాయం, తూటికాడ కాషాయం, పంచతంత్ర కాషాయం, సొంటిపాల కాషాయం అంటూ ఇలా అనేక రకాలైన తయారీలను ప్రకృతి వ్యవసాయంలో వాడమని చెబుతున్నారు. మరి వీటి మీద ఏదైనా శాస్త్రీయత ఉందా? దీనికి ఏదైనా రీసెర్చ్ ఉందా? ఒక వేళ లేకపోతే ఏదైనా అగ్రికల్చర్ యూనివర్శిటీ

ద్వారా ఈ ప్రకృతి వ్యవసాయంలో వాడే తయారీల మీద రీసెర్చ్ చేయించి రైతులకు సరైన గైడెలైన్స్‌ను ఇప్పించే అవకాశం ఉందా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అదేవిధంగా ఇవాళ సమాజంలో మేము చూస్తున్నాం, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చాలా మంది ప్రజలు ఈ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల వైపు చాలా మక్కువ చూపిస్తున్నారు. కొంత మంది దళారీలు దీనిని అవకాశంగా తీసుకొని క్రిమిసంహార మందులు/ రసాయనిక ఎరువులు వాడి పండించినప్పటికీ అవి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలని చెబుతూ మార్కెట్ చేసుకుంటున్న విషయం మంత్రివర్యుల దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను. ఈ రకంగా రసాయనిక ఎరువులను వాడి పండించిన పంటలను కూడా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలుగా చూపించి అమ్ముతున్న వారి పైన ఏ విధమైన చర్యలను తీసుకోవడానికి అవకాశం ఉందో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ఇవాళ చూస్తున్నాం కర్ణాటక రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న వివిధ పంటలను క్రిమిసంహారక మందుల అవశేషాలు ఉన్నాయా లేదా అనేది మూడు సంవత్సరాలపాటు పరీక్షించిన అనంతరం ఆ ప్రభుత్వం అక్కడి రైతులకు సర్టిఫికెట్లను జారీ చేయడం జరుగుతోంది. అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అటువంటి ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల పంటల్ని పరీక్షించి వారికి కూడా సర్టిఫికెట్లను ఇచ్చేవిధంగా చూసినట్లయితే వినియోగదారులు మోసపోకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చర్యలు తీసుకోమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ఉండే డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, ఆ రైతులు పండించే పంటలకు మంచి మార్కెట్‌ని కూడా కల్పించాల్సిన అవసరం ఉంది. కాబట్టి రైతు బజార్లలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంట ఉత్పత్తులకు ప్రత్యేక స్టాల్స్‌ని ఏర్పాటు చేసినట్లయితే ప్రభుత్వం ద్వారా ఒక నమ్మకాన్ని కల్పించినట్లు అవుతుంది. తద్వారా ప్రజారోగ్యాన్ని కూడా సంరక్షించుకోడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చర్యలేమైనా తీసుకుంటున్నారేమో తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గద్దె రామ్మోహన్ రావు (విజయవాడ తూర్పు): అధ్యక్షా ఈరోజు ప్రకృతి వ్యవసాయం మీద అటు రైతుల్లోనూ ఇటు వినియోగదారుల్లోనూ మంచి అవగాహన ఉంది. ఇంకా బాగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. మన ముఖ్యమంత్రి గారు కూడా ఎక్కడ అవకాశం ఉన్నా ఈ ప్రకృతి వ్యవసాయం గురించి మాట్లాడుతున్నారు. విదేశాల్లో కూడా ప్రస్తావించిన విషయం మనందరికీ తెలుసు. ఇక్కడ కూడా రైతుల్ని ప్రోత్సహిస్తున్న విధానానికి నేను మనస్ఫూర్తిగా వారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. As a farmerగా, నేను అర్బన్ ఎమ్మెల్యేని అయినప్పటికీ ప్రక్కన ఉన్న గన్నవరంలో

నేను [పకృతి వ్యవసాయం చేస్తున్నాను. 20 ఆవుల్ని పెట్టి ఆ గోఆధారిత వ్యవసాయం చేస్తున్నాను. 12 ఎకరాల్లో 24 రకాల కూరగాయలను పండించి సరఫరా చేస్తున్నాను. As a farmerగా నాకు [పధానమైన సమస్య ఏమంటే కలుపు. కలుపు నివారణకై [పకృతిసిద్ధంగా ఎలాంటి అవకాశాలు లేవు. దానికి మల్చింగ్ సీడ్ మా[తమే availability ఉంది. ఆ మల్చింగ్ సీడ్‌ని వీలైనంత ఎక్కువ సబ్సిడీని ఇచ్చి అందరికీ ఇవ్వగలిగితే వ్యవసాయాన్ని మరింత [పోత్సాహకరంగా చేసుకోవచ్చు. దీనికి పాలేకర్ గారి విధానాలు, ఇందాక రామానాయుడు గారు చెప్పినట్లు ఆ ఉత్పత్తులన్నీ నేను వాడటం జరిగింది. దాని గొప్పతనమేమంటే, కేవలం రెండు నెలల కాలంలో దానికి ముందు ఒక్క వానపాము కూడా లేని భూమిలో ఈరోజున లక్షలాది వాన పాములను నా కళ్లతో నేను చూస్తున్నాను. నా పొలం చూడటానికి [పతిరోజు ఇరవై మంది, ముప్పై మంది, 50 మంది వరకు విజిటర్స్ వస్తున్నారు. ఎక్కడ పుల్లపెట్టి తీసినా అనేకమైన వాన పాములు వస్తాయి. కేవలం రెండు నెలల కాలంలో ఇది సాధ్యపడింది. శాస్త్రవేత్తలు రెండు మూడు సంవత్సరాలు పడుతుందని చెబుతున్నారు. ఉన్న దాని కంటే ఎక్సెస్ గోమూ[తం గానీ, పేడ గానీ ఇవ్వడం జరిగింది. రామానాయుడు గారు చెప్పిన అగ్ని అస్త్రం కావచ్చు, బీమాస్త్రం కావచ్చు, ఈ [పోడక్ట్స్ అన్నీ పని చేస్తాయి. నా పొలం ఇక్కడ [పక్కనే గుంటూరులో ఉన్న సైంటిస్టులకు తెలుసు. ఆలపాటి సత్యనారాయణ గారు దానికి కన్సల్టెంట్‌గా ఉన్నారు. వారిచ్చిన ఈ అస్త్రాలన్నీ నేను వాడాను. పచ్చి మిరప పంట విషయంలో అయితే గుంటూరు జిల్లాతోబాటు అన్ని జిల్లాల్లో వైరస్ వచ్చింది గానీ మా పొలంలో ఎక్కడా వైరస్ రాలేదు. అంటే నేను నిమాస్త్రం [పత్యేంగా దానికి యాపకాయ పొడిని వాడటం వలన, ఇక్కడ [పధానమైన సమస్య మల్చింగ్ సీడ్ కాబట్టి దాని కోసం [పత్యేకంగా మం[తి గారి దృష్టికి తీసుకెళుతున్నాను. మం[తిగారికి కూడా నా పొలం గురించి తెలుసు. చాలా సార్లు వస్తానన్నారు. ఆ మల్చింగ్ సీడ్‌కి [పాముఖ్యతను ఇవ్వాల్సిందిగా నేను కోరుతున్నాను. అదే విధంగా ఈ రైతులు పండించే పంటలను పరీక్ష చేసి సర్టిఫికెట్లను ఇవ్వడం ఒకటి, ఇందాక రామానాయుడు గారు చెప్పినట్లు వినియోగదార్ల విషయంలో చాలా మోసాలు జరుగుతున్నాయి. ఊరకే బోర్డులను పెట్టి [పకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన పంటలను అమ్మేస్తున్నారు. అలా కాకుండా ఆ పొలాల్లో పండే పంటలను పరీక్షించి సర్టిఫికెట్ ఇచ్చే విధంగా చూడటంతోబాటు న్యాచురల్ [పోడక్ట్స్‌ని ఎవరైతే తయారు చేస్తున్నారో వారి ఉత్పత్తులను కూడా [పోత్సహించేందుకు [పభుత్వం ఆలోచన చేయాల్సిందిగా తమరి ద్వారా [పభుత్వాన్ని కోరుతున్నాను.

9.40 AM

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి)ః అధ్యక్షా వ్యవసాయం అనేది మనందరికీ ప్రధాన వృత్తి. నాగరికతకు చిహ్నం. చాలా సంతోషం. ఈ ప్రకృతి వ్యవసాయం మీద ముఖ్యమంత్రి గారు కూడా స్పందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక హబ్‌గా తీర్చిదిద్దాలనే ప్రయత్నం చేయడం, దానికి వ్యవసాయ శాఖామాత్యులు కూడా సహకరిస్తున్నందుకు చాలా సంతోషం. అయితే, నేను ఇక్కడ గౌరవ మంత్రివర్యుల ద్వారా కోరేదెక్కటే. ఏమిటంటే, ఒకటి ఈ ప్రకృతి సేద్యం వలన ఎంత రాబడి వస్తోంది? ఎకరానికి ఎంత మేరకు ఒక్కొక్క పంటపైన వస్తుందనే విషయమై క్లాసిఫై చేసి, ధాన్యం పంట ప్రకృతి సేద్యం ద్వారా చేస్తే ఈ విధంగా పండుతుంది, ఎంత పెట్టుబడి పెడితే ఇంత రాబడి వస్తుంది? ఎన్ని టన్నుల పంట చేతికి వస్తుంది? ఎకరానికికని గానీ, హెక్టరుకు ఇంత అని గానీ ఎక్కడైనా రాష్ట్రంలో సైంటిఫిక్ మెజర్స్‌ను అప్లై చేశారా? ప్రతి పంట మీద, ఉద్యానవన పంటల మీద గానీ, లేకపోతే pulses మీద గానీ, లేకపోతే ప్యాడీ మీద గానీ ఎక్కడైనా అధ్యయనం చేయడం జరిగిందా? లేకపోతే ప్రకృతి వ్యవసాయం అనేది కాలుష్య నివారణకు ఒక ప్రత్యేకత అని చెప్పి ప్రతి గింజ ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. మానవుని యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి కాబట్టి, సమాజం యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి కాబట్టి, ప్రకృతి సేద్యాన్ని పెంచాలని ఒక ఆలోచన అని చెప్పి మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అంతేగాకుండా ఈ జీరో బడ్జెట్ natural farming అనేది ఒకటి ప్రవేశపెట్టారు. దీని యొక్క అంతర్యం ఏమిటని నేను అడుగుతున్నాను. అంతేగాకుండా ఎన్ని క్లస్టర్స్ ఈ రాష్ట్రంలో ఏర్పర్చారు? ఈ సంవత్సరం ఎన్ని వేల, లక్షల మంది రైతులకు ప్రభుత్వం తరఫున ఈ ప్రకృతి వ్యవసాయంలో ట్రైనింగ్ ఇచ్చాం? తద్వారా ఎన్ని వేల ఎకరాలు గానీ, లక్షల ఎకరాలు గానీ ప్రకృతి సేద్యం ద్వారా సాగులోకి తీసుకురావడం జరిగిందో తెలియజేయాల్సి ఉంది. మన ఈ రాష్ట్రంలో దాదాపు ఒక కోటి ఎకరాలకు పైగా సాగు జరుగుతోంది. ఈ కోటి ఎకరాల సాగులో ఎంత పర్సంటేజి మనం ఈ ప్రకృతి సేద్యానికి నాంది పలకడం జరిగిందో కూడా తెలియజేయాలి. అదే విధంగా "రాష్ట్రీయ కృషి వికాస్ యోజన" అనే ఒక కార్యక్రమం కూడా పెట్టడం జరిగింది. దాని ద్వారా ఏ రకమైన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారో తెలియజేయాల్సిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారూ..........

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (వ్యవసాయ శాఖా మంత్రి): అధ్యక్షా, డా. నిమ్మల రామానాయుడు గారు, గద్దె రామ్మోహన్ గారు మరియు శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారు ప్రకృతి సేద్యం అనే అంశంపైన అనేక ప్రశ్నలను లేవనెత్తారు. అయితే, ప్రధానంగా ఈ దళారులు organic and natural farming product అని చెప్పి మోసం చేస్తున్నారనేదానికి ఈరోజున ఆ సర్టిఫికేట్ ఏజెన్సీలను

అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈరోజున సర్టిఫికేషన్ ఏజెన్సీ ఉంది. ఇండియాలో మొత్తం 27 approved certification agencies ఉన్నాయి. ప్రధానంగా 1) M/s A.P.O.F. Organic Certification Agency; 2) M/s Vedic Organic Certificate Agency; 3) TQ CERT Services Private Limited; and 4) Control Union Certification అనేటటువంటి నాలుగు ఏజెన్సీలు మన రాష్ట్రంలో వాళ్లు సర్టిఫై చేసిన తరువాత కొన్ని ప్రోడక్ట్స్‌ను కొన్ని ఔట్‌లెట్స్ ద్వారా మనం రైతు బజార్లవంటి వాటిల్లో అవకాశం కల్పించాం. సొంతంగా వాళ్లు కూడా కొన్ని ఔట్‌లెట్స్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అంతేకాకుండా, I mean to say that, fake product రాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అదేవిధంగా ఓల్డ్ క్లస్టర్స్ విషయమై రాజేంద్రప్రసాద్ గారు అడిగిన దాంట్లో 131 ఓల్డ్ క్లస్టర్స్‌కు క్రొత్తగా 268 క్లస్టర్స్ ఉన్నాయి. దాంట్లో 66,930 హెక్టార్లు అంటే, 1,67,326 ఎకరాల్లో మనం ప్రకృతి వ్యవసాయం రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నాం. దాదాపు ఇప్పటికి 20 వేల మంది రైతులకు శిక్షణను కూడా ఇచ్చాం. దాంట్లో భాగంగా రైతుకు మార్కెటింగ్ విషయంలో అవగాహన కల్పించడం జరిగింది. అమ్మకందార్లు కొనుగోలుదార్లతో సమావేశాలను ఏర్పాటుచేశాం. సర్టిఫికేషన్ విధానంలో కూడా రైతులకు శిక్షణను ఇచ్చాం. Night times ఈ టికో ప్రొజెక్టర్స్ ద్వారా వాటి వీడియోలను గ్రామాల్లో ప్రదర్శించి రైతులను ఎడ్యుకేట్ చేస్తున్నాం. అదే విధంగా N.P.M. (Non Pesticide Management) shops విషయంలో గోమూత్రం, గోమయం వంటి వాటిని ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన వనరులు, రైతులు సొంతంగా తయారుచేసుకునే విధంగా తాము ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం, రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వపరంగా N.P.M. shops ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దాంట్లో ఇప్పటికే మనకు అనేక సంస్థలు ముందుకు వచ్చాయి. శాస్త్రీయత విషయంలో సభ్యులు శ్రీ రామానాయుడు గారు అడిగారు. శాస్త్రీయత గురించి వారు మాట్లాడినప్పుడు దీంట్లో U.N.E.P. (United Nations Environmental Programme), I.C.R.A.F. (International Council of Research in Agro Forestry) అట్లాగే CERT వంటి సంస్థలన్నీ కూడా ప్రకృతి సేద్యంపైన అధ్యయనం చేస్తున్నాయి. మన రాష్ట్రంలో జరుగుతోన్న కార్యక్రమాలను చూసి అజీమ్ ప్రేమ్‌జీ సంస్థ కూడా రూ.100.00 కోట్లు ఐదు సంవత్సరాల్లో ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌కు ఖర్చు పెట్టడానికి ముందుకు వచ్చారు. అందులో భాగంగా వాళ్లు first year కు already amount release చేశారు. ఇవన్నీ ఒకెత్తైతే, U.N.E.P. green house gases; వీటిని ఈ పర్యావరణంలో తగ్గించేదానికి ప్రపంచ వ్యాప్తంగా ఒక మాడల్ క్రింద దీన్ని తీసుకుంటున్నామని చెప్పి ముందుకు వచ్చి మనల్ని ప్రసంశించిన విషయాన్ని కూడా మీకందరికీ నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలబడుతోంది. ఇతర రాష్ట్రాలన్నింటి కంటే, మనం ఈరోజున Z.P.N.F. లో ముందున్నాం. 2022వ సంవత్సరానికి మనం టార్గెట్స్ పెట్టుకున్నాం. దాదాపు ఐదు లక్షల మంది రైతులకు 2,000 గ్రామాల్లో ఏ విధంగా పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయాన్ని వ్యాపింపజేయడమే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఈరోజున రాష్ట్రానికి పాలేకర్ గారే స్వయంగా వచ్చి రైతులకు ట్రైనింగ్ ఇచ్చే ప్రోగ్రామ్స్‌లో భాగం

పంచుకోవడం జరిగింది. దాదాపు ఐదు ప్లేసెస్‌లో 20 వేల మంది రైతులకు ట్రైనింగ్ ఇవ్వడానికి వారు ముందుకు రావడం ద్వారా కూడా మన రాష్ట్రానికి ఒక ప్రత్యేకత తద్వారా వచ్చిందనే విషయాన్ని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. దీంట్లో 2016-17 సంవత్సరానికి దాదాపు రూ. 44 కోట్ల 64 లక్షలు ఖర్చుపెట్టాం. 2017-18 లో రూ. 39.91 కోట్లు ఖర్చు పెట్టాం. R.K.V.Y., P.K.V.Y. ఈ రెండు ప్రోగ్రామ్స్‌లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ గద్దె రామ్మోహన్: సర్టిఫికేషన్.. మల్చింగ్ విషయం..

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, సర్టిఫికేషన్ విషయం already చెప్పడం జరిగింది. మల్చింగ్ సీడ్స్ విషయంలో వారు అడిగారు. మల్చింగ్ సీడ్‌ను already subsidy క్రింద ప్రభుత్వపరంగా ఇస్తున్నాం. ఇంకొంచెం విస్తృతంగా ప్రకృతి వ్యవసాయంలో ఇచ్చేందుకు ప్రయత్నించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సభ్యులు శ్రీ గద్దె రామ్మోహన్ గారిని అభినందించాలి. ఆయన ఒక ఎమ్మెల్యేగా ఉండి, వారి సతీమణి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్‌గా ఉండి వారిరువురు దంపతులు వ్యవసాయం చేస్తూ అన్ని రకాల కూరగాయలు, ప్రకృతి వ్యవసాయం, natural farming చేయడం జరుగుతోంది. పెట్టుబడి క్రింద ఎక్కడ కూడా ఒక కేజి ఫర్టిలైజర్ వేయడం గానీ, పెస్టిసైడ్ గానీ పంటలకు వాడకుండా ఆరోగ్యకరమైన పండ్ల ఉత్పత్తి, కూరగాయల ఉత్పత్తిని చేస్తున్నారు. మేం కూడా మొన్న ఒకరోజు అవకాశం వచ్చినప్పటికి కూడా వారి పంటలను చూసేందుకు పోలేకపోయాం. ఒకసారి వారి పొలాన్ని విజిట్ చేయబోతున్నాం. నేను ఒక మంత్రిగా ఎమ్మెల్యే గారిని అభినందిస్తున్నాను. కచ్చితంగా వారు చెప్పిన మల్చింగ్ విధానంలో అడిషనల్ ఫండ్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం): అధ్యక్షా, నేను యాక్చువల్‌గా మన గౌరవ ఎమ్మెల్యే శ్రీ గద్దె రామ్మోహన్ రావు గారిని అభినందిద్దామని అనుకున్నాను. అంతలోపే మన గౌరవ మంత్రి గారు వారికి అభినందనలు తెలియజేశారు. చాలా సంతోషం.

అధ్యక్షా, ''ఆరోగ్యమే మహా భాగ్యం'' ''Health is Wealth'' అనేది అందరికీ తెలిసిన విషయమే. అయినప్పటికి కూడా ఇంకా పెద్దయెత్తున ప్రభుత్వం దాన్ని ప్రమోట్ చేయవల్సిన అవసరముంది. ఈ ప్రకృతి వ్యవసాయం మీద ఎవరైతే దృష్టి సారిస్తున్నారో, ప్రభుత్వం తరఫున ఇప్పుడు మంత్రివర్యులు చెప్పినట్టుగా రూ. 39.00 కోట్లో ఎంతో ట్రైనింగ్ నిమిత్తం రైతుల మీద గత సంవత్సరం ప్రభుత్వం ఖర్చు చేసినట్టుగా చెప్పారు. కానీ, ఆ మొత్తం వారు చెప్పిన దాని ప్రకారం చూస్తే చాలా తక్కువ మొత్తంగా అనిపిస్తోంది. ఈ ఫిగర్స్ ఎట్లా ఉన్నప్పటికి కూడా దయచేసి, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రభుత్వం పెద్దయెత్తున ప్రమోట్ చేసి, ఎవరైతే రైతులు ఈ ప్రకృతి వ్యవసాయం, ప్రకృతి సేద్యం చేస్తున్నారో వాళ్లను

ఇంకా ప్రభుత్వం encourage చేసి తద్వారా, రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు ఒక దిక్సూచిగా నిలబడడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయవల్సిందిగా మీ ద్వారా నేను గౌరవ మంత్రి గారిని కోరుకుంటున్నాను.

MR SPEAKER: O.K. Minister garu. Do You want to add anything?

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, కచ్చితంగా ఈ దేశంలో natural farming and organic farming లో ఇప్పటికే మన రాష్ట్రం ముందు వరుసలో నిలబడటం జరిగింది. International సంస్థలు మన రాష్ట్రానికి విచ్చేసి మన ప్రభుత్వం ప్రకృతి సేద్యం విషయంలో నిర్వహిస్తోన్న కార్యక్రమాలను గుర్తించి, మరింతగా ప్రోత్సహించడం జరగుతోంది. ఉదాహరణకు U.N.E.P. సంస్థ అయితే వీలైతే, రూ. 10వేల కోట్లు ఆ సంస్థ పెట్టుబడి పెట్టి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన ఒక ప్రాజెక్టు రిపోర్టును కూడా తయారుచేసే పరిస్థితికి తీసుకువచ్చాం. దీంట్లో funds requirement విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ కూడా రాజీ పడకుండా ఎంత additional funds కావాలన్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఖర్చు పెట్టడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా క్లియర్‌గా ఆదేశాలు కూడా ఇచ్చారనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

9.50 AM

MR SPEAKER: Question No. 3729 (87) Minister for Finance.

రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు

ప్రశ్న నెం. 3729 (87)
సర్వశ్రీ
వై.విశ్వేశ్వర రెడ్డి,
చెవిరెడ్డి భాస్కరరెడ్డి,
కోరముట్ల శ్రీనివాసులు,
పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి – ఎం.ఎల్.ఏ.లు

గౌరవనీయులైన ఆర్థికశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2017-18 ఆర్థిక సంవత్సరమునకు వెనుకబడిన జిల్లాలకు కేంద్రప్రభుత్వం ఏవేని నిధులను కేటాయించిందా; అయితే వాటి వివరాలు ఏమిటి;

ఆ) 2014-15 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు వెనుకబడిన జిల్లాలకు కేంద్రప్రభుత్వం విడుదల చేసిన నిధుల పరిమాణం ఎంత; ఆ నిధులన్నిటినీ రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసిందా;

ఇ) అయితే, జిల్లావారీ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఆర్థికశాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు) గారి సమాధానం:

అ) లేదండీ.

ఆ) 2014-15 ఆర్థిక సంవత్సరము నుండి ఇప్పటివరకు రూ.1050 కోట్ల మొత్తాన్ని కేంద్రప్రభుత్వం విడుదల చేసింది. తేది. 08.03.2018 నాటికి రాష్ట్రప్రభుత్వం రూ. 954.50 కోట్ల మొత్తాన్ని ఖర్చుచేసింది.

ఇ) జిల్లా వారీ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(మొత్తం రూ. కోట్లలో)

వరుస సంఖ్య	జిల్లా పేరు	2014-15 నుండి విడుదల చేసిన నిధులు	8-03-2018 తేది నాటికి ఖర్చు చేసిన మొత్తం
1	2	3	4
1	శ్రీకాకుళం	150.00	137.87
2	విజయనగరం	150.00	136.16
3	విశాఖపట్టణం	150.00	135.46
4	చిత్తూరు	150.00	135.00
5	వై ఎస్ఆర్ కడప	150.00	137.30

6	అనంతపురము	150.00	125.34
7	కర్నూలు	150.00	147.37
	మొత్తం	1050.00	954.50

*****

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి (కర్నూలు): అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానాన్ని బట్టి 3 సంవత్సరాలలో 7 జిల్లాలకు కేంద్రప్రభుత్వం రూ. 1050 కోట్లు ఇచ్చింది. అంటే, ఒక్కొక్క జిల్లాకు రూ. 150 కోట్లు ఇచ్చి వెనుకబడిన జిల్లాలన్నింటినీ మేము ఉద్ధరిస్తున్నామని కేంద్రం గొప్పగా చెప్పుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఈ సంవత్సరం రూ.350 కోట్లు ఇచ్చి మళ్లీ ఆ నిధులను కేంద్రం వెనుకకు తీసుకోవడం జరిగిందని మొన్ననే మన ఆర్థికశాఖ మంత్రిగారు చెప్పారు.

మరొక విషయం, భారతదేశ చరిత్రలో కేంద్రప్రభుత్వం నుంచి నిధులు రాష్ట్రానికి వచ్చిన తర్వాత వెనుకకు తీసుకున్న సంఘటన ఇదొక్కటే అని కూడా ఆయన చెప్పారు. రాష్ట్రవిభజన సమయంలో వెనుకబడిన 7 జిల్లాలకు రూ. 24,500 కోట్లు అవసరమని వారే అంచనా వేశారు. కేంద్రప్రభుత్వ అంచనా ప్రకారం ఒక్కొక్క జిల్లాకు రూ. 3500 కోట్లు రావలసివుంటే, 3 సంవత్సరాలలో రూ. 150 కోట్లు మాత్రమే కేటాయించింది. రాయలసీమ డిక్లరేషన్ గురించి కూడా మళ్లీ వారు మాట్లాడుతున్నారు. నాలుగు జిల్లాలకు కలిపి రూ.600 కోట్లు ఇచ్చి ఆ మొత్తంలో మళ్లీ రూ. 200 కోట్లు వెనుకకు తీసుకుని రాయలసీమ డిక్లరేషన్ గురించి కూడా మాట్లాడే దౌర్భాగ్య పరిస్థితిలో కేంద్రం ఉందంటే, అంతకంటే దారుణం మరొకటి లేదు. ఈ 7 జిల్లాలు పూర్తిగా వెనుకబడిన జిల్లాలుగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గుర్తించాయి కాబట్టి ఇంతకుముందు కేంద్రప్రభుత్వం రూ. 24,500 కోట్లు ఇస్తుందని భావిస్తే, అదేదో చేతులు విదిలించినట్లుగా కేవలం రూ.1050 కోట్లు మాత్రమే ఇచ్చారు. దానివల్ల కేంద్రప్రభుత్వంపై పూర్తిగా నమ్మకం పోయింది. కాబట్టి రాష్ట్రప్రభుత్వం ఈ 7 వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేకంగా నిధులను మంజూరుచేసి అభివృద్ధి చేసే అవకాశముందా లేక కేంద్రప్రభుత్వం నుంచి ఇంకా ఎక్కువ నిధులు తీసుకురావడం కోసం ప్రయత్నించే ఆలోచన ఉందా అనేది తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: గొట్టిపాటి రవికుమార్ గారూ...

శ్రీ గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి): అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన జిల్లాల్లో ఒక్కొక్క జిల్లాకు కేవలం రూ.50 కోట్లు మాత్రమే కేంద్రప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఆవిధంగా గత 3 సంవత్సరాలలో మొత్తం వెనుకబడిన జిల్లాలకు సుమారు రూ. 1000 కోట్లు మాత్రమే కేంద్రప్రభుత్వం ఇవ్వడం జరిగింది. మిగిలిన జిల్లాలతో సమానంగా మన రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన జిల్లాలను అభివృద్ధి చేసే ప్రయత్నంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఒడిశా తరహాలో అత్యుత్తమ ప్యాకేజిని రాష్ట్ర విభజన సమయంలో పార్లమెంటు సాక్షిగా ఆనాడు యు.పి.ఏ. ప్రభుత్వంలో ప్రధానమంత్రి గారు ఇస్తామని చెప్పారు. కానీ, నేడు మనకు కేవలం రూ.1000 కోట్లు మాత్రమే ఇచ్చి కేంద్రప్రభుత్వం చేతులు దులుపుకోవడం జరిగింది. ఒడిశాలో కలహండి, బాలంగీర్, కోరాపుట్‌కు ప్రత్యేక ప్యాకేజి క్రింద దాదాపు 8 జిల్లాలకు ఇప్పటివరకూ సుమారు రూ. 5500 కోట్లకు పైగా నిధులను కేంద్రప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. అదేవిధంగా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో బుందేల్‌ఖండ్‌కు ప్రత్యేక ప్యాకేజి క్రింద దాదాపు రూ. 7200 కోట్లు నిధులు ఇప్పటివరకూ కేంద్రం విడుదల చేయడం జరిగింది. కానీ, మన రాష్ట్రానికి మాత్రం కేవలం రూ. 1000 కోట్లు మాత్రమే మంజూరుచేసి మిగిలిన జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన జిల్లాలను కూడా అభివృద్ధి చేస్తామని చెప్పి మరోసారి కేంద్రప్రభుత్వం మనల్ని మోసంచేయడం జరిగింది. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలోనే తీసివేయడం జరిగింది. ఆ వెనుకబడిన జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లా కూడా అన్ని విధాలా పూర్తిగా వెనుకబడి ఉంది. ప్రకాశం జిల్లా విద్యారంగంలో మరియు వైద్యరంగంలో కూడా వెనుకబడి ఉంది. ఆ జిల్లాలో నీరు సమృద్ధిగా లేదు. ఎస్సీ, ఎస్టీ జనాభా కూడా ఆ జిల్లాలో ఎక్కువగా ఉంది. యు.పి.ఏ. ప్రభుత్వంలో 2010 సంవత్సరంలో రఘురాంరాజన్ గారి కమిటీ 8 సూచికలతో ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించడానికి పూర్తిగా అనుకూలంగా ఉందని చెప్పడం జరిగింది. ప్రకాశం జిల్లాను కూడా కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఖచ్చితంగా వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చాలి. అదేవిధంగా ఈ 7 జిల్లాలను కూడా ఇప్పుడు ఇచ్చే రూ. 50 కోట్లు మాత్రమే కాకుండా 4 రెట్లు పెంచి ఒడిశా, మధ్యప్రదేశ్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో వెనుకబడిన జిల్లాలకు ఏవిధమైన ప్యాకేజిలు ఇస్తున్నారో వాటికి సమానంగా మన రాష్ట్రంలో కూడా వెనుకబడిన జిల్లాల ప్యాకేజిని ఇప్పించాలని, కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: జయ నాగేశ్వర్ రెడ్డి గారూ.....

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. కేంద్రానికి రాయలసీమ ప్రాంతంపై, వెనుకబడిన జిల్లాలపై ఎంత చిత్తశుద్ధి ఉందనేది ఈ ప్రశ్నతో అర్థమైంది. ఇంతకుముందు సభ్యులు చెప్పినట్లు మా రాయలసీమ ప్రాంతంలో ఈ డిక్లరేషన్ అని చెప్పి అనవసరమైన ప్రాంతీయవాదం తెచ్చే విధంగా చేయడమే కాక కేంద్రానికి చిత్తశుద్ధి లేదని తెలుస్తోంది. బుందేల్‌ఖండ్ తరహాలో ప్యాకేజిని ఇవ్వవలసిన తరుణంలో అరకొరగా మన రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలకు కేంద్రం

రూ. 150 కోట్లు ఇవ్వడమనేది ఈ సభ ద్వారానే తేటతెల్లమైంది. రూ. 350 కోట్లు రాష్ట్రానికి ఇచ్చిన తర్వాత కేంద్రం తిరిగి ఆ నిధులను వెనుకకు తీసుకోవడం జరిగిందని ఆర్థికమంత్రి గారు చెప్పారు. ఆ నిధులు మళ్లీ కేంద్రం నుంచి వస్తాయా? కనీసం ఇప్పటికైనా వారు మేల్కొని మళ్లీ నిధులు కేటాయిస్తారా అనే ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిందిగా తమరిద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్‌రాజు: అధ్యక్షా, రూ.350 కోట్లు కేంద్రం వెనుకకు తీసుకోవడం జరిగిందని ఏదైతే మంత్రిగారు చెప్పారో దానిగురించి మేము మొన్ననే దిల్లీకి వెళ్లినపుడు ప్రస్తావించడం జరిగింది. కేంద్రంలో పొలిటికల్‌గా ఉన్న నాయకులకు మాత్రం ఈ విషయం గురించి తెలియదు. నేను ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లినపుడు, వినియోగ ధృవపత్రం లాంటిది ఏదైనా సాంకేతిక కారణాల వల్ల అధికారులు ఆ విధంగా చేసి ఉండవచ్చని వారు చెప్పారు. మనం అన్నీ కరెక్టుగా ఇచ్చివుంటే, ఆ రూ. 350 కోట్లు పెద్ద ఇష్యూ కాదు. ఆ రూ. 350 కోట్లు వెనుకకు తీసుకువచ్చే బాధ్యత మాపైన కూడా ఉందని, దానికోసం ప్రయత్నిస్తానని నేను తమరిద్వారా గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి శ్రీ కాలవ శ్రీనివాసులు గారూ.....

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం): అధ్యక్షా, సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజుగారు రాష్ట్రప్రయోజనాల గురించి అట్లా మాట్లాడడం కరెక్టు కాదు. ఎందుకంటే, ఇది అత్యంత వెనుకబడిన జిల్లాలకు సంబంధించిన అంశం. కేంద్రప్రభుత్వ చరిత్రలో రాష్ట్ర ఖజానాకు రూ. 350 కోట్లు జమచేసిన తర్వాత ప్రధానమంత్రి కార్యాలయం అనుమతి లేదనే ఒక కారణం చూపించి ఆ మొత్తాన్ని వెనుకకు తీసుకోవడం చాలా అన్యాయం. సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజుగారు చెప్పినట్లు నిధులను వెనుకకు తీసుకోవడం అనే దానికి కారణం వినియోగ ధృవపత్రం సమర్పించకపోవడం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో అయ్యప్పన్ కమిటీని నియమించి రూ. 7677 కోట్లు ప్యాకేజిని అనంతపురం జిల్లాకు ఇస్తామని చెప్పి వారు కూడా ఆనాడు మోసం చేశారు. బుందేల్‌ఖండ్ తరహాలో ప్యాకేజి ఇస్తామని వీరు కూడా మన రాష్ట్రాన్ని మోసం చేశారు. అత్యంత వెనుకబడిన జిల్లాల పట్ల ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తే ఆ జిల్లాలు ఎప్పుడు బాగుపడతాయి? ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు రాయలసీమ పట్ల, ఉత్తరాంధ్ర పట్ల ప్రత్యేకంగా సాగునీటి ప్రాజెక్టుల విషయంలో శ్రద్ధ తీసుకుని వాటి నిర్మాణాన్ని పూర్తిచేస్తున్నారు కాబట్టి బ్రతకగలుగుతున్నాము. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలపట్ల కేంద్రం ఇటువంటి దుర్మార్గమైన చర్యలు చేయడం మంచిది కాదు. సభ్యులు విష్ణుకుమార్‌రాజు గారు ఇప్పటికైనా కేంద్రం వెనుకకు తీసుకున్న ఆ నిధులను తెచ్చి ఇవ్వడంతో పాటు ఏవైతే విభజన చట్టంలో హామీలు ఇచ్చారో ఆవిధంగా వెనుకబడిన జిల్లాలకు నిధులు తీసుకురావడం కోసం కృషిచేయాలని నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: కూన రవికుమార్ గారు...

శ్రీ కూన రవికుమార్: అధ్యక్షా, గౌరవ సభ్యులు మన విష్ణుకుమార్‌రాజు గారు చెప్పింది ఎలా ఉందంటే, నిన్ననే ఉగాదికి నేను ఊరు వెళ్లినపుడు ఒక పెద్దామె అంది. భారతీయ జనతా పార్టీ వారు మాట్లాడిన విషయాలు చూస్తుంటే, అమావాస్య నాడు అట్టెట్టాము, పున్నమినాడు బూరెట్టాము అన్నట్లుగా ఉందని ఆమె చెప్పింది. ఈ రకమైన మాటలేంటి? రాష్ట్రవిభజన చట్టం చేసే సమయంలో ఆనాడు భారతీయ జనతాపార్టీ కూడా భాగస్వామిగా ఉంది. ఆ చట్టం పార్లమెంటులో ఆమోదం పొందినపుడు పెద్దమ్మ మాత్రమే కాదు, చిన్నమ్మ పాత్ర కూడా చాలా గణనీయంగా ఉందని చెప్పింది భారతీయ జనతా పార్టీ. శ్రీమతి సుష్మాస్వరాజ్ గారు ఆనాడు పార్లమెంటులో వారి పార్టీ తరపున నాయకురాలిగా ఉన్నప్పుడు ఆమె పాత్ర మాత్రమే కాదు, మా పాత్ర కూడా చాలా గణనీయంగా ఉందని చెప్పి, విభజన చట్టంలో పెట్టి ఆమోదించడం కోసం ఆనాడు పార్లమెంటులో తలుపులు మూసివేసి, లైట్లు ఆర్పివేసి, మీడియా ప్రసారాలను కూడా కట్‌చేసి చేయడంలో భారతీయ జనతాపార్టీ పాత్ర కూడా చాలా గణనీయంగా ఉంది. అయితే, ఆనాడు వారు అవన్నీ చేసి ఒక చట్టాన్ని రూపొందించారు.

10.00 AM

ఈ రోజు రాష్ట్రంలోని ఏడు జిల్లాలలను ఏదైతే వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించబడి ఉన్నాయో... ఉత్తరాంధ్ర ప్రాంతం, నిన్నేదో రాష్ట్ర విభజన జరిగింది కాబట్టి వెనుకబడిన ప్రాంతం కాదు, అధ్యక్షా, ఈ దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు గాని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గాని, ఉత్తరాంధ్ర ప్రాంతం మొదటి నుండి వెనుకబడిన ప్రాంతంగా గుర్తించబడి ఉంది. దానికి ఈరోజు చట్టంలో మీరు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజి పెడుతాం, లేదా ఒడిశాలోని బోలాంగీర్ జిల్లా తరహా ప్యాకేజ్ పెడుతాం అని చెప్పి.. ఈ రోజు గౌరవ సభ్యులు రవికుమార్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇంత వరకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజ్‌లో ఉత్తరాంధ్ర రాష్ట్రాలకు రూ.7వేల కోట్లు ఇచ్చారు. అలాగే ఒడిశాలో కూడా రూ.5వేల కోట్లు ఇచ్చారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2014–15 సంవత్సరం నాటి చట్టం ప్రకారం అమలు చేయాల్సినటువంటి వెనుకబడిన ప్రాంతాలన్నింటికి ఇప్పటి వరకు ఈ నాలుగు సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం నాలుగు బడ్జెట్‌లు పెడితే ఇచ్చింది ఎంత అధ్యక్షా? రూ.1050కోట్లు అని చూపిస్తున్నారు అధ్యక్షా? కేవలం ఈ రాష్ట్రానికి ఇంత వరకు వచ్చింది రూ.7వేల కోట్లు అధ్యక్షా. ఇంకా రూ.350కోట్లు గౌరవ మంత్రి గారు చెప్పినట్లుగా పీఎంఓకు తెలియకుండా విడుదల చేసింది కాబట్టి వెనుకకు తీసుకున్నారు.

ఏంటి అధ్యక్షా ఇది? యూసీలు అనేది ఎప్పుడు ఇస్తున్నారు అధ్యక్షా, ఈ రోజు భారతదేశంలో... నేనొక్కటే కేంద్రప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీరు యూసీలు అన్నీ కూడా సకాలంలో 2014-15కు సంబంధించినవి ఎవరికి సబ్మిట్ చేశారు? అధ్యక్షా, ఈ దేశ ప్రజలకు ఏమన్నా సబ్మిట్ చేస్తుందా? రాష్ట్రాలకు కూడా హక్కులు ఉంటాయి అధ్యక్షా, మీరు చట్టంలో పెట్టిన విధంగా ఈ రాష్ట్రానికి ఇవ్వాలి. ఈ రోజు ప్రభుత్వానికి ఇచ్చేటువంటి గ్రాంట్ ఇన్ ఎయిడ్ కాని, అదనపు నిధుల్లో కాదు అధ్యక్షా ఎట్టి పరిస్థితుల్లో కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు ఫెడరల్ కాన్సెప్ట్, ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది.

కాబట్టి కేంద్రప్రభుత్వం తన బాధ్యతలను తాను నిర్వర్తించాలని ఈ సభ ద్వారా డిమాండ్ చేస్తున్నాం. ఫెడరల్ స్ఫూర్తిని కాపాడాలి. ఏదైతే చట్టంలో పొందుపరచబడిన విధంగా వెనుకబడిన ప్రాంతాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఏదైతే ఇస్తామన్నారో అది ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయాల్సిన బాధ్యత ఉంది. గౌరవ ఆర్థిక మంత్రి గారిని నేను ఒకటే కోరుతున్నాను. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని అమలు చేయనప్పుడు, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని అమలు చేయనప్పుడు.. ఇటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు ఏమిటి ? కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం గమ్ముగా ఉంటారా? న్యాయ పోరాటం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందా లేదా అనేది కూడా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజల మనోభావాలను, ప్రజల సెంటిమెంట్‌ను, వెనుకబడిన ప్రాంతాల, వెనుకకు నెట్టి వేయబడిన ప్రజల తాలూకా ఆవేదన ఈరోజు ఉంది.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్..

శ్రీ కూన రవికుమార్: కాబట్టి ఈ రోజు సభ కూడా ఆలోచన చేయాలి. చట్టంలో పొందుపరచిన హామీలను అమలు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే ముందుకువచ్చి చట్టాన్ని అమలు చేసే విధంగా న్యాయస్థానాలకు వెళ్లాల్సిన అవసరం ఉందని నేను ఈ సందర్భంగా ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా లేదా గౌరవ మంత్రి గారు చెప్పాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి కె.మృణాళిని (చీపురుపల్లి): ఈ రోజు వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి బ్యాక్‌వర్డ్ ఏరియా డెవలప్‌మెంట్ ఫండ్ అనేది విభజన చట్టంలో నిర్దేశించిన అంశం. ముఖ్యమంత్రి గారు గత నాలుగు సంవత్సరాలుగా చూస్తుంటే ఉత్తరాంధ్ర జిల్లాలు అయినటువంటి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు పర్ క్యాపిటా ఇన్‌కం.. ముఖ్యమంత్రి గారు ప్రతీ మూడు నెలలకు ఒకసారి జరిపే కలెక్టర్స్

కాన్ఫరెన్స్‌లో విజయనగరం జిల్లా రూ.85వేలు, శ్రీకాకుళం జిల్లా రూ.78వేలు అనేది పర్‌క్యాపిటా ఇన్‌కం. అదే రాష్ట్రంలో ఇతర జిల్లాలు రూ.1.16లక్షలు, రూ.1.24 లక్షలు, రూ.1.30 లక్షలు వరకు ఉన్నాయి. ప్రతిసారి ముఖ్యమంత్రి గారు ఇదే గుర్తు చేస్తూ, నేతలు, అధికారులు అందరూ కూడా కష్టపడి పనిచేయాల్సిందిగా సూచిస్తున్నారు. అలాంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంవత్సరానికి రూ.50కోట్లు చొప్పున అయిదు సంవత్సరాలకు రూ.250 కోట్లు.. అందులోనే కోత వేసి ఈరోజు ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. అధ్యక్షా, దక్షిణాది రాష్ట్రాలతో చూస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 35వేలు తక్కువగా ఉంది. కనుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇతర రాష్ట్రాలు తెలంగాణా, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలతో సరిసమానంగా వచ్చే విధంగా, సరిసమానం వచ్చేంత వ రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేయూతను ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. అలాగే ఈ రాష్ట్రంలో వెనుకబడిన ఏడు జిల్లాలు ఏవైతే ఉన్నాయో ఈ ఏడు జిల్లాలకు ఇచ్చేటువంటి నిధులు మాత్రం చాలా కచ్చితంగా కేంద్రప్రభుత్వం మనస్ఫూర్తిగా ఇవ్వాల్సిందిగా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఆదినారాయణ రెడ్డి గారు, do you want to add anything?

శ్రీ సీహెచ్.ఆదినారాయణ రెడ్డి (జమ్మలమడుగు)ః అధ్యక్షా, గతంలో మా కడపజిల్లాకు బ్యాక్‌వర్డ్ డివిజన్ గ్రాంట్ ఫండ్ ఉండేది. ఈ యొక్క అనౌన్స్‌మెంట్‌తో ఆ జిల్లా కూడా ఆ విధంగా ఆగిపోయింది. దానికి తోడు ఒక సామెత "గూనికి తోపుడు గాలి". నాలుగు సంవత్సరాలకు ఒక్కొక్క జిల్లాకు నూట యాభై కోట్లు ఇచ్చింది. అదే విధంగా ఇచ్చినది వెనుకకు తీసుకోవడం చాలా బాధాకరం. తోపుడు గాలి మాదిరి వెనుకకు తీసుకుపోవడం అనేది.. "తెలియదు" అని చెబితే అది అమాయకత్వం అనుకోవాలనా, తప్పించుకోవడం అనుకోవాలనా, ఇప్పటికైనా బాల మురళీ కృష్ణ గారి పాట

"తలపు లెన్నెన్నో... కలలు కనడం..

కలలు కనగానే కన్నీరు కావడం"

అన్నట్లుంది అధ్యక్షా మా పరిస్థితి. ఒక పొరపాటుకు యుగములు పోయినట్లు.. 19 పొరపాట్లు చేశారు, 19 యుగాలు వీరు వెనుకకు పోవాలి అధ్యక్షా.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా మంత్రి వర్యులు కాలువ శ్రీనివాసులు గారు.. నేను రూ.350కోట్లు వెనుకకు తీసుకువస్తాను అంటే రాష్ట్రానికి అన్యాయం చేశాను అంటున్నారు. రూ.350

కోట్లు వస్తాయని చెబుతున్నాను.. దీనిని వక్రీకరించి చెబుతున్నారు. అబ్బా.. మాటలు వక్రీకరించడంలో మీ అంత గొప్పవారు ఎవరూ లేరు అధ్యక్షా.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారు..

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా రూ.350 కోట్లు గురించి మొన్న బడ్జెట్‌పై రిప్లై చెప్పేటప్పుడు కూడా చెప్పాను. ఎందుచేత అంటే గౌరవ బీజేపీ సభ్యులు వెళ్లి కేంద్రప్రభుత్వంతో వెరిఫై చేశామని చెబుతున్నారు. వెరిఫై చేసినప్పుడు ఆ పేపర్లు కూడా అడిగి ఉండవలసింది. అధ్యక్షా, దానిలో చాలా స్పెసిఫిక్‌గా రాసింది ఏమిటంటే పీఎంఒ ఆఫీసు క్లియరెన్స్ లేదు గనుక మేము వెనుకకు తీసుకుంటున్నాము, పీఎంఒ ఆఫీసు వాళ్లు క్లియరెన్స్ ఇచ్చిన తరువాత మళ్లీ ఇస్తామని చెప్పారు అధ్యక్షా. దీనినిబట్టి అర్ధం అవుతుంది ఏమిటంటే మొత్తం పవర్ అంతా కూడా పీఎం ఓ చుట్టూ తిరుగుతుంది. ఇది మనకు రావల్సినటువంటి రైట్. మీరేమి దాన ధర్మాలు చేసేది కాదు ఇది. మనకు రావల్సినటు వంటి రైట్. అధ్యక్షా, ఎందుచేతంటే మనకు కొన్ని సంవత్సరాలు ఇచ్చారు. 2017-18 వరకు ఇచ్చారు. ఇప్పుడు కూడా ఇవ్వవలసినటువంటి అవసరం ఉంది. It is our right as per the Re-Organization Act passed by the Parliament. పార్లమెంట్‌లో పాస్ చేసి SDF ఆ ఏడు జిల్లాలకు ఇవ్వాలనేది యాక్ట్‌లో పొందు పర్చబడింది. It is our right. అంతే గాని ఎవరి దయా దాక్షిణ్యాల నుండి వచ్చేది కాదు. ఇక్కడ పాయింట్ ఏంటంటే ఇచ్చి వెనుకకు తీసుకోవడం అనేది చరిత్రలో ఎప్పుడూ లేదు. గౌరవ సభ్యులు యూసీస్ సబ్మిట్‌చేసి ఉండకపోవచ్చు అన్నట్లుగా మాట్లాడుతున్నారు. యూసీస్ సబ్మిట్ చేయకపోతే అసలు రిలీజ్ చేయరు. రిలీజ్ చేసి వెనుకకు తీసుకోవడం అనేది కొత్త సిస్టం. అంటే పీఎంఓ ఆఫీసు చుట్టూ పొలిటికల్ పవర్ గాని, ఫైనాన్షియల్ పవర్ గాని ఏవిధంగా తిరుగుతుందో.. అంటే ఇంకెవరికీ పవర్ లేదు అధ్యక్షా.. కనీసం రాష్ట్రానికి రావల్సిన డబ్బులు ఇవ్వడానికి కూడా వాళ్లకు పవర్ లేనటువంటిదని చాలా స్పష్టంగా తెలుస్తుంది.

ఇది రావల్సింది ఎట్లానో తెలుసు. యాక్ట్‌లో ప్రొవిజన్ ఉంది. యాక్ట్‌లో ప్రొవిజన్ చేసిన తరువాత ఏడు జిల్లాలకు డబ్బులు కావాలన్న తరువాత స్టేట్ గవర్నమెంట్ ఒక స్కీమ్ కూడా తయారు చేశాం. ఆ స్కీమ్‌లో ఎస్‌డీపీ కింద స్కీమ్ తయారు చేసి వెంటనే మేము పంపించడం జరిగింది. పంపించిన దాని ప్రకారం రూ.24,350కోట్లు పథకాలు అన్నీ కూడా తయారు చేసి మనకు ఇంత డబ్బు రావల్సినటువంటి అవసరం ఉంటుంది. ఆ నిధులు ఇస్తే ఏడు జిల్లాలలో ఉండేటువంటి వెనుకబడిన

ప్రాంతాలన్నీ కూడా అన్ని చోట్లా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. దాంట్లో కనీసం ఇప్పటి వరకు ఇచ్చింది రూ.1050కోట్లు, ఇంకా రూ.350కోట్లు ఇవ్వాలి. ఈ విధంగా ఇవ్వాలని కూడా ఈ సభా ముఖంగా మీ ద్వారా మళ్లీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ కూడా చేస్తున్నాం. ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం పంపించినటువంటి ప్రపోజల్ రూ.2,43,502కోట్లను ఆమోదించాలని మళ్లీ ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

అదే విధంగా రెండవది, ప్రకాశం జిల్లా గురించి చెప్పారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి రాశాము. ఎందుచేత అంటే అది కూడా చాలా వెనుకబడిన జిల్లా. వెనుకబడిన జిల్లాల జాబితాలో ఆ జిల్లా మిస్ అయింది. ఇది చేర్చాలి. ఎందుచేతంటే తెలంగాణాలో పది జిల్లాలు చేర్చారు, మన రాష్ట్రంలోని ఏడు జిల్లాలు చేర్చారు. ఈ జిల్లాను కూడా వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చండని చెప్పడం జరిగింది. అదే విధంగా లీగల్ యాక్షన్ గురించి మాట్లాడారు. ఇప్పుడు పొలిటికల్ ఫైట్ నడుస్తోంది. పార్లమెంట్‌లో నడుస్తోంది, ఇక్కడ స్టేట్‌లో కూడా నడుస్తోంది. అందుచేత మనకుండేటువంటి అవెన్యూస్ ఏదైతే ఉన్నాయో వాటన్నింటినీ కూడా ఉపయోగించుకుంటాము. అల్టిమేట్‌గా కోర్టుకు వెళ్లే పరిస్థితికి వస్తే కచ్చితంగా చట్టాన్ని అమలు చేసే విధంగా పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ఆ చర్యలు కూడా తీసుకోడానికి ప్రభుత్వం ఏమీ వెనుకాడదు.

10.10AM.

MR. SPEAKER: Question No.3816 (88) Minister for Marketing and Fisheries.

ప్రశ్న నెం.3816 (88) విడవలూరు మండలంలో మిని ఫిషింగ్ హార్బరు

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి – ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన మార్కెటింగ్ మరియు పశు సంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) విడవలూరు మండలం రామచంద్రాపురం పంచాయతీలో మిని ఫిషింగ్ హార్బర్‌ను ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

బి) అయితే, ఎప్పటిలోగా అనుమతులు లభిస్తాయి మరియు నిధులు విడుదల అవుతాయి?

గౌరవనీయులైన మార్కెటింగ్ మరియు పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి (శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి) గారి సమాధానం

ఎ) అవునండీ.

బి) సాంకేతిక బృందం పరిశీలిన తరువాత ఇది సాధ్యం కాదని పేర్కొనింది. అందువల్ల ఈ ప్రతిపాదనను విరమించడమైనది.

అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానం వాస్తవమే. ప్రపోజల్ రావడం వాస్తవమే. రెండవ దానికి సమాధానం టెక్నికల్ కమిటీ వాళ్లు CICEF మరియు Vapco అనే సంస్థ ఇక్కడైతే ఆ ప్రతిపాదన సూటబుల్ కాదని చెప్పడంతో అది విరమణ జరిగింది. దానికి ఆల్టర్‌నేటివ్ కూడా ఒకటి తయారుచేస్తున్నాం. ఇది రెండవ ప్రశ్నకు సమాధానం.

మిష్టర్ స్పీకర్ః పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు)ః అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో మా కోవూరు నియోజకవర్గం ప్రజలు కృష్ణపట్నం పోర్టు నిర్మాణం వల్ల అక్కడున్నటువంటి మత్స్యకార గ్రామాలు దాదాపు 10,000 నుంచి 12,000 మంది మత్స్యకారులు వారి జీవన వృత్తి సముద్రంలోకి వెళ్లి వేటాడటం, వచ్చిన సంపదను అమ్ముకోవడం, జీవించడమే వాళ్ల వృత్తిగా ఉన్న పరిస్థితి. మరి ఈ పరిస్థితిలో వాళ్లు సముద్రంలోకి పోయేందుకు ఎటువంటి అవకాశమూ లేక 30, 35 కిలోమీటర్లు తిరిగి అక్కడి నుంచి సముద్రంలోకి పోయే పరిస్థితి ఉంది. బోట్లు ఒడ్డుకు రావడం లేదు, ఒడ్డుకు వచ్చిన బోట్లు సముద్రంలోకి వెళ్లే పరిస్థితి లేదు. కాబట్టి మీద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేసేదేమంటే కచ్చితంగా, ఆ ప్రాంతంలో మినీ ఫిషింగ్ హార్బర్‌ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దానికి సంబంధించి గౌరవ మంత్రిగారు తప్పనిసరిగా నిర్ణయం తీసుకుని.... ఈరోజు ఒకటే, ప్రత్యేకంగా కృష్ణ పట్నం పోర్టు నుంచి కూడా నిధులు వచ్చినప్పుడు, ఆ నిధుల నుంచి కూడా వాళ్లు ఆ ప్రాంతంలో మరమ్మతులు నిర్వహించి బోట్లు పోయే వెసులుబాటును కూడా తక్షణమే కల్పించాల్సిన అవసరం ఉంది. ఈరోజు మినీ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయటంలో కొంత జాప్యం జరిగినప్పుడు కూడా, తాత్కాలికంగా ఏర్పాటుచేసేదానికోసం కృష్ణపట్నం పోర్టు అధికారులతో మాట్లాడి, తప్పనిసరిగా ఆ ప్రాంతంలో మరమ్మతులు చేపట్టి బోట్లు సముద్రంలోకి పోయేదాని కోసం, సముద్రంలోకి పోయిన బోట్లు తిరిగి వచ్చేదాని కోసం దరిదాపు 10 నుంచి 12 గ్రామాలు ఆ చుట్టుపక్కల ప్రాంతంలో ఉన్న

పరిస్థితి. అవి పూర్తి స్థాయిలో మత్స్యకార గ్రామాలు. మత్స్యకారులు దానిపైనే ఆధారపడి జీవిస్తున్న పరిస్థితి. కచ్చితంగా ఈ మినీ ఫిషింగ్ హార్బర్‌ని ఆ ప్రాంతంలో ఏర్పాటుచేసి తప్పనిసరిగా మత్స్యకారులను ఆదుకోవాలని చెప్పి ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: సత్యప్రసాద్‌గారు.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (రేపల్లె): థాంక్యూ అధ్యక్షా. మా నియోజకవర్గంలోని నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ గురించి. కొన్ని దశాబ్దాల క్రితం నుంచీ ఈ ఫిషింగ్ హార్బర్ ఉండటం జరుగుతోంది. అక్కడ మత్స్య సంపద ఎక్కువగా ఉండటం మూలాన వివిధ జిల్లాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి కూడా ఎక్కువమంది మత్స్యకారులు అక్కడికి వచ్చి స్లింటర్లు పట్టుకోవడం, అదేవిధంగా అదే చిన్న హార్బర్‌లోనే పార్క్ చేసుకుని వారియొక్క సంపదను అమ్ముకోవడం జరుగుతోంది. అయితే బెర్తులు సరిపోక, ఆ పడవలన్నీ కూడా ఒకరిమీద ఒకరు పెట్టుకొని అవన్నీ గుద్దుకుని డ్యామేజ్ అవ్వడం జరుగుతోంది. ఆ యొక్క మౌత్ ఎంట్రీ కూడా చాలా చిన్నదిగా ఉండటం మూలాన దానిని డ్రెజ్జింగ్ చేయాలని చెప్పి గతంలో మేము కూడా చెప్పాము. అప్పుడు గౌరవ మంత్రివర్యులు ఇక్కడ ఆల్‌రెడీ సర్వే చేయించాము, రూ.250 కోట్లతో "సాగరమాల" అని సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపించాము, అది రావచ్చు అని చెప్పారు. ఇప్పుడు కేంద్రప్రభుత్వం మనకు డబ్బులు ఇవ్వట్లేదు కాబట్టి రాష్ట్రప్రభుత్వమే ఏదోఒకటి RIFD నుంచో, దేనినుంచో దానిని డబుల్ చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే ఇప్పుడు నాలాంటి సైజు ఉన్న ఒక మనిషి స్మాల్ షర్ట్ వేసుకుంటే ఎలా ఇబ్బంది పడతానో అలాంటి పరిస్థితి అక్కడి నిజాంపట్నం హార్బర్‌లో ఉంది. అన్ని పడవలు ఉండటం వలన పార్క్ చేసుకునేదానికి ఇబ్బందిగా ఉంది. తప్పకుండా నిజాంపట్నం హార్బర్ పై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరతున్నాను.

మిస్టర్ స్పీకర్: వర్మగారు.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం): అధ్యక్షా, మాకు కూడా ఫిషర్‌మెన్ బెల్టు ఎక్కువగా ఉంది. మరి ఓవరాల్‌గా అటు తుని నుంచి ఇటు కాకినాడ వరకూ కూడా చాలా గ్రామాలున్నాయి. వేలాది మంది ఉన్నారు. దగ్గరదగ్గర బోటు ల్యాండింగే 2,400. అదేవిధంగా డ్రెడ్జింగ్, మౌత్ మూసుకుపోవడం వల్ల బోటులు కూడా లోపలికి రాని పరిస్థితి. ఆల్‌రెడీ చేపలు కూడా

పొడవుతున్నాయి. మరి మంత్రిగారు మా జెట్టీకి జనవరి, ఫిబ్రవరిలో టెండర్లు పిలుస్తామని చెప్పారు. మరి అది ఎప్పుడు పిలుస్తారు, ఏంటీ అని, మత్స్యకారులను ఆదుకోవాలని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్: మినిష్టరుగారు.

శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి: అధ్యక్షా, శ్రీనివాసులురెడ్డిగారు చెప్పినట్లు వాస్తవానికి 12 గ్రామాలు కాదు. దాదాపు 15 గ్రామాలు ఉన్నాయి. దాదాపు 10,000 మందికి ఇబ్బందికరంగా ఉండే విషయం వాస్తవం. దానికి ఆల్టర్‌నేటివ్‌గా పక్కనుండే కోవూరు నియోజకవర్గానికి బదులు కావలి నియోజకవర్గంలో జువ్వలదిన్నె అనే గ్రామం దగ్గర రూ.242 కోట్లతో కేంద్రప్రభుత్వం వాళ్లు సపోర్ట్ చేస్తామన్నారు. దానికి "సాగరమాల" కింద వర్మగారు గాని, సత్యప్రసాద్‌గారు గాని వీళ్లు చెప్పినట్లు, మచిలీపట్నం, కాకినాడ, విశాఖపట్నం, చీరాల మరియు నెల్లూరు దగ్గర. 5 చోట్ల సాగర మాల కింద, ఒకటి చీరాలది అయితే సాగరమాల కింద కాకుండా నీతి ఆయోగ్ కింద టోటల్‌గా బడ్జెట్ కూడా ఇస్తామని లెటరు కూడా ఇచ్చారు. ఏప్రిల్‌లో ఇస్తామని అంటున్నారు. కాకపోతే ఈ రాజకీయ సమీకరణాల్లో. ఇప్పుడు రూ.350 కోట్లు ఇచ్చినట్టు ఇచ్చి వెనుకకు తీసుకున్నట్టు చేస్తే తప్ప, వాళ్లు ధర్మంగా చేస్తే 100 శాతం, 5 సెంటర్లకు ఈ ప్రతిపాదన కన్‌ఫర్మేషన్ అవుతుంది. అది వాస్తవం. శ్రీనివాసులురెడ్డిగారికి మరొక సమాధానం ఏమంటే ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు రాష్ట్ర ప్రభుత్వమే రూ.12 కోట్లతో ప్రతిపాదన కూడా పూర్తయింది. రేపటి నెలలో టెండర్లు కూడా పిలిచే కార్యక్రమం ఉంది.

MR. SPEAKER: Question No.3564 (80) Minister for Industries.

ప్రశ్న నెం.3564(89) **మదనపల్లిలో పరిశ్రమల స్థాపన**

డా. దేశాయ్ తిప్పారెడ్డి – ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) చిత్తూరు జిల్లాలో అత్యంత వెనుకబడిన పశ్చిమ మండలాలలో పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకోసం ప్రభుత్వం తీసుకున్న / తీసుకునే చర్యలు ఏమిటి?

బి) ముఖ్యంగా అతి పెద్ద రెవెన్యూ డివిజను అయినట్టి మదనపల్లిలో ఏవేని పరిశ్రమలను స్థాపించబోతున్నారా?

సి) మదనపల్లి మరియు దాని పరిసర ప్రాంతాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ప్రైవేటు రంగం నుండి ప్రభుత్వానికి ఏదేని దరఖాస్తు అందిందా? అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డి) గారి సమాధానం.

ఎ) అవునండీ.

బి) అవునండీ.

సి) మదనపల్లి రెవెన్యూ డివిజనులో రూ.448 కోట్ల పెట్టుబడి, 4,880 ఉపాధి అవకాశాల వాగ్దానంతో 6 భారీ, మెగా పరిశ్రమలను మరియు రూ.130 కోట్ల పెట్టుబడి, 1283 ఉపాధి అవకాశాల వాగ్దానంతో 70 ఎంఎస్ఎంఇలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది.

సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వివిధ శాఖల నుండి సత్వర ఆమోదాలు ఇవ్వడం మరియు ప్రభుత్వ విధానాలు వంటి వాటి క్రింద ప్రోత్సాహకాలను మంజూరు చేయడం ద్వారా పరిశ్రమలను నెలకొల్పడంలో పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది.

మిష్టర్ స్పీకర్: చాంద్ బాషా.

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి): ధన్యవాదాలు అధ్యక్షా, సంతోషం. మా రాయలసీమ జిల్లాలో, చిత్తూరు జిల్లాలో అత్యధికంగా పరిశ్రమలు వచ్చాయి. దానికి పెట్టుబడులు పెట్టడానికి భారీగా వచ్చారు. తిరుపతి కూడా ఒక పారిశ్రామిక ఓడగా తీర్చిదిద్దిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మా అనంతపురం జిల్లా ఎడారి జిల్లా. అలాంటి ఎడారి జిల్లాలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి మీద నమ్మకంతో మా జిల్లాకు అతి పెద్ద కార్లు ఫ్యాక్టరీ అయిన కియా కార్ల ఫ్యాక్టరీ ఎడారి జిల్లాకు రావడం కూడా చాలా సంతోషం. ఇది ముఖ్యమంత్రిగారి కృషి వల్ల అయిందని చెప్పక తప్పదు. కానీ గత ప్రభుత్వంలో మా అనంతపురం జిల్లాలో, మరీ ముఖ్యంగా నా నియోజకవర్గానికి పక్కనే Odyssey Science City అని చెప్పి ఆనాడు రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలో 25

లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి, ఇది ఒక పెద్ద సిటీ కాబోతుందని చెప్పి అది ఎంత అద్భుతంగా చూపించారంటే, ప్రజలందరూ కూడా నమ్మి చాలామంది భూములను కొనుగోలు చేసి, నష్టపోయి, ఆత్మహత్యలు చేసుకునే సందర్భాలు చూశాం. కానీ ఈరోజు ముఖ్యమంత్రిగారి మీద నమ్మకంతో మన జిల్లాకు పెద్ద పెద్ద పరిశ్రమలు వస్తున్నాయి. (బెల్స్) కానీ మా నియోజకవర్గంలో ఎక్కువ శాతం వలసలు వెళ్తున్నారు. కాబట్టి వలసలను నివారించాలంటే ఎడారి జిల్లాలో, నా నియోజకవర్గం అత్యంత వెనుకబడిన నియోజకవర్గం కదిరి నియోజకవర్గం. బెంగళూరుకు అతి సమీపంలో ఉంది. కాబట్టి పెట్టుబడులు పెట్టడానికి కూడా మంచి అవకాశం ఉంది. దీనిని మంత్రిగారి ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, మా నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపన కోసం ప్రాముఖ్యతను ఇచ్చి పరిశ్రమలను స్థాపించేందుకు ప్రయత్నం చేయాలి.

MR. SPEAKER: Please..

శ్రీ అత్తర్ చాంద్ బాషాః అధ్యక్షా, ఒక్క నిమిషమే. మరీ ముఖ్యంగా, మంత్రిగారు కూడా మొన్న MSME కింద చిన్న చిన్న పరిశ్రమలను స్థాపించామని చెప్పారు. కదిరి నియోజకవర్గంలో కూడా APIIC ద్వారా 80 ఎకరాల స్థలం ఆల్‌రెడీ కొనుగోలు చేసి ఉంది. MSME ద్వారా గాని, లేకపోతే పెద్ద పెద్ద పరిశ్రమలు కూడా.. పరిశ్రమలకు అనువైన స్థలం ఉంది, నీళ్లు ఉన్నాయి. కాబట్టి, కర్ణాటక, బెంగళూరు ఎయిర్‌పోర్టులకు అతి దగ్గరలో ఉంది కాబట్టి మీరు అవకాశం తీసుకుని పరిశ్రమలు స్థాపించాలని కోరుకుంటున్నాను.

10.20 AM

మిస్టర్ స్పీకర్ ః పల్లె రఘునాథ రెడ్డి గారూ.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి ః అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అత్యున్నతమైన పాలసీలు, Industrial Policy, Electronic Policy, I.T. Policy, MSME Policy, Single Window System పరిశ్రమలకు రావలసిన 22 అనుమతులు మూడు వారాల్లో ఇచ్చే ప్రక్రియ ఉండడం వల్ల గానీ Ease of doing business లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉండడమే కాకుండా ప్రయివేటు రంగంలో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండే రాష్ట్రాల్లో మూడవ రాష్ట్రంగా మన రాష్ట్రం ఉన్నందుకు మంత్రి గారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

వెనుకబడిన జిల్లా చిత్తూరు జిల్లాకు సంబంధించిన ప్రశ్న కాబట్టి, చిత్తూరు జిల్లాలో వెనుకబడిన నియోజకవర్గాలు మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి, పుంగనూరు, పలమనేరు, కుప్పం, ఈ వెనుకబడిన ప్రాంతాలకు భాగస్వామ్య సదస్సులు విశాఖపట్నంలో జరిగిన ఎంఓయూల్లో ఎన్ని ఎంఓయూలు వచ్చాయి, ఎంత పెట్టుబడి పెడుతున్నారు, ఎంతమందికి ఉపాధి కల్పిస్తున్నారు? అదేవిధంగా పక్కన ఉన్న అనంతపురం జిల్లాలో కూడా ఎన్ని ఎంఓయూలు వచ్చాయి, ఎంత పెట్టుబడి పెడుతున్నారో తెలపాలని కోరుతున్నాను.

రెండోది, ఈ వెనుకబడిన పడమటి మండాలాల్లో టమోట పంట చాలా ఎక్కువగా పండుతోంది. అక్కడ టామోటా ప్రాసెసింగ్ యూనిట్ పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? మూడవది, మదనపల్లిలో ఆటోమోబైల్స్‌కు సంబంధించిన వాళ్లు చాలా ఎక్కువగా ఉన్నారు. ఆటోమోబైల్స్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. Lorry Body Building, Welders, Painters, Electricians, Tinkers, Re-winders ఎక్కువగా ఉన్నారు. వీరందరికీ ఉపయోగపడేవిధంగా అక్కడ ఆటో నగర్ ఏర్పాటుచేసే ప్రయత్నం ప్రభుత్వం ఏమైనా చేస్తుందా, వీటికి సమాధానాలు చెప్పాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డి (పలమనేరు): అధ్యక్షా, గౌరవ సభ్యులు రఘునాథ రెడ్డి గారు మొత్తం ఎంఓయూల గురించి అడిగారు. మదనపల్లి రెవెన్యూ డివిజన్లో దాదాపు రూ.448 కోట్ల పెట్టుబడి పెట్టాలని, 4880 మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని, రూ.138 కోట్ల పెట్టుబడితో 1283 మందికి ఎంఎస్ఎంఈల ద్వారా కూడా ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మొన్ననే కొన్ని ఎంఓయూలు చేయడం జరిగింది.

అదేవిధంగా రెవెన్యూ డివిజన్ పరిధిలో చాలా పరిశ్రమలు తీసుకొరావడం జరిగింది. అందులో ప్రధానంగా Britannia Industry కి సంబంధించి దాదాపు రూ.145 కోట్లతో 1,000 మందికి ఉపాధి, Gokuldas కి సంబంధించి దాదాపు రూ.180 కోట్ల పెట్టుబడితో 4,000 మందికి ఉపాధి, Shahi Exports కి సంబంధించి దాదాపు రూ.143 కోట్ల పెట్టుబడితో 4,000 మందికి ఉపాధి, Kurlon కి సంబంధించి దాదాపు రూ.250 కోట్ల పెట్టుబడితో 1,000 మందికి ఉపాధి, SRK Foods కి సంబంధించి దాదాపు రూ.100 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉపాధి, Vyshnavi Food Park కి సంబంధించి దాదాపు

రూ.200 కోట్ల పెట్టుబడితో 1,500 మందికి ఉపాధి, Parley Biscuit కి సంబంధించి దాదాపు రూ.150 కోట్ల పెట్టుబడితో 200 మందికి ఉపాధి, Aurobindo Milks కి సంబంధించి దాదాపు రూ.250 కోట్ల పెట్టుబడితో 5,000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది.

అదేవిధంగా వెనుకబడిన ప్రాంతాల్లో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ల గురించి సభ్యులు కోరారు. దానికి సంబంధించి Krishi Star అనే సంస్థ ఇప్పుడు మహారాష్ట్రంలో బాగా నడుస్తోంది. వారితో మాట్లాడాం, వారు త్వరలో ఇక్కడ ఏర్పాటు చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు. మదనపల్లి రెవెన్యూ డివిజన్ ఎక్కువగా టమోటా పండించే ప్రాంతం. అది కూడా లోకల్ వెరైటీ ఎక్కువగా పండిస్తారు. వాటిని ప్రాసెసింగ్ చేసి చైనా దేశానికి ఎక్స్‌పోర్ట్ చేయాలని ఆలోచన చేసి ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది.

అదేవిధంగా సభ్యులు చాంద్ భాషా గారి ప్రశ్న కాకపోయినా కూడా పక్క జిల్లాల గురించి అడిగారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు తీసుకొరావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారు. దాదాపు ఇప్పటివరకు 96 నియోజకవర్గాల్లో 8400 ఎకరాల భూమిని కూడా గుర్తించారు. అదేవిధంగా కదిరిలో కూడా ఎంఎస్ఎంఈ పార్కు చేయాలని సభ్యులు కోరుతున్నారు. తప్పకుండా దానిని కూడా దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No. 3571, Minister for Industries.

ప్రశ్న నెం.3571(90) **చర్మ పరిశ్రమ కోసం శిక్షణా కేంద్రం**

శ్రీ బొబ్బిలి చిరంజీవులు – ఎమ్మెల్యే

గౌరవనీయులైన పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) తోళ్ల పరిశ్రమను అభివృద్ధి చేయుటకు విజయనగరం జిల్లా, పార్వతీపురంలో శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;

బి) ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, శిక్షణా కేంద్రానికి సంబంధించిన సదరు భూమి అన్యాక్రాంతానికి గురి అయినదా; అయితే, దానికి సంబంధించిన వివరాలేమిటి;

సి) అయితే, పార్వతీపురంలోని తోళ్లు పరిశ్రమను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డి) సమాధానం :

ఎ) అవునండీ, వాస్తవంగా, శిక్షణా మరియు ఉత్పత్తితో కూడిన కేంద్రాన్ని స్థాపించుటకు 2005వ సంవత్సరంలో రూ.15.76 లక్షల మొత్తం వ్యయంతో, విజయనగరం జిల్లా, పార్వతీపురం మండలం, అడ్డపుశీల గ్రామంలోని సర్వే నెం. 241/పి లోని భూమి నందు 'లిడ్‌కాప్' భవనాన్ని నిర్మించినది. అయినప్పటికీ, నిధుల కొరత వలన యంత్ర సామాగ్రిని సమకూర్చుకోలేక పోవడమయింది. అప్పటి నుండి శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయలేకపోయింది.

బి) లేదండీ.

సి) రాష్ట్రంలో తోళ్ల రంగం మొత్తాన్ని అభివృద్ధి చేయటంకోసం లిడ్‌కాప్ సంస్థ తోళ్ల విధానాన్ని రూపొందించింది. ఈ విధానం క్రింద చర్యలను చేపట్టడమవుతుంది.

మిస్టర్ స్పీకర్ : చిరంజీవులు గారూ.

శ్రీ బొబ్బిలి చిరంజీవులు (పార్వతీపురం): ధన్యవాదాలు అధ్యక్షా, 2005వ సంవత్సరంలో చర్మకారుల కోసం ఒక పరిశ్రమను స్థాపించాలని. . . పార్వతీపురం నా నియోజకవర్గం, అడ్డపుశీల వద్ద కొంత భూమిని సేకరించడమన్నది వాస్తవామేనా? అయితే ఆ భూమి అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా.. అప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేయడం వల్ల, నేడు మన గౌరవ ముఖ్యమంత్రి దళితులపట్ల ఉన్న అభిమానంతో, వారిని అభివృద్ధిపరచాలన్న ఉద్దేశంతో 'LIDCAP' Chairman Eriction Babu ను పార్వతీపురం మండలానికి పంపడం జరిగింది. వారు అడ్డపుశీల గ్రామాన్ని దర్శించిన తరువాత నాకు ఫోన్ చేశారు. చిరంజీవులు మీ ప్రాంతంలో లిడ్‌కాప్ పరిశ్రమను పెట్టాలనుకుంటున్నాం, ఈ భూమి మీకు ఉందా, తెలుసా అని అడిగితే, 'లేదు' అని చెప్పాను.

గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే వెనుకబడిన జిల్లా పార్వతీపురం నియోజకవర్గంలో తోళ్ల పరిశ్రమను స్థాపించడం కోసం ప్రభుత్వపరంగా త్వరితగతిన చర్యలు చేపట్టి నిరుద్యోగ యువకులైన ఎస్సీ కులాల వారికి బలం చేకూర్చవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ ఎస్.అమరనాథ్ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు కోరినట్లు 2001-02లో 'మలుపు' అనే కార్యక్రమాన్ని ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారు తీసుకున్నారు. ఆ సందర్భంలోనే ఆ భూమిని తీసుకోవడం గానీ, దానికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా దీని ద్వారా శిక్షణా మరియు ఉత్పత్తి కేంద్రాలను తయారుచేసి తోళ్ల పరిశ్రమను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తీసుకోవడం జరిగింది. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. దానికి సంబంధించి ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో రూ.2 కోట్లకు పైగా కూడా బడ్జెట్‌ను కేటాయించలేదు. ఈ సంవత్సరం దానికి సంబంధించి దాదాపు రూ.90కోట్లు బడ్జెట్‌లో కేటాయించాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.40 కోట్లు, కేంద్రం నుంచి రూ.50 కోట్లు చేశాం. దీనికి సపరేట్‌గా ఒక పాలసీని కూడా తీసుకొస్తున్నాం. ఆ పాలసీ ద్వారా లిడ్‌కాప్‌కు సంబంధించిన సంస్థ ద్వారా ఆ శిక్షణ గానీ, ఉత్పత్తి కార్యక్రమాలు గానీ తీసుకొరావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR.SPEAKER: Short Notice Question No.218, Minister for Irrigation.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.218(90-A)

శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ -ఎమ్మెల్యే

గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) పెదకూరపాడు నియోజక వర్గంలోని అమరావతి, ధరణికోట వద్ద పుష్కర ఘాట్ల నిర్వహణను ఏదేని ఇతర శాఖకు ఇంతవరకు ప్రభుత్వం అప్పగించని విషయం వాస్తవమేనా;

బి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు) సమాధానం

ఎ) అవునండీ, పెద్దకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి, ధరణికోట వద్ద పుష్కర ఘాట్ల నిర్వహణను ఏదేని ఇతర శాఖకు ప్రభుత్వం ఇంతవరకు అప్పగించని విషయం వాస్తవమే.

ఒప్పంద నిబంధన ప్రకారంగా, పని పూర్తి చేసిన తేది నుండి లోపాల భాధ్యత గడువు 24 నెలలు. అమరావతి ఘాట్ లోపాల బాధ్యత గడువు 20-06-2019 వరకు ఉంది. ధరణికోట ఘాట్ పని పురోగతిలో ఉంది. లోపాల బాధ్యత గడువు పూర్తయిన తరువాత ఘాట్లను పర్యాటక శాఖ / సంబంధిత పంచాయితీలకు అప్పగించడమవుతుంది.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

కృష్ణానది పుష్కరాలు 2016 ఆగస్టు నెలలో 12వ తేదీ నుంచి 23 తేదీ వరకు జరిగాయి. పెదకూరపాడు నియోజక వర్గంలోని అమరావతి, ధరణికోట వద్ద పుష్కర ఘాట్ల నిర్వహణను, భక్తులు, యాత్రికులు కృష్ణానదిలో పుణ్యస్థానాలు ఆచరించే నిమిత్తం గుంటూరు జిల్లా పరివాహక ప్రాంతమనగా కృష్ణా నది కుడిగట్టు వెంబడి, అమరావతి గ్రామం నుంచి పెనుమూడి గ్రామం వరకు 63 స్నానఘట్టాల నిర్మాణానికి రూ.50కోట్లతో చేపట్టి సకాలంలో పూర్తిచేయడం అయ్యింది. అమరావతి ఘాట్ పనులు మరియు ధరణికోట ఘాట్ పనులు 20-06-2017 నాటికి పూర్తి కాబడ్డాయి. ధరణికోట ఘాట్‌లో ఆలయంలోకి భక్తులు సులువుగా ప్రవేశించుటకు ప్రతిపాదించిన రివర్ ఫ్రంట్ పని 85 శాతం పూర్తి అయ్యింది. ఇంకా 15 శాతం పనులు జరగవలసి ఉన్నది. కృష్ణా జిల్లా పరివాహక ప్రాంతమనగా కృష్ణానది ఎడమగట్టు వెంబడి ముత్యాల గ్రామం హంసలదీవి గ్రామం వరకు 57 స్నాన ఘట్టాలను రూ.177.69 కోట్లతో చేపట్టి సకాలంలో పూర్తి చేయబడింది. సదరు స్నాన ఘట్టాలు కృష్ణానది పుష్కర సమయంలో యాత్రికులు పుణ్యస్నానం ఆచరించుటకు ఎంతో ఉపయోగపడ్డాయి. స్నానాల ఘట్టాల నిర్మాణం పూర్తి అయిన తరువాత రెండు సంవత్సరాల వరకు వాటి మెయింటెనెన్స్ నిర్వాహణ బాధ్యత అనగా కట్టడాల నిర్మాణంలో ఏవైనా లోపాలు ఉన్నయెడలా సదరు గుత్తేదారు వాటిని సరిచేయాల్సి ఉన్నది. సదరు కాల పరిమితి ఆగష్టు 2018 నాటికి పూర్తి అగును. కృష్ణా, గుంటూరు జిల్లాలో నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన స్నాన ఘట్టాల పారిశుద్ధ నిర్వాహణ బాధ్యతను సంబంధిత గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాలు నిర్వర్తించాల్సి ఉన్నది.

10.30AM

మిస్టర్ స్పీకర్ : శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ గారు.

శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ (పెదకూరపాడు): అధ్యక్షా, ఈ పుష్కర ఘాట్లు పుష్కరాలు సమయంలోనూ లేక పండగల సమయంలో కాకుండా, కృష్ణానది ఒడ్డున ఉండటం, జ్ఞానబుద్ధ ప్రాజెక్టుకి ఆనుకొని ఉండటం, టూరిజం వల్ల వసతి గృహాలకు ఆనుకొని ఉండటం, ప్రతీరోజు జ్ఞానబుద్ధ ప్రాజెక్టు

చూడటం కోసం గానీ, సాయంత్ర సమయంలో అక్కడ ప్రాంత ప్రజలు కృష్ణానది ఒడ్డున ఉన్న మెట్ల పైన కూర్చొని ఆహ్లాదాన్ని పొందడం కోసం ఎక్కువగా రావడం జరుగుతోంది. ఈ పుష్కర ఘాటు ఒక కిలోమీటరన్నర ఉంది. దీనిని కోట్ల రూపాయలతో ప్రభుత్వం వెచ్చించింది కానీ సాయంత్ర సమయంలో కొంతమంది అల్లరిమూకలు అక్కడే మద్యం సేవించి బాటిల్స్‌ని పగలకొట్టడం వంటివి చేస్తున్నారు. అక్కడ మెయింటినెన్స్ అనేది పూర్తిగా లేకపోవడం వల్ల అక్కడకు వచ్చే పర్యాటకులు గానీ, అదేవిధంగా ఆహ్లాదం కోసం వచ్చే పరిసర ప్రాంత ప్రజలు గానీ అనేక ఇబ్బందులకు గురి అవ్వడం జరుగుతోంది. ఈరోజు అక్కడ అనేక కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి పర్యాటక కేంద్రంగాను, అక్కడ బోటు షికారు గానీ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నా కూడా ఎటువంటి కార్యక్రమాలు అక్కడ జరగకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వాటిని ఏవిధంగా పరిష్కరిస్తారని మీ ద్వారా మంత్రి వర్యులను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): గౌరవ సభ్యులు శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్‌గారు చాలా శ్రద్ధ పెట్టి ఆ ఘాట్ల నిర్మాణం ప్రారంభించడానికి, అక్కడ సిబ్బంది గానీ, ప్రజా ప్రతినిధులు గానీ ఆ సమయంలో చాలా బాగా పనులు చేశారు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా తప్పకుండా గ్రామ పంచాయతీలకు, సంబంధిత పురపాలక సంఘాలకు నిర్వహణ బాధ్యతలు పెట్టాం. అదేవిధంగా టూరిజం శాఖ కూడా జ్ఞానబుద్ధ కింద బ్రహ్మాండంగా ఆ ప్రాజెక్టు నిర్వహిస్తూ ఉంది. గౌరవ సభ్యులు చెప్పిన సూచనలను దృష్టిలో పెట్టుకొని అక్కడ మెయింటినెన్సు గానీ, వచ్చే భక్తులకు గానీ, యాత్రికులకు గాని ఎటువంటి ఇబ్బంది లేకుండా తప్పకుండా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులను ఆదేశిస్తాం.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.225 (మినిస్టర్ ఫర్ ఇండస్ట్రీస్)

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.225(90– B)

శ్రీ శ్రీరాం రాజగోపాల్ – ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అధిక పరిమాణంలో ప్రభుత్వ భూమి లభ్యంగా ఉందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా;

బి) అయితే, జగ్గయ్యపేట నియోజక వర్గంలో ఫార్మాసిటీని నెలకొల్పే ప్రతిపాదన ఏదైనా ఉందా;

సి) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి) గారి సమాధానం

ఎ) పారిశ్రామిక పార్కును నెలకొల్పడానికి జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురం గ్రామంలో 386.93 ఎకరాలను ఎ.పి.ఐ.ఐ.సి గుర్తించింది.

బి) లేదండీ.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్: శ్రీ శ్రీరాం రాజగోపాల్ గారూ.

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) (జగ్గయ్యపేట): ధన్యవాదాలు అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ మా నియోజకవర్గంలో జయంతిపురం మండలంలో ల్యాండ్‌ని ఐడెంటిఫై చేసినందుకు ధన్యవాదాలు. ప్రత్యేకంగా మంత్రిగారిని కోరేది, ఔషధాలు తయారు చేసే పరిశ్రమ మా దగ్గర ఏర్పాటు చేస్తున్నారు. దానికి మంచి డిమాండ్ ఉంది. మాకు ప్రభుత్వ భూమి ఉంది. కావాల్సిన నీరు, పక్కనే కృష్ణా నది ఉంది. ప్రత్యేకంగా దేశ వ్యాప్తంగా మందుల తయారికి బాగా డిమాండ్ ఉంది. విదేశాలకు ఎగుమతి చేసే అవకాశముంది. మా ప్రాంతంలో ఫార్మా పరిశ్రమలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది కాబట్టి నిరుద్యోగులకు కూడా ఎక్కువగా ఉద్యోగాలు ఇచ్చే అవకాశముంటుంది. ముఖ్యమంత్రి గారి ఆలోచన కూడా ప్రతీ నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసే అవకాశముందన్నారు. అందువలన మా నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి మా ప్రాంత నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ ఎస్.అమరనాథ్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరినట్టు ఈ ప్రశ్న ఫార్మా పరిశ్రమలకు సంబంధించిన ప్రశ్న. దీంట్లో మూడు రకాలైనవి ఉంటాయి. మొదటిది బల్క్ డ్రగ్స్. రెండవది intermediates manufacturers, మూడవది ఫార్ములేషన్స్. మొదటి రెండింటికి కూడా heavy discharge of pollution ఉంటుంది. దీని గురించి నాకంటే కూడా మీకు చాలా బాగా తెలుసు. ఎందు కంటే అక్కడ discharge చేయడానికి పక్కన సముద్రం ఉంటే ఈజీగా పొల్యూషన్ లేకుండా చేసుకోవడా నికి అవకాశం ఉంటుంది. మూడవది ఫార్ములేషన్స్ అయితే నార్మల్‌గా దీనిని ఎక్కడైనా పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. అటువంటిది ఆల్‌రెడీ ల్యాండ్ అయితే ఐడెంటిఫై చేశారు గాని ఆ ల్యాండ్ పైన శ్రీ బుక్యా భగవాన్ నాయక్ అనే అతను హైకోర్టులో Writ Petition వేశాడు. ఆ రిట్ పైన స్టే మంజూరు చేశారు. ఆ రిట్ ఇంకా కోర్టులో పెండింగ్‌లో ఉంది. భూమికి సంబంధించి కోర్టు కేసు కంప్లీట్ అయిన తరువాత, సభ్యులు కోరిన ప్రకారం ఏదైతే ఎమ్ఎస్ఎంఈ పరిశ్రమలకు సంబంధించి ఆలోచన చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి ఆలోచన ఉందని తప్పనిసరిగా ఆ కార్యక్రమం తీసుకోవడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ః ధన్యవాదాలు అధ్యక్షా, మేము కూడా అడిగేది ఫార్ములేషన్. అందువలన మిమ్మల్నీ అడిగేది W.P.No. 2428/2009 వ సంవత్సరంలో కోర్టులో ఉంది. కానీ ఇప్పటివరకు ఏపిఐఐసి పట్టించుకోకపోవడం వల్ల గానీ, నిర్లక్ష్యం వలన గానీ కోర్టులో పెండింగ్ ఉంది. దానిని త్వరితగతంగా హైకోర్టులో dispose చేసి పరిశ్రమలను ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ ఎస్.అమరనాథ్ రెడ్డిః అధ్యక్షా, తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR.SPEAKER : Now Calling Attention Under Rule 74, Minister for Finance will make a Statement about the objections of the Wakf Board for Construction of houses in certain villages in Vishakhapatnam District.

శ్రీ యనమల రామకృష్ణుడు 01/274

"విశాఖపట్నం జిల్లాలోని కొన్ని గ్రామాలలో గృహాల నిర్మాణ కోసం వక్ఫ్‌బోర్డు చేసిన ఆక్షేపణల"కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ శాసన సభలోని 74వ నియమం క్రింద శ్రీ సత్యనారాయణ మూర్తి బండారు, ఎంఎల్ఏ, గారు ఇచ్చిన నోటీసుకు గౌరవ మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి గారు చేయు వివరణ.

సర్వే నెం. 1 నుండి 539 లో 5307.81 ఎకరాల విస్తీర్ణం గల వ్యవసాయ భూములతో దేవడ రెవెన్యూ గ్రామంలో పాలవలస, ఇస్లాంపేట, పెద్దపాలెం, చిన్నపాలెం, పిట్టవారిపాలెం మరియు నమ్మిదొడ్డి అనే 6 (ఆరు) శివారు గ్రామాలు ఉన్నాయని సమర్పించడమయింది.

2. దేవడ రెవెన్యూ గ్రామం దాని శివారు లోని పై వ్యవసాయ భూములు విశాఖపట్నంలో హజరత్ ఇషక్ మదనియ ఔలియారాహ్ దర్గాకు చెందిన ఆస్తులు. సదరు ఆస్తులను 30-11-1961 తేదీగల ఆంధ్రప్రదేశ్ గెజిటు నెం.47-పార్టు-II వరుస సంఖ్య-100 పేజీ నెం. 1352 మరియు 1353 లో ప్రచురించడమయింది. వాటిని 28-01-1998 తేదీగల సి.ఎ.నం.4372లో గౌరవ భారత సుప్రీం కోర్టు వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించింది. అంతేగాక, 07-03-2008 తేదీగల మైనారిటీల సంక్షేమ (వక్ఫ్-1) శాఖ జి.ఓ.ఎంఎస్‌నెం.10, ద్వారా విశాఖపట్నంలోని హాజరత్ ఇష్క్ మదానియా ఔలియారాహ్ దర్గాకు చెందిన ఆస్తి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్ధారించింది.

3. తదుపరి ఆక్రమణలను నివారించేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ప్రయివేటు వ్యక్తులు, ప్రభుత్వ శాఖ ద్వారా గుంటలు త్రవ్వకం, అక్రమ ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు మొదలగు నవి జరగకుండా వక్ఫ్ భూమిని కాపాడమని 1995, (కేంద్ర చట్టం) వక్ఫ్ చట్టంలోని 28వ విభాగం క్రింద విశాఖపట్నంలోని జిల్లా కలెక్టర్లు రెవెన్యూ అధికారులందరినీ కోరారు. సదరు వక్ఫ్ ఆస్తులలో ఏవేని ఆక్రమణలు ఉన్నట్లు దృష్టికి వచ్చినప్పుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు కూడా 1995, వక్ఫ్ చట్టంలోని 52(ఎ) విభాగం క్రింద ఫిర్యాదులను దాఖలు చేస్తూ చర్య తీసుకుంటున్నది.

4. అంతేగాక, 1995, వక్ఫ్ చట్టంలోని 56వ విభాగం క్రింద మరియు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 2014, వక్ఫ్ ఆస్తుల నియమావళి క్రింద 1995 వక్ఫ్ చట్టం, 2014 వక్ఫ్ ఆస్తుల లీజు నియమావళిలో విధించినట్లుగా కార్యవిధానాన్ని తగురీతిగా అనుసరిస్తూ ప్రభుత్వం ముందస్తు అనుమతితో వాణిజ్య, పారిశ్రామిక మొదలైన ప్రయోజనాలకు సంబంధించి పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, డిస్పెన్సరీలు, మదరసాలు లేదా మక్తాబ్స్ వంటి విద్యా సంస్థలను నెలకొల్పి లేదా షాపింగ్ మాళ్ళు, నైవాసిక భవనాలు, హోటళ్ళు, రెస్టారెంట్లు లేదా ఇన్‌లను నిర్వహించేందుకోసం 30 సంవత్సరాల గడువుకాలానికి ఆస్తిని కౌలు కిచ్చేందు కోసం వక్ఫ్‌బోర్డుకు అనుమతినిచ్చిందని తెలియచేయడమయింది.

5. 1995, వక్ఫ్ చట్టంలోని 91వ విభాగం క్రింద, జిల్లా కలెక్టరు నుండి అభ్యర్థన పత్రం అందిన మీదట, వక్ఫ్‌బోర్డు ఈ ప్రతిపాదనను పరిశీలించిన తరువాత సవరించిన భూసేకరణ చట్టం ప్రకారంగా, భూమి నష్టపరిహార చెల్లింపుపై ప్రజా ప్రయోజనానికి భూమిని సేకించడం కోసం అనుమతినివ్వవచ్చని కూడా తెలియచేయడమయింది.

6. ఆ ప్రకారంగా, 1995, వక్ఫ్ చట్టంలోని 51(1ఎ) విభాగం క్రింద, వక్ఫ్ ఆస్తులకు సంబంధించి ఏదేని విక్రయం, బహుమానం, మార్పిడి, తనఖా లేదా బదిలీ చెల్లదని తెలియ చేయడమయింది. అందువల్ల, వక్ఫ్ చట్టం ద్వారా ఎవరేని వ్యక్తి లేదా సంస్థ మొదలైన వాటికి వక్ఫ్ ఆస్తిని విక్రయించడం, బహుమతి, మార్పిడి, తనఖా లేదా బదిలీ చేయకుండా ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డును నిరోధించడమయింది.

7. ప్రకటించిన వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతచేయడం అంటే విక్రయం, బహుమతి, తనఖా లేదా బదిలీలలో ఆక్షేపణకు వక్ఫ్ చట్టం వర్తిస్తుంది. వీటిని 51(1ఎ) విభాగంలో స్పష్టంగా పేర్కొనడమయింది.

8. ప్రజా ప్రయోజనం కోసం ప్రభుత్వానికి ఏదేని వక్ఫ్ ఆస్తి అవసరమైన సందర్భంలో వక్ఫ్ చట్టాన్ని పురస్కరించుకొని అట్టి భూమిని సేకరించవచ్చును. దానిని అమలులో ఉన్న భూసేకరణ చట్టం ప్రకారంగా తగురీతిగా నష్టపరిహారాన్ని చెల్లిస్తూ, 1995, వక్ఫ్ చట్టంలోని 91 విభాగం క్రింద భూసేకరణకు చట్టం అనుమతిస్తున్నది.

ఉ.10.40

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పెందుర్తి)ః అధ్యక్షా, ధన్యవాదాలు. మంత్రిగారు వివరణ ఇచ్చారు. ఇది చాలా విచిత్రమైన పరిణామం. వారిచ్చిన వివరణలోనే రెవెన్యూ గ్రామాలలో పాలవలస, ఇస్లాంపేట, పెద్దపాలెం, చిన్నపాలెం, పిట్టవారిపాలెం, నమ్మిదొడ్డి అని ఆరు గ్రామాలున్నాయి. 1902లో సుప్రీంకోర్టుకు వెళ్లేవరకు ఆ గ్రామాలలో వారు నివసిస్తూ జీవనోపాధి సాగిస్తున్నారు. 1902లో ఇనాం దారుడు, వక్ఫ్ బోర్డు కోర్టుకెళ్లారు. 1902లో మనదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ లేకపోవడంవలన

అపుడు బ్రిటీష్ ప్రభుత్వం ఉండడంవలన ఎవరూ సుప్రీంకోర్టు వరకు వెళ్లలేదు. ఇనాం దారుడు, టెనెన్సీలు సిరాజ్దార్ అనే ఒక వ్యక్తి నేను హక్కుదారుడిని కాబట్టి నాకు చెల్లించాలని ఆయన కోర్టుకు వెళితే, లేదు వక్ఫ్ బోర్డుకు చెల్లించాలని వక్ఫ్ బోర్డు కోర్టుకు వెళ్లింది. ఆ పరిమాణంలో ఆ గ్రామాలలో నివసిస్తున్న ముస్లింలు, హిందువుల పరిరక్షణ గానీ, వారి వాదన కానీ, ఆ వాదనలలో ఎక్కడా లేదు. పేదలు వారికి తెలియక సుప్రీంకోర్టుకు వెళ్లకపోవడంవలన, మూడో పార్టీగా ప్రభుత్వం కోర్టుకు వెళ్లకపోవడంవలన వక్ఫ్బోర్డుకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఎద్దు ఈనింది అంటే ఎండలో కట్టేయమన్నట్లుగా ఆ తీర్పు ఉంది. అక్కడ గ్రామాలున్నాయి, గ్రామ కంఠాలున్నాయి కాబట్టి అక్కడే చెక్ పెట్టాలి. 1998వరకు కూడా రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు, ఇళ్లు నిర్మించుకొని నివసిస్తున్నారు. 1998లో మరలా అదే వ్యక్తి హైకోర్టుకు వెళ్లి ఆ తరవాత సుప్రీంకోర్టుకు వెళ్లి ఆ జడ్జిమెంట్ను కన్ఫర్మ్ చేసుకున్నాడు. తిరిగి వక్ఫ్బోర్డుకు సుప్రీంకోర్టు కన్ఫర్మ్ చేసింది. 1999లో హిందూజా, సింహాద్రి పవర్ ప్రాజెక్టులు వచ్చినపుడు భూసేకరణలో పంజాబ్ అండ్ హరియాణ కోర్టు తీర్పు ప్రకారం tenants would get ¾th and Wakf Board would get 1/4th. ఆ తీర్పును ఆధారం చేసుకొని సింహాద్రి ప్రాజెక్టు వచ్చినపుడు రైతులకు మూడవ వంతు పరిహారం చెల్లించారు. హిందూజా ప్రాజెక్టు వచ్చినపుడు కూడా రైతులకు మూడవ వంతు పరిహారం చెల్లించారు. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యేవరకు ఇలా లేదు. 1904లో వచ్చిన తీర్పును అనుసరించి 1998లో రెండు పార్టీలు సుప్రీంకోర్టుకు వెళితే అపుడు కౌలుదార్లుగా ఉన్నవారిని పట్టించుకోకుండా అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు 2008లో జీవో నం.10 జారీచేసిన కారణంగా అప్పటివరకు సింహాద్రి, హిందూజా సంస్థలు 1/4 వంతు రైతులకు పరిహారం చెల్లిస్తే 2008లో జీవో నం.10 జారీచేసిన కారణంగా ఆ గ్రామాలలో బలహీనవర్గాలకు ఇళ్లు నిర్మించనివ్వడంలేదు, రోడ్లు వేయనీయడంలేదు. రెవెన్యూ మంత్రిగారు ప్రస్తుతం సభలో లేరు. ఈ విషయంలో ఎక్కడా రెవెన్యూ గ్రామాల గురించి అసలు ప్రస్తావనే లేదు. అక్కడ తొమ్మిది రెవెన్యూ గ్రామాలున్నాయి. అక్కడ ఇళ్లు కట్టనీయడంలేదు, రోడ్లు వేయనీయడం లేదు, మంచినీరు కూడా ఇవ్వనివ్వడంలేదు. ఆ తొమ్మిది గ్రామాలలోని ప్రజలు చాలా అన్యాయమైపోతున్నారు. రైత్వారీ భూములను మేం కోరడం లేదు, ఐదెకరాలను మేం కోరడం లేదు. మంత్రిగారు వివరణ ఇస్తూ రెవెన్యూ గ్రామాలున్నాయన్నారు. గ్రామాలున్నపుడు గ్రామ కంఠాలు ఉండవా? ఆరోజు గ్రామ కంఠాల గురించి కోర్టులో చెప్పారా, లేదా? ఆ కేసులో ప్రభుత్వం జోక్యం చేసుకోలేదు. గ్రామకంఠాలున్నాయి, అవి ప్రభుత్వ భూమి అని ప్రభుత్వం చెప్పలేదు. అటు కౌలు దారులు, వక్ఫ్ బోర్డు, కోర్టుకు వెళ్లడంవలన ప్రభుత్వం జోక్యం చేసుకోకపోవడంవలన ఆ తీర్పు వక్ఫ్ బోర్డుకు అనుకూలంగా వచ్చింది. హోమ్స్టెడ్ చట్టం ప్రకారం ప్రభుత్వ భూమిలో 30సంవత్సరాలుగా సాగు చేస్తుంటే వారికి పట్టా ఇచ్చే అవకాశముంది. కనీసం గ్రామకంఠాలను డిక్లేర్ చేయమని కోరుతున్నాను. సింహాచలం దేవస్థానం భూముల విషయం కూడా కోర్టులో ఉంది. కానీ అక్కడ గ్రామ కంఠాలు డిక్లేర్ చేశారు. వక్ఫ్ బోర్డు భూమి అయినా, దేవస్థానం భూమి అయినా మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ప్రభుత్వం మరలా ఈ విషయంలో జోక్యం చేసుకొని ఆయా గ్రామాలలో

గ్రామకంఠాలు డిక్లేర్ చేయమని కోరుతున్నాను. చాలా మంది పేదలున్నారు వారు ఇళ్లు కట్టుకోవాలి, ముస్లింలు మసీదులు కట్టుకోవాలి, హిందువులు కూడా ఉన్నారు. మంత్రిగారి వివరణలో రెవెన్యూ గ్రామాలని చెప్పారు కాబట్టి ఆ తొమ్మిది రెవెన్యూ గ్రామాలను హోమ్‌స్టెడ్ చట్టం ప్రకారం గ్రామకంఠాలుగా డిక్లేర్ చేయాలని, ఇళ్ల నిర్మాణానికి అనుమతించాలని, పేదవారికి న్యాయం చేయమని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పల్లా శ్రీనివాసరావు (గాజువాక): అధ్యక్షా, వక్ఫ్ భూములు ఆరు శివారు గ్రామాలలో ఉన్నాయి. గిల్మన్ సర్వే కాలం నుంచి చూసినా కూడా రైతులున్నారు. గ్రామకంఠాలలో మనం హౌసింగ్ ఇస్తున్నాం. ఇళ్లు నిర్మించుకుంటున్నవారిపై కేసులు పెడుతున్నారు. ఇది చాలా అన్యాయం. మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, గ్రామకంఠాలలోని భూములలో ఇళ్ల నిర్మాణం చేయనివ్వాలి. ఆ విషయంలో కూడా ప్రభుత్వం చట్టాలు చేయాల్సిన అవసరముంది. గ్రామ కంఠాలలో ప్రభుత్వం ఇస్తున్న హౌసింగ్ ప్రాజెక్టులకు అనుమతించాలని, రైతులమీద కేసులు పెట్టగూడదని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణ మూర్తిగారు చెప్పినట్లు ఆ భూములపై చాలా వివాదాలు చాలా కాలంనుంచి ఉన్నాయని చెప్పారు. ఎన్నికైన ప్రభుత్వాలు వచ్చిన తరవాత సుప్రీంకోర్టులో ఉన్న కేసులో అప్పటి ప్రభుత్వాలు పాల్గొనకపోవడంవలన ఏకపక్షంగా తీర్పు వచ్చింది. తద్వారా ఆ భూమి అంతా వక్ఫ్ బోర్డుకు చెందింది. ఆ తొమ్మిది రెవెన్యూ గ్రామాలలో గ్రామకంఠాలుంటాయి, ఆ గ్రామాలలో ముస్లింలు, హిందువులు సంవత్సరాల తరబడి నివసిస్తున్నారు కాబట్టి వారికి కనీస వసతులు అంటే రోడ్లు, తాగునీటితోబాటు హౌసింగ్ కూడా కల్పించాల్సిన అవసరముంది. కాబట్టి దీనిని చాలా వివరంగా పరిశీలించాల్సిన అవసరముంది. సుప్రీంకోర్టు తీర్పు 1902లో ఎలా ఉంది, తరవాత 1998లో తీర్పు ఎలా ఉందని పరిశీలించాలి. జీవో నం.10లో ఏమి చేశారో అది కూడా చూడాల్సిన అవసరముంది. రాష్ట్రంలో చాలామంది భూములను ఆక్రమించుకున్నప్పుడు కూడా వారికి ఆ భూమిని ప్రభుత్వం కేటాయిస్తుంది. అదే విధంగా చాలా కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయిస్తుంది. అలా భూమిని కేటాయించినా కూడా భూసేకరణ చేస్తే సాగుదారులకు పరిహారం కూడా చెల్లిస్తున్నారు. భూములను ఆక్రమించినవారిపై కేసులు కూడా పెడుతున్నాం. గౌరవసభ్యులు కోరినట్లు ఆ రెవెన్యూ గ్రామాలలో ఇళ్లు నిర్మించుకోవడంతోబాటు ఆ తొమ్మిది గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌలికవసతులు కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించాలి. It should be examined in consonance with the Supreme Court judgment. ఆ తరవాత ప్రభుత్వం ఏమైనా ఉత్తర్వులు ఇచ్చినదా అని చూసిన తరవాత వీలైనంతవరకు అక్కడున్నవారికి న్యాయం చేయడానికి చూస్తాం. అవసరమైతే ఆ గ్రామస్తులు, వక్ఫ్ బోర్డుతో సమావేశమై పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను.

10.50 AM

MR.SPEAKER: Now, under Rule 344 of the Business Rules, to raise the matter regarding Chandranna Bima.

కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ

శ్రీయుతులు డా. బి. జయనాగేశ్వరరెడ్డి, శ్రీమతి ఉప్పులేటి కల్పన, శ్రీ గన్ని వీరాంజనేయులు, పూలపర్తి నారాయణమూర్తి, మరియు శ్రీమతి గిడ్డి ఈశ్వరి గౌరవ సభ్యులు, చంద్రన్న బీమా గురించి రూల్ 344 క్రింద ఇచ్చిన నోటీసు నెం. 73 కు గౌరవ కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ మంత్రి గారి ప్రకటన, తేది 20.03.2018.

శ్రీ పితాని సత్యనారాయణ:- ----

1. పథకం గురించి

- రాష్ట్రప్రభుత్వ గ్రూప్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకం మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలను జతచేసి రాష్ట్రప్రభుత్వం భారీ ఎత్తున 2.46 కోట్ల అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించుటకు ఏర్పాటు చేసిన పథకం చంద్రన్న బీమా పథకం.
- అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా చట్టం, 2008 క్రింద రూపొందించబడిన ఈ పథకం దేశంలోనే అతిపెద్దది. ఈ పథకాన్ని రాష్ట్రంలో అసంఘటిత రంగంలోని కార్మికులందరికి వర్తింప చేయడం జరిగింది.
- కేంద్ర పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన మరియు ఆమ్ ఆద్మీ బీమా యోజనలను కలిపి అమలుచేసే క్రమంలో పూర్తిగా ఆధార్ అనుసంధానం చేయబడ్డ చంద్రన్న బీమా పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచింది.
- గరిష్టంగా క్లైముల పరిష్కారం మరియు నిర్దిష్ట కాలపరిమితిలో DBT ద్వారా 24 గంటలలో అంత్యక్రియల నిమిత్తం రూ.5,000/- మరణించిన కార్మికుని కుటుంబానికి చెల్లింపు.

2. పథకం నేపథ్యం

- రాష్ట్రంలో మోటారు రవాణా కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద మరణ బీమా మరియు రూ. 30,000/- సహజ మరణ బీమా విజయవంతంగా అమలైన స్ఫూర్తితో ఈ చంద్రన్న బీమా పథకం రూపొందించబడింది.
- మోటారు రవాణా కార్మికుల బీమా క్రింద 1,011 మంది రవాణా కార్మికులకు రూ.13.34 కోట్ల బీమా క్రింద చెల్లించడం జరిగింది.

- ఆంధ్రప్రదేశ్ మోటారు రవాణా కార్మికుల సామాజిక భద్రతా పథకం 2015 మే నెలలో రాజమహేంద్రవరం నుండి ముఖ్యమంత్రి వర్యులు ప్రారంభించారు. తరువాత ఈ పథకం చంద్రన్న బీమా పథకంలో విలీనం అయ్యింది.

3. అసంఘటిత కార్మికుల నమోదు

- అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా చట్టం, 2008 ననుసరించి, మొత్తం అసంఘటిత కార్మికులందరిని ప్రజా సాధికార సర్వే ద్వారా చంద్రన్న బీమా పథకం క్రింద నమోదు చేయడం జరిగింది.
- 18–70 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి, వేతనం లేదా ఆదాయం నెలకు రూ. 15,000/- లోపు పొందే అన్ని రంగాల కార్మికులను నమోదు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం 18 సంవత్సరాల వయస్సు వచ్చిన వారిని పదకం పరధిలోకి తేవడం, 70 సంవత్సరాల వయస్సు నిండిన వారిని పథకం నుంచి తొలగించడం జరుగుతుంది.
- ఈ పథకం డేటాను 100 శాతం ఆధార్ కు అనుసంధానించబడింది. అసంఘటిత కార్మికులను 10 ముఖ్యమైన కేటగిరీలుగా నమోదు చేయడం జరిగింది. అవి వ్యవసాయం, నిర్మాణ రంగం, చేతివృత్తులు, స్వయం ఉపాధి, (ఆదాయం 15,000/- లోపు), సేవా రంగం, ప్రభుత్వ గౌరవ వేతన పొందే పనివారు, హమాలీలు , రవాణా రంగం, దుకాణాలు సంస్థలు, (10 మంది లోపు పనివారు) మరియు ఇతర స్పెషల్ కేటగిరి వారు.
- SERP డేటా నిర్వహణ కోసం, క్లైముల పరిష్కారం ఖర్చులు క్రింద కేవలం రూ. 15/- సర్వీస్ ఛార్జ్ కార్మికుల నుండి వసూలు చేయటం జరిగింది.

ఆన్ లైన్ పర్యవేక్షణ విధానం

- చంద్రన్న బీమా క్రింద వచ్చే క్లైముల సత్వర పరిష్కారం మరియు ఫండ్ నిర్వహణ బాధ్యత SERP కు ఇవ్వబడింది. లాజిస్టిక్ సపోర్ట్ , ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కార్మిక శాఖ బాధ్యత.
- ఆన్ లైన్ లో క్లెయిముల పరిష్కారం కోసం ఒక ప్రత్యేక పోర్టల్ www.chandrannabima.gov.in ఏర్పాటు చేయబడింది.

- క్లైముల పరిష్కార బాధ్యత **జిల్లా సమాఖ్య లు నిర్వహిస్తున్న** జిల్లా కాల్ సెంటర్లది. హెల్ప్ లైన్ నెంబర్ **155214 అన్ని కాల్స్ ను తీసుకొని జిల్లా సమాఖ్య కాల్ సెంటర్లకు పంపడం జరుగుతుంది.**
- **జిల్లా సమాఖ్య కాల్ సెంటర్లు** క్లైయిమ్ సమాచారాన్ని బీమామిత్రలకు పంపడం జరగుతుంది. బీమామిత్ర కార్మికుని మరణాన్ని ధ్రువీకరిచుకొని, అంత్యక్రియల ఖర్చుల క్రింద తక్షణమే రూ.5,000/- అంద చేస్తారు.
- బీమామిత్ర క్లైయిమ్ అప్లికేషను ఆన్ లైన్ లో నమోదు చేసిన వెంటనే, పంచాయతి సెక్రటరీ, మునిసిపల్ కమీషనర్, హాస్పిటల్, పోలీస్ స్టేషన్ మొదలైన ప్రభుత్వ శాఖలు ఆన్ లైన్ లో డెత్ సర్టిఫికేట్, ప్రాధమిక సమాచార నివేదిక (FIR), పంచనామా, పోస్ట్ మార్టం నివేదికలు జారీ చేస్తాయి. జిల్లా సమాఖ్య కాల్ సెంటర్లు క్లైయిమ్ అప్లికేషను పై పత్రాలతో కలిపి బీమా కంపెనీలకు ఆన్ లైన్ లో పంపుతాయి. బీమా కంపెనీలు బీమా నగదును పాలసీ దారునికి సంభందించిన బ్యాంకు ఎకౌంటుకు SERP ద్వారా జమ చేస్తాయి.
- మరణించిన పాలసీ దారుని కుటుంబానికి (నామినీకి) బీమా నగదును 10 రోజులలో వారి బ్యాంకు ఎకౌంటుకు DBT ద్వారా జమ చేయబడుంది. మొత్తం ప్రక్రియ ఆన్ లైన్, మరియు మొబైల్ అలెర్ట్ ల ద్వారా నిర్వహింపబడుతోంది.

5. మొదటి సంవత్సరం చంద్రన్న బీమా

- AABY మరియు రాష్ట్ర పథకం క్రింద బీమా లబ్ధి ఈ విధంగా ఉంది

వయస్సు	సహజ మరణం	ప్రమాద మరణం	పాక్షిక అంగవైకల్యం	స్కాలర్‌షిప్
18 – 60	30,000/-	5,00,000/-	3,62,500/-	1,200/-
61 – 70	-	5,00,000/-	3,25,000/-	-

- 213 లక్షల మంది అసంఘటిత కార్మికులకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ. 255 కోట్లు ప్రీమియం క్రింద చెల్లించింది. ఒక్కొక్కరికి AABY క్రింద రూ.100/- మరియు రాష్ట్ర పథకం క్రింద రూ.32/- ప్రీమియం చెల్లించింది.

- మొత్తం 73,746 సహజ మరణం క్లైములకు గాను 73,118 క్లైములు పరిష్కరింపబడి రూ. 291.35 కోట్లు చెల్లించబడింది. 9,258 ప్రమాద మరణం క్లైములకు గాను 7,719 క్లైములు పరిష్కరింపబడి రూ. 377.80 కోట్లు చెల్లించబడింది. మరియు 9, 10, ఇంటర్ / ఐటిఐ చదువుతున్న 17 లక్షల మంది కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్ క్రింద రూ. 204 కోట్లు చెల్లించడం జరిగింది.
- మొదటి సంవత్సరంలో మొత్తం రూ. 804 కోట్లు బీమా లబ్ధి క్రింద చెల్లించబడింది.

6. 2 వ సంవత్సరం ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి చంద్రన్న బీమా

వయస్సు	సహజ మరణం	ప్రమాద మరణం	పాక్షిక అంగవైకల్యం	స్కాలర్‌షిప్
18 – 50	2,00,000/-	5,00,000/-	2,50,000/-	1,200/-
51 – 60	30,000/-	5,00,000/-	2,50,000/-	1,200/-
61 – 70	--	5,00,000/-	2,50,000/-	--

- కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన , ఆమ్ ఆద్మీ బీమా యోజన పథకాలను ఏకీకృతం చేసి వాటిని రాష్ట్ర గ్రూప్ ప్రమాద బీమా పథకం తో జతచేసి ప్రధానమంత్రి జీవనజ్యోతి చంద్రన్న బీమా పథకం క్రింద అమలు చేయడం జరుగుతోంది.
- రెండవ సంవత్సరం ప్రజా సాధికార సర్వే ద్వారా అదనంగా నమోదు చేయబడ్డ 38 లక్షలు, మొదటి సంవత్సరం 208 లక్షల అసంఘటిత కార్మికులతో కలిపి మొత్తం 246 లక్షల అసంఘటిత కార్మికులు చంద్రన్న బీమా పథకం క్రింద లబ్ది దారులుగా ఉన్నారు.
- బీమా అమలుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ. 320 కోట్లు ప్రీమియం 246 లక్షల అసంఘటిత కార్మికుల తరపున చెల్లించింది. కేంద్ర ప్రభుత్వం దీనికి తోడు రూ. 240 కోట్లు ప్రీమియం క్రింద చెల్లించింది.

- **కేంద్ర ప్రభుత్వ విధానం ప్రకారం ఈ పథకం దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ నుండి మే వరకు అమలులో ఉంటుంది. కావున, రెండవ సంవత్సరం చంద్రన్న బీమా పథకం 02.10.2017 నుంచి 30.05.2018 వరకు అమలులో ఉంటుంది.**
- **మొత్తం 44,289 సహజ మరణం క్లైములకు గాను 38,872 క్లైములు పరిష్కరింపబడి రూ. 503.80 కోట్లు చెల్లించబడింది. 3,917 ప్రమాద మరణం క్లైములకు గాను 2,499 క్లైములు పరిష్కరింపబడి రూ. 61.85 కోట్లు చెల్లించబడింది. మరియు 9, 10, ఇంటర్ / ఐటిఐ చదువుతున్న 24 లక్షల మంది కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్ క్రింద రూ. 288 కోట్లు చెల్లించే ప్రక్రియ పురోగతిలో ఉంది.**

డా.బి.జయనాగేశ్వర రెడ్డి : ధన్యవాదాలు అధ్యక్ష. ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ప్రవేశ పెట్టిన అనేక కార్యక్రమాల్లో ఒక ఉత్కృష్టమైన పథకమైన ఈ చంద్రన్న బీమా మీద మాట్లాడటానికి అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పాదయాత్ర చేసిన రోజుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు దాదాపుగా అనేక రంగాలలో ఉన్న వారిని కలుసుకుంటూ, లారీ డ్రైవర్లు గానీ, అసంఘటిత కార్మికులు గానీ, వ్యవసాయ కూలీలు కావచ్చు, భవన నిర్మాణ కూలీలు కావచ్చు, హమాలీలు కావచ్చు, వారి కుటుంబ పరిస్థితులు చూసిన తరువాత ఈ చంద్రన్న బీమా అనే దానిని కష్టమొచ్చినప్పుడు, ఆ కుటుంబాలకు ఒక వరంగా భావించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. అనేక ప్రభుత్వాలు ఈ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పుడు మనందరికీ తెలుసు. మరణం వచ్చినప్పుడు చాలా బాధాకరం. మనమందరం అన్ని కుటుంబాలు చల్లగా ఉండాలని కోరుకుంటాం. కానీ ఒక్కోసారి దురదృష్టవశాత్తూ ఎట్లా ఉంటుందంటే ప్రమాదవశాత్తూ గానీ, వయస్సు మీరి సహజ మరణం వచ్చినప్పుడు గానీ ఆ కుటుంబాలకు కనీసం బంధు, మిత్రులైనా తోడుగా ఉంటారో, లేదో గానీ ఈరోజు గర్వంగా చెప్పుకుంటున్నాం. సైకిల్ గుర్తుకు ఓటు వేసినందుకు తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రన్న ద్వారా ఆ కుటుంబాలకు ధీమా ఉందంటే ఈ చంద్రన్న బీమా ద్వారా ఈరోజు ఈ కార్యక్రమాలన్నీ చేసుకుంటూ విశ్వాసం కల్పిస్తున్నాం. మనిషి ప్రాణం తీసుకురాలేకపోయినా కూడా ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేసి ఒక విశ్వాసాన్ని కల్పించే విధంగా ఇక్కడున్న అందర శాసనసభ్యులం తమరి నియోజకవర్గంతోపాటు అనేక మందికి ఈరోజు కష్టాలున్నప్పుడు ఈ చంద్రన్న బీమా ద్వారా వారికి ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబంలో అందించే విధానం చాలా బాగుంది. ఎందుకంటే నేను మొదటిసారి చెప్పిన విధంగా ఈ ప్రభుత్వం తల్లి గర్భంలో ఉండే బిడ్డ దగ్గరి నుంచి మహాప్రస్థానం వరకు, ఈ పదాన్ని ఎందుకు వాడుతున్నానంటే మనిషి మరణించిన తరువాత వెంటనే ఏదైతే వారికి రూ.5000లు అందజేయడం, సహజ మరణమైతే గతంలో రూ.30,000లు, 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వయస్సులోపు ఉన్న వారికి, దానిని కూడా

ముఖ్యమంత్రి గారు పెద్ద సంకల్పంతో మరలా మానవతా దృక్పథంతో రూ.2 లక్షలు చేయడం, ప్రమాదంలో మరణిస్తే రూ.5 లక్షలు చేశారు. అది కూడా పారదర్శకంగా, పద్ధతి ప్రకారంగా, ఆలస్యం కాకుండా, ఆ కుటుంబానికి ఏదైనా ఆర్థిక వెసులుబాటు వచ్చే విధంగా రూ.5000లు మనం ఇవ్వడమే కాకుండా పెద్ద ఖర్మ రోజున కేవలం 10 రోజులు అంటే 14 రోజుల లోపలే ఆన్‌లైనులో పారదర్శకంగా వారికి అందే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ బీమా కేవలం రూ.15/- ద్వారా అసంఘటిత కార్మికులు అందరికీ ఈరోజు విశ్వాసం కల్పించే విధంగా చంద్రన్న బీమాని అమలు పరుస్తున్న తీరు ఇది దిల్లీలో కేంద్ర ప్రభుత్వం ప్రశంసలందిన కార్యక్రమం. చాలాసార్లు కేంద్ర ప్రభుత్వం గురించి కొందరు మాట్లాడినప్పుడు ఈ పథకం గురించి కూడా మాట్లాడి ఇది ప్రధానమంత్రి గారితోబాటు, ఆయన పేరు కూడా పెట్టాలి, మీరు చంద్రన్న బీమా అని పెడుతున్నారని కూడా కొంత మంది చెప్పడం జరిగింది. ఇది కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో నడుస్తున్నా కూడా ఎవరికైనా ఆ పథకం మనస్సుకు హత్తుకునే విధంగా ఈరోజు వారి కష్టాల్లో పది రోజుల్లోనే సహాయం అందే విధంగా చేస్తున్న రాష్ట్రంగా ఇది కేవలం చంద్రన్న పథకంగా, చంద్రన్న బీమాగా, ఇది చంద్రబాబునాయుడు గారి మనస్సంకల్పంతో జరుగుతున్న పథకం. ఈ పథకం అనేక రాష్ట్రాల్లో ఉన్నా కూడా ఇది కేవలం చంద్రన్న బీమా అంటే చంద్రన్న పథకంగానే ఈరోజు, ఈ రాష్ట్రంలో గానీ, ఈ దేశంలో గానీ ముందుకు పోతున్నదని కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ గుర్తించాలి. ఇక్కడ బీమా పాలసీదారుడు మరణించినా, ప్రమాదం వాటిల్లినా వారి కుటుంబ సభ్యులకు దాదాపుగా హెల్ప్‌లైను పెట్టి 155214 ద్వారా పది రోజుల్లోనే బీమాసొమ్మును వారి ఖాతాలో జమ చేయడం, ఈ పథకం ద్వారా అతి త్వరలో అంటే ఎక్కువ ఆలస్యం కాకుండా వారికి వెసులుబాటు కలిగే విధంగా ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్ః నాగేశ్వరరెడ్డి గారూ, ప్రోగ్రామ్ వివరాలు మంత్రి గారు చెబుతారు. మీకు ఏమన్నా కావాలా, లేదా సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండి.

డా.బి.జయనాగేశ్వరరెడ్డిః అధ్యక్షా, తమరి ద్వారా నేను చెబుతున్నాను. ఈ పథకం అన్ని రకాలుగా సక్రమంగా జరుగుతున్నది. కానీ ఆన్‌లైనులో వివరాలను ఆయా శాసనసభ్యులకి మెసేజెస్ ద్వారా పంపిస్తామని చెబుతున్నారు. కానీ ఆ మెసేజ్‌లో అన్ని వివరాలు వచ్చేలా కొన్ని, కొన్ని రెండు, మూడు మాత్రమే వస్తున్నాయి, అన్ని వివరాలు మాకు మొబైల్ ఫోనుకు మెసేజ్ రూపంలో వచ్చేలా ఉంటే, వారికి ఇచ్చేటప్పుడు మేము కూడా మా చేతుల ద్వారా చంద్రన్న బీమా పథకం అమలు చేసినట్లుగా ఉంటుందని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Next, Trimurthulu garu, I request the Members not to repeat the subject. Be brief so that many Members can speak on the subject.

శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం): అధ్యక్షా, చంద్రన్న బీమా కార్యక్రమం గురించి పెద్దలందరూ చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రమంతా ఒక అద్భుతమైన కార్యక్రమంగా దీనిని కష్టంలో ఉన్నప్పుడు వాళ్ల కుటుంబాన్ని ఆదుకోడానికి ఈ చందన్నబీమా అనేది ఒక గొప్ప కార్యక్రమం. అయితే దీని మానిటరింగ్ అంతా డిఆర్‌డిఎ ద్వారా జరుగుతున్నది. దీంట్లో వ్యక్తి చనిపోయినప్పుడు, వెంటనే సమాచారం వచ్చినప్పుడు, యాక్సిడెంటల్ డెత్ అయినప్పుడు కొన్ని సందర్భాల్లో పోలీసు స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చే విధానంలో గానీ, చిన్న చిన్న లోపాలు ఏమి ఉన్నప్పటికీ ఈ ఇన్స్యూరెన్స్ కంపెనీ చాలా ఇబ్బందులు పెట్టే పరిస్థితి ఉంది. ఇటువంటి లోపాలు ఏమైనా ఉంటే వాటికి సవరణ చేసుకునే విధంగా ఏదన్నా డాక్యుమెంట్స్ ఇచ్చేటప్పుడు కరెక్టు పద్ధతిలో ఇవ్వకపోయినప్పటికీ కూడా పొరపాట్లు ఏమైనా ఉంటే వాటిని సరిదిద్దుకునే అవకాశాన్ని... డిఆర్‌డిఎకు అప్పీల్ విధానం లేదు. ఇన్స్యూరెన్స్ కంపెనీలు ఏ చిన్న లోపం ఉన్నప్పటికీ దానిని అడ్వాంటేజీగా తీసుకుని తిరస్కరించే పరిస్థితి ఉంది. నిజమైన అర్హత ఉన్నవాళ్లకు మాత్రమే ఇవ్వమంటున్నాం తప్ప అన్యాయంగా ఇచ్చేది కాదు. ఇప్పుడున్న టెక్నాలజీ ప్రకారంగా ఆధార్ ఫీడ్ చేయడంలో గానీ లేదా వాళ్లిచ్చే సమాచారంలో ఏ చిన్న లోపమున్నా ఇబ్బంది కలుగుతుంది కాబట్టి, ఆ ఇబ్బందులు ఉండి తిరస్కరించినప్పుడు దానికి అప్పీలింగ్ అథారిటీ అనేది పెడితే బాగుంటుందనేది నా సూచనగా ఈ సందర్భంగా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఉప్పులేటి కల్పన (పామర్రు): ధన్యవాదాలు అధ్యక్ష. చంద్రన్నబీమా పథకం ఒక అద్భుతమైన పథకం. చంద్రబాబునాయుడుగారి పాదయాత్రలో లారీ డ్రైవర్లు, అసంఘటిత కార్మికులను కలిసినప్పుడు ఆయన మదిలో మెదిలిన తలంపు, ఆయన మానసపుత్రిక ఇది. అయితే ముఖ్యమంత్రి అయిన తరువాత చంద్రబాబునాయుడుగారు ఈ చంద్రన్న బీమా పథకాన్ని అసంఘటిత కార్మికుల కోసం, పేదవారి కోసం, వారు మరణించినప్పుడు వారి కుటుంబాలకు భద్రత, భరోసా కల్పించడం కోసం తీసుకు వచ్చిన పథకం ఇది. ఈ పథకం చాలా అద్భుతంగా అమలవుతున్నది. ఎందుకంటే ఒక వ్యక్తి మరణించినప్పుడు, మరణించిన 24 గంటల్లోనే, వారి అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.5000లు తెచ్చివ్వడం, అదేవిధంగా పెద్దఖర్మ జరుపుకునే లోపే, పది రోజులు, రెండు వారాల్లోపు, మిగతా డబ్బు, సహజమరణమైతే దానికి రూ.2 లక్షలు, ప్రమాదంలో మరణిస్తే రూ.5 లక్షలు ఇవ్వడం జరుగుతున్నది. అయితే ఈ క్లెయిమ్‌లు రిజిస్ట్రేషన్ చేసుకునేటప్పుడు 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వరకు ఎవరికైనా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అది కూడా కేవలం ఆధార్ కార్డు మాత్రమే చూసి చేస్తున్నారు. అయితే వాళ్లు రిజిస్ట్రేషన్ అయిపోయిన తరువాత ఒకవేళ వాళ్లు చనిపోయి క్లెయిమ్ చేసుకునేటప్పుడు మాత్రం సాధికార సర్వేలు చూస్తున్నారు. దానిలో 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల లోపు కొంత మంది విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసి ఖాళీగా ఉన్నవాళ్లు, రోజువారీ కూలీకి వెళ్లేవాళ్లు, చదువు అయిపోయిన తరువాత చిన్న చిన్న పనులు చేసుకునే వాళ్లు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. అయితే సాధికార సర్వేలో వాళ్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పుడు విద్యార్థి అని రాయడం వలన వాళ్లకు తరువాత క్లెయిమ్ చేసుకునేటప్పుడు అనర్హులని చెబుతున్నారు. దాని వలన

అలాంటి వాళ్లందరికీ కూడా నష్టం జరుగుతుంది. అర్హత కోల్పోవడం జరుగుతుంది. అంతేగాకుండా వయస్సు విషయంలో చాలా సందేహాలున్నాయి. 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వరకు ప్రమాద బీమా రూ.5 లక్షలు, సాధారణ మరణమైతే రూ.2 లక్షలు అని చెబుతున్నాం.

_11.00 am_

అయితే దాంట్లో 49 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి చనిపోయిన వారికి రూ.2 లక్షలు ఇవ్వడం లేదు రూ.30 వేలు మాత్రమే ఇస్తున్నారు. బీమా పాలసీని తీసుకున్నప్పుడు 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు రూ.2 లక్షలు, 50 నుంచి 60 సంవత్సరాల వయస్సు వరకు రూ.30 వేలని చెప్పడం జరుగుతోంది. కానీ 49 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి చనిపోయిన వారికి కూడా రూ.30 వేలే ఇస్తున్నారు, రూ.2 లక్షలు ఇవ్వడం లేదు. ఎందుకని అని అడిగితే వెబ్‌సైట్ ఎలౌ చేయడం లేదని చెబుతున్నారు. ఇది కరెక్షన్ చేయాల్సిందిగా నేను కోరుతున్నాను.

అదే విధంగా ప్రజల్లో మరొక సందేహం కూడా ఉంది. 60 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి యాక్సిడెంటులో చని పోయిన వారికి మాత్రమే కవరవుతుంది, సహజ మరణమైతే ఏమీ రావడం లేదు. అదే 50 నుండి 60 సంవత్సరాల వరకు వయస్సు ఉండి సాధారణ మరణం సంభవిస్తే రూ.30 వేలు ఇస్తున్నారు. కాబట్టి 60 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి సహజ మరణం పొందిన వారికి కూడా రూ.30 వేల కంటే కొంచెం తగ్గించైనా ఇస్తే బాగుంటుందనే అసంఘటిత కార్మికుల అభ్యర్థన. మేము ప్రజల్లో తిరిగేటప్పుడు మా దృష్టికి వచ్చిన సమస్యలను తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాము. దీంట్లో కొన్ని మార్పులను చేసి వాళ్లకు కూడా కొంత ఉపశమనం కల్పిస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గన్ని వీరాంజనేయులు (ఉంగుటూరు): ధన్యవాదాలు అధ్యక్షా. చంద్రన్న బీమా కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని చెప్పడానికి అందరం కూడా అంగీకరించే సమయంలో ఒక చిన్న అనుభవం చెప్పాలనుకుంటున్నాను. మా నియోజకవర్గంలో దళిత తేజం కార్యక్రమంలో నేను పాల్గొన్నప్పుడు ఒక గ్రామంలో ఒక ట్రైబల్ కుటుంబం ఉంది. ఆ ఇంటి యజమాని వరి పొలాల్లో ఎలుకలు పట్టుకుని జీవించే వారు. దురదృష్టవశాత్తు ఆ యజమాని యాక్సిడెంట్‌లో చనిపోతే, యాక్సిడెంటల్ పాలసీ క్రింద అతనికి రూ.5 లక్షలు అలాగే అతనికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉంటే దానికి మరో రూ.2 లక్షలు ఇవ్వడం జరిగింది. ఆ చిన్న కుటుంబానికి కేవలం చిన్న స్థలం మాత్రమే ఉంది, ఇల్లు కూడా లేదు. వారు దయనీయమైన జీవితాన్ని గడుపుతున్న పరిస్థితుల్లో, చావైతే ఎవరం కోరుకోము. కానీ అటువంటి యజమాని చనిపోయినప్పుడు, అతని భార్యకు అతని కుమారుడికి చంద్రన్న బీమా తరపున రూ.5

లక్షలు, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తరపున రూ.2 లక్షలు, మొత్తం రూ.7 లక్షలను ఇవ్వడం జరిగింది. మనిషి చనిపోవాలని ఎవరూ కోరుకోరు, దురదృష్టవశాత్తు జరిగినప్పుడు ఈ యొక్క చంద్రన్న బీమా కార్యక్రమం అటువంటి చిన్న కుటుంబాలకు ఎంత బాగా ఉపయోగపడుతుందనేది మనందరం గమనించాలి.

అలాగే నా అబ్జర్వేషన్‌లో ఒకటి రెండు ఇబ్బందులు ఉన్నాయి. ఒకటి ఈ మధ్య మాకు నిడమర్రు అనే గ్రామంలో ఒక మహిళ చనిపోయినప్పుడు ఆవిడ చంద్రన్న బీమాకి అప్లై చేస్తే, ఆవిడ 50 సంవత్సరాల వయస్సులో చనిపోయినప్పుడు గృహిణి అని నమోదు చేసి, మీకు గృహిణి అని నమోదు చేసి ఉంది కాబట్టి ఎలౌ చేయమని చెప్పడం జరిగింది. మరి అటువంటి ఒక చిన్న ఇబ్బందిని సరిచేయాల్సిన అవసరం ఉంది. అలాగే మరొకటి ఏమంటే, ఎవరైతే ముందుగా యాక్సిడెంట్ జరిగి, 50 సంవత్సరాల లోపు సహజ మరణం ద్వారా చనిపోతే రూ.70 వేలు ఇచ్చి మిగతా డబ్బు విషయంలో మీ వివరాలన్నీ చూస్తే మీకు ఆదాయం ఎక్కువ ఉందని, మిగతా అమౌంటును ఆపేసే పరిస్థితి క్షేత్రస్థాయిలో జరుగుతోంది. దానిని కూడా సరిచేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ, గౌరవ మంత్రి గారిని, ప్రభుత్వాన్ని, ఈ విషయాల్లో న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీమతి గిడ్డి ఈశ్వరి (పాడేరు): ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు చంద్రన్న బీమా ఒక మంచి కార్యక్రమం. నిజంగా ఈ చంద్రన్న బీమా గురించి చెప్పాల్సి వస్తే ఒక హృదయవిదారకమైన సంఘటనను గురించి చెప్పాలనిపిస్తోంది. మా సొంతూరు కుమ్మరబుట్లో నుంచి ఒక రోజు ఒక ఫోన్ కాల్ వచ్చింది. మన ఊర్లో సన్యాసమ్మ అనే మహిళ చనిపోయిందని ఫోన్ వచ్చింది. ఎలా చనిపోయారండి అంటే కాలిపోయి చనిపోయారని ఫోన్ వచ్చింది. వెంటనే నేను హుటాహుటిన వెళ్లిన తర్వాత, తీరా ఎలా కాలిపోయిందంటే పాపం ఒక దీపం, అంటే మా గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికీ రాత్రుల్లో దీపం పెట్టుకొని ఉంటాము. కిరసనాయులు పడిపోయి ఆ దీపం అంటుకొని ఆ ఇల్లు తగలబడి ఆ గదిలో ఆమె పూర్తిగా కాలిపోయి ముద్దయి ఉంది. నిజంగా చాలా బాధనిపించింది. వాళ్ల పిల్లలు, వాళ్ల కుటుంబ సభ్యులందరూ ఏడుస్తున్నప్పుడు నాకు ఒకటే అనిపించింది. ఇంతకీ చంద్రన్న బీమాలో ఈమె పేరు నమోదై ఉందా లేదా అని అడిగినప్పుడు, కచ్చితంగా నమోదై ఉన్నారని చెప్పిన వెంటనే "వెలుగు" పథకం ద్వారా సెర్ప్ అధికారులు వచ్చి రూ.5 వేలు ఇవ్వడం జరిగింది. ఈ చంద్రన్న బీమా ఆ కుటుంబానికి ఎంత ఆసరాగా అనిపించిందంటే ఈ రూ.5 లక్షలు వారి జీవితం మొత్తంలో సంపాదించలేనంత మొత్తం. ఈ చంద్రన్న బీమా పథకం గురించి మా గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికీ ఇంకా చైతన్యం రాలేదు. ఎందుకంటే చాలా ప్రాంతాల్లో చంద్రన్న బీమా కట్టాలని కూడా చాలా మందికి తెలియదు. దయచేసి

తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. మా గిరిజన ప్రాంతాల్లో చంద్రన్న బీమా గురించి కొంత అవేర్‌నెస్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అంతేకాకుండా 18 నుండి 50 సంవత్సరాల వరకు వయస్సు ఉండి సహజ మరణం సంభవిస్తే రూ.2 లక్షలు ఇస్తున్నారు. అలాగే 51 నుంచి 60 సంవత్సరాల వరకు వయస్సు ఉండి సహజ మరణం సంభవిస్తే రూ.30 వేలు ఇస్తున్నారు. కానీ 61 నుండి 70 సంవత్సరాల వరకు వయస్సు ఉండి సహజ మరణం సంభవిస్తే ఏమీ ఇవ్వడం లేదు. ముఖ్యంగా మా గిరిజన ప్రాంతాల్లో 65 సంవత్సరాలకు పెన్షన్ ఇస్తున్నాము. కానీ 61 నుంచి 65 సంవత్సరాలు ఉన్న వారికి ఎటువంటి ఆసరా గానీ, బరోసా గానీ, మన ప్రభుత్వం నుండి అందడం లేదు. కాబట్టి నేను తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను, మా గిరిజన ప్రాంతాల్లో 61 నుండి 70 సంవత్సరాల మయస్సు ఉండి సహజ మరణం పొందిన వారికి కూడా ఖచ్చితంగా ఎంతో కొంత చెల్లిస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా మరణించిన వారి పిల్లలకు స్కాలర్‌షిప్పు రూపంలో రూ.1200లు ఇస్తున్నారు. మొన్న జన్మభూమి కార్యక్రమం సందర్భంలో ఆయా పత్రాలను పంచడం అందరికీ అదొక ఆనంద కార్యక్రమంగా అనిపించింది. అందుకు ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

శ్రీ పులపర్తి నారాయణ మూర్తి (పి. గన్నవరం)ః ధన్యవాదాలు అధ్యక్షా. ఈ చంద్రన్న బీమా పథకం అనేది పేద బడుగు బలహీన వర్గాలకు వర్తించే మంచి పథకం. ఈ కార్యక్రమంలో ఇదివరకు ఇన్స్యూరెన్స్ ఉండేది. పీర్‌లెస్ అనేది ఉండేది. చిన్న చిన్న జాతుల్లో ఉన్న వాళ్లు కూడా రెండు లక్షలు, లక్ష రూపాయలు, యాభై వేలని ఇన్స్యూరెన్స్ చేయంచుకునే వారు. కానీ ఏ ప్రమాదవశాత్తు చనిపోయినా గానీ వారికి ఇన్స్యూరెన్స్ కావాలనంటే, వాళ్లు, వారి బిడ్డలు చని పోయిన తర్వాత కూడా ఈ ఇన్స్యూరెన్స్ డబ్బులు వచ్చేవి కాదు. అలాంటిది ఇక్కడ ఉన్న ఈ యొక్క పేదల ప్రభుత్వం, ఆనాడు 2014వ సంవత్సరంలో చంద్రబాబునాయుడుగారు పాదయాత్ర చేసినప్పుడు, ఈ పేదోళ్లను ఏ విధంగా ఆదుకోవాలి? ఈ పేద, బడుగు, బలహీన వర్గాల వారిని ఏ విధంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో, ఆనాడు మ్యానిఫెస్టోలో పొందుపరచిన ఈ మంచి కార్యక్రమం, మేము బాబు గారితో పాదయాత్ర చేసినప్పుడు అగ్రవర్ణాలకు చెందిన ఒక మహిళ రోడ్డు ప్రక్కన కూర్చొని లేసుల్ని అల్లుకుంటుంది. అల్లంత దూరాన బాబు గారు చూశారు. చూసిన తర్వాత ఆ అమ్మాయి లేసు కుడుతూనే ఉంది. లోనకెళ్లి భర్తకు అన్నం పెట్టి, నీళ్లిచ్చి వచ్చిన తర్వాత మళ్లీ కుడుతూనే ఉంది. బాబుగారు వెళ్లి అడిగారు. ఏమ్మా దీన్ని ఏమంటారు అంటే? లేసుల దుకాణం అండి అంటే, దేనికి పని చేస్తుంది అంటే ఈ యొక్క టోపీలను

పెట్టుకోవడానికి గానీ, మైనారిటీలకు ఇవ్వడానికి గానీ ఇది ఉపయోగపడుతుందంటే, దీని మీద రోజుకు ఎంత ఆదాయం మీకు వస్తుందంటే, నాకు రోజుకు పది నుండి పదిహేను రూపాయల ఆదాయం వస్తుంది. రాత్రి 12 గంటల వరకు కుడుతూనే ఉంటామని ఆమె చెప్పింది. రూ.15 కంటే ఎక్కువ రాదు. కాబట్టి దీని మీద మమ్మల్ని ఏ విధంగానైనా ఆదుకోండని ఆ అగ్రవర్ణాలకు చెందిన ఆ మహిళ కోరింది. అలాగే ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు ఆ రోజుల్లో ఇచ్చే పథకాలను మీరు ఇస్తున్నారు తప్ప మా కాపులకు గానీ, బ్రాహ్మణులకు గానీ ఏ విధమైన రుణాలను ఇవ్వడం లేదు, మమ్మల్ని ఆదుకునే నాథుడే లేడు అనంటే, ఆనాడు మ్యానిఫెస్టోలో పెట్టడంతోబాటు, కాపులకు రిజర్వేషన్లను కల్పిస్తాను, కాపులకు కూడా ఆర్థిక సహాయాన్ని చేస్తానని ఆ రోజు మ్యానిఫెస్టోలో పొందుపరచడం జరిగింది.

ఈ యొక్క చంద్రన్న బీమా పథకాన్ని పెట్టిన తర్వాత మనం బయటకు వెళుతుంటే, మగవాళ్లు గానీ, ఆడవాళ్లు గానీ బయటకు వెళుతుంటే, మళ్లీ తిరిగి వచ్చే వరకు నమ్మకం ఉండటం లేదు. అటువంటి వారికి మంచి పథకాన్ని ప్రవేశపెట్టి వారి కుటుంబాన్ని ఏ విధంగా ఆదుకోవాలి? ఏ విధంగా వారికి డబ్బులు ఇవ్వాలనే ఉద్దేశంతో ఆయన ఒక మ్యానిఫెస్టోని తయారు చేసి ఈ చంద్రన్న బీమా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. చాలా మంది రోడ్డు మీద వెళుతుంటే మనం సరైన పద్ధతిలో వెళ్లినా కూడా ఎదుటి వాడు వచ్చి గుద్ది మరణించే పరిస్థితి ఉంది. ఈ చంద్రన్న బీమా పథకం క్రింద రూ.15 చెల్లించిన వ్యక్తి ఎవరైతే ఉన్నారో, వారికి సాధికారత ఉన్న వాళ్లు వెంటనే వెళ్లి ఇది సహజ మరణమా? ప్రమాదవశాత్తు మరణించారా అనేది నిర్ధారించి వెంటనే రూ.5 వేలు ఇవ్వడం జరుగుతుంది. ఆ తర్వాత వారికి బీమా పథకం వర్తించేటట్లు చేసి ప్రమాదవశాత్తు మరిణించినట్లయితే రూ.5 లక్షలు, సహజ మరణమైతే రూ.2 లక్షలు చెల్లించడం జరుగుతున్నది.

11.10 AM

ఇది మంచి పథకం. ఈ పథకం పరిధిలో ఉన్నటువంటి కార్యక్రమాలపై చాలా మందికి కూడా దీని మీద కూడా కాస్తంత వయసు పరిమితిని కొంచెం ఎక్కువ చేయమని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. 18 సంవత్సరాల వయస్సు నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారికి కూడా ఈ పథకం వర్తింపజేయాలనే ఉద్దేశంతో తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: యామినీ బాల గారూ..........

శ్రీమతి బి. యామినీ బాల (శింగనమల): ధన్యవాదాలు అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తోన్న చంద్రన్న బీమా పథకం పేదవాళ్లకు ఎంతో ప్రయోజనకరమైన పథకం. కన్న తండ్రిని

పోగొట్టుకుని, కుటుంబం పెద్దను పోగొట్టుకున్న తరువాత ఆ కుటుంబ సభ్యులంతా అంధకారంలో ఉన్న వాళ్లకు, భర్తను పోగొట్టుకుని పిల్లలతో నడిరోడ్డున నిలబడినటువంటి వాళ్లకు మరీ ముఖ్యంగా మరణం అనేటటువంటిది చాలా బాధకరం. ప్రమాదాలు అనేవి చెప్పి రావు. అయినప్పటికీ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మానవతా దృక్పథంతో ఈరోజున చంద్రన్న బీమా యోజన పథకానికి రూపకల్పన చేసి అంధకారంలో మునిగిపోయినటువంటి ఆ కుటుంబాన్ని ఆదుకునే దిశగా ఈరోజున ప్రభుత్వం తరఫున రూ.2.00 లక్షలు, రూ. 5.00 లక్షల చొప్పున ఆ కుటుంబానికి చంద్రన్న బీమా యోజన పథకం ద్వారా అందజేస్తున్నారు.

MR SPEAKER: O.K. Come to the subject, please.

శ్రీమతి బి. యామినీ బాల: అధ్యక్షా, ఇంత మంచి కార్యక్రమంలో కూడా అక్కడ ఉన్నటువంటి పోస్టుమార్టమ్ రిపోర్ట్ గానీ, పోలీస్ స్టేషన్‌లో, అదే విధంగా చిన్న చిన్న కార్యక్రమాలు చూపించి ఇన్స్యూరెన్స్ కంపెనీలు సరైన సమయంలో రిపోర్ట్సును అందించకపోవడం, అదే విధంగా డిపార్ట్‌మెంట్లో ఉన్నటువంటి వాళ్లు కూడా ఆత్మహత్యలను సహజ మరణాలుగా చూపించి కొద్దిపాటి అవినీతికి పాల్పడటం జరుగుతోంది. దయచేసి సామాన్యులు నిజంగా అర్హులైనటువంటి వారికి త్వరితగతిన ఇన్స్యూరెన్స్ మొత్తాన్ని అందివ్వాలని, అదే దిశగా అసత్యాలకు పాల్పడేవారిని కూడా కఠినంగా శిక్షించాలని, మరీ ముఖ్యంగా ఇంత మంచి కార్యక్రమం దేశంలో మరెక్కడ లేనటువంటి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికి అటు రాష్ట్ర ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గపరిధిలో సుమారు రూ. 3.00 కోట్ల వరకు చంద్రన్న బీమా యోజన పథకం క్రింద పంపిణీ చేయడం జరిగింది. ఆ కుటుంబాలన్నింటి తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: రామకృష్ణబాబు గారూ, You were given one minute of time.

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు (విశాఖపట్నం తూర్పు): ధన్యవాదాలు అధ్యక్షా, చంద్రన్న బీమా స్కీమ్ చాలా మంచి స్కీమ్. కానీ, అందులో కొన్ని లోపాలున్నాయి. 2016-17 సంవత్సరంలో మహిళా సంఘాల వాళ్లు ఇంటింటికి ట్యాబులు తీసుకుని వెళ్లినప్పుడు ఈ అసంఘటిత కార్మికులందరూ రూ. 15/- లు ప్రీమియమ్ క్రింద కట్టడం జరిగింది. ఆ మొత్తానికి రశీదు కూడా కార్మికుల వద్ద ఉంది. ఆ 2016-17 సంవత్సరంలో చంద్రన్న బీమా పథకం క్రింద ఎటువంటి సర్టిఫికేట్ ఇవ్వలేదు. రూ. 15/- లు ప్రీమియం మొత్తం క్రింద కార్మికులు కట్టినప్పటికీ online లో ఆ వివరాలు enter కాలేదని చెప్పి, బాధిత కుటుంబాలకు ఇప్పటివరకు కూడా ఏ విధమైన నష్టపరిహారం అందలేదు. ఎందుకంటే, ఆ అసంఘటిత కార్మికులు రూ.15/- లు ప్రీమియం మొత్తం క్రింద కట్టినట్టుగా రశీదులు కూడా ఉన్నాయి. అదే వారి దగ్గర ఉన్న proof. అది డబ్బు కట్టిన వారి తప్పు కాదు. ఈ Online విధానం అనేదేదైతే ఉందో అది ప్రభుత్వం తప్పు. కాబట్టి ఆ సమస్యను కూడా పరిష్కారం చేయవల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.

అదే విధంగా 2017-18 సంవత్సరంలో చంద్రన్న బీమా పథకం సర్టిఫికేట్లను ఇంటింటికి ప్రభుత్వం పంపించడం జరిగింది. ఇప్పటి వరకు కూడా ఆ చంద్రన్న బీమా సర్టిఫికేట్లు రూ. 15/- లు ప్రీమియమ్ క్రింద కట్టినవాళ్లకు ఇంకా కొంతమందికి చేరలేదు. దయచేసి, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అదే విధంగా పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ రావడానికి కూడా సుమారు నెల రోజుల నుంచి 45 రోజుల టైమ్ పడుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారేమో కుటుంబంలోని వ్యక్తి మరణించిన 14 రోజుల లోపు అంటే, పెద్ద దిన కార్యం నిర్వహించే లోపు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించడం జరిగింది. ఆ లోపే మరణానికి సంబంధించిన పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ కూడా సత్వరమే వచ్చేట్టుగా ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టవల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ..

శ్రీ పితాని సత్యనారాయణ (ఆచంట): అధ్యక్షా, ఈనాడు సభలో జరిగిన చర్చలో ప్రధానంగా గౌరవ సభ్యులు డా. బి. జయనాగేశ్వర రెడ్డి గారు, శ్రీ తోట త్రిమూర్తులు గారు, శ్రీమతి ఉప్పులేటి కల్పన గారు, అలాగే శ్రీ జి. వీరాంజనేయులు గారు, శ్రీమతి గిడ్డి ఈశ్వరి గారు, శ్రీ పి. నారాయణ మూర్తి గారు, శ్రీమతి యామినీ బాల గారు, శ్రీ వి. రామకృష్ణబాబు గారు ఈ చర్చలో పాల్గొన్నందుకు గానూ వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. వారిచ్చిన సలహాలు, సూచనలను కూడా మున్ముందు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ యొక్క చంద్రన్న బీమా పథకం అమలు చేయడంలో వారు కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చినందుకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈనాడు ఈ రాష్ట్ర ప్రజలకే కాకుండా, ఈ దేశ ప్రజలకు కూడా చంద్రన్న బీమా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక ప్రముఖ పాత్ర పేద వర్గాలకు సంబంధించిన ముఖ్యంగా అసంఘటిత కార్మికులకు, పేద వర్గాల్లో ఒక ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని ఆయా కుటుంబాలకు ఇస్తోన్న విషయాలన్నీ కూడా మనకందరికీ తెలుసు. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఈ చంద్రన్న బీమా యోజన పథకాన్ని యాక్సిడెంట్స్, ఇన్స్యూరెన్స్ పథకం మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలతో జతచేసి భారీ యెత్తున 2.46 కోట్ల సంఖ్యలో ఉన్న అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రతను కల్పిస్తోన్న పథకమే ఈ “చంద్రన్న బీమా” పథకం అని చెప్పుకోవచ్చు. ఇది మొట్ట మొదటగా 2015 వ సంవత్సరం, మే మాసం 1వ తారీఖున ఏదైతే ఆంధ్రప్రదేశ్ మోటారు రవాణా కార్మికుల సామాజిక భద్రత కోసం ప్రవేశపెట్టి ఆనాడు చంద్రన్న బీమా యోజన పేరిట ఆ పథకాన్ని విలీనం చేసి, ఆ తరువాత ఆ కార్యక్రమం సక్సెస్ అయిన తరువాత 2016-17 సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలును తీసుకురావడం జరిగింది. ఈ పథకం ద్వారా 2.13 కోట్ల మందికి లబ్ధి చేకూరుతోంది. 18 సంవత్సరాల పైబడి 60 సంవత్సరాల లోపు ఉన్న వాళ్లు ఎవరైనా బీమా ప్రీమియం క్రింద రూ. 15/- లు కట్టిన తరువాత సహజ మరణం పొందితే ఆ కుటుంబానికి

ఇన్స్యూరెన్స్ మొత్తం క్రింద ప్రభుత్వపరంగా రూ. 30 వేలు, అదే యాక్సిడెంటల్‌గా ప్రమాద కారణంగా మరణం చెందితే ఆ వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ. 5.00 లక్షలు ఇచ్చే కార్యక్రమాన్ని పెట్టడంతో పాటు పాక్షికంగా అంగవైకల్యం చెందితే రూ. 3,65,500.00లు ఇచ్చే కార్యక్రమాన్ని ఆరోజున ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. అంతేకాకుండా మరణించిన వ్యక్తి కుటుంబంలో ఎవరైనా తొమ్మిది, పది తరగతులు గానీ, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ. గానీ చదువుకుంటుంటే రూ.1200/- లు స్కాలర్‌షిప్పు క్రింద ఆ విద్యార్థికి ప్రభుత్వం ఇచ్చేట్టుగా, ఒకవేళ కుటుంబంలో ఇద్దరు విద్యార్థులుంటే, ఇద్దరికి కూడా స్కాలర్‌షిప్పు క్రింద ఇచ్చే కార్యక్రమాన్ని కూడా ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతోంది. ఆ కార్యక్రమాల అమలు ద్వారా ప్రజానీకం మన్ననలను పొందిన వ్యక్తిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని చెప్పుకోవాలి. ఆ పథకం వారి యొక్క మానస పుత్రికగా చెప్పుకోవచ్చు. ఒక మంచి పథకాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిట తీసుకువచ్చిందనే ఒక గౌరవం కూడా ఈ రాష్ట్ర ప్రజల్లో ఈ ప్రజా ప్రభుత్వం మీద ఉందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 2017-18 సంవత్సరంలో ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.46 కోట్ల మందికి లబ్ధి చేకూర్చడం జరిగింది. దీంట్లో ఏదైతే గత సంవత్సరంలో చేసిన కార్యక్రమాలే గాకుండా, మరణించిన వ్యక్తి కుటుంబానికి చనిపోయిన పది రోజులలోపే, అంటే పెద్ద కర్మ నిర్వహించేలోపే ఇన్స్యూరెన్స్ మొత్తం చెల్లించాలని గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్ణయం ద్వారా సహజ మరణానికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వాళ్లు అర్హులు. PMJJY క్రింద ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకం, ప్రధానమంత్రి సురక్ష బీమా పథకం, ఆమ్ ఆద్మీ బీమా పథకం వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలతో కలిపి ఈ చంద్రన్న బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతోంది. సహజ మరణం అయితే 18 సంవత్సరాల పైబడి 50 సంవత్సరాల లోపు ఉన్న వాళ్లు ఎవరైనా సహజ మరణం పొందితే ఆ వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.2.00 లక్షలిచ్చే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాం. తద్వారా ఈనాడు అనేక మంది కుటుంబాల్లో ఆనందాన్ని నింపగలిగాం. అదే విధంగా అభినందనలు కూడా పొందగలిగాం. అదే కాకుండా 50 సంవత్సరాల పైబడి 60 సంవత్సరాల లోపు మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం చంద్రన్న బీమా పథకం ద్వారా సహజ మరణమైనతే రూ. 30 వేలు, యాక్సిడెంట్ మరణమైతే, ఆ వ్యక్తి కుటుంబానికి రూ. 5.00 లక్షలు కూడా ప్రభుత్వం ఇస్తోంది. పాక్షికంగా మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ. 2.50 లక్షలు చంద్రన్న బీమా యోజన పథకం ద్వారా అందించడం జరుగుతోంది. ఈనాడు సభ్యులు చెప్పిన అనేక విషయాలను కూడా వినడం జరిగింది. 49 సంవత్సరాలు నిండిన వ్యక్తికి చంద్రన్న బీమా యోజన పథకం క్రింద ప్రభుత్వం నుండి డబ్బు రావడం లేదని కొంత మంది సభ్యులు చెప్పారు. కానీ, అది వాస్తవం కాదు. ఏదైనా సరే 50 సంవత్సరాలు లోబడిన సహజ మరణాలన్నింటికి కూడా ఇన్స్యూరెన్స్ మొత్తం అందించడం జరుగుతోంది. ఎక్కడైనా అటువంటి defects వస్తే, కచ్చితంగా వాటిని మా డిపార్ట్‌మెంట్ దృష్టికి గానీ, నా దృష్టికి గానీ తీసుకురండి, తీసుకువచ్చిన వెంటనే దాని మీద చర్య తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని కూడా నేను సభాముఖంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సహజ మరణాలు పొందిన వ్యక్తి కుటుంబాలకు నిధులు ప్రభుత్వం ద్వారా

అందించడం ద్వారా 97% satisfaction reports ప్రభుత్వం వద్ద ఉన్నాయి. మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆ వ్యక్తి మరణించిన 10 రోజులలోపు కూడా సొమ్ము చెల్లించిన సందర్భాలున్నాయి. సహజ మరణాల్లో ఎటువంటి జాప్యం సొమ్ము చెల్లింపు విషయంలో లేదు. కానీ, యాక్సిడెంట్ మరణాల విషయంలో మాత్రం అక్కడక్కడ జాప్యం ఉన్న మాట వాస్తవం. యాక్సిడెంట్ మరణాల్లో రిపోర్ట్స్ డిలే వల్ల సొమ్ము చెల్లింపులో జాప్యం జరుగుతోంది. అందులో కూడా పది, పదమూడు రోజుల్లో మాగ్జిమంగా సొమ్ము చెల్లించే ప్రయత్నం ప్రభుత్వపరంగా చేయడం జరుగుతోంది. ఏదైతే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు జరపడంలో beginning లో కొంత delay of process ఉండిన మాట వాస్తవం. ఆ వాస్తవాలను కూడా మీ ద్వారా సభ దృష్టికి తీసుకురావల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. ప్రధాన కారణమేమిటంటే, కేంద్ర ప్రభుత్వం సత్వరం గైడ్‌లైన్స్ ఇవ్వకపోవడం వల్ల, PMJJY స్కీమ్ యొక్క గైడ్‌లైన్స్ ఏదైతే బ్యాంకు ఇన్స్యూరెన్స్ స్కీమ్‌తో అనుసంధానం చేసిందో దాని తాలూక గైడ్ లైన్స్ రాకపోవడం వల్ల డిలే అయిన మాట వాస్తవం. కానీ, ఈనాడు మీరు చూస్తున్నారు. క్లైమ్స్ విషయంలో యాక్సిడెంట్ కారణంగా గానీ, సహజ మరణం పొందిన విషయంలో గానీ, మరణించిన 24 గంటల లోపు రూ. 5 వేలు దహన సంస్కారాల నిమిత్తం ప్రభుత్వపరంగా ఇచ్చే కార్యక్రమం గానీ, మిగిలిన రూ.1,95,000/- లు 10 రోజుల లోపు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగింది. ఆ విషయంలో మేం 97% సక్సెస్ అయినట్టుగా భావిస్తున్నాం. దానికి కారణం మా దగ్గర ఉన్న track record ను ఎవరైనా ఆన్‌లైన్‌లో చూడవచ్చనే విషయాన్ని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులందరికి కూడా చెబుతున్నాను. రాష్ట్ర ప్రజలకు కూడా www.chandrannabeema.ap.gov.in అనే పోర్టల్ ద్వారా కూడా ఎవరైనా ఈ కార్యక్రమాన్ని ఆన్‌లైన్‌లో చూడడానికి ఆస్కారం ఉంది. ఆ విధంగా మేం టోటల్‌గా ప్రభుత్వపరంగా నిర్వహిస్తోన్న కార్యక్రమాలే కాకుండా telephone services ను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. "155214" అనే కాల్ సెంటర్‌ను కూడా ప్రారంభించడం జరిగిందనే విషయాన్ని చెప్పడానికి కూడా మేం ఎంతో సంతోషిస్తున్నాం. గత సంవత్సరం ఇన్స్యూరెన్స్ పథకాల క్రింద ప్రభుత్వపరంగా మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా రూ. 255.00 కోట్లు సొమ్ము మరణించిన వారి కుటుంబాలకు చెల్లించడం జరిగింది. అదే విధంగా 2017-18 సంవత్సరానికి వచ్చినప్పటికి చాలా మొత్తంగా ఆ సొమ్ము మొత్తం పెరగడం జరిగింది. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ మాసం 2వ తారీఖు నుంచి మే మాసం 31st వరకు only span of 8 months కు Rs. 320.00 కోట్లు చెల్లించాం.

11.20 AM

కేంద్రప్రభుత్వం రూ. 240 కోట్లు చెల్లించడం జరిగింది. గ్యాప్ ఆఫ్ ఇన్స్యూరెన్సు, యాక్సిడెంటల్ డెత్ ఇన్సూరెన్సు కోసం కేంద్రప్రభుత్వం ఇచ్చిన పి.ఎం.జె.జె.వై. పథకం క్రింద రూ. 4 లక్షలు మాత్రమే ఉంది. అది రూ. 5 లక్షలుగా యాక్సిడెంటల్ డెత్ ఇన్స్యూరెన్సు ఇస్తున్నాము కనుక పి.ఎం.జె.జె.వై. పథకం వల్ల రూ. 2.50 లక్షలు ఇన్స్యూరెన్సు ఉంటే, మనం 60 మరియు 70

సంవత్సరాల వారికి కూడా రూ. 5 లక్షలు ఇచ్చే కార్యక్రమం ఉంది కనుక ఈ ఇన్స్యూరెన్సు మొత్తం కూడా మేము ఎక్కువగా చెల్లించే పరిస్థితి ఏర్పడిందని తమరిద్వారా గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

గత సంవత్సరంలో ఎన్‌రోల్‌మెంట్ 2.13 లక్షలు ఉన్నప్పటికీ కూడా ఈరోజు మరొక 38 లక్షల మంది కొత్తవారిని చేర్చడం జరిగింది. ఇంతకుముందు గౌరవసభ్యులు చెప్పినట్లు ప్రజాసాధికార సర్వే వల్లనే కొన్ని క్లెయిమ్‌ల విషయంలో ఇబ్బందిపడుతున్నాము. వారు ఆధార్ ద్వారా ఎన్‌రోల్ చేసుకున్నారు. ప్రజాసాధికార సర్వేలో మళ్లీ డిఫెక్ట్ అవుతుందనే విషయాన్ని కూడా చెబుతున్నారు. దానిపై కూడా అనేకసార్లు జిల్లాకలెక్టర్ల సమావేశాల్లో మేము చెప్పడం జరిగింది. ప్రజాసాధికార సర్వే వల్ల కొన్ని కేసులు జరగలేదనే మాట వాస్తవం. వాటిని కూడా చేయాలని మేము ఆదేశించడం జరిగింది. ప్రజాసాధికార సర్వే లేకుండా మేము ఇన్స్యూరెన్సు చెల్లించడానికి వీలులేదు కనుక ఎవరైతే ఆన్‌లైన్ ద్వారా బీమా చేయించుకున్నారో వారికి కొన్ని కారణాల వల్ల క్లెయిమ్‌లు ఆలస్యం అయినప్పటికీ, తప్పకుండా వారికి క్లెయిమ్ ఇవ్వడం జరుగుతుందనే విషయాన్ని కూడా తమరిద్వారా గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ప్రజాసాధికార సర్వేను త్వరగా పూర్తిచేయాలని మండల రెవెన్యూ అధికారులను ఆదేశించాము. ఎవరైతే ప్రజాసాధికార సర్వేలో ఎన్‌రోల్ చేసుకోలేదో వారంతా వెంటనే ఎన్‌రోల్ చేసుకున్నట్లయితే ఇన్స్యూరెన్సు క్లెయిమ్‌ను రిలీజ్ చేయడానికి ఆస్కారముంటుందని నేను తెలియజేస్తున్నాను. సెర్ప్ సంస్థ ద్వారా మేము మానిటరింగ్ ఏజెన్సీని నియమించడం జరిగింది. కేంద్రప్రభుత్వం డైరక్టుగా చేస్తామని చెప్పినా, ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా మాట్లాడడం, నేను కూడా మా అధికారులను అనేకసార్లు కేంద్రానికి పంపించి త్వరగా అయ్యే విధంగా చేయడం జరిగింది. ఇన్స్యూరెన్సు క్లెయిమ్ కొన్ని సార్లు రెండు నెలల్లో రావచ్చు, మరికొన్ని సార్లు రెండు సంవత్సరాలు కూడా పడుతుందని మనందరికీ తెలుసు. మేము కూడా అడ్వాన్స్ రివాల్వింగ్ ఫండ్‌ను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాము. తద్వారా ఎక్కడైనా ఇన్స్యూరెన్సు క్లెయిమ్ ఆలస్యమైనప్పటికీ 10 రోజుల్లోగా పేమెంట్‌ను ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారి ఆలోచనలకు అనుగుణంగా మాశాఖ పనిచేస్తోంది. సెర్ప్ సంస్థకు క్షేత్రస్థాయిలో సిబ్బంది ఉన్నారు కనుక ఆ సంస్థతో కోఆర్డినేట్ చేసుకుని ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము.

అధ్యక్షా, ఈ కార్యక్రమంలో పోలీసుశాఖ, పంచాయితీరాజ్ శాఖ, మునిసిపలు శాఖ, ఆరోగ్యశాఖ మరియు అనేక ఇతర శాఖలు అనుసంధానం చేయబడుతున్నాయి. తద్వారా 10 రోజుల్లో ఇన్స్యూరెన్సు మొత్తాన్ని క్లెయిమ్ చేయాలంటే, మరణ ధృవీకరణ పత్రం జారీచేయడం కోసం మునిసిపలు శాఖకు 2 రోజులు, పంచాయితీకి 2 రోజులు, ఎఫ్.ఐ.ఆర్. అప్‌లోడ్ చేయడానికి ఒక రోజు,

పోస్టుమార్టమ్ రిపోర్టుకు 5 నుంచి 6 రోజులు పెట్టాము. కొన్నిసార్లు ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఏదైనా జాప్యం జరిగితే తప్ప సంబంధిత శాఖలు నిర్దిష్ట సమయంలోగా ఆ పనులను పూర్తిచేయడం వల్ల మేము 10 లేదా 13 రోజుల్లో లబ్ధిదారులకు ఇన్స్యూరెన్సు మొత్తాన్ని చెల్లించడానికి ప్రయత్నించడం జరుగుతోంది.

అధ్యక్షా, కొంతమంది గృహిణుల కేసులు ఫెయిలయ్యాయని మా దృష్టికి తీసుకువచ్చారు. అది వాస్తవం. అటువంటి కేసులపై మాశాఖ ఎప్పటికప్పుడు అప్పీలు చేస్తోంది. ప్రభుత్వం తరఫున దానిపై సాంఘిక సంక్షేమ శాఖ మానిటర్ చేస్తోంది. ఉదాహరణకు, ఇంటివద్ద ఉండే మహిళల యొక్క 276 కేసులు రిజక్ట్ చేశారు. మేము వారిలో 257 మందికి రీక్లెయిమ్ చేశాము. రిజక్ట్ చేసిన వాటిలో 102 మంది ఉంటే, 89 కేసులు కరెక్టుగా ఉన్నాయని మేము మళ్లీ అప్పీలుకు వెళ్లడం జరిగింది. వీటిపై మేము మానిటర్ చేస్తున్నాము. అదేవిధంగా, ఆ లిస్టులో విద్యార్థులు ఉన్నారని 102 కేసులు రిజక్ట్ చేస్తే 89 కేసులు కరెక్టుగా ఉన్నాయని మేము అప్పీలు చేశాము. వీటిపై కూడా మేము మానిటర్ చేసి 61 మందికి ఇన్స్యూరెన్సు మొత్తాన్ని క్లెయిమ్ చేశాము. ఆర్గనైజ్‌డ్ సెక్టార్‌లో 38 కేసులు డిఫరెంట్‌గా ఉన్నాయని రిజక్ట్ చేస్తే, వారిలో 14 మంది కోసం అప్పీలు చేశాము. వయసుకు సంబంధించి 28 కేసులు రిజక్ట్ చేస్తే, వారిలో 18 మంది క్వాలిఫైడ్ అని చెప్పి మేము అప్పీలు చేశాము. ఈ రకంగా మొత్తం 1286 కేసులు వారు రిజక్ట్ చేస్తే, 465 కేసుల విషయంలో మేము అప్పీలు చేశాము.

అధ్యక్షా, ఎప్పటికప్పుడు ఈ క్లెయిమ్స్‌కు సంబంధించిన అలర్ట్‌లు శాసనసభ్యులందరి సెల్‌ఫోన్లకు వెళుతున్నాయి. ఇంకా వివరణాత్మకంగా కావాలని సభ్యులు శ్రీ నాగేశ్వర రెడ్డి గారు అడిగారు. ఆ వివరాలను శాసనసభ్యుల పోర్టల్‌లో పెడితే బాగుంటుంది. తప్పకుండా ఆ సిస్టమ్‌ను మాడిఫై చేస్తాము. నేను కూడా శాసనసభ్యుడిని కాబట్టి నాకు కూడా సెల్‌ఫోన్‌లో క్లెయిమ్స్‌కు సంబంధించి అలర్ట్‌లు వస్తున్నాయి. I am an eye witness of this House. ఇంకా ఎవరికైనా అలర్ట్‌లు రాకపోతే చెప్పండి. ఈ కార్యక్రమం విషయంలో ఏవైనా సలహాలు, సూచనలుంటే గౌరవసభ్యులు తప్పకుండా మాకు తెలియచేసినట్లయితే ఈ కార్యక్రమం మరింత మెరుగ్గా నిర్వహించవచ్చని ఈ సందర్భంగా నేను తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు: (మైకు లేకుండా) సార్, చాలామందికి ఆ అలర్ట్‌లు రావడం లేదు.

శ్రీ పితాని సత్యనారాయణ: అధ్యక్షా, చంద్రన్న బీమా క్లెయిమ్‌కు సంబంధించిన అలర్ట్‌లు నా మొబైల్ ఫోన్‌లో పాత తేదీలతో ఉన్నాయి. నాకు కొత్త తేదీలతో అలర్ట్‌లు లేవు. అలర్ట్‌లు రావడం లేదని కొంతమంది సభ్యులు చెప్పారు. So, we will verify definitely. Wherever deficiency is there, we will rectify that. I assured this House on this issue. అలర్ట్‌లు వస్తున్నాయని కొందరు

అంటున్నారు. పేరు రాకపోయినా, గ్రామం పేరు, మండలం పేరుతో ఎస్.ఎమ్.ఎస్.లు రావడం వాస్తవం. కొంతమంది సభ్యులు ఆ అలర్ట్‌లు రావడం లేదని చెబుతున్నారు కాబట్టి ఆ సిస్టమ్‌ను మాడిఫై చేస్తామని గౌరవ శాసనసభ్యులందరికీ క్లెయిమ్స్‌కు సంబంధించిన అలర్ట్‌లు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని నేను తమరిద్వారా గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను. ఆన్‌లైన్ విధానంలో కూడా మేము రెక్టిఫై చేస్తాము.

అధ్యక్షా, 60 సంవత్సరాల నుంచి 75 సంవత్సరాల వరకూ వయోపరిమితి పెంచాలని గౌరవసభ్యులు శ్రీమతి ఉప్పులేటి కల్పన గారు మరియు శ్రీమతి గిడ్డి ఈశ్వరి గారు కోరడం జరిగింది. మాకు చేయాలని ఉన్నప్పటికీ ఆర్థిక లోటు కారణంగా, బడ్జెట్ ఎక్కువగా పెరిగిపోతుందనే ఉద్దేశంతో ఆ విధంగా ఇవ్వడానికి వీలులేదు. మరొకసారి ఈ అంశాన్ని పరిశీలించడం కోసం ఆలోచిస్తామని నేను తమరిద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, డిపార్టుమెంటులో అవినీతి గురించి గౌరవసభ్యురాలు చెప్పారు. కొన్నిచోట్ల వార్తాపత్రికల్లో కూడా ఆ వార్తలు వచ్చాయి. అవి మా దృష్టికి కూడా వచ్చాయి. వాటిపై విచారణ చేపట్టి అనంతపురంలో కొంతమంది సిబ్బందిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఆ విషయం గౌరవసభ్యులకు కూడా తెలుసు. అటువంటి కేసులపై చర్యలు తీసుకోవడంలో శాఖాపరంగా ఎటువంటి అలసత్వం లేదని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను.

అధ్యక్షా, ఎస్టీ ప్రాంతాల్లో చంద్రన్న బీమా పథకంపై సరైన ప్రచారం లేదని గౌరవసభ్యురాలు శ్రీమతి గిడ్డి ఈశ్వరి గారు చెప్పారు. చంద్రన్న బీమా ప్రచార వ్యాన్ల కోసం 5 రోజుల క్రితమే ప్రతి జిల్లాకు ఒక వ్యాను చొప్పున 13 వ్యాన్లను ఏర్పాటుచేశాము. వాటిని గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా తిరగాలని చెబుతాము. గౌరవసభ్యులు ఇంకా ఏవైనా సలహాలు ఇస్తే ఆ పథకాన్ని ఇంకా మాడిఫై చేయడానికి ప్రయత్నిస్తామని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలను కూడా సభ దృష్టికి తీసుకురావలసిన అవసరముంది. మనం గత సంవత్సరం రూ. 255 కోట్లు ప్రీమియం కడితే, క్లెయిమ్ చేసిన మొత్తం రూ. 804 కోట్లు వచ్చాయి. ఈ రాష్ట్రంలో చంద్రన్న బీమా పథకం క్రింద 2016-17 సంవత్సరానికి లబ్ధిదారుల కోసం రూ. 804 కోట్లు క్లెయిమ్ చేయడం జరిగింది. ఆ ఇన్స్యూరెన్సు కంపెనీ ఆ క్లెయిమ్స్‌ను మధ్యలో రిజక్ట్ చేయడం కోసం వెనుకకు వెళ్లిపోవడానికి ప్రయత్నిస్తే, వారు ఎంత గొడవ పెట్టినప్పటికీ, you have been done insurance అని ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా వారిని హెచ్చరించి, we have fought for it and finally solved it.

11.30AM

44,289 సహజ మరణాలకు 38,872 క్లెయిమ్స్ చేస్తే మీకు ఇచ్చిన డేటా తక్కువుగా ఉన్నప్పటికీ టోటల్ ఈ రోజుకు అక్టోబర్ 02వ తేది నుండి ఈ రోజు వరకు రూ.565.66 కోట్ల మొత్తాన్ని చెల్లించడం జరిగింది. ఇంకా మారో మూడు నెలలు ఉంది. ఇంకా ఆ మొత్తం పెరిగే అవకాశం కూడా ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించిన మొత్తం రూ.600 కోట్లు ఉంటే ఈ సంవత్సరం కూడా రూ.800 కోట్లు వరకు మనం క్లైయిమ్ చేసుకోడానికి ఆస్కారం ఉంది. ఈ రాష్ట్రంలో చాలామంది చెబుతున్నారు, ఈ రాష్ట్రంలో చేస్తున్నప్పటికీ కూడా కేంద్రంలో బీజేపీ వారు చెబుతున్నారు. ఇది ప్రధాన మంత్రి చంద్రన్న బీమా అని పెట్టమని కూడా అక్కడక్కడ మాట్లాడినప్పుడు చెబుతున్నారు. మెట్టమొదట చంద్రన్న బీమ పేరిట ఈ రాష్ట్రంలో ప్రారంభించాము కనుక పీఎంజేజేవై స్కీమ్ ఏదైతే ఉందో ఆ స్కీమ్‌ను కొలబరేట్ చేసుకున్నాం కనుక ఆ స్కీమ్‌నే పేరుపెట్టి నడపడం జరుగుతుంది.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు చెయ్యి పైకి ఎత్తారు.)

మొన్ననే గౌరవ సభ్యులు రాజు గారు మాట్లాడుతూ మా పేరు పీఎంజేజేవై కింద చిన్నగా పెట్టారని మాట్లాడారు, మా దృష్టికి వచ్చింది కచ్చితంగా దానిని సరిచేస్తాం. ఎక్కడైనా పొరపాటు ఉంటే తెలియజేయండి, చేసే వారికి అక్కడక్కడ వస్తుంటాయి. మా అధికారులు గానీ, మేము గాని సరిచేసుకోడానికి సిద్ధంగా ఉన్నాం. రూ.1200/– చొప్పున గతం సంవత్సరం విద్యార్థులకు మేము రూ.204కోట్ల రూపాయలను ఇచ్చాం. మీ అందరకూ తెలుసు జన్మభూమి కార్యక్రమంలో అందరికీ కూడా స్కాలర్‌షిప్స్ ఇచ్చాం. ఈ సంవత్సరం కూడా రూ.240 కోట్లు ఇవ్వడానికి సిద్ధం చేసుకున్నాం.

ఇండివిడ్యుయల్‌గా స్టూడెంట్ స్కీమ్స్‌ను చేయడానికి మొన్ననే ఒక నెల క్రితం ఫైట్ చేసి దానిని సక్సెస్ అయ్యాం. బల్క్ లోడింగ్ ఇవ్వడానికి .. ఏంటంటే గవర్నమెంట్ స్కీమ్స్ అన్నీ కూడా డైరెక్ట్‌గా డిబిటీ చేయాలనే ఆలోచనతో ఇచ్చిన పథకాలు మనం కూడా... డైరెక్ట్‌గా డిబిటీ ముఖ్యమంత్రి గారు చేస్తామన్నారు. కానీ మనం నోడల్ ఏజెన్సీగా సెర్ప్‌ను పెట్టుకుని గవర్నమెంట్‌కు జమ అవకుండానే ఆ కార్యక్రమం చేస్తాము గనుక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా పర్మిషన్ ఇచ్చింది. కచ్చితంగా తద్వారా fastest way ఇండివిడ్యుయల్‌గా పెట్టుకోవాలంటే స్టూడెంట్ పెట్టాలి, తర్వాత డీఈఓ పెట్టాలి, తర్వాత గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సర్టిఫై చేయాలి.

క్లెయిమ్స్ గానీ, స్టూడెంట్ యొక్క ఫీజులు గాని, స్కాలర్‌షిప్స్ ఇవ్వడం డిలే అవుతుందనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు కేంద్రప్రభుత్వంతో మట్లాడుకుని పరిష్కారం చేసుకుని చంద్రన్న బీమా ఒక ట్రాన్స్‌పరెంట్‌గా, అత్యంత వేగవంతంగా సెటిల్ చేయడం అనే విషయంలో సఫలీకృతం అయిందని చెప్పడానికి సంతోషిస్తున్నాం. థ్యాంక్యూ.

(ఈ సందర్భంలో సభ్యులు వి.రామకృష్ణబాబు తమ స్థానం నుండి లేచి సార్.. అసలు దానికి సమాధానం చెప్పలేదు సార్ అన్నారు. సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు తమ స్థానం నుండి లేచారు.)

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్..

శ్రీ పీతాని సత్యనారాయణః మర్చిపోయాను.. అదే.. సభ్యులు రామకృష్ణ గారు చెప్పింది మాత్రం వాస్తవమే అధ్యక్షా. రామకృష్ణ గారు చెప్పింది ఏదైతే ఉందో 2016–17 సంవత్సరం లో స్లిప్‌లు ఇచ్చారు. సభ దృష్టికి కూడా వచ్చింది. అప్పుడు ఆన్‌లైన్ కాలేదు. స్లిప్‌లు ఇచ్చారు, అక్కడక్కడ పే చేయలేదు అని చెప్పారు. దానిని సరి చేయడానికి ఈ సంవత్సరం మనం ఏదైతే ప్రత్యేకంగా సర్టిఫికేట్ ఇస్తున్నామో, ఎక్కడైతే తప్పులు జరిగాయో ఆ తప్పులు సరిచేయడానికి ప్రయత్నం చేశాం. ఈరోజు ఆ కార్యక్రమం కూడా చేస్తాం.

విశాఖపట్నంలో కూడా రూ.15/- లకు బదులు రూ.30/-లు చేస్తున్నామంటే ఇమ్మీడియట్‌గా అలర్ట్ వస్తే వెంటనే వారిని పట్టుకోమని చెబితే దొరకలేదు. ఎవరిచ్చారో వాళ్లకే తెలియదని చెప్పి కంప్లైంట్ ఇచ్చిన వాళ్లే చెప్పినప్పుడు ఏమి చేయలేని పరిస్థితి వచ్చింది. తప్పులు జరిగినప్పుడు దానిని కరెక్ట్ చేసుకోవడం... ఎక్కడన్నా ఇంపార్టెంట్ ఉంటే చెప్పండి. రాలేదు అని అంటే ప్రభుత్వ పక్షాన పేదవారికి పే చేయడానికి ఆలోచన చేస్తున్నాము. వెరిఫై చేస్తాం, చేసి ప్రభుత్వమే... ఆ ఇన్స్యూరెన్స్ .. తప్పు మన దగ్గరే జరిగింది. డెఫినెట్‌గా చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

మిస్టర్ సీకర్ ః ఇప్పుడు మినిష్టర్ గారు మాట్లాడిన దానిపైన అడిషనల్ ఇన్‌ఫర్మేషన్ గాని, సజీషన్ కాని ఉంటే చెప్పండి.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు ః అంతే సార్. అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులకు లాస్ట్ టైమ్ కూడా చెప్పాము. తమరి ద్వారా కూడా విన్నవించుకున్నాం. మా నియోజకవర్గంలో 19మందికి పెండింగ్ ఉన్నాయి. వారికి రూ.15/-లు స్లిప్స్ ఇచ్చిన తరువాత ఆన్ లైన్‌లో నమోదు కాలేదు అని 19మందికి పెండింగ్ ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారు ఆన్సర్ చేశారు.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు ః అది కాకుండా, గౌరవ మంత్రి వర్యులు వచ్చిన తరువాత పీఎంజే జేబీవై అనేది ఇంగ్లీషులో ఉంది, అది ఎవరికి అర్థం కావడం లేదు. చిన్నది అయిపోయింది. తెలుగులో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన. కేంద్ర ప్రభుత్వానిది కాబట్టి అది కూడా తెలుగులో పెట్టండి. లేకపోతే చంద్రన్న బీమా అనేది ఇంగ్లీషులో పెట్టండి. రెండూ ఒకలాగే ఉండాలి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ ః అది కూడా ఆన్సర్ చేశారు. కరెక్ట్ చేస్తామన్నారు.

PAPERS LAID ON THE TABLE

A copy of the First Annual Report of the Andhra Pradesh Urban Greening and Beautification Corporation Limited for the year 2015-16, as required under Section 394 of the Companies Act, 2013.

MR.SPEAKER: Now, Introduction of Government Bills.

SRI GANTA SRINIVASARA RAO : Sir I beg to move.

"That leave be granted to Introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2018."

MR.SPEAKER: Motion moved.

Now, the Question is:

"That leave be granted to Introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2018."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

SRI CH ADINARAYANA REDDY: Sir I beg to move:

"That leave be granted to Introduce the Andhra Pradesh Mutually aided Co-operative Societies (Amendment) Bill, 2018."

MR.SPEAKER: Motion moved.

Now, the Question is,

"That leave be granted to Introduce the Andhra Pradesh Mutually aided Co-operative Societies (Amendment) Bill, 2018."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: Now, moving of Demands for Grants.

SRI SOMIREDDY CHANDRAMOHAN REDDY : Sir I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs.9972,16,43,000/- under Demand No.XXVII (27) - Agriculture."

SRI CH.ADINARAYANA REDDY : Sir I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs.1743,68,76,000/- under Demand No.XXXVIII (28) - Animal Husbandry and Fisheries."

SRI CH.ADINARAYANA REDDY : Sir I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs.208,11,87,000/- under Demand No.XXX (30) - Co-operations."

SRI PRATHIPATI PULLARAO : Sir I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs.3578,24,95,000/- under Demand No.XXXVIII (38) - Civil Supplies Administration."

SRI KALAVA SRINIVASULU : Sir I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs.3679,53,28,000/- under Demand No.XVIII (18) - Housing."

SRI NAKKA ANAND BABU : Sir I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.4278,78,36,000/- under Demand No.XXI (21) - Social Welfare."

SRI NAKKA ANAND BABU : Sir I beg to move

"That the Government be granted a sum not exceeding Rs.2129,12,64,000/- under Demand No.XXII (22) - Tribal Welfare."

SRI KALAVA SRINIVASULU : Sir I beg to move (On behalf of Minister for BC Welfare and Empowerment, Handlooms and Textiles).

"That the Government be granted a sum not exceeding Rs.6213,16,57,000/- under Demand No.XXXIII (23) - Backward Classes Welfare."

SRI KALAVA SRINIVASULU : Sir I beg to move (On behalf of Chief Minister).

"That the Government be granted a sum not exceeding Rs.1101,90,21,000/- under Demand No.XXIV (24) - Minority Welfare."

SMT. PARITALA SUNITHAMMA : Sir I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3007,96,74,000/- under Demand No.XXV (25) - Women, Child and Disabled Welfare."

MR.SPEAKER : Demands moved.

ANNOUNCEMENT

As announced earlier, the representatives of the UNICEF have arranged a guest lecture, on status of Children in the era of Sustainable Development Goals in Andhra Pradesh, at 3:00 P.M today, in the Committee hall of the Assembly Buildings. I request the Members to kindly attend the meeting.

Now, Zero Hour. Surya Narayana garu..

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ (ధర్మవరం)ః ధన్యవాదాలు అధ్యక్షా. మా నియోజకవర్గంలో చేనేతలు అత్యధికంగా ఉన్నారు. దాదాపు 40,000 మంది చేనేతలు ఉన్నారు. 20,000 కుటుంబాల చేనేతలు ఉన్నారు. దాంట్లో భాగంగా గత రెండు సంవత్సరాలుగా మెగా చేనేత క్లస్టర్ కావాలని చెప్పి గౌరవ మంత్రివర్యులకు రిక్వస్ట్ చేస్తున్నాము. అదేవిధంగా చిన్న క్లస్టర్స్ దాదాపు 50 కావాలని ప్రతిపాదనలు పంపించాము. ఇప్పటిదాకా కేవలం ఒక క్లస్టర్ మాత్రమే మాకు శాంక్షన్ అయింది. కాబట్టి దయచేసి ఆ 50 క్లస్టర్లు కేంద్రప్రభుత్వం ద్వారా ఇమ్మీడియట్‌గా శాంక్షన్ చేయించి, అదేవిధంగా ఆ రూ.70 కోట్లతో మెగా చేనేత క్లస్టర్ కూడా శాంక్షన్ చేయించాలని కోరుతున్నాను.

(ఈ సమయంలో గౌరవ ఉప సభాపతి శ్రీ మండలి బుద్ధ ప్రసాద్‌గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మినిస్టరు గారు.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః పార్థసారథి గారు.

శ్రీ బి.కె.పార్థసారథి(పెనుకొండ):ధన్యవాదాలు అధ్యక్షా. మా పెనుకొండ నియోజకవర్గాన్ని తీసుకున్నట్లయితే విద్యుత్ కొరత అనేది చాలా ఇబ్బందిగా ఉంది. విద్యుత్ పెనుకొండకు రావాలంటే హిందూపురం నుండి రావాలి. దాదాపుగా 40 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అదేవిధంగా మా పెనుకొండ నియోజకవర్గంలోని రొద్దమ్ మండలాన్ని తీసుకున్నట్లయితే దాదాపుగా 30 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అది గుత్తి నుండి హిందూపురం, హిందూపురం నుండి పెనుకొండకు రావడం వలన కొద్దిగా పవర్ షార్టేజ్ వస్తోంది. అదేవిధంగా ఇప్పుడు లోడు కూడా పెరగటం వలన చాలా ఇబ్బంది ఉంది. పెనుకొండ నియోజకవర్గంలోని రొద్దమ్ మండలంలో ఈరోజు పంటలు కూడా ఎండిపోతూ ఉన్నాయి. అయితే 220కెవి పవర్ స్టేషన్ అనేది రొద్దమ్ మండలంలో బొక్కసంపల్లె దగ్గర ఉంది. కొత్తగా సోలార్ నుండి, విండ్ పవర్ ద్వారా కూడా వస్తోంది. అక్కడ కరెంటు ఎక్కువగా ఉన్న తరుణంలో లో ఓల్టేజిని మనం అరికట్టాలంటే 7 కిలోమీటర్లు మొత్తం రుద్దమ్ మండలానికి ఒక ప్రత్యేకమైన లైన్ వేయాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా పెనుకొండకు ఇవాళ కియా పరిశ్రమ రావడం వల్ల పెనుకొండ ప్రాంతంలో కూడా లో ఓల్టేజీ అనేది చాలా ఉంది. కాబట్టి పవర్ స్టేషన్ కూడా దగ్గరలో ఉంది. పెనుకొండకు అది 12 కిలోమీటర్ల దూరంలో ఉంది. అదేవిధంగా రొద్దమ్ మండలానికి సంబంధించినటువంటి సబ్‌స్టేషన్స్‌కి 7 కిలోమీటర్లు కొత్త లైను వేయగలిగితే దానికి సమస్యను పరిష్కరించేదానికి అవకాశం ఉంది. కాబట్టి దానిని కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు... దాదాపు రూ.1.50కోట్లు ఖర్చు పెడితే మొత్తం లో ఓల్టేజీ సమస్య గాని, అదేవిధంగా లో ఓల్టేజి వలన ట్రాన్స్‌ఫార్మర్లు కూడా కాలిపోతున్న తరుణంలో అరికట్టాల్సిన అవసరముంది. మీద్వారా మంత్రిగారిని అడిగేది ఒకటే. సత్వరమే దీనిమీద నిర్ణయం తీసుకోవాలి. అలాగే ఇప్పుడు ఎండాకాలం వస్తోంది. అదేవిధంగా వరి పంటలు కూడా ఎక్కువ వేసుకున్న తరుణంలో, పంటలు ఎండిపోతున్న తరుణంలో కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద, మన మీద ఉంది కాబట్టి మంత్రిగారు సత్వరమే దీనిమీద చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మంత్రిగారు..

శ్రీ కిమిడి కళా వెంకటరావు: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: గీత గారు.

శ్రీమతి మీసాల గీత (విజయనగరం): ధన్యవాదాలు అధ్యక్షా. మా విజయనగరం నియోజకవర్గంలో ఆటో నగర్ కోసం అని మన ప్రభుత్వం ఉండేటప్పుడు ప్రపోజల్స్ ఇవ్వడం జరిగింది. అయితే అక్కడ రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధపడితే వాళ్లకు ఇచ్చిన నష్ట పరిహారం అన్నది చాలా తక్కువగా ఉంది కాబట్టి వాళ్లు ఆ అమౌంట్ తీసుకోలేదు. దానిని కోర్టులో జమ చేయడం జరిగింది. అయితే ఇప్పుడు వాళ్లంతా కూడా రిక్వస్ట్ చేసేదేమంటే, సుమారు ఆ 50 ఎకరాల భూమికి కూడా ఇప్పుడు ఉండేటటువంటి, ఇప్పడు మనం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏదైతే రైతులకు, మనం భూమిని సేకరించేటప్పుడు యజమానులకు ఇస్తున్నటువంటి నష్ట పరిహారం ఏది ఉందో దానికి అనుగుణంగా వాళ్లకు కూడా ఇప్పించినట్లయితే అక్కడ ఆటో నగర్ రావడానికి సజావుగా ఉంటుంది. కాబట్టి, వాళ్లు ఇప్పుడు పెరిగిన నష్ట పరిహారాన్ని కలిపి ఇప్పుడున్న రేటు ప్రకారం ఇప్పించమని రైతులు అడుగుతున్నారు. కాబట్టి, దయచేసి వారికి న్యాయం జరిగేలా, మా నియోజకవర్గంలరో ఆటో నగర్ వచ్చేలాగా చేయాలని మీద్వారా సంబంధిత మంత్రివర్యులను కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: మినిష్టరు గారు

శ్రీ నక్కా ఆనంద బాబు: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: సత్యప్రభ గారు.

శ్రీమతి డి.ఎ.సత్యప్రభ (చిత్తూరు): ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు క్వశ్చన్ అవర్‌లో కూడా క్షయ వ్యాధి గురించి వచ్చింది. మన స్పీకర్‌గారు కూడా International Organization వాళ్లు దీనిని తీసుకోవడం వల్ల చాలా మంచిగా ఉంటుందని కూడా అన్నారు. అలాగే మన ఫైనాన్స్ మినిష్టరుగారు కూడా రూ.75 కోట్లు క్షయ వ్యాధి వారికి కేటాయించడం కూడా చాలా అభినందనీయం. మా చిత్తూరులో 120 ఫ్యాక్టరీలు ఉన్నాయి. వాటి పరిసరాలు చాలా డస్ట్‌తో కూడుకొని ఉంటాయి. అదీ కాకుండా ఆ రోడ్లలో హెవీ వెహికల్స్ వెళ్లి ఆ చెట్లు మీద, ఎక్కడకు పోయినా చాలా డస్ట్ పడి ఉంటుంది. అటువంటి ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికులు 24 గంటలూ ఆ డస్ట్‌లో ఉంటారు. అదేకాకుండా కెమికల్ ఫ్యాక్టరీలు, కోళ్ల పరిశ్రమల్లో పనిచేసేవాళ్లు, సానిటేషన్‌లో పనిచేసే వాళ్లు ఈ మధ్య 25 మంది దాకా ఒకేసారి చనిపోయారు. పెద్ద దురంతం జరిగింది. ఇటువంటి చోట పనిచేసే కార్మికులకు కనీసం వాళ్లకు ఫేస్ మాస్క్ అయినా ఇప్పించి వాళ్ల బ్రీతింగ్‌కు ఎక్కువ ఎఫెక్ట్ కాకుండా చూసుకుంటే శ్వాస కోసకు సంబంధించిన వ్యాధులు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. అంతేగాకుండా క్షయ రోగులకు

ప్రభుత్వం తరఫున మందులు ఇస్తున్నారు. ఆ మందులతో పాటే గర్భవతులకు కూడా మూడవ నెల నుంచే మందులు ఇస్తున్నారు. వాళ్లకు ఆహారం కూడా అంగన్‌వాడీ నుంచి ఇస్తున్నారు. అలాగే క్షయ వ్యాధి వచ్చిన వాళ్లకు కూడా ఆహార పథకాన్ని ప్రభుత్వం పరిశీలించి దానిని కూడా గమనంలోకి తీసుకుంటే చాలా మంచిది. ఇదే కాకుండా వాళ్లకు మంచి గాలి, వాతావరణం కావాలి. మందులు, ఆహారంతో పాటు గాలి కూడా కావల్సిందే కాబట్టి... గతంలో మనకు మదనపల్లిలో 65 ఎకరాల్లో మంచి శానిటోరియం ఉండేది. తీవ్రతరమైన వ్యాధిబారిన పడినవారిని అడ్మిట్ చేసేవాళ్లు. అదే వాతావరణం మనకు పలమనేరులో కూడా ఉంది. తిరుమలలో పశు సంరక్షణ కష్టం అని చెప్పి గోసంరక్షణను పలమనేరుకు షిఫ్ట్ చేయడం కూడా జరిగింది. ఇటువంటి వాతావరణంలో క్షయ వ్యాధితో తీవ్రంగా బాధపడేవారికి అక్కడ హాస్పిటల్ సదుపాయం కల్పిస్తే, ఆ గాలి, ఆ వాతావరణం, మందుల వల్ల కూడా త్వరగా క్యూర్ అయ్యే అవకాశం ఉంటుందని మీ గమనానికి తెస్తున్నాను. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మినిస్టరు గారు

శ్రీ నక్కా ఆనంద బాబుః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాము.

11.50 AM

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ః గోవింద సత్యనారాయణ గారూ

శ్రీ పీలా గోవింద సత్యనారాయణ (అనకాపల్లి)ః అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఇరిగేషన్‌కు పెద్దపీట వేస్తున్నారు. మా అనకాపల్లి నియోజకవర్గంలో పి.ఎస్.పాలెంలో జలహారతి 2018లో ప్రప్రథమంగా ప్రారంభించారు. అక్కడ నర్సాపురం ఆనకట్టను కూడా ఇరిగేషన్ మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు గారు, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం ఒక హామీ ఇచ్చారు. అనాకాపల్లి నియోజకవర్గమే గాక, ఎలమంచిలి, చోడవరం కలిపి 175 కిలోమీటర్ల లెంగ్త్ ఒక శారదా నది ఉంటుంది. గతంలో బ్రిటీష్ కాలంలో growings sandstone తో రాళ్లు పేర్చుకొని వాటర్ డైవర్ట్ చేసి cultivation కు డైవర్ట్ చేసుకొనే పూర్వపు పద్ధతి ఉంది. ముఖ్యమంత్రి గారు ఫిజికల్‌గా చూసి, ఫొటోలు అన్నీ చూసిన తరువాత ఇరిగేషన్ మంత్రి గారూ మరియు ముఖ్యమంత్రి గారు ఒక హామీని ఇచ్చారు. తుంపాల ఆనకట్టకు రూ.36 కోట్లు, అలాగే

గుడార ఆనకట్టకు రూ.24 కోట్లు అంచనాలు సంబంధిత అధికారులు చేశారు. వాటి పనులు ఈనాటికి కూడా నత్తనడకన సాగుతున్నాయి. దీనిని ఇరిగేషన్ శాఖా మాత్యులు దేవినేని ఉమామహేశ్వర రావు గారి దృష్టికి తీసుకొవెళ్లాను. తమరి ద్వారా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు మరియు ఇరిగేషన్ మంత్రి గారు హామీ ఇచ్చారు కాబట్టి వేగవంతంగా దానిని పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను. 12,500 ఎకరాలకు ఆయకట్టు వస్తుంది. ఈరోజు ఉభయగోదావరి జిల్లాలు ఎలాగో.. అనకాపల్లి నియోజకవర్గానికి పోలవరం కాలువ పనులు చాలా వేగవంతంగా అవుతున్నాయి. మా నియోజకవర్గంలో బాబు జగ్జీవన్‌రాం సుజల స్రవంతి ప్రాజెక్టును కూడా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అల్‌రెడీ అనౌన్స్ చేశారు, ప్రోగ్రెస్ కూడా బాగానే ఉంది. ఆల్‌రెడీ టెండర్స్ కూడా పిలిచారు. ఈ రెండు ఆనకట్టలు పెడితే, వాటికి ఈ పోలవరం వాటర్ డైవర్ట్ అయితే ఉభయగోదావరి జిల్లాలు, గుంటూరు జిల్లా, కృష్ణా జిల్లాలు ఎలాగైతే ఉన్నాయో అలాగే విశాఖపట్నం జిల్లా కూడా 12,000 ఎకరాలు అనాకాపల్లి నియోజకవర్గానికి, 8,000 ఎకరాలు ఎలమంచిలి నియోజకవర్గానికి, రెండు ఆనకట్టల ద్వారా ఆయకట్టు పెరుగుతుందని, వేగవంతంగా క్లియర్ చేసి పనులు చేపట్టాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : బాబూరావు గారూ.

శ్రీ కదిరి బాబూరావు (కనిగిరి): నేషనల్ హైవే 167-బి అనేది ఈమధ్యనే సర్వే చేయించి మైదుకూరు నుంచి పోరుమామిళ్ల, చంద్రశేఖరాపురం, పామూరు, సింగరాయకొండ వరకు సర్వేలన్నీ అయ్యాయి అధ్యక్షా. ఎప్పటిలోపు దానిని ప్రారంభిస్తారు, దానికి బడ్జెట్‌ను కేటాయించారా? హైవే అనుసంధానం చేస్తే అమరావతికి రావడానికి రూట్ షాట్‌కట్ అయ్యే పరిస్థితి ఉంది. భూసేకరణకు నోటీసులు కూడా ఇచ్చారు. ఈ సంవత్సరంలో బడ్జెట్‌ను కేటాయించి పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో మీ ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మంత్రి గారూ.

శ్రీ పితాని సత్యనారాయణః గౌరవసభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాం అధ్యక్షా, సంబంధిత మంత్రి గారికి తెలిపి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూస్తాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ః బి.సి.శ్రీ జనార్థన్ రెడ్డి గారూ.

శ్రీ జనార్థన్ రెడ్డి బి.సి. (బనగానపల్లె)ః ధన్యవాదాలు అధ్యక్షా, నా నియోజకవర్గంలో అవుకు రిజర్వాయర్ ఉంది. దానిని నాలుగు టీఎంసీల కెపాసిటీతో నిర్మించడం జరిగింది. ప్రస్తుతం ఫారెస్ట్ శాఖ అబ్జెక్షన్స్ ఉన్నాయని, నీరు ఉన్నప్పటికీ, స్టోర్ చేసుకోడానికి కెపాసిటి ఉన్నప్పటికీ, అక్కడ టీఎంసీల నీరు పెట్టుకుంటే కడప జిల్లాలో ఉన్న గండికోట రిజర్వాయర్‌కు ఇక్కడ నుంచి నీరు తీసుకుపోవడానికి అవకాశం ఉంది. అటవీ శాఖ నుంచి తొందరగా క్లియరెన్సులు చేయిస్తే, నాలుగు టిఎంసీల నీరు పెట్టుకోవడం వల్ల ఆయకట్టు అభివృద్ధి చెందుతుంది. చుట్టుపక్కల ఉన్న గ్రామాల రైతులకు రెండవ తడికి నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. దయచేసి ఫారెస్ట్ క్లియరెన్సులు తొందరగా చేయించమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ః మంత్రి గారూ.

శ్రీ నక్కా ఆనంద బాబు ః సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం అధ్యక్షా, సంబంధిత మంత్రి గారికి తెలియజేసి చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ః పల్లా శ్రీనివాస రావు గారూ.

శ్రీ పల్లా శ్రీనివాస రావుః ధన్యవాదాలు అధ్యక్షా, నా నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్ ఉంది, అందులో Job Guarantee Cards ఇచ్చారు. దీని గురించి గతంలో చాలాసార్లు మాట్లాడాను. ఈ argots ఇందులో కొన్ని missing data అని చెప్పి, 1200argots ఉన్నాయి. ఇందులో చాలామంది ఉద్యోగాలు చేశారు, రిటైర్డ్ కూడా అయ్యారు. 200 దాకా డేటా లేదని వాటిని అలాగే ఉంచారు. వాటిని క్యాన్సిల్ చేద్దామంటే ఈ 1200 క్యాన్సిల్ చేయాల్సిన అవసరం ఉంది. ఈ 1200 మందిలో చాలామంది రిటైర్డ్ అయ్యారు, కొంతమంది చేసున్నారు. ఈ 200 మందిని రెగ్యులరైజ్ చేయమని తమరి ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ః మంత్రి గారూ.

శ్రీ నక్కా ఆనంద బాబు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం అధ్యక్షా, సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకొవెళుతాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : బోడె ప్రసాద్ గారూ.

శ్రీ బోడె ప్రసాద్ : అధ్యక్షా, సీఆర్‌డిఏ పరిధిలో ఇంటి ప్లాన్ల సమస్య, ఉడాగా ఉన్నప్పుడు కొన్ని గ్రామాలు మాత్రమే ఉండేవి. గ్రామాల పరిధిలోనే ఇంటి ప్లాన్లు మంజూరు చేసేవారు. ఇప్పుడు సీఆర్‌డిఏ పరిధి పెంచి 150 గ్రామాలకు విస్తరింపచేశారు. ఇంటి ప్లాన్లు ఇచ్చే అధికారం గ్రామ పంచాయతీలకు లేదు. గతంలో ఇచ్చేవారు. గతంలో నాన్ లేఅవుట్స్ గానీ, గ్రామ కంఠాల్లో గానీ చిన్న చిన్న రోడ్లు ఉండేవి. 12 అడుగుల దగ్గరి నుంచి 30 అడుగులు, 40 అడుగుల దాకా ఉండేవి. 30 అడుగులు పైన ఉన్న రోడ్లకైతే సీఆర్‌డిఏ పరిధిలో ఇంటి ప్లాన్లు మంజూరు చేయడంలో ఇబ్బంది లేదు గానీ తక్కువ వెడల్పు ఉన్న రోడ్లకు మాత్రం ఇంటి ప్లాన్లు మంజూరు చేయడం లేదు. ఇంటి ప్లాన్లు మంజూరు చేసేటప్పుడు సీఆర్‌డిఏ సిబ్బంది పరిశీలించకుండా, ఇంటి ప్లాన్లు మంజూరు చేసే విషయంలో ఇబ్బందులు ఉండడం వల్ల మంజూరు చేయడం లేదు. పేదవాళ్లు చిన్న చిన్న స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్నప్పుడు, నిర్మాణం చేసిన తరువాత ప్లాన్ లేదని వాటిని ధ్వంసం చేస్తున్నారు. అలా కాకుండా గ్రామ కంఠాల్లో గానీ, గతంలో నాన్‌లేఅవుట్స్ చేసినపుడు తగిన చర్యలు తీసుకోకుండా ఇప్పుడు ఇంటి ప్లాన్లు మంజూరు చేయకపోవడం, ఇంటి ప్లాన్లు మంజూరు చేయడం లేదు కాబట్టి పేదవాళ్లు ఇళ్లు నిర్మించుకుంటే వాటిని కూలదోయడం చేస్తున్నారు. దీనిపై సంబంధిత మంత్రి గారు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

పేదవాళ్లు గ్రామ కంఠాల్లో గానీ, నాన్‌లేఅవుట్స్ గానీ నిర్మించుకున్న ఇళ్లకు Building Penalise Scheme గానీ, లేకపోతే ఇళ్లు మంజూరు చేయడం గానీ, గతంలో ఉన్న రోడ్లను దృష్టిలో పెట్టుకొని ఇళ్లు మంజూరు చేయడంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మంత్రి గారూ.

శ్రీ నక్కా ఆనంద బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినవి నోట్ చేశాం. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR.DY.SPEAKER: Now, the House is adjourned for Tea Break.

(Then the House adjourned for Tea Break at 11.57 AM)

12.20PM

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి మ.12.26 ని.లకు ప్రారంభమైంది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Now, Short Discussion on "Investments, Industrial Development and Employment Generation". శ్రీ ఎస్వీ మోహన్ రెడ్డిగారూ,

(ఆ సందర్భంలో శ్రీ ఎస్వీ మోహన్ రెడ్డిగారు సభలో లేరు)

శ్రీ బోండా ఉమామహేశ్వరరావు గారూ.

శ్రీ బోండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ఇవాళ నూతన నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదాయం వచ్చే నగరాలే లేవు. హైదరాబాదులాంటి నగరాలు లేవు. కనీసం పరిశ్రమలు లేవు. క్యాపిటల్ లేదు. విభజన సమయంలో అనేక రకాలుగా అన్యాయం జరిగింది. ఇవాళ జీరో నుంచి మళ్లీ అభివృద్ధిని మొదలు పెట్టాం. ఈ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి గారు అహర్నిశలు దేశ విదేశాలు తిరగడం, ఎక్కడ పెట్టుబడులు, సదస్సులు జరిగినా అక్కడికి వెళ్లడం, దావోస్, అమెరికా, అనేక విదేశాలకు వెళ్లి వాళ్లను ఒప్పించి, మెప్పించి అన్ని పరిశ్రమలను ఇక్కడికి తీసుకురావడానికి ఈ నాలుగు సంవత్సరాలు చేసిన కృషికి ఇవాళ ఆ రిజల్ట్ కనబడుతోంది. ఎందుకంటే ఒక పెట్టుబడిదారుడు పెట్టుబడి పెట్టాలంటే, విదేశాల నుంచి పెట్టాలన్నా, భారతదేశంలోని పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు పెట్టాలన్నా, అక్కడ మౌలిక సదుపాయాలు ఉండాలి. గత పదిసంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన పాలకులు, ఈ ఆంధ్రప్రదేశ్‌ని చీకటి ఆంధ్రప్రదేశ్‌గా చేయడం వల్ల కరెంటు లేకుండా పరిశ్రమలు ఎక్కడ వస్తాయి? మౌలిక సదుపాయాలు లేకుండా పరిశ్రమలు ఎలా వస్తాయి? పరిశ్రమలకు కీలకమైనటువంటి విధానాలు వాటికి అనుమతులు గానీ, కరెంటు గానీ, రోడ్లు గానీ, అన్ని సదుపాయాలు ఉంటే పరిశ్రమలు వచ్చే పరిస్థితి ఉంటుంది. అలాంటి స్థితిలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి అనేక విధానాలు 24x7 పవర్ గానీ,మౌలిక సదుపాయాల కల్పించడంలోనూ, సింగిల్ విండో సిస్టంలో వారికి అనుమతుల్ని మంజూరు చేయడం. మొన్న విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఎవరైతే ఎంఓయూలు చేశారో, వాళ్ల దగ్గరికి ప్రత్యేకంగా ఒకొక్క అధికారిని ఒకొక్క గ్రూప్‌కి అప్పజెప్పారు, ఇది వరకు investors అధికారుల చుట్టు తిరిగే పరిస్థితి ఉండేది, ఇవాళ విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించాలి. పరిశ్రమల వల్ల ఆదాయం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ఈ రాష్ట్ర

ముఖ్యమంత్రిగారి మీద ఉన్న నమ్మకంతో అనేక పరిశ్రమలు వచ్చాయి. గతంలో మేము " బాబు వస్తే, జాబు వస్తుందని" చెప్పాం. ఖచ్చితంగా ఆ మాటకు "బాబు వచ్చారు – జాబు వచ్చింది". ఎందుకంటే, ఈ విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌ని ఏమి లేని స్థితి నుంచి దాదాపు 9,60,900మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపించినటువంటి ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రభుత్వం. (సభ్యులు బల్లలు చరిచారు)

మ.12.30

ఇది మామూలు చిన్న విషయం కాదు. ఎందుకంటే 2014-18 మధ్యకాలంలో ప్రారంభించిన పెట్టుబడుల కార్యక్రమంద్వారా రూ.3,30,000కోట్లు మన రాష్ట్రానికి వచ్చాయి. 2016లో 290 ఎంఓయూలు, 2017లో 586 ఎంఓయూలు, 2018లో 739 ఎంఓయూలు, మొత్తం 1615 ఎంఓయూలు కుదిరాయి. రూ.11,10,195కోట్లు పెట్టుబడి పెట్టగా 23,02,365 మందికి ఉద్యోగావకాశాలు ఈ ప్రభుత్వం తీసుకొచ్చినదని గర్వంగా చెప్పుకోవచ్చు. ఇవాళ ఈ రాష్ట్ర ముఖ్య మంత్రిగారిపై ఉన్న నమ్మకంతో రాష్ట్రంలో ఈ విషయంలో ఉన్న నమ్మకంతో, గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజధానిగా హైదరాబాదు ఉన్నప్పుడు ఏవిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధిచేశారనే గుడ్‌విల్‌తో మన రాష్ట్రానికి ఇపుడు పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయంటే రాబోయే రోజులలో మన రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందుతుంది.

ఈ సందర్భంలో ఒక విషయం ప్రధానంగా చెప్పాలి. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారి కష్టంతోబాటు కేంద్రం కూడా మనకు సరిగా మద్దతు పలికితే, అంటే విభజన చట్టంలో పేర్కొన్నట్లు మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పరిశ్రమలు స్థాపించినవారికి ఇన్సెంటివ్‌లు ఇచ్చి ఉంటే మన రాష్ట్రం, మిగులు రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణ, కేరళలతోబాటు మన రాష్ట్రం అత్యంత వేగంగా అభివవృద్ధి చెందేందుకు అవకాశం ఉండేది. అలాగే మన రాష్ట్రంలోని యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు వచ్చి ఉండేవి. కానీ కేంద్రం సహకరించకపోయినా, ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా మన రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగారి కష్టంతో మనం చాలా సాధించగలిగాం. గత మూడున్నర సంవత్సరాలలో 5.35లక్షల ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించింది. ఆంధ్రప్రదేశ్‌ను ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్న కృషి ఇపుడు ఫలితాలను ఇస్తున్నది. 2022నాటికి పెట్టుబడులలో మన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకరావడంతో సత్ఫలితాలు వస్తున్నాయి. ఇంతకు ముందుకూడా చెప్పాను. గతంలో భారతదేశంలోగానీ, అంతర్జాతీయంగా గానీ పెట్టుబడుల సదస్సులలో ఎన్నో ఎంఓయూలు అయితే వాటిలో కేవలం పదిశాతం మాత్రమే గ్రౌండ్ అయ్యేవి. కానీ ఈ రాష్ట్రంలో పెట్టుబడులకోసం ఎంఓయూలు చేసుకున్నవాటిలో దాదాపు 20శాతంపైనే ఇప్పటికి సఫలీకృతమయ్యాయి. మిగతావి కూడా పేపర్ వర్క్‌లో ఉన్నాయి. మన రాష్ట్రంలో జరుగుతున్న

అన్ని కార్యక్రమాలవల్ల పరిశ్రమలు మన రాష్ట్రానికి వస్తున్నాయి. దానికి ఉదాహరణగా చిత్తూరు జిల్లాలో శ్రీసిటీలో గత నాలుగు సంవత్సరాలనుంచి రూ.25వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దానిలో భాగంగా 30వేల మందికి ఉపాధి లభించింది.

రాయలసీమలోని అన్ని జిల్లాలను అభివృద్ధి పథంలో అగ్రగామిగా చేయాలని, ఉత్తరాంధ్ర జిల్లాలు కూడా వెనుకబడి ఉన్నందున వాటిని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలపాలని రాయలసీమతోబాటు ఉత్తరాంధ్ర మూడు జిల్లాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. కొరియా నుంచి వచ్చిన కియా మోటార్స్ ఇతర రాష్ట్రానికి వెళ్లాల్సి ఉన్నా కూడా మన రాష్ట్రానికి తీసుకొచ్చారు. అలాంటి ఒక పరిశ్రమ మన రాష్ట్రానికి రావాలంటే కావలసిన భూమితోబాటు, కరెంటు, నీరు కావాలి. దేశంలోని అత్యల్ప వర్షపాతం నమోదయ్యేవాటిలో రెండో స్థానంలో ఉన్న అనంతపురం జిల్లాకు నీరు అందించి కియా మోటార్స్‌ను తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికే దక్కుతుంది. కియా మోటార్స్ అనంతపురం జిల్లాకు రావడంవలన 17 అనుబంధ సంస్థలు అక్కడకు వచ్చి వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నాయంటే కియా మోటార్స్ అక్కడకు రావడంవలననే అనేక అనుబంధ సంస్థలు అక్కడకు వస్తున్నాయి. దానివలన ఎంతో మందికి ఉపాధి దొరుకుతుంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు ఇసుజు మోటార్స్, హీరో మోటార్ కార్ప్, లాన్స్ సోలార్, మాండలీర్ క్యాడ్‌బరీ చాకొలేట్, ఫాక్స్‌కాన్ మొబైల్స్, జియోమీ, వన్‌ప్లస్ వంటి అనేక కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించడంవలన ఎంతో మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయి. హీరో మోటార్స్ 600 ఎకరాలలో రూ.1600కోట్లు పెట్టుబడితో వస్తున్నది. దాని వలన దాదాపు 15వేల మందికి ఉపాధి దొరుకుతుంది. ఇసుజు మోటార్స్ రూ.1500కోట్ల పెట్టుబడితో ప్రపంచంలోనే మన రాష్ట్రానికి స్థానం కల్పించింది. దానివలన ప్రత్యక్షంగా 400మందికి, పరోక్షంగా 600మందికి ఉపాధి దొరుకుతుంది.

భారతదేశంలోని 29 రాష్ట్రాలుంటే, మన ఆంధ్రప్రదేశ్‌కు సెల్‌ఫోన్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో స్థానంలేదు. కానీ ఇవాళ భారతదేశంలో పది ఫోన్లు తయారైతే రెండు ఫోన్లు ఆంధ్రప్రదేశ్‌లో తయారైనవి ఉంటున్నాయి. అదే మన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు చేస్తున్న కృషి వలన ఆ స్థితికి వచ్చాం. 500ఎకరాలలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ తీసుకొచ్చారు. ఐటి పరిశ్రమలు వస్తున్నాయి. ఫిన్‌టెక్ కంపెనీని 600ఎకరాలలో విశాఖపట్నానికి తీసుకొచ్చారు. విజయవాడ సమీపంలోని గన్నవరంలో మేథా టవర్స్ కట్టి మూసివేస్తే అది గబ్బిలాలకు నిలయంగా ఉండేది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరవాత ఇన్ని కష్టాలున్నా, ఆర్థిక ఇబ్బందులున్నా, రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అహర్నిశలు కృషిచేస్తూ రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో తీసుకున్న చర్యలవల్ల, ఐటి శాఖ మంత్రి శ్రీ లోకేశ్ గారు తీసుకున్న చర్యలవల్ల అనేక కంపెనీలు ఈ రాష్ట్రానికి తరలివస్తున్నాయి. మంగళగిరిలో అనేక ఐటి కంపెనీలు వచ్చాయి. గన్నవరంలో 1300ఎకరాలలో మెగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు భూసేకరణ జరిగింది. 500ఎకరాలలో ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడితో చైనీస్

ఇండ స్ట్రియల్ పార్కు వస్తున్నది. (బెల్) అనంతపురం జిల్లాలో ఇప్పటికే అనేక హార్టీకల్చర్, రాక్‌మెన్ ఇండస్ట్రీస్‌తోబాటు చిత్తూరు జిల్లా వరదయ్యపాళెంలో అనేక పరిశ్రమలు వస్తున్నాయి. దీనివలన ఆంధ్రప్రదేశ్‌లోని యువతకు నమ్మకం వస్తుంది.

మన రాష్ట్రంలో పలు సమస్యలున్నా, మన రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా, రాయితీలు రాకపోయినా, వెనుకబడిన జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ రాకపోయనా, కెబికె తరహా ప్యాకేజి చట్టంలో ఉన్నా, ఇస్తామని చెప్పినా కూడా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మోసం చేసినా, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారే ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదాగా కొనసాగుతున్నారని చెబుతున్నాను. భవిష్యతులో మరిన్ని విజయాలు మన రాష్ట్రం సాధించాలని, మరిన్ని పరిశ్రమలు మన రాష్ట్రానికి రావాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలియజేస్తూ ఇంత మంచి అంశంపైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్.వి.మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఆలస్యంగా వచ్చినందుకు క్షమించాలి. ఇందాక గౌరవ సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ని పరిశ్రమలు మన రాష్ట్రానికి వచ్చాయో విపులంగా చెప్పారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే రెండు 'ఐ'లు కావాలి. రెండు 'ఐ'లు అంతే రెండు కళ్లు కాదు. ఇండస్ట్రీస్ రావాలి, ఇరిగేషన్ ఉండాలి, అంటే పరిశ్రమలు రావాలి, నీటి సౌకర్యం ఉండాలి. నీటిపారుదల రంగం బాగా బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నారు. పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టుతోబాటు రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాలలో ప్రాజెక్టులైతేనేమి, నదుల అనుసంధానంతో నీటిపారుదల రంగంలో ప్రభుత్వం బాగా చేస్తున్నది. అలాగే పరిశ్రమల విషయంలో కూడా మన రాష్ట్రానికి రాజధాని కూడా లేకపోయినా కూడా అన్ని విధాలుగా వెనుకబడిన రాష్ట్రంలో అనతికాలంలోనే రూ.3,30,000కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి 5,35,000 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే గాకుండా ఇటీవల విశాఖపట్నంలో రూ.4,35,000కోట్లతో ఎంఓయూలు చేసుకొన్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కింది. ఇందాక సోదరుడు ఉమామహేశ్వరరావు చెప్పినట్లు ఇన్ని పరిశ్రమలు మన రాష్ట్రానికి కారణం ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి ఉన్న విజన్. మన దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో 12 పారిశ్రామిక విధానాలు తీసుకొచ్చారు.

12.40 PM

అధ్యక్షా, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ గానీ ఈ విధంగా 12 పాలసీలను తీసుకుని రావడం వలన.... 21 రోజుల్లోనే అన్ని అనుమతులు ఇచ్చే విధంగా సింగిల్ విండో తీసుకుని రావడం ఒక ఘనత. దానితోబాటు MSME Corporation ఇంత వరకూ ఎక్కడా పెట్టలేదు. MSME Corporation పెట్టి Small scale, Medium Scale and Micro Irrigation కూడా అభివృద్ధి చేసేందుకు ఒక్కొక్క

నియోజక వర్గానికి ఒక్కొక్క MSME Corporation పెడుతున్నారు. అంటే 175 నియోజకవర్గాలను పరిశ్రమలుగా అభివృద్ధి చేయాలనే ఒక వినూత్నమైన ఆలోచనలతో ముందుకు పోయి, ease of doing లో 2016-17, 2017-18కి కూడా భారతదేశంలో మనం ముందున్నామని, వరల్డ్ బ్యాంకు, సెంట్రల్ గవర్నమెంటు సంయుక్తంగా ప్రకటించారంటే ఇది చంద్రబాబునాయుడు గారి ఘనత అని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. ఎందుకంటే చంద్రబాబునాయుడు గారు విదేశాలకు వెళ్లినప్పుడు గానీ, మిగతా చోట్లకు వెళ్లినప్పుడు గానీ అక్కడ ఆయన ఇచ్చే పవర్‌పాయింటు ప్రజెంటేషన్‌లో మన దగ్గర ఉండే వనరులు, వసతులు, మనమిచ్చే ఇన్సెంటివ్స్ ఏమేమి ఇస్తున్నామో విపులంగా చెప్పి దేశ వ్యాప్తంగానే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఇక్కడకు ఆహ్వానించడంలో చంద్రబాబు నాయుడు గారు సఫలీకృతుడైనాడనే దాంట్లో ఎటువంటి అనుమానం లేదు.

అధ్యక్షా, ఈరోజున ఇన్నివేల ఎకరాలు ఇన్ని ఇండస్ట్రీస్‌కి ఇచ్చినా గానీ, ఎక్కడా చిన్న ఆరోపణలు కూడా లేకుండా ప్రతిపక్ష పార్టీలు కూడా ఆరోపణలు చేయలేనటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఈరోజు ఇన్నివేల ఎకరాలు పారదర్శకంగా ఇచ్చిందంటే అది ఈ ప్రభుత్వం యొక్క గొప్పతనం. ఇంతకు ముందు చూశాం. క్విడ్‌ప్రోకొ అని లేదంటే నా కంపెనీలలో ఎంత పెట్టుబడి పెడతారు, నీకు ఎన్ని ఎకరాలు కావాలి అనే విధానంలో ఇంతకు ముందు పారిశ్రామికవేత్తలు, ఐ.ఏ.ఎస్.అధికారులు జైలుకు పోయిన సందర్భాలు చూశాం. ఆఖరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టాలంటే, ఆ పారిశ్రామికవేత్తల కుటుంబ సభ్యులు, వ్యాపారం లేకపోయినా పర్లేదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు వద్దు, పరిశ్రమలు వద్దు, జైలుకి వెళ్లకుండా ఇంట్లో కూర్చుంటే చాలు అనే భయానకమైన పరిస్థితి ఇంతకు ముందు ప్రభుత్వాలు కల్పించిన సందర్భాలు చూశాం. కానీ ఈరోజు 4 సంవత్సరాలలో ఒక చిన్న ఆరోపణ లేకుండా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారంటే ఇది చాలా గొప్ప విషయం. MSME Corporationని మా మంత్రి గారు కర్నూలులో కూడా పెడతామన్నారు. ప్రతీ నియోజక వర్గంలో పెట్టడమనేది చాలా ముఖ్యమైన అంశం.

పరిశ్రమల గురించే కాకుండా విమర్శలు చేసే స్థాయికి వస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి గారు పరిశ్రమల గురించి విమర్శిస్తున్నారు. పరిశ్రమలు రాత్రికి రాత్రే రావడం లేదు. పరిశ్రమలు ఇంత ఆలస్యం కావడానికి కారణం ఎవరు, ఎవరి వలన పారిశ్రామికవేత్తలు, ఐ.ఏ.ఎస్. అధికారులు జైలుకి పోయారు. ఆ భయంతోనే రెండు సంవత్సరాలు పరిశ్రమలు పెట్టాలంటే భయపడితే చంద్రబాబు నాయుడు గారు చొరవ తీసుకుని ఆ భయాన్ని పోగొట్టి ఈరోజు పరిశ్రమలు ఇక్కడకు వచ్చేలాగా చంద్రబాబు నాయుడుగారి చొరవతో రాగలిగారు. కియా మోటార్లు గానీ, శ్రీసిటీలో రూ.35,000 కోట్లతో పరిశ్రమలు గానీ, ఇందాక సోదరులు చెప్పినట్లుగా లిస్టులో వచ్చిన పరిశ్రమలన్నీ ఊరికే వచ్చాయా? చంద్రబాబునాయుడు గారు గంటలపాటు నిలబడి ఏ ముఖ్యమంత్రి కూడా పవర్ పాయింటు ప్రజంటేషన్ ఇచ్చిన సందర్భాలు లేవు. పారిశ్రామికవేత్తలకు పవర్ పాయింటు ప్రజెంటేషన్

ఇచ్చి గంటల తరబడి నిలబడి పరిశ్రమలను తీసుకుని రావడానికి ఏ ముఖ్యమంత్రి అంత కష్టపడటం లేదు. దినాల కొద్దీ, గంటల కొద్దీ నిలబడి వాళ్లు రూ.100 కోట్లు పెట్టుబడి వచ్చినా, కనీసం రూ.10 కోట్ల పెట్టుబడి వచ్చినా చాలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని 68 సంవత్సరాల వయస్సులో గంటల తరబడి పవర్ పాయింటు ప్రజెంటేషన్ ఇచ్చి పరిశ్రమలు ఇక్కడకు తీసుకు రాగలిగారు. పరిశ్రమలు ఇన్ని వస్తున్నా విమర్శలు చేస్తున్నారు. ఎన్ని ఉద్యోగాలిచ్చారు, ఏమిచ్చారని అడుగుతున్నారు. ఎన్ని ఉద్యోగాలిచ్చారో కూడా సోదరులు ఇందాక విపులంగా చెప్పారు. ఈ రాష్ట్రంలో మూడు సంవత్సరాల అనతి కాలంలోనే ఇన్ని రకాలుగా ఉద్యోగాలు ఇచ్చినటు వంటి ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఇన్ని లక్షల కోట్ల రూపాయలు వస్తున్నా ఇంకా రావడం లేదని అంటున్నారు.

అధ్యక్షా, నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. రాష్ట్రం విడిపోయిన తరువాత ఒక అద్దె ఇల్లు తీసుకుని, పార్టీ ఆఫీసు పెట్టడానికి, 20 కుర్చీలు, 4 టేబుల్స్ వేసుకుని పార్టీ ఆఫీసు పెట్టడానికే 5 సంవత్సరాలు పడితే, ఈరోజు ఇంత వరకు పార్టీ ఆఫీసులో కూర్చోకుండా ఉన్నారు. అటువంటి వాళ్లు ఇంకా పరిశ్రమలు రావడం లేదని ఇప్పటికీ విమర్శించే స్థాయిలో ఉన్నారంటే వాళ్ల గురించి ఏమి మాట్లాడాలి? నేను ముఖ్యమంత్రి అయితే పరిశ్రమలు తీసుకుని వస్తాను, అది చేస్తాను, ఇది చేస్తాను అంటారు. అన్నింటి కంటే ముఖ్యమైనది ప్రతీ శుక్రవారం తెలంగాణ ప్రాంతంలో సి.బి.ఐ.కోర్టుకు వెళ్లవలసి వస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి వెళ్లి సి.బి.ఐ. కోర్టు ముందు నిలబడుతున్నారు. వాళ్ల అనుచరులు చెప్పినట్లు పొరపాటున ముఖ్యమంత్రి అయితే ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి జెడ్‌ప్లస్ కేటగిరి సెక్యూరిటీతో తెలంగాణ రాష్ట్రానికి వెళ్లి సి.బి.ఐ.కోర్టులో చేతులు కట్టుకుని నిలబడితే దేశవ్యాప్తంగా ఈ రాష్ట్ర పరువు ఏమవుతుంది? 5 కోట్ల ఆంధ్రులు తలదించుకునే పరిస్థితి వస్తుంది. కాబట్టి అటువంటి వ్యక్తులకు ముఖ్యమంత్రి అవకాశం ఇచ్చే అజ్ఞానులు కాదు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు. కాబట్టి అటువంటి పరిస్థితి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెచ్చుకోరని మనవి చేస్తున్నాను. (బెల్)

అధ్యక్షా, చిన్న విషయం చెబుతాను. ఈ మధ్య కొత్తగా ఒక వ్యక్తి వచ్చాడు, పవన్‌కళ్యాణ్ గారు. పవన్‌కళ్యాణ్ గారు రాజకీయాల్లోకి వచ్చి లోకేశ్ బాబు గారిని, మంత్రులను విమర్శిస్తున్నారు. పవన్‌కళ్యాణ్ గారు అనంతపురంలో ఇటీవల జనవరి నెలలో సమావేశం పెట్టారు. కానీ ఒక్క మాట తెలుగుదేశం పార్టీని గానీ, తెలుగుదేశం మంత్రులను గానీ, లోకేశ్ బాబు గారిని గానీ విమర్శించలేదు. ఎందుకంటే అప్పటికి బడ్జెట్ ప్రవేశ పెట్టలేదు. అప్పటికి తెలుగుదేశం పార్టీ బిజెపితో డిఫర్ కాలేదు. ఏరోజైతే డిఫర్ అయ్యారో నిన్న బడ్జెట్‌లో చంద్రబాబునాయుడు గారు ఎప్పుడైతే ఎదురు తిరిగారో అప్పుడు పవన్‌కళ్యాణ్ గారు వచ్చి తెలుగుదేశం పార్టీని, లోకేశ్ బాబు గారిని విమర్శిస్తున్నారు. లోకేశ్ బాబు గారి గురించి విమర్శించే స్థాయి ఆయనకుందా? హెరిటేజ్ కంపెనీలో రూ.100 కోట్లు ఆదాయం వస్తుంటే రూ.35 కోట్లు ట్యాక్సు కడుతున్నారు. అటువంటి వ్యక్తి ఈరోజు భార్యా, బిడ్డలను వదిలిపెట్టి

35 సంవత్సరాల వయస్సులో రోజుకు 16 గంటలు కష్టపడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం గ్రామాలను వినూత్న పద్ధతిలో అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాదు, ఏ రకంగా విమర్శిస్తున్నారంటే లోకేశ్ బాబు గారు అవినీతిపరుడని నాకెవరో చెప్పారు అంటున్నారు. ఎవరు చెప్పారో చెప్పడం లేదు. తరువాత చంద్రబాబు నాయుడు గారికి చెప్పానని అంటున్నారు. చంద్రబాబునాయుడు గారికి ఎప్పుడు చెప్పారని అంటే నాకు కల వచ్చింది, కలలో చంద్రబాబు నాయుడు గారికి చెప్పినట్లు గుర్తుందని చెప్పారు.

అధ్యక్షా, ఇవన్నీ చూస్తుంటే మా చెల్లెమ్మ ఒకామె చెప్పింది. సీరియస్‌గా సినిమా నడుస్తున్నప్పుడు, బ్రహ్మానందం వస్తే ఎంత కామెడీగా ఉంటుందో, ఈరోజు రాష్ట్రంలో ప్రత్యేక హోదా కోసం సీరియస్‌గా రాజకీయాలు నడుస్తుంటే పవన్ రాజకీయాలకు వచ్చే సరికి అట్లానే కామెడీగా తయారైన పరిస్థితి చూస్తున్నాం. (బెల్) అధ్యక్షా, అన్నిటి కంటే ముఖ్యమైనది. ఈరోజు రాష్ట్రంలో ఇన్ని పరిశ్రమలు తీసుకుని వచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇన్సెంటివ్స్ లేకుండా, ఎటువంటి రాయితీలు లేకుండా ఇన్ని పరిశ్రమలు తీసుకుని వచ్చారు. ప్రత్యేక హోదా కూడా లేకుండా తీసుకుని రావడమనేది ఇది పెద్ద achievement. ప్రత్యేక హోదా ఇస్తామన్నారు. 14వ ఆర్థిక సంఘంలో ప్రత్యేక హోదా ఇవ్వడానికి లేదు, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామన్నారు. మొన్న మరలా 14వ ఆర్థిక సంఘంలో ప్రత్యేక హోదా ఇవ్వడానికి లేదు అని ఎక్కడా చెప్పలేదు అని మరలా ఈరోజు మోసపు మాటలు మాట్లాడుతున్నారు. అంటే ఒక రాష్ట్ర ప్రజల్ని ఇంత దారుణంగా, ఒక దేశ ప్రధానమంత్రి స్థాయిలో అబద్ధాలు చెప్పి మోసం చేసే దిగజారుడు పరిస్థితికి ఈరోజు మోదీ గారు దిగజారుతున్నారంటే ఇంత కంటే దౌర్భాగ్యమైన పరిస్థితి ఎక్కడా లేదు. అధ్యక్షా, మనం నిధులు అడిగితే రక్షణ బడ్జెట్ కావాలంటున్నారు వీళ్లు అని అంటున్నారు. ఈరోజు ముంబై మెట్రో రైలుకి రూ.51,000 కోట్లు ఎట్లా ఇచ్చారు? బిహార్‌లో ఎలక్షన్లలో రూ.1,25,000 కోట్లు ప్యాకేజీ ప్రకటించారు. కానీ ప్రత్యేక హోదా వలన మీకు ఏమి వస్తుంది అంటారు. ప్రత్యేక హోదా ఇస్తున్న రాష్ట్రాలలో ఈశాన్య రాష్ట్రాలకు North East Industrial and Investment Promotion Policy కింద 17వ తేది మార్చి వరకు... (బెల్) 5 నిమిషాల్లో ముగిస్తాను సార్.

MR.SPEAKER: No. Please conclude.

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, వాళ్లకు పెట్టుబడుల కింద 30 శాతం ఇస్తే, వడ్డీలో 3 శాతం రాయితీ ఇస్తున్నారు. బీమా మీద వంద శాతం, ఎక్సైజు డ్యూటీ మీద వంద శాతం, ఆదాయపు పన్నుకి కూడా వంద శాతం రాయితీ ఇస్తున్నారు. దక్షిణ భారతదేశంలో వచ్చే ఆదాయం మొత్తం తీసుకుని వెళ్లి ఉత్తర భారతదేశంలో ఖర్చు పెడుతూ మా సొమ్మునంతా దోచుకునిపోతున్నారు.

12.50 PM

ఈరోజు ఒకటే స్లోగన్ వస్తోంది. ఈరోజు దేశవ్యాప్తంగా కూడా ఈ స్లోగన్ వచ్చే ప్రమాదం ఉంది. ఈరోజు రాష్ట్రానికి చేసిన మోసం ఈ రాష్ట్రం నుంచే మొదలవుతుంది. నోట్ల రద్దు చేశారు. లక్ష కోట్ల బ్లాక్ మనీని బయటకు తీసుకొస్తామన్నారు. కానీ వంద కోట్లను కూడా తీసుకురాలేకపోయారు. కాబట్టి ఇవన్నీ చూస్తుంటే, ఆఖరుకు ఒకటే స్లోగన్ గుర్తుకొస్తోంది "మోదీ హటావో దేశ్‌కే బచావో" అనే స్లోగన్ దేశ వ్యాప్తంగా వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. దక్షిణాదిలో ఉన్న 29 రాష్ట్రాల కంటే, అయిదు రాష్ట్రాల కంట్రిబ్యూషన్ ఎక్కువ, అంటే ఈ రోజు బిహార్‌కు లక్షా 25 కోట్లు అంటారు. ముంబయికి రూ.51 వేల కోట్లు అంటారు. ప్రక్కనున్న కర్ణాటకలోని అభివృద్ధి చెందిన మెట్రో సిటీ బెంగళూరుకు రూ.17 వేల కోట్లు ఇస్తారు. ఏమి లేని రాష్ట్రాన్ని ఇన్ని రకాలుగా మోసం చేసిన మోదీని ఏమనాలి? అంతేకాకుండా రైల్వే యూనివర్శిటీని గుజరాత్‌కి కేటాయిస్తారు. ఈరోజు కేంద్ర బడ్జెట్‌ని చూసిన తర్వాత చంద్రబాబు నాయుడు గారు ఎదురు తిరిగారు. అప్పట్నుంచే రాష్ట్రాన్ని ఇబ్బందులు పెడుతున్నారు. ఇంత వరకు జగన్మోహన్‌రెడ్డి గారు బడ్జెట్ గురించి ఎక్కడా బాగా లేదని మాట్లాడలేదు. విజయసాయిరెడ్డిగారు బడ్జెట్ బ్రహ్మాండంగా ఉందని మాట్లాడతారు. ఇదంతా చూస్తుంటే కేవలం చంద్రబాబునాయుడుగారి మీద కోపం, ద్వేషంతో చేస్తున్నారని అనుకుంటున్నారు. దానికి కారణమేమంటే గోద్రా ఇన్సిడెంట్. ముస్లింలను ఊచకోత కోసిన గోద్రా సంఘటనకు బాధ్యుడు, ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీగారు దానికి బాధ్యులని, ఆరోజు మైనారిటీల తరపున చంద్రబాబునాయుడు గారు మాట్లాడారు. కాబట్టి దానిని గుర్తు పెట్టుకుని చంద్రబాబునాయుడు గారు ముస్లింలకు సపోర్ట్‌గా మాట్లాడినందుకు, ఈరోజు చంద్రబాబునాయుడు గారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో ఇవన్నీ మాట్లాడుతున్నారని అనుమానాలు వచ్చే పరిస్థితి. కాబట్టి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరవకపోతే 5 కోట్ల మంది ఆంధ్రుల ఆగ్రహం ఎలా ఉంటుందో చవి చూడాల్సి ఉంటుంది. ఈరోజు కేంద్ర ప్రభుత్వం సపోర్టు ఉన్నా లేకపోయినా, చంద్రబాబునాయుడుగారి దీక్షాదక్షతతో పారిశ్రామికంగా గుజరాత్‌ను కూడా దాటిపోయే స్థాయికి తీసుకుపోతారని రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారు, మేము కూడా నమ్ముతున్నాము. ఇంకా ప్రత్యేక హోదాను సాధిస్తాము, దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో పారిశ్రామికంగా రాష్ట్రం ముందుకు పోతుందని మేము సంపూర్ణంగా భావిస్తున్నాము. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం): అధ్యక్షా బడ్జెట్ పద్దు అయిన ఇన్‌ఫ్రా ఇన్‌వెస్ట్‌మెంట్స్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను చూస్తే, ఒక ప్రక్క ఈ రాష్ట్ర అభివృద్ధికి 69 సంవత్సరాల వయస్సులో రేయింబవళ్లు

కష్టపడుతూ, నిరంతరం ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి, ఏ విధంగా ఈ ఇన్‌ఫ్రాని గానీ ఇన్‌వెస్ట్‌మెంట్స్‌నిగానీ తీసుకురావాలి, ఏ విధంగా డెవలప్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు కష్టపడుతున్న విషయాన్ని గమనించాల్సిందిగా సభను కోరుతున్నాను. అదే సందర్భంలో రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని వాళ్లు, ఈరోజు ఈ ఇన్‌ఫ్రా ఇన్‌వెస్ట్‌మెంట్స్ డెవలప్‌మెంట్స్‌లో ఏ విధంగా అడ్డొస్తున్నారనే విషయం పైన మనం చర్చించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈరోజు గ్రామ పంచాయితీల దగ్గర మొదలు పెడితే, ఇన్‌ఫ్రా అన్నప్పుడు రోడ్లను చూసుకుంటే, గ్రామ పంచాయితీల్లో చూసుకుంటే చరిత్రలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో సుమారు 15 వేల కిలో మీటర్ల సిసి రోడ్లను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన మనం వేసుకున్నామంటే, ఈ కొత్త రాష్ట్రంలో, కొత్త అభివృద్ధి ఏ స్థాయిలో జరుగుతుందో ఈరోజు ఈ రాష్ట్ర ప్రజానీకం మొత్తం చూస్తున్నారు. అలాగే కష్టపడే విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏవైతే కొన్ని అవార్డులను ఇవాళ ఇస్తున్నారో, కొన్ని మెచ్చుకుంటున్నారో అవి ఈరోజు ఈ భారతదేశంలో 80 ఉత్తమ అభివృద్ధి చెందిన పంచాయితీలను ఎంపిక చేసినప్పుడు, దాంట్లో సుమారు 30 గ్రామ పంచాయితీలు ఒక చిన్న ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచే ఉన్నాయంటే, ఆంధ్రప్రదేశ్ పరిపాలన, పంచాయితీరాజ్ శాఖామంత్రి గారు, ముఖ్యమంత్రి గారు ఏ విధంగా ఈ కొత్త రాష్ట్రంలో అభివృద్ధి విషయంలో పాటుపడుతున్నారనే దానికి ఇదొక నిదర్శనమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కొత్త రాష్ట్రం ఏర్పడినప్పుడు పోర్టులు లేవు, అంతర్జాతీయ స్థాయి ఎయిర్ పోర్టులు లేవు, టూరిజమ్ లేదు, ఏదైతే ఆనాడు చంద్రబాబునాయుడు గారి సూచనతో వాజ్‌పాయ్ గారి ప్రభుత్వంలో వేసిన ఆ జాతీయ రహదారి తప్ప మరొక పెద్ద రోడ్డు లేవు. ఏమీ లేని ఈ రాష్ట్రంలో అమరావతి నగరానికి ఇవాళ బడ్జెట్లో సుమారు రూ.7 వేల పైనే కోట్లు బడ్జెట్లో కేటాయించడమే కాకుండా, ఆ రోడ్లను చూస్తుంటే, ఎక్కడ ఏ రాష్ట్రానికి పోయినా, దేశంలో ఎక్కడికి పోయినా, ఈ రాష్ట్రంలో గానీ, ప్రక్క రాష్ట్రాల్లో గానీ, ఎక్కడా చూడని విధంగా చాలా పెద్ద రోడ్లు, అద్భుతంగా ఆ పక్క ఈ ప్రక్క గ్రీన్‌బెల్ట్ వేసి, మూడు విధాలుగా రోడ్లను విభజించి, అమరావతిలో ఆ రోడ్ల నిర్మాణ శైలిని చూస్తుంటే, ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఈ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందబోతుందో అర్థమవుతుంది. అందుకనే గత గవర్నమెంటులో చూశాము. ఇవాళ అనంతపురం జిల్లాలో కియా మోటర్స్ వచ్చింది. కియా మోటర్స్‌తో మన రాష్ట్రానికి ఇప్పుడు కార్లు వస్తుంటే, ఇదే పరిశ్రమ మీద మనం మాట్లాడుకుంటే, ఓక్స్‌వ్యాగన్ అనే కంపెనీని ఆనాడు ఆ మంత్రి గారు ఏ విధంగా ఇక్కడకు రాకుండా చేశారో, ఆ పరిశ్రమ వెనక్కు పోతే ఆయన ఏ విధంగా మాట్లాడారో, అవినీతి విషయంలో ఆ ఓక్స్‌వ్యాగన్ పరిశ్రమ ఏ విధంగా కూరుకుపోయిందో ఇవాళ్ల ఈ ప్రజలకు మనం గుర్తు చేయాలి. ఎందుకంటే కాంగ్రెస్ గవర్నమెంటు అధికారంలో ఉంటే ఆనాటి కాంగ్రెస్ గవర్నమెంటులో ఆ మంత్రులే

ఈనాటి ప్రతిపక్ష పార్టీలో ఉన్నారు. ఇప్పుడు కూడా వాళ్లే మాట్లాడుతున్నారు. అంటే ఎందుకు చెబుతున్నానంటే, వాళ్లు కూడా ఇప్పుడే మాట్లాడుతున్నారు కాబట్టి ఒకసారి మీరు చూడండి. ఏమంటే మీరు ఓక్స్‌వ్యాగన్ కంపెనీని తెచ్చి అవినీతిలో ముంచితే, ఆ విదేశీ కంపెనీ లబోదిబో మని వెనక్కుపోతే ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో కియా మోటర్స్ వచ్చి కార్ల ఉత్పత్తిని ప్రారంభించి ఉద్యోగావకాశాలను కల్పించిందంటే, ఆ ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా అనేది అయిదు కోట్ల మంది ఆంధ్రులు గమనిస్తున్నారని తమరి దృష్టికి తీసుకొస్తున్నాను.

అంతేకాదు, హీరో మోటారు సైకిళ్ల ఉత్పత్తి కూడా ఇక్కడే ప్రారంభమవుతుందంటే ఈ పరిశ్రమల విషయంలో ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధను తీసుకుంటుందో గమనించాల్సిందిగా తెలియజేసుకుంటూ, అభివృద్ధిలో ఉద్యోగాల కల్పన కూడా ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ ప్రధాన పాత్రను చూసుకున్నప్పుడు, కొత్త రాష్ట్రం, నిధులు లేవు. ఏదైతే ప్రత్యేక హోదా గానీ, పారిశ్రామిక రాయితీలు గానీ, ఆర్థిక లోటు గానీ, ఇవన్నీ, కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఇవ్వాల్సినవి ఏవైతే ఉన్నాయో అవన్నీ ఇవ్వనప్పటికీ, ఈ రాష్ట్రంలో మూడు సంవత్సరాలు పూర్తయ్యి నాలుగో సంవత్సరంలో ప్రవేశించిన నేపథ్యంలో భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాల వివరాలను చూసుకున్నట్లయితే సుమారు 40వేల ఉద్యోగాలకు నియామకాలు జరిగాయి. అది కాకుండా 2014 నుంచి 2016 వరకు చూసుకున్నప్పుడు సుమారు రూ.3.30 లక్షల కోట్లతో, 5 లక్షల ఉద్యోగాలు రావడం, అంటే సుమారు ఆరు లక్షల ఉద్యోగాలు, మూడు సంవత్సరాల్లో ఆరు లక్షల ఉద్యోగాలు రావడం అంటే సంవత్సరానికి రెండు లక్షల చొప్పున మూడు సంవత్సరాల్లో ఆరు లక్షల ఉద్యోగాలను ఇవ్వడం జరిగింది. అంటే బాబు వస్తే – జాబు వస్తుందన్న విషయాన్ని తూచా తప్పకుండా ఇవాళ నెరవేర్చిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే ఐటీ రంగం చూసుకుంటే, ఐటి రంగం ఆ రోజు 1999లో నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యే నాటికి హైదరాబాద్‌లో సుమారు రూ.5 వేల కోట్ల టర్నోవర్ ఉంటే, అలాంటిది చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత, సైబరాబాద్‌ని నిర్మించిన తర్వాత లక్షల కోట్ల టర్నోవర్‌తో ఈరోజు ఐటీ కంపెనీలు ముందుకెళ్లాయి. ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఒక ప్రక్క బెంగళూరు, ఒక ప్రక్క హైదరాబాద్ దగ్గరలో ఉన్నాయి. ఈ రెండూ దగ్గరలో ఉన్నప్పటికీ ఈరోజు తిరిగి మళ్లీ ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ ఇండస్ట్రీ సెరవేగంగా వస్తుందంటే, విశాఖపట్నంలో గానీ, మంగళగిరిలో గానీ, మేథా టవర్స్‌లో గానీ, ఇవాళ ఐటీ ఉద్యోగాల కల్పన జరుగుతుందంటే, ఆ

ఘనతంతా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి కృషి, పట్టుదల అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాంటి ఐటి రంగానికి గత బడ్జెట్‌లో చేసిన కేటాయింపుల కంటే మూడు రెట్లు పెంచి రూ.1000 కోట్లను కేటాయించారు. ఆ విధంగా పెంచి ఐటిని మరింత బలోపేతం చేశారు. ఎందుకంటే ఐటీ అనేది బాగా అభివృద్ధి చెందుతుంది.

అలాగే విద్యుత్ రంగం కూడా ఈరోజు మిగులు విద్యుత్ స్థాయికి తీసుకొచ్చి, అంటే అసలు విద్యుత్ కోతే లేకుండా పరిశ్రమలకు విద్యుత్‌ను అందించే విషయంలో ఇవాళ ప్రభుత్వం అమోఘమైన చర్యలను తీసుకున్నది. ఎందుకంటే గతంలో ఈ పరిశ్రమల పరిస్థితిని చూస్తే, గత ప్రభుత్వంలో వేలాది లక్షలాది, 11 లక్షల ఉద్యోగాలు కరెంటు లేక కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిశ్రమలు మూతపడిపోతే, ఇవాళ తిరిగి మళ్లీ కరెంటు కోతలు లేకుండా ఒక కొత్త వాతావరణాన్ని క్రియేట్ చేసి ప్రపంచం మొత్తం ఈరోజు ఉపాధి, పరిశ్రమలు కల్పించే విషయంలో ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందంటే కారణం మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవడమే.

1.00 PM

మిగులు విద్యుత్తు రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని నిల్పడం, విద్యుత్తు సంస్కరణలకు ఆద్యులు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి వల్లే అది సాధ్యపడింది. ఈ సభకు మేం కొత్తగా సభ్యులుగా వచ్చాం. తెలుగుదేశం పార్టీ తరఫున 2014వ సంవత్సరంలో ఎమ్మెల్యేగా సభకు రావడం జరిగింది. వచ్చిన తరువాత నాలెడ్జ్ ప్రకారం మాకు ఈరోజు కొన్ని సందేహాలున్నాయి. ఈ సందర్భంగా తమరిని కోరేదేమిటంటే, కేంద్ర ప్రభుత్వం నుంచి చాలా రావాల్సి ఉందని అంటాం. అలాగే అప్పుడప్పుడు ప్రతిపక్షం వాళ్లు నిల్చొని మైక్ పట్టుకుని మోది గారి ఫోటోను పెట్టుకుంటున్నారు. ఇవన్నీ చూసిన తరువాత నాకు కొత్త సభ్యుడిగా ఒక డౌట్ వచ్చింది. ఆ డౌట్ ఏమిటంటే, అసలు ఈ రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వానికి అన్ని రకాలుగా పోతున్న పన్నుల మొత్తం ఎంత? అందులో కేంద్ర ప్రభుత్వం ఎంత శాతం మిగుల్చుకుని ఎంత శాతం సొమ్మును తిరిగి రాష్ట్రానికి ఇస్తోంది? మొన్నామధ్యన నేను పేపర్లో చదివాను. ఆ పేపర్లో వచ్చిన కథనం ఏమిటంటే, ఒక రూపాయి కేంద్ర ప్రభుత్వం నుంచి రావల్సి ఉంటే తెలుగు రాష్ట్రానికి కేవలం 0.20 పైసలు, 0.30 పైసలు ఇస్తున్నారని, మిగులు మొత్తం ఇవ్వడం లేదని చెబుతున్నారు. (బెల్)

తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మేం కొత్త సభ్యులం. మాకు కూడా విషయాలు తెలిస్తే బాగుంటుంది. ఎందుకంటే, అస్తమానం యు.సి.లు రాలేదని, వాళ్లేదే డబ్బు ఉదారంగా ఇచ్చినట్టుగా, కేంద్ర ప్రభుత్వమే ప్రత్యేకంగా డబ్బును ఇచ్చినట్టుగా, రాష్ట్రాలు పన్ను కట్టనట్టు, ఇక్కడ నుంచి కేంద్రానికి ఒక్క రూపాయి కూడా పోనట్టు, అంతా వాళ్లే ఇచ్చినట్టుగా కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కానీ, ఆ

మాటలను అమాయకులు నమ్మేస్తారు. ఈ రాష్ట్రంలోని ఐదు కోట్ల తెలుగు ప్రజానీకం నమ్మేస్తుంది. వాళ్లు నమ్మకూడదంటే, ఒక్కసారి కేంద్ర ప్రభుత్వానికి ఈ రాష్ట్రం నుంచి ఇన్‌కం ట్యాక్స్ గానీ, లేకుంటే జి.ఎస్.టి. గానీ, లేకుంటే మరొక, మరొక ట్యాక్స్ రూపంలో గానీ ఎన్ని లక్షల కోట్ల రూపాయలు మన రాష్ట్రం నుంచి తెలుగు ప్రజలు పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి కడుతున్నారో, దాంట్లో ఎంత ఖర్చు పెడుతున్నారో అనే విషయాలు తెలియవు. కాబట్టి, తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: జి.వి.ఆంజనేయులు గారూ, eight minutes, please.

శ్రీ జి.వి.ఆంజనేయులు (వినుకొండ): అధ్యక్షా, ''వస్తున్నా మీ కోసం'' అనే కార్యక్రమం ద్వారా 2,817 కిలో మీటర్లు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పాదయాత్ర చేస్తుంటే, ఆ పాదయాత్ర పొడవునా ప్రతిధ్వనించిన నినాదం ''జాబు కావాలి అంటే బాబు రావాలి'' అనేదే. చదువుకున్న యువతీ యువకులందరు కూడా జాబు కావాలంటే బాబు రావాలనే నినాదంతో ముందుకు వచ్చి సపోర్టు చేశారు. అందుకోసమే ఈరోజున ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు యువతకిచ్చిన మాట, అన్న మాట నిలబెట్టుకున్నారు. మా అన్న చంద్రబాబు నాయుడు గారు, నేడు బాబు వచ్చాడు జాబు వచ్చిందనే సంతోషంలో యువత ఉంది. నేడు రాష్ట్రంలో పది లక్షల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు వచ్చినాయి. ఇది దేశంలోనే ఒక చరిత్ర. ఒక రికార్డ్. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దయెత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాలేదు. కానీ, ఈరోజున మన రాష్ట్రంలో వచ్చాయి అంటే, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి పౌరుడు గర్వపడాల్సినటువంటి అంశం. అధికారం చేపట్టిన నాలుగేళ్లలో ఈ ప్రభుత్వం ప్రత్యక్షంగా, పరోక్షంగా 9,60,900 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు వచ్చినాయి. అంటే, సుమారు పది లక్షల మంది యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడమనేది ఒక రికార్డ్. ఒక చరిత్ర. అందుకు కారణం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకువచ్చినటువంటి అనేక పాలసీలు, విధానం కారణంగానే ఈరోజున ప్రైవేట్ రంగంలో కూడా ఎన్నో పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చినాయి. రూ. 3 లక్షల 30 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చినాయి. దాని వల్ల ప్రైవేట్ రంగ సంస్థల్లో 5 లక్షల 35 వేల ఉద్యోగావకాశాలు వచ్చినాయి. గత చరిత్రలో ఎప్పుడు కూడా ఇంత పెద్దయెత్తున ప్రైవేటు రంగంలో ఉద్యోగావకాశాలు రాలేదు. ప్రభుత్వరంగంలో 4 లక్షల 26 వేల ఉద్యోగావకాశాలు వచ్చినాయి. D.S.C. ద్వారా 8,926 టీచర్ల పోస్టులు భర్తీ చేయడం జరిగింది. గతంలో కూడా తొమ్మిది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఉండగా ఆ కాలంలో తొమ్మిది పర్యాయాలు డి.ఎస్సీలను నిర్వహించారు. తొమ్మిది సార్లు టీచర్ల నియామకాలు జరిగాయి. కానీ, అదే వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి హయాంలో గానీ, గత పది సంవత్సరాల పాటు సాగిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేవలం రెండు సార్లు మాత్రమే డి.ఎస్సీ.లను నిర్వహించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు తొమ్మిది డి.ఎస్సీ.ల ద్వారా పేద వాళ్లకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందివ్వాలని,

వేలాది మంది యువతీ యువకులకు డి.ఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల అవకాశాలు కల్పించడం జరిగింది. అలాగే, అంగన్‌వాడీ వర్కర్స్ నియామకం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,415 అంగన్‌వాడీ వర్కర్స్, అలాగే అంగన్‌వాడీ లింక్ వర్కర్స్ 6,432 నియామకాలు జరిగాయి. ఎం.పి.ఇ.వొ.లు 6,354 మందికి పట్టభద్రులైనటువంటి యువతీ, యువకులను వ్యవసాయ విస్తరణాధికారులుగా Ag.B.Sc., Ag.M.Sc. చదువుకున్నవాళ్లను అదే విధంగా Horticulture M.Sc. చదువుకున్న వాళ్లను, క్వాలిఫైడ్ పర్సన్స్‌కు మొత్తం 6,354 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా ఈరోజున వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దారు. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది రైతులు ఆనందంగా ఆర్థిక ప్రగతి సాధించారంటే ఈరోజున భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యవసాయ రంగంలో ఒక గొప్ప అభివృద్ధిని సాధించిందంటే దానికి కారణం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్నటువంటి నిర్ణయం ఏదైతే ఉందో, 6,354 మంది క్వాలిఫైడ్ ఎం.పి.ఇ.వొ.లను వ్యవసాయ విస్తరణాధికారులుగా ప్రభుత్వం నియమించడం వల్ల ఈ ప్రగతి సాధించాం. దీనికి గానూ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఆనాడు వై.ఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో ఆదర్శ రైతులు అనే ముసుగులో అనర్హులను నియమించడం జరిగింది. వెల్డర్స్‌ను, హోటల్స్‌లో పనిచేసే వర్కర్స్‌ను, అలాగే ప్లంబర్స్‌ను చివరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, వందలాది మందిని ప్రభుత్వం ఆదర్శ రైతులుగా నియమించి ప్రభుత్వ ఖజానా నుండి వాళ్లకు వేతనం, జీతాల క్రింద డబ్బులివ్వడం జరిగింది. ఆ విధంగా వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించారు. అందుకోసమే వై.ఎస్. హయాంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించారు. ఆదర్శ రైతుల పేరుతో ఇష్టారాజ్యంగా చేశారు. ఇది చాలా బాధాకరం.

అధ్యక్షా, నేడు A.P.P.S.C. ద్వారా 4,009 ఉద్యోగాల నియామకం జరిగింది. అలాగే కానిస్టేబుల్ పోస్టులు 5,991 ఉద్యోగాలు, మొత్తం కలిపి పది వేల ఉద్యోగాలు ప్రభుత్వ శాఖల్లో జరిగింది. నియామకాల్లో కూడా పారదర్శకత ఉంది. అవినీతికి ఆస్కారం లేకుండా ఆయా నియామకాలు జరిగినాయి. చాలా గర్వపడుతున్నాం. ఈ ప్రభుత్వంలో రూ. 20 లక్షలు ఇస్తామన్నా, రూ. 50 లక్షలు ఇస్తామన్నా కూడా ఏ ఒక్క ఉద్యోగం కూడా కొనుక్కోలేని పరిస్థితి నెలకొని ఉంది. ఎవరికైతే మెరిట్, సమర్థత ఉందో అలాంటి వాళ్లకు పూర్తిగా మెరిట్ బేసిస్‌లో ఆయా ఉద్యోగాలను ఈ ప్రభుత్వం కల్పించడం చాలా గర్వకారణం. అలాగే, గత వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి హయాంలో, ఆ తరువాత సాగిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో A.P.P.S.C. ని భ్రష్టు పట్టించారు. అవినీతికి, అక్రమాలకు A.P.P.S.C. నిలయంగా ఆరోజున మారింది. కేజీ లెక్క, టన్ను లెక్కన రాష్ట్ర పరువు ప్రతిష్టలను ఆనాడు అమ్మేశారు. ఐదు, పది, ఇరవై లక్షల రూపాయలు అని ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన పోస్టులను ఆనాటి ప్రభుత్వాలు అమ్ముకుని ఆనాడు వ్యవస్థను భ్రష్టు పట్టించారు. చివరకు A.P.P.S.C. ని కూడా భ్రష్టు పట్టించారు. అలాంటి బాధాకరమైన పరిస్థితిలు ఆనాటివి. కానీ, ఈరోజు భారత దేశంలో

ఇన్వెస్టిమెంట్ రేటు 40% ఉండగా, కన్వర్షన్ రేటు ఎ.పి.లో 65% ను మనం సాధించాం. ఇదొక చరిత్ర. ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దయెత్తున అగ్రిమెంట్స్ అయినటువంటివి, ఇన్వెస్టిమెంట్ అనేది ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దయెత్తున జరగలేదు. 65% యూనిట్స్ ఈరోజున రాష్ట్ర వ్యాప్తంగా రూ. 3 లక్షల 30 వేల కోట్లు పెట్టుబడులు గ్రౌండింగ్ అయినాయి అంటే ఇది భారత దేశ చరిత్రలో ఒక పెద్ద రికార్డ్ అని చెప్పవచ్చు. దాని వల్లే ఈరోజున లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చాయి. అలాగే సమ్మిట్స్ కూడా జరిగాయి. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైనటువంటి మూడు సమ్మిట్స్ జరిగినాయి. ఆ సందర్భంగా 1600 లకు పైగా అగ్రిమెంట్లు, MoUలు అయినాయి. ఈ MoU ల ద్వారా 2016 సంవత్సరం నుంచి 2018 ఫిబ్రవరి మాసాంతం వరకు జరిగిన MoUల ద్వారా రూ. 15 లక్షల 49 వేల కోట్ల విలువైనటువంటి పెట్టుబడులు ఈరోజున రాష్ట్రానికి రాబోతున్నాయి. అట్లాగే 23 లక్షలకు పైగా ఇప్పటి వరకు MoUలు అయిన దాని ప్రకారం ఉపాధి, ఉద్యోగావకాశాలు రాష్ట్రానికి రాబోతున్నాయి. అట్లాగే ఇంకా పెద్దయెత్తున కొన్ని MoUలు పైప్‌లైన్‌లో ఉన్నాయి. రానున్న కొద్ది సంవత్సరాల్లో మొత్తం 33.50లక్షల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఈ MoUలు ఎంతగానో ఉపయోగపడతాయి. తద్వారా లక్షల వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రాబోతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అనేక దేశాలు తిరిగారు. రాష్ట్రానికి పెట్టుబడుల కోసం, రాష్ట్రంలో పారిశ్రామిక విధానాన్ని ప్రోత్సహించారు. దాని వలన ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలకు ప్రభుత్వపరంగా అనేక సదుపాయాలు కల్పించారు. ఈరోజున పెద్దయెత్తున పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్నాయంటే, దానికి కారణం 24X7 విద్యుత్ సరఫరా ఆంధ్రప్రదేశ్‌లో ఉండటమే. ఆ హామీని పారిశ్రామికవేత్తలకు ఇవ్వడం జరుగుతోంది. నాణ్యమైన విద్యుత్తు సరఫరా బ్రహ్మాండంగా జరుగుతోంది. అది పరిశ్రమల స్థాపనకు ఎంతగానో ఉపయోగపడింది. అలాగే, ఎవరైనా పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరితే, ప్రభుత్వపరంగా 21 రోజుల్లో అన్ని రకాల అనుమతులు, environmental clearances తో సహా అన్ని అనుమతులను ఈ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది. అలాగే, ఉత్తమ పారిశ్రామిక విధానం ఎంతగానో ఉపయోగపడింది. Electronics Policy, I.T. Policy, B.T. Policy, M.S.M.Es. పాలసీ వంటి వినూత్న విధానాల వల్ల ఈరోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంత పెద్దయెత్తున ప్రైవేట్ రంగ పెట్టుబడులు రావడానికి, పరిశ్రమలు రావడానికి తద్వారా ఉద్యోగావకాశాలు రావడానికి దోహదమైనాయి. ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాలు, ఈ ప్రభుత్వం అవలంభించే పారిశ్రామిక విధానం ఈరోజున మన రాష్ట్రం భారత దేశానికే ఒక ఆదర్శంగా నిల్చింది. అలాగే, first time కొరియా కంపెనీ భారత దేశానికి మొట్ట మొదట పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తే, అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పెట్టడమనేది రాష్ట్రానికే గర్వకారణం అని చెప్పవచ్చు. గుజరాత్ లాంటి అనేక కంపెనీలు మన రాష్ట్రానికి రావడానికి పోటీ పడ్డాయి. కానీ, ఈరోజున ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైనటువంటి కంపెనీ కియా పరిశ్రమ మన రాష్ట్రంలో పెట్టుబడిపెట్టిందంటే సంవత్సరానికి మూడు లక్షల కార్లు ఉత్పత్తి చేసి, మన రాష్ట్రం నుండే ఇతర దేశాలకు export చేసేటటువంటి కంపెనీలు మన రాష్ట్రానికి వచ్చినాయంటే అది చంద్రబాబునాయుడు గారి యొక్క కృషి అని చెప్పుకోవాలి.

వారికున్నటువంటి ఇమేజి, ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రానికి ఒక వరం.

1.10 PM

అధ్యక్షా పెట్టిన కోట. ఎందుకంటే ఈ రోజు హీరో మోటార్స్‌కు అనేక రాష్ట్రాలు పోటీ పడ్డాయి. ఫాక్స్‌కాన్ కోసం పక్కనున్న తమిళనాడు, కర్ణాటక మహారాష్ట్రాలు వంటి అనేక రాష్ట్రాలు మా రాష్ట్రంలో పెట్టండి, మా రాష్ట్రంలో పెట్టండి అంటూ పోటీ పడ్డాయి. మన రాష్ట్రంలో ఈరోజు ఆ కంపెనీ పెట్టడానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారే అధ్యక్షా.

(బెల్)

ముఖ్యమంత్రి గారికి ఇతర రాష్ట్రాల్లో ఉన్నటువంటి ఇమేజ్ వలనే ఈ రోజు దేశ విదేశాల నుండి ఇన్ని పరిశ్రమలు రావడం జరిగింది. లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు రావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్...

(బెల్)

శ్రీ జి.వి. ఆంజనేయులు : ఈ రోజు రాజధానికి రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాలు ఇచ్చారంటే ....

మిస్టర్ స్పీకర్ : పల్లా శ్రీనివాసరావు గారు..

శ్రీ జి.వి. ఆంజనేయులు : సార్.. సార్ .. ఒక్క నిమిషం, ముగింపు. గతంలో, వై.ఎస్ పరిపాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. సర్ ఛార్జీల పేరుతో విపరీతంగా కరెంట్ ఛార్జీలు పెంచారు. రోజూ గంటల తరబడి పవర్ కోత. రోజుల తరపడి పవర్ హాలిడే. విద్యుత్ కోతలతో నెలకు 15 రోజులే పరిశ్రమలు నడిచాయి. దాని వలన 1.05లక్ష పరిశ్రమలు మూత పడ్డాయి.

(ఈ సందర్భంలో ముఖ్యమంత్రి సభలోకి వచ్చారు.)

దాని వలన 11లక్షలు నిరుద్యోగులు అయ్యారు, రోడ్డున పడ్డారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన, వైఎస్ రాజశేఖరరెడ్డి దోపిడి వలన పరిశ్రమలు మూత పడ్డాయి. పవర్ హాలిడేస్ వలన పారిశ్రామిక వేత్తలు ఆత్మహత్యలు చేసుకున్నారు. చాలా దురదృష్టం.

మిస్టర్ స్పీకర్ : ఓ. కే.. ప్లీజ్..

శ్రీ జి.వి. ఆంజనేయులు : ఈ రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలు ఆత్మహత్య చేసుకున్నారు. అటువంటి పరిస్థితులు గతంలో మేము చూశాం అధ్యక్షా. గత ఇరవై సంవత్సరాల నుండి ఇంత పెద్ద

ఎత్తున ఉద్యోగాలు దొరకలేదు అధ్యక్షా. ఒక పారిశ్రామిక వేత్తగా చెబుతున్నాను. అతి తక్కువ కాలంలోనే పది లక్షల మందికి ఉద్యోగావకాశాలు రావడం భారతదేశ చరిత్రలోనే ఒక రికార్డు. తెలుగుదేశం ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. రానున్న కాలంలో 1,33,000 ఉద్యోగాలు రాబోతున్నాయి. అందువలన తల్లిదండ్రులు తమ పిల్లలను మనోధైర్యంతో చదివించుకుంటున్నారు. మంచి అవకాశాలు రాబోతున్నాయి. నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః పల్లా శ్రీనివాసరావు గారు. సిక్స్ మినిట్స్ ప్లీజ్..

శ్రీ పల్లా శ్రీనివాసరావుః అధ్యక్షా, పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగ కల్పన మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. అధ్యక్షా, గడచిన మూడు సంవత్సరాలుగా సుమారు అయిదు లక్షలా ముప్పై అయిదు వేలు ఉద్యోగాలు కల్పించామని చెప్పి ఈ సభకు తెలియజేస్తున్నాము. అధ్యక్షా, ఏ ప్రాంతం అయినా సరే పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే దానికి ఇండస్ట్రియల్ పాలసీ అవసరం. గతంలో ఉన్నటువంటి ఇండస్ట్రియల్ పాలసీ గనుక తీసుకుంటే అన్ని పరిశ్రమలకూ ఒకే పాలసీ ఉండేది. కాని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత డిఫెరెంట్ ఇండస్ట్రీస్ ఎన్ని ఉన్నా వాటికి కావల్సినటువంటి పరిస్థితులకు తగ్గట్టుగా పాలసీని తీసుకువచ్చి పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించారు. ఇదే కాకుండా గతంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలంటే ఎన్నో అడ్డంకులు. ఈరోజు సింగిల్ డెస్క్ క్లియరన్స్ తీసుకువచ్చాం. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే అన్నీ ఏర్పాటు చేసి 15 నుండి 21 రోజులలోనే అనుమతులు ఇవ్వడం జరుగుతోంది. ఇది గతంలో ఎక్కడా లేదు. ఇదే కాకుండా అనేక ప్రోత్సాహకాలు, రాయితీలను కూడా ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, రాయితీలు, అనుమతులు త్వరగా ఇవ్వగలిగితే ఎక్కువగా రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతోనే ఇవన్నీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా "Ease of doing business" అని చెప్పి ప్రపంచంలోని ఉన్నటు వంటి కంపెనీలు మన దగ్గరే ఎందుకు పరిశ్రమలు పెట్టాలి అనే విధానాన్ని చూస్తే, ప్రపంచ బ్యాంకు కానీ, సెంట్రల్ గవర్నమెంట్ రెండూ కలిపి ఈ పాలసీని డిసైడ్ చేయడం జరుగుతుంది. Ease of doing businessలోనే ఏదైనా ల్యాండ్ కొంటే ఏమన్నా అడ్డంకులు ఉన్నాయా? అనుమతులు ఎన్ని రోజుల్లో వస్తున్నాయి, లేకపోతే రిజిస్ట్రేషన్ సమయంలో ఏదైనా ప్రాబ్లమ్స్ ఉంటాయా, లీగల్ ప్రాబ్లమ్స్ వస్తే ఎన్ని రోజుల్లో పరిష్కారం అవుతాయి అనే వాటిపై ఈ విధానం చూసి పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తారు. అదే విధంగా పరిశ్రమల పాలసీలు, మౌలిక సదుపాయాలు అన్నీ బాగున్న సమయంలోనే పారిశ్రామిక సదస్సులను ముఖ్యమంత్రి గారు ఏర్పాటు చేసి, దేశ దేశాలు తిరిగి, అక్కడకు వెళ్లి అనుకూల మైన వాతావరణం ఉంది, మీరంతా వినియోగించుకోండని చెప్పిన తరువాత వారు చాలా మంది వచ్చి ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం కూడా జరిగింది. ముఖ్యంగా సీఐఐ సమ్మిట్ ఎందుకు

ఉందంటే వివిధ దేశాల నుండి పెట్టుబడి దారులను పిలిపించి ఇక్కడున్నటువంటి వాతావరణాన్ని వివరించి వారికి కావల్సిన ల్యాండ్ కాని, కావాల్సిన వసతులను పారిశ్రామిక వేత్తలకు తెలియజేసేందుకు ఈ సదస్సులు ఉపయోగపడతాయని తెలియజేసిన తరువాత చాలా మంది పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సెంట్రల్ గవర్నమెంట్ కనుక ఎక్కువుగా ప్రోత్సాహకాలు ఇచ్చి ఉంటే కంపెనీలు రావడానికి అవకాశం ఉంటుంది. కాని సెంట్రల్ గవర్నమెంట్ రెండు ఇన్‌సెంటీవ్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది. అదే వెనుకబడిన ప్రాంతాలు అయిన బుందేల్‌ఖండ్ వంటి ప్రాంతాలకు ఇచ్చిన ఇన్‌సెంటీవ్స్ ఇక్కడా కూడా ఇస్తే ఇంకా కంపెనీలు రావడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేస్తున్నాను. మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి గారిని చూచి శ్రీ సిటీకి సంబంధించి రూ.25కోట్లతో 30వేల మందికి ఉద్యోగాలు కూడా కల్పించడం జరిగింది. ఇదే కాకుండా ఆటోమొబైల్ ఇండస్ట్రీస్‌లో కియా మోటార్స్ వచ్చిన తరువాత Ancillary units 17 వచ్చాయి. వాటితోపాటు ఇసుజీ మోటార్స్, హీరో మోటార్స్ వచ్చాయి. దానితోపాటు Rockman Industries ని 18 కంపెనీలు, Ancillary units కూడా రావడం జరిగింది.

ఇదే కాకుండా టయోటా హైబ్రిడ్ కార్స్ వాళ్లు కూడా ముందుకు వచ్చారు. ఇవే కాకుండా general industries లో కూడా 5.35 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెప్పి Toray, Japan, Dixon Company, Longiswall Cells, Apollo Tyres కాని Apollo Tyres అయితే రూ.4,200 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. సుమారు 11వేల మందికి ఉద్యోగాలు, ఇవే కాకుండా Asian Paints ఇప్పటికే విశాఖపట్నంలో మొదలు పెట్టారు. Premier Ingredients అని Spain Company ముందుకు వచ్చారు. TCI కాని, Snowman Logistics. ఇవే కాకుండా Food & Beveragesలో Mandaleir Cadbury Chocolate Company ఒకటి వచ్చింది. ఇదే కాకుండా బయో టెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్‌లో స్విట్జర్లాండ్‌తో కలుపుకుని మెడ్‌టెక్ జోన్ అని మరొకటి స్టార్ట్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇదే కాకుండా వైజాగ్‌లో Mylan కూడా extension వచ్చింది. ఇదే కాకుండా ఎలక్ట్రానిక్ రంగంలో Foxconn, Taiwan Company almost apple phones కి assembling unit. మరో వెయ్యి మందికి ఉపాధి కల్పిస్తున్నారని తెలియజేస్తున్నాను.

ఇవే కాకుండా Celkon, Oppo, Xiaomi, One Plus, ఇవన్నీ సెల్ ఫోన్‌కు సంబంధించిన పరిశ్రమలు.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కంక్లూడ్..

శ్రీ పల్లా శ్రీనివాసరావు: ఇవే కాకుండా కాకినాడ ఎస్ఈజడ్‌లో ఇన్‌గ్రాం అనే డ్యూరబుల్ కంపెని వస్తుంది. ఈ కంపెనీ 500 ఎకరాల్లో 4000మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రూ.9వేల కోట్ల పెట్టుబడితో ముందుకు వచ్చింది. ఇది Fortune 500 Companies లో 62వ ర్యాంకు ఈ కంపెనీకి ఉంది. దీనితోపాటు ప్రపంచ దేశాల నుండి వచ్చిన కంపెనీస్‌కు మనం చూపించిన మౌలిక సదుపాయాలు కాని, పారిశ్రామిక కారిడార్స్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పలానా ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే మీకు కావల్సిన రాయితీలను కల్పిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ విధమైన పెట్టుబడులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి వలన వస్తున్నాయని తెలియజేస్తున్నాను. భావి తరాల వరకు ఇక్కడ ఉద్యోగ అవకాశాలుంటాయని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : విష్ణు కుమార్ రాజు గారు..

1.20PM.

మిస్టర్ స్పీకర్: విష్ణుకుమార్ రాజుగారు, five minutes please.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: నమస్కారం అధ్యక్షా. ప్రభుత్వం Investments రావాలని చేస్తోన్న ప్రయత్నం హర్షిందగ్గ విషయం. గౌరవ సభ్యులు కొంతమంది 5,30,000 మందికి ఉద్యోగాలు వచ్చేశాయని, ఇంకొక గౌరవ సభ్యులు 10,00,000 మందికి ఉద్యోగాలు వచ్చేశాయని చెప్పి చెప్పటం జరిగింది. అసలు యాక్చ్యువల్‌గా ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయనేది చెబితే కొంచెం క్లారిటీ బాగుంటుంది. మంత్రివర్యులు చెప్పాలి. మాకు ఉత్తరాంధ్ర జిల్లాలకు ఏమి ఇండస్ట్రీలు వచ్చాయని ఇప్పుడే గౌరవనీయులైన మంత్రివర్యులు అమరనాథ్‌రెడ్డి గారిని అడిగాను. దయచేసి ఇండస్ట్రీలు వచ్చేటట్లు చేయవలసిందిగా కోరుతున్నాను అని చెబితే అధ్యక్షా, వారు చెప్పేదేమంటే ఐ.టి. అంతా మీదే, Information Technology ఉద్యోగాలన్నీ కూడా మీవే అని అంటున్నారు. కానీ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం... తెలియనది ఏముంది అధ్యక్షా. శ్రీకాకుళం నుంచి ఎంతోమంది కార్మికులు ఇతర రాష్ట్రాలకు, ఆఖరికి అండమాన్ నికోబార్ ఐల్యాండ్స్‌కు కూడా వెళ్లే పరిస్థితి ఉంది. అట్లాగే విశాఖపట్నం నుంచి, విజయనగం నుంచీ కూడా.

(ఈ సందర్భంలో ప్రభుత్వ విప్ శ్రీ కూన రవికుమార్‌గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతికి చేయి ఎత్తి చూపారు)

వీళ్లందరికీ కూడా.. అప్పిడే చేయి ఎత్తేసారు. ఇండస్ట్రీలు గనుక వస్తే వీళ్లందరికీ కూడా తప్పనిసరిగా బాగుంటుంది..

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు హోదా వస్తే వస్తాయి అని అన్నారు)

వాళ్లు ఎక్కడో శ్రీకాకుళంలోనో, విజయనగరంలోనో, విశాఖపట్నంలోనో ఇండస్ట్రీలు.. 10వ తరగతి చదువుకున్న వారికి, workforce కి ఉద్యోగాలు వచ్చేవిధంగా గౌరవ మంత్రివర్యులు ప్రయత్నం చేయాలి. అంతేగానీ వచ్చినవన్నీ వేరే చోటుకి పట్టుకుపోతే అది అంత కరెక్టు కూడా కాదు. అందరికీ అన్ని చోట్లా, uniform development చేయాల్సిన బాధ్యత మంత్రివర్యుల మీద ఉంది. ఇప్పుడే చెబుతున్నారు ఏదో హోదా వస్తేనే ఇండస్ట్రీలు వస్తాయని. హోదాకు, ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్‌కి, ట్యాక్సేషన్‌కి ఏవిధమైన సంబంధం లేదు. ప్రత్యేక హోదా is not at all connected with incentives or taxation. Tax exemptions గాని. అది క్లారిటీ ఉంది. Very very clear. ఏదైనా డౌట్ ఉంటే తెలుసుకోండి. అందర్నీ కన్ఫ్యూజ్ చేయటంలో మాత్రం.. చాలామంది.. ఒకరు కన్ఫ్యూజ్ అయిపోయి అందరినీ కన్ఫ్యూజ్ చేస్తున్నారు. హోదా వస్తే అన్నీ ఫ్రీయే అని. Excise duty free, అది ఫ్రీ, ఇది ఫ్రీ, అన్నీ ఫ్రీ అని చెప్పేస్తున్నారు. అది ఏమీ వాస్తవం కాదు. హోదా గురించి ఇది వరకు క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఇది only Centrally Sponsored Schemes కు వచ్చే డబ్బు, 60శాతం, 90 శాతం గురించి. అయిపోయింది అధ్యక్షా, క్లోజ్ చేస్తాను.

(ఈ సందర్భంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ కాలవ శ్రీనివాసులు తమ స్థానం నుండి లేచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హోదా రావాలా వద్దా దానిమీద స్పష్టంగా చెప్పండని, హోదా ఉన్న రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీలు ఉన్నాయి అని, అవి వస్తే పరిశ్రమలు వస్తాయని, హోదా రావాలా వద్దా అనేది స్పష్టంగా చెప్పండని అన్నారు)

పారిశ్రామిక రాయితీలు కేంద్రప్రభుత్వం ఇచ్చినవి. Investment incentive, accelerated depreciation 15% ఉంది. ఇప్పుడు ఏదైతే... ఇంకా అడిషనల్‌గా మనకు taxes exemption కావాలని అడగొచ్చు. అడగటంలో తప్పేం లేదు. తప్పనిసరిగా అడగటానికి మనకందరికీ హక్కు ఉంది.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఎస్.వి. మోహన్‌రెడ్డి ఒక వార్తా పత్రికను గౌరవ సభాపతికి చూపించారు)

అది కాకుండా, మొన్న సదస్సులు పెట్టినప్పుడు, investment సదస్సులో వచ్చిన వాళ్లందరూ హోదా ఉందని రాలేదు. హోదా లేదని వారికీ తెలుసు. ఏదైతే కేంద్రప్రభుత్వం ఇన్వెస్ట్‌మెంట్ ఇన్సెంటివ్, తర్వాత accelerated depreciation, taxation దీనిని దృష్టిలో పెట్టుకుని వాళ్లు రావటం జరిగింది. ఏదిఏమైనా అధ్యక్షా, దీనిని నేను పెద్ద పొలిటికలైజ్ చేసి ఏదో ఓట్లు గురించి మాటలు మాట్లాడటం నాకు చేత కాదు. ఏదైనా మా ఉత్తరాంధ్రా జిల్లాలకు, అంటే ఇక్కడా కూడా ఉంది. నేను వేరే విధంగా కాదు. విశాఖపట్నం నుంచి వచ్చాను కాబట్టి మా ఉత్తరాంధ్ర అని అంటున్నాను. కానీ నేను I am representing the entire State on behalf of భారతీయ జనతా పార్టీ. అయినప్పటికీ కొంత specific consideration గౌరవ మంత్రివర్యులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. కారణం, చిన్న moral binding కూడా ఉంటుంది. (గౌరవ మంత్రివర్యులు శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డిగారినుద్దేశించి) ఇది వరకు నా పక్కనే కూర్చునేవారు. ఇప్పుడు అక్కడికి వెళ్లారు. కాబట్టి ఏదేమైనా కొంచెం ఆ affinity కూడా ఉంటుంది కాబట్టి దయచేసి వారు కొన్ని ఇండస్ట్రీలు అయినా తీసుకొచ్చే ప్రయత్నం చేయవలసిందిగా మేము కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్ః బుచ్చయ్య చౌదరిగారు. Five minutes please.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం)ః అధ్యక్షా, ఏ రాష్ట్రం అయినా ప్రగతి సాధించాలంటే పారిశ్రామిక ప్రగతి కూడా అవసరం. వ్యవసాయాధారితమైన ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ కల్పనకు పరిశ్రమలు రావలసిన అవసరం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో కేంద్రీకృతమైన పరిశ్రమలు అన్నీ హైదరాబాదు, మెదక్, రంగారెడ్డి ఆ ప్రాంతాలకు వెళ్లటం. కారణాలు ఏమైనా తెలంగాణ ఉద్యమం వల్ల గాని, ఆ తర్వాత కూడా రాజధాని మనది అన్న భావనలో గాని, పరిశ్రమలన్నీ అక్కడే పెట్టడంలో వికేంద్రీకరణ జరగనందు వల్ల మనం నష్టపోయాం. ఈ విభజనలో అదే ప్రధాన అంశం అయింది. అందువల్ల ఈరోజున ఒట్టి చేతుల్తో వచ్చిన ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లటం కోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో ఒక విశేషమైన కృషి జరుగుతోంది. దానికి కేంద్రం కూడా సహకరిస్తే ఇంకా బాగా ముందుకు వెళ్లాలనే మన ఆలోచనతోనే నాలుగు సంవత్సరాలుగా కలిసి ప్రయాణం చేశాం. ఈరోజున ఒకటే, సరే హోదా, మీరే చెప్పారు, హోదా 10 ఏళ్లు ఇస్తాం అన్నారు. 10 ఏళ్లు ఈ హోదా ఇస్తే కొన్ని రాయితీలు వస్తాయి, రాయితీల వల్ల పరిశ్రమలు వస్తాయని మనం భావించాము. దానివల్ల కొన్ని వెనుకబడ్డ ప్రాంతాల్లో ఆ పక్కన రాయలసీమ, ఈ పక్కన ఉత్తరాంధ్రకు పరిశ్రమలు రావచ్చు. రాయితీలు ఇస్తే పెట్టుబడిదారులు వస్తారని ఆశించి ముఖ్యమంత్రిగారు అనేక దేశాలు వెళ్లారు. ఇక్కడ సమ్మిట్‌లు పెట్టారు. భారీ ఖర్చు అయినా సరే వాళ్లని ఆకర్షించడం కోసం, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించడం కోసం, ఏదైనా పరిశ్రమలు పెట్టాలంటే ముఖ్యమైనది భూమి, నీరు.

భూమి, నీరు, కరెంటు ఉంటేనే పరిశ్రమలు వస్తాయి. అలాగే ముఖ్యమైనది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. సరైన రోడ్లు, విమానాశ్రయాలు, అదేవిధంగా పోర్టులు ఉంటే పరిశ్రమలు వస్తాయి. దానికోసం ముఖ్యమంత్రిగారు ఒక యాక్షన్ ప్లాన్ వేసుకుంటూ వెళ్లారు. మనం ఏదైతే అడిగామో, వైజాగ్ పోర్టుతోపాటు ఇటు మచిలీపట్నం పోర్టు గాని, అదేవిధంగా భావనపాడు గాని. అదేవిధంగా నెల్లూరు జిల్లాలో మరో పోర్టును కూడా నిర్మాణం చేయాలని మనం అడిగితే.. దుగరాజపట్నం ఇస్తామన్నారు. ఇవాళ దుగరాజపట్నం ఇవ్వటం లేదు, ఏ పోర్టుకూ సహకారం లేదు. ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని విమానాలకు ఎక్కువగా కనెక్టివిటీ ఇస్తే, ఎక్కువ మంది వస్తారని fuel tax తగ్గించారు. Fuel Tax very nominal చేశారు. ఇప్పుడు వాళ్లు ఇక్కడికి వచ్చి fuel నింపుకున్నా ఎక్కువ ట్రిప్పులను వేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారు గనుక ఇటు కడప గాని, రాజమండ్రి లాంటి కేంద్రాల్లో ఇవాళ రద్దీగా విమానాలు నడుస్తున్నాయి. అంటే ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. ఎప్పుడైతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చేశామో వాళ్లు రావటానికి, వెళ్లటానికి వీలవుతుంది. అప్పుడు వస్తారు. లేకపోతే హైదరాబాదే వెళ్తారు. దర్జాలు, సరదాలు అన్నీ అక్కడే ఉంటాయి. అందువల్ల ఈ పరిశ్రమ వికేంద్రీకరణ. ఇప్పుడు విష్ణుకుమార్‌రాజుగారి పార్టీ వాళ్లు ఈ మధ్య కొత్త నిర్ణయం చేస్తున్నారు. జిల్లా వారీగా అక్కడ నష్టం జరిగింది, ఇక్కడ నష్టం జరిగిందీ అని కొత్త స్లోగాన్స్ ఇస్తున్నారు. అసలు క్యాపిటల్‌గా ఇండస్ట్రీ ఏదైనా ఉందా అంటే ఒక్క విశాఖపట్నంలోనే ఎక్కువ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఇండస్ట్రీల్లో ఎక్కువగా ఉద్యోగ అవకాశాలున్న ప్రాంతం ప్రస్తుతం విశాఖపట్నమే. ఇవాళ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాల వల్ల వెనుకబడ్డ రాయలసీమలో ఇండస్ట్రీలు వస్తున్నాయి. ఇవాళ ఏదో చెబుతున్నారు. నిన్న కొత్తగా ఒక నాయకుడు వచ్చి ఆయన రాయలసీమకు అన్యాయం జరిగిపోతుందని సినిమా డైలాగులు చెబుతున్నాడు. ఏమి చూశాడండి? ఆయనకేం తెలుసండీ? సినిమా డైలాగులా? ఇలా 20 మందిని, 100 మందిని కొట్టేస్తే పడిపోటానికి ఇదేమైనా సినిమానా? ఏదో అర్జున్ హీరో వచ్చాడు. ఒకప్పుడు సినిమా చూసి ఉంటారు. హీరో అర్జున్‌తో సినిమా, “ఒకేఒక్కడు”. రాత్రికి రాత్రే మార్చటం, సమూలంగా ప్రక్షాళన చేస్తా అని. ఇది సినిమా కాదు సుమా, ఇది ప్రజాస్వామ్యంలో అనేక కార్యక్రమాలతో వెళ్లి కష్టనష్టాలు అనుభవించి చేస్తేనే ఈ ప్రభుత్వం నడుస్తుంది. విషయాలు తెలుసుకోకుండా ఏదేదో స్లోగాన్లు ఇవ్వటం సరైంది కాదు. అమరావతి రాజధాని. అమరావతిలో కావల్సింది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇటు పరిపాలనా విభాగం. న్యాయ విభాగం, అదేవిధంగా కొన్ని విద్యా సంస్థలు, కొన్ని వైద్య సంస్థలు. ఇవన్నీ వస్తేనే రాజధాని ఏర్పాటు అవుతుంది. అది ఎందుకు కడతారు ఇది ఎందుకు కడతారు, పరిశ్రమలు ఇక్కడే వస్తున్నాయా? డెవలప్‌మెంట్ అక్కడా జరుగుతోంది, మర్చిపోకండి. నెల్లూరు, అనంతపురం, చిత్తూరులో అక్కడా అభివృద్ధి జరుగుతోంది. వెనుకబడిన ప్రాంతంలో కూడా జరుగుతోంది. ఒక్కసారి మీరు చూస్తే Isuzu Motors Company ఎక్కడ

వచ్చింది? ఇవాళ కియా మోటార్స్ కంపెనీ ఎక్కడ వచ్చింది? ఇవాళ పరిశ్రమల్లో ఉద్యోగాలు రాలేదు, మీరు "బాబు వస్తే జాబు వస్తుందని" అన్నారు, బాబు వస్తే జాబు వస్తుంది. ఇవాళ ఇన్ని కష్టాల్లో, విభజన అనంతరం వచ్చిన ఇబ్బందుల్లో ఎంతో శ్రమ తీసుకుని ఇవాళ చేస్తున్నారు గనుకే దాదాపుగా 2,536 MoUs జరిగితే, రూ.1,41452 కోట్ల పెట్టుబడితో 5,74,651మందికి ఉద్యోగాలు ఇచ్చారు. ఆల్‌రెడీ స్టార్ట్ అయిపోయాయి. ప్రభుత్వం ఇచ్చే ఉద్యోగాలు కాదు. ప్రభుత్వేతరంగా పారిశ్రామిక రంగం ద్వారా వచ్చిన ఉద్యోగాలు 5,74,000 వచ్చాయి. ఇవాళ (కేంద్రప్రభుత్వాన్ని ఉద్దేశించి) మీరు సహకరిస్తే ఇంకా ఎక్కువ మందికి ఉద్యోగాలు వచ్చేవి. ఇవాళ మీరు ఏమి చేస్తున్నారు, దిల్లీలో పెత్తనం మీ చేతుల్లో ఉంటుంది. ఎందుకంటే ఏదైనా ఇతర దేశాల నుంచి పెట్టుబడిదారులు వస్తే go to Godra, go to Vadodara, go to Gandhinagar ఇది కొత్త సిద్ధాంతం. ఇది ఎక్కడా లేదు. ఏదైనా మలేషియా కంపెనీ వస్తే గుజరాత్‌కు పదండి, మరో కంపెనీ వస్తే గుజరాత్‌కు పదండి, మరో కంపెనీ వస్తే మహారాష్ట్రకు పంపమని చెప్పే పరిస్థితి వచ్చింది. అంటే మనం కష్టపడి సాధించి పిలిచిన వారిని కూడా. మరి కేంద్రం నుంచి రూటింగ్ రావాలి కదా. దానిని మళ్లీ అక్కడికి మార్చే పరిస్థితి వస్తుంది. ఇవన్నీ తప్పుడు విధానాలు. నేను ఒకటే చెబుతున్నాను. వాళ్ల మీద మాకేం ద్వేషం లేదు. వెనుకబడ్డ రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే పరిశ్రమలు రావాలి, పరిశ్రమలు రావాలంటే పెట్టుబడులు రావాలి. పెట్టుబడులు రావాలంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కొంచెం ఇన్సెంటివ్‌లు ఇవ్వాలి. మేము దానికోసమే హోదా అడుగుతున్నాము. దానికి కూడా మీరు ఇవాళ ఏదో చెబుతున్నారు. సరే ప్యాకేజీ ద్వారా ఇస్తామన్నారు. ఇచ్చారా మీరు?

1.30 PM

ఈవాళ ప్రజలు చంద్రబాబు నాయుడు గారిని ఏమి అడుగుతున్నారు. ఈ నాలుగేళ్లు ఎందుకు ఓపిక పట్టారని అడుగుతున్నారు. కానీ ఓపిక పట్టాం. రాష్ట్రం కోసం, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం, ఏదో ఒకరకంగా పెట్టుబడులు తెచ్చి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని, రాజధాని నిర్మాణం చేసుకోవాలని, పోర్టులు రావాలని, ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ అభివృద్ధి చెందాలని, ప్రాజెక్టులు చేసుకొని ముందుకు వెళుతున్నారు. వెనుకబడ్డ ప్రాంతాలని, అన్ని జిల్లాలకు సమాన అవకాశాలు తీసుకొవెళుతున్నాం. విశాఖపట్నం-కాకినాడను కెమికల్ కారిడార్ అన్నారు, ఎక్కడ పెట్టారు? జాతీయ నీటి వనరుల సంస్థ ద్వారా ఇరిగేషన్‌లో భారీ ప్రాజెక్ట్‌ను లాజిస్టిక్ హబ్‌గా చేస్తామన్నారు, ఎక్కడ చేశారు? ఎందుకు ఇవ్వడం లేదు. ఇచ్చినవన్నీ వెనక్కు తీసుకుంటున్నారు. ఈమధ్య క్యాన్సిలేషన్, మనం చెప్పిన ప్రాజెక్టులన్నీ వెనక్కుపోతుంటే రాష్ట్రం ముందుకు ఎలా వెళ్లాలి. Rayalaseema Express Way కి కేంద్ర సహకారం ఏమిటి?

(బెల్)

ఇవన్నీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించినవి. నేను ఒకటే అడుగుతున్నాను. వెనుకబడ్డ ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వేకి కేంద్ర సహకారం ఏది? మా మిత్రులు చాలమంది చెప్పారు.. నేను ఎక్కువ సమయం తీసుకోను అధ్యక్షా. చెప్పమంటే చెబుతాను, మంత్రి గారు సమాధానాలు చెబుతారు గానీ నేను ప్రతి ఒక్కటీ చెప్పగలను.

ప్రతి జిల్లా కవర్ అయ్యేలాగా ముఖ్యమంత్రి గారు ప్రాజెక్టులు చేస్తున్నారు. కర్నూలు, కడప, అనంతపూర్, చిత్తూరు జిల్లాలతోపాటు కోస్తా జిల్లాలు, ప్రకాశం జిల్లాలో ప్రాజెక్టులు చేస్తున్నారు. అవి ఉత్పత్తి ప్రారంభమైన ప్రాజెక్టులు. అయితే, ఇవాళ పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు 833 అవగాహన ఒప్పందాల ద్వారా రూ.4,31,145 కోట్ల పెట్టుబడులతో 8,43,185 ప్రాజెక్టులు ఆల్‌రెడీ నడుస్తున్నాయి. ఇది ఉద్యోగాల కల్పన కోసం కాదా! అలాగే ప్రారంభించాల్సినవి ఇంకా ఉన్నాయి. రూ.13,00,000 పెట్టుబడితో 33,00,000 జాబులు టార్గెట్ పెట్టి అందరితో అవగాహనా ఒప్పందాలు అయ్యాయి. ముఖ్యమంత్రి గారు భూమి ఇస్తామన్నారు. వారిని పిలిచి మర్యాద చేసి, భూమి, నీరు, కరెంట్ ఇస్తామన్నారు.

ఇవాళ కరెంట్ గురించి చెబుతున్నారు. తమరు సీనియర్ మెంబర్‌గా ఉన్నారు, తమరు కూడా చూశారు. ఒకప్పుడు ఆర్థిక సంస్కరణలు వచ్చినపుడు దానిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు భుజాన వేసుకొని ముందుకు తీసుకెళ్లారు. ఆరోజు విజయవాడలో మహానాడు జరిగింది.

MR.SPEAKER: Please conclude.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః రెండు నిమిషాలు అధ్యక్షా. పవర్ సెక్టార్‌లో సంస్కరణలు తీసుకోవాలంటే.. ఎందుకంటే భారతదేశంలో పవర్ సెక్టార్‌లో సంస్కరణలు తీసుకురావాలని ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. సంస్కరణలు తెస్తే గానీ ఈ అంధకారం పోదు. పూర్తిగా పవర్ వస్తేనే గాని పరిశ్రమలు రావని తెలుసుకొని పవర్ సెక్టార్‌లో సంస్కరణలు తీసుకొస్తానన్నారు. నాకు మాట్లాడమంటే నేను ఒకటే ఒకటి చెప్పాను. అందరూ భయపడిపోతుంటే నన్ను అడిగితే నేను ఒకటే చెప్పాను. సార్ ఎప్పుడైనా సరే ఇది గరళం పుడుతుంది, ఎందుకంటే సముద్రాన్ని రాక్షసులు, దేవతలు చిలికినపుడు ముందుగా హాలాహాళం పుడుతుంది, ముందు హాలాహాళం స్వీకరించే మనిషి కావాలి. ఆ

తరవాతే అమృతం వస్తుందని చెబితే, అది మీరు స్వీకరించడానికి సిద్ధపడాలి, గరళకంఠుడు లాగా అంటే, నేను స్వీకరిస్తానన్నాను. గరళకంఠుడు లాగా ఆయన (ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి) స్వీకరించాడు. కనుక దేశంలో ఈరోజు పవర్ సెక్టార్‌లో వినూత్నమైన మార్పు వచ్చింది.

ముఖ్యమంత్రి గారిని నేను పొగడాలని కాదు, ఆయన కష్టపడుతున్నాడు. రాత్రింపగళ్లు కష్టపడుతున్నాడు. అన్ని గంటలు కష్టపడే ముఖ్యమంత్రి గానీ, రాజకీయ నాయకున్ని గానీ నేను చూడలేదు. ప్రపంచంలో ఏ నాయకుడు అంత కష్టపడడు. ఏదో సరదాగా ఐదారు గంటలు పైపైనా పనిచేస్తారు, పోతారు, కానీ రాత్రింపగళ్లు కష్టపడుతున్నాడు, దానికి హర్షించాలి. ఆయన మెప్పు కోసం నేను చెప్పడం లేదు. ఇన్ని సంవత్సరాల నుంచి ఆయనతో ఉంటున్నాం. మీరూ, నేనూ చూస్తున్నాం, ఏ ముఖ్యమంత్రి కష్టపడతాడండీ! పైనుంచి చెప్పేస్తే పనులు అయిపోవా.. ఇవాళ ఇంత కృషి చేస్తేనే ఇన్ని సమస్యలు వస్తున్నాయి.

పారిశ్రామిక ప్రగతి రావాలి. నాయకులు ప్రాంతీయతత్వాన్ని రెచ్చిగొట్టి.. ఆల్‌రెడీ నష్టపోయాం. ఒకప్పుడు చెన్నై, కోయంబత్తూర్, మధురైలలో పరిశ్రమలు పెట్టి అక్కడ ఉపాధికల్పన కల్పించిన వాళ్లు మన వాళ్లు. రాజధాని కోల్పోయి మనం వచ్చేశాం, తరువాత హైదరాబాదుకు వచ్చి, హైదరాబాదులో పరిశ్రమలు పెట్టి దాన్ని కూడా మరలా మొదలెట్టుకున్నాం. జీరోలో మొదలెట్టాం, జీరోలో మొదలు పెట్టినపుడు అందరి సహకారం కావాలి. మేము అడిగేది అదే. ప్రధానమంత్రి మోదీ గారిపై మాకు పగ లేదు. మాకు సహకరించండి, మా రాష్ట్రాన్ని బాగుచేసుకోవడానికి అవకాశాన్ని కల్పించండి అంటున్నాం.

అదేవిధంగా, తెలుగువారికి కష్టపడే తత్వం ఉంది. ఎక్కడికి వెళ్లినా, ఏదేశానికి పోయినా తెలుగువాళ్లు కష్టపడతారు, క్రమశిక్షణ ఉంది. ఈరోజు ఐటీ రంగంలో గానీ, మిగిలిన అన్ని రంగాలలో చొచ్చుకొపోతున్నారు. కొంచెం ఆలంభన కలిగితే ఈ రాష్ట్రం ముందుకు వెళుతుంది. ఎవరు సహకరించినా, సహకరించకపోయినా చంద్రబాబు నాయకత్వంలో ఈ రాష్ట్రం పారిశ్రామిక ప్రగతి, ఆర్థిక ప్రగతి సాధిస్తుంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

సువర్ణ ఆంధ్రప్రదేశ్‌ను సృష్టించడం ఖాయమని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ ఎస్.అమరనాథ్ రెడ్డిః అధ్యక్షా, రాష్ట్ర విభజన అయిన తరువాత ఆంధ్ర రాష్ట్రం పెట్టుబడుల పరంగా గానీ, పరిశ్రమల పరంగా గానీ చాలా వెనుకబడి ఉంది. ఈరోజు ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రాన్ని సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారు. 2022వ సంవత్సరం నాటికి మన దేశంలో మూడు రాష్ట్రాలలో మన రాష్ట్రం ఒకటిగా, అగ్రస్థానంలో ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 2029వ సంవత్సరం నాటికి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఉండాలనే లక్ష్యంతో, 2050వ సంవత్సరం నాటికి ప్రపంచంలోనే ఆత్యున్నత పెట్టుబడుల రాష్ట్రంగా కూడా మన రాష్ట్రం ఉండాలనే లక్ష్యంతో ఈరోజు ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. దీనికి సంబంధించి పది సెక్టార్స్‌పైన ఫోకస్ పెట్టడం, దానికి తొమ్మిది పాలసీలు తీసుకోవడం జరిగింది. Single Desk Policy-2015, Industrial Development Policy, MSME Policy, Food Processing Policy, Textile and Apparel Policy, Aero Space and Defence Manufacturing Policy, Auto Mobile and Auto Components Policy, Bio-Technology Policy, Retain Trade Policy ఇవి 2016–20 దాకా పాలసీలు. ఇవే కాకుండా Backward Districts కు సంబంధించి Backward Districts Ultra Mega Integrated Automobile Policy అనే పాలసీని తీసుకున్నాం. ఈ పాలసీ ద్వారా రెండు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో పది లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పాలసీను తీసుకొరావడం జరిగింది. దీని ద్వారా కియా మోటర్స్, ప్రపంచ దేశాలలో అతి పెద్దదైన ఆటోమోబైల్స్ దిగ్గజాన్ని మన రాష్ట్రానికి తీసుకొరావడానికి ఈ పాలసీ ఉపయోగపడింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఆ సంస్థ ద్వారా దాదాపు 2 Billion Dollars అంటే దాదాపు పదమూడున్నర వేల కోట్ల రూపాయలు పెట్టుబడి.. దానికి సంబంధించిన 16 Ancillary Units Rs.4,600 Cores పెట్టుబడితో దాదాపు ఆరు వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి నిన్ననే ఎంఓయూలు తీసుకున్నామని ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను. భారతదేశంలో అతి పెద్ద FBI ఇదే ఉందన్న విషయం కూడా ఈ సందర్భంగా మీ దృష్టికి తేవడం జరుగుతుంది.

అదేవిధంగా ఈరోజు Single Window System, గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు ఉన్నప్పుడు 2002–03లో Single Window System ను తీసుకున్నారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు దానిని నిర్లక్ష్యం చేశాయి. 2015లో Single Desk Portal అనే ఆన్‌లైన్ పోర్టల్ తీసుకొని దీని ద్వారా ఒకే చోట అన్ని అనుమతులు ఇవ్వాలనే లక్ష్యంతో ఈరోజు ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. దాదాపు

21 రోజుల లోపు అనుమతులన్నీ కూడా ఇవ్వాలని Single Desk Portal ద్వారా దాదాపు ఇప్పటి దాకా, గడిచిన మూడు సంవత్సరాలలో 24,500 అనుమతులు మంజూరు చేశాం. 17 శాఖలు 55 రకాల సేవలు కూడా దీని పరిధిలోకి తీసుకొరావడం జరిగింది. గత ఆరు నెలలకు ఒకసారి చూస్తే దాదాపు 98.76 శాతం పరిష్కరించాం. గత రెండు నెలల్లో వందకు వంద శాతం, ఎన్ని దరఖాస్తులు వచ్చాయో వాటిని వంద శాతం క్లియర్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను.

అదేవిధంగా ease of doing business క్రింద మన రాష్ట్రం బ్రహ్మాండంగా పనిచేస్తోంది. భారదేశంలోనే మన రాష్ట్రం గత రెండు సంవత్సరాలుగా ప్రథమ స్థానంలో ఉంది. డిఐపిపి గానీ, ప్రపంచ బ్యాంకు గానీ రెండు కూడా evaluate చేసి మొదటి స్థానాన్ని ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించి 372 వ్యాపారాలకు సంబంధించిన సంస్కరణలు ఇందులో పెట్టమని చెప్పడం జరిగింది. ఆ 372 సంస్కరణలు కూడా దీనిలో తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను. దీని పరిధిలో Joint Inspections గానీ, Third Party Inspections గానీ, Self Certifications గానీ, అంటే ఆ సమయంలో ఇవ్వకపోతే, ఆ సందర్భంలో అనుమతులకు వెళ్లకపోతే Joint Inspections చేయడంలో గానీ, ఒకవేళ Third Party నుంచీ కూడా Inspections చేసి రిపోర్టు ఇవ్వడంలో గానీ, ఆ రెండూ ఇవ్వలేకపోతే Self Certifications క్రింద ఆ పరిమితులు ఇచ్చే అవకాశాన్ని కూడా ఈ ease of doing business క్రింద తీసుకోవడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను.

అదేవిధంగా దీనికి ఒక చట్టాన్ని కూడా గత సమావేశాల్లో తెచ్చాం. Andhra Pradesh Public Services Delivery Guarantee Act, ఈ యాక్ట్‌కు సంబంధించి ప్రజా సేవలన్నీ కూడా నిర్ణీత సమయంలో అందజేయాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. దీని పరిధిలో 22 శాఖలకు సంబంధించి 74 సేవలు తీసుకొరావడం జరిగింది. వీటిలో Single Desk Ports ద్వారా 44 రకాల సేవలు లభిస్తాయి. దీని పరిధిలో కూడా 95 శాతం సేవల కాల పరిధి 21 రోజులలో తీసుకొరావాలనే లక్ష్యంతో తీసుకున్నాం. దీనివల్ల పారదర్శకంగా, బాధ్యతగా ప్రభుత్వం పనిచేయాలనే ఉద్దేశంతో ఈ యాక్ట్‌ను తీసుకోవడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను.

1.40PM

అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా మన రాష్ట్రంలో పార్టనర్‌షిప్ సమ్మిట్‌లు ఏవైతే చేశామో గతంలో మన రాష్ట్రంలో ఏడు పార్టనర్‌షిప్ సమ్మిట్‌లు చేస్తే ఆరు పార్టనర్‌షిప్ సమ్మిట్‌లు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో చేశాం. ఈ మూడు సంవత్సరాల్లో

పార్టనర్‌షిప్ సమ్మిట్‌లు సిఐఐ భాగస్వామ్యంతో చేయడం జరిగింది. ఆ మూడు సంవత్సరాల్లో 2016లో 41దేశాల నుంచి దాదాపు 1400మంది ప్రతినిధులు హాజరయ్యారు. 2017వ సంవత్సరంలో 50దేశాల నుంచి 2500మంది ప్రతినిధులు హాజరయ్యారు. 2018వ సంవత్సరంలో మొన్న జరిగిన సమ్మిట్‌లో 45దేశాల నుంచి 4253మంది ప్రతినిధులు రావడం. దీనికి సంబంధించి 1646 ఎంఓయూలు మొత్తం కూడా చేయడం. పెట్టుబడుల పరంగా 17,19,000 కోట్ల రూపాయలు వచ్చేటువంటి అవకాశం ఉంది. అదేవిధంగా 34,82,000మందికి ఎంప్లాయిమెంట్. మన భారతదేశంతో పోలిస్తే 10 నుంచి 15శాతం convergence rate ఉంది. అదేవిధంగా మన రాష్ట్రంలో అన్ని పెట్టుబడులకు సంబంధించి చూస్తే 30 నుంచి 40శాతం convergence rate మన దగ్గర ఉంది.

అదేవిధంగా పరిశ్రమల పరంగా చూస్తే 50శాతానికి పైగా convergence rate ఉంది. అదేవిధంగా ఫుడ్ ప్రాసెసింగ్‌కి సంబంధించి చూస్తే 65శాతానికి పైగా convergence rate ఉందంటే ఈరోజు భారతదేశానికి, మన రాష్ట్రానికి convergence rate ఎందుకు ఇంత ఎక్కువగా తీసుకుపోగలుగుతున్నామంటే ఈరోజు మొత్తం కూడా ఆన్‌లైన్‌లో investment tracker ద్వారా ఈరోజు దాదాపు 18,55,000కోట్ల రూపాయల పెట్టుబడితో 44,20,000మందికి ఉపాధి అవకాశాల కొరకు దాదాపు 2,536 ప్రాజెక్టులు ఈ ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయడం జరుగుతోంది. ఇవన్నీ కూడా ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రిగారు dash board లో ప్రత్యేకంగా దీనిని ఆయన ట్రాక్ చూసుకుంటూ ఈ పరిశ్రమలశాఖకు దిశా నిర్దేశం చేసినందువల్లనే ఈ రోజు బ్రహ్మాండంగా convergence rate ఈ రాష్ట్రంలో పెంచడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా ఈ సంవత్సరం జరిగిన పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో దాదాపు 719 MoUలు చేశాం, దీనికి 4,39,765కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకురావడం జరిగింది. 11,02,125 మందికి ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా పరిశ్రమల డిపార్ట్‌మెంట్‌లో ప్రత్యేకంగా చూస్తే ఇప్పటివరకు మొత్తం ప్రాజెక్టులు 408 ఎంఓయూలు. పెట్టుబడులకు సంబంధించి 4,12,606కోట్ల రూపాయలు, 10,27,341మందికి ఈరోజు ఉపాధి అవకాశాలు కలిగేటువంటిది. ఇప్పటి వరకు ఉత్పత్తి ప్రారంభించినవి 164 ప్రాజెక్టులు, 36,821 కోట్ల రూపాయలు. 92,822మందికి ఈరోజు పెట్టుబడులు ప్రారంభపు దశలో ఉన్నాయి. వివిధ రకాల్లో ఉన్న 238 ప్రాజెక్టులు. 3,75,784కోట్ల రూపాయల పెట్టుబడి, 9,34,519మందికి ఉపాధి అవకాశాలు. ఇవన్నీ కూడా కొన్ని ఆల్‌రెడీ ట్రయిల్ ప్రొడక్షన్‌లో, అన్ని రకాలైన స్టేజెస్‌ల్లో త్వరలో ప్రొడక్షన్‌లోకి రానున్నాయి.

ఇవేగాకుండా ఈరోజు మనకి కోస్టల్ పరిధికి సంబంధించి ఈరోజు వైజాగ్ –చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ గానీ, చెన్నై –బెంగళూరు ఇండస్ట్రీయల్ కారిడార్ గానీ ఆరెండు కారిడార్లకు సంబంధించి, భారతదేశం మొత్తం పైన 5 కారిడార్లు ఉంటే మన రాష్ట్రంలో రెండు కారిడార్‌లు ఉన్నాయి. దానికి సంబంధించి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి గానీ, మన ప్రభుత్వం నుంచి గానీ 5,604కోట్ల రూపాయలు దానిపైన వెచ్చించబోతున్నాం. ఈ వైజాగ్ –చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్, దాదాపు నాలుగు రోడ్డులుగా గుర్తించడం జరిగింది. అవి విశాఖపట్నంలో నక్కపల్లి–అచ్యుతాపురంలో 7680 ఎకరాలు, మచిలీపట్నంలో 12,145 ఎకరాలు, శ్రీకాళహస్తిలో ఏర్పేడు, రౌతు సురిమాల, తొట్టెంబెడలో 11,000 ఎకరాలు, దొనకొండలో పదిహేను వేల ఎకరాలు. చెన్నై –బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌కు మూడు రోడ్డులుగా గుర్తించడం జరిగింది. కృష్ణపట్నం 15,975ఎకరాలు, హిందుపురం రోడ్డుకి సంబంధించి 745 ఎకరాలు, ఓర్వకల్లుకి సంబంధించి 7790 ఎకరాలు. ఏదైతే ఇవాళ ఇండస్ట్రీయల్ కారిడార్స్ ఉన్నాయో ఈ కారిడార్స్ పరిధిలో ఉన్న ఇండస్ట్రీస్‌కు కావాల్సిన అన్ని పరిమితులు సకాలంలో సక్రమంగా ఇవ్వాలనే ఆలోచనతో ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఇది ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అథారిటీ. NICA అనే చట్టాన్ని కూడా తీసుకురావడం జరిగింది. ఇవన్నీ కూడా ఈ చట్ట పరిధిలోకి తీసుకువచ్చి దానికి కావలసినటువంటి అన్ని అనుమతులు అన్ని రకాలైన అవకాశాలను దానికిందకు తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాం. అదేగాకుండా Coastal Employment Zone. ఈరోజు భారతదేశంలో రెండు జోన్లు వస్తే ఒక జోను ఉత్తర భారతదేశంలో వస్తే ఒక జోను దక్షిణ భారతదేశంలో ఈమధ్యనే కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారులు రావడం జరిగింది. దానికి సంబంధించి దాదాపు 50 చదరపు కిలోమీటర్లలో 50వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ఆ జోన్ తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఆల్‌మోస్ట్ కంప్లీట్ అయ్యిందని అనుకుంటున్నాం. ఇక్కడ సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు ఉన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన అవకాశం. ఆల్‌రెడీ సూచనప్రాయంగా అంగీకరించి కృష్ణపట్నం దగ్గర ఈ జోన్ వచ్చేటువంటి అవకాశాలు క్లియరెన్స్ ఇస్తున్నామని కూడా సూత్రప్రాయంగా అంగీకరించారు. ఆ అంగీకారం ఉంటే త్వరలోనే ఆ జోన్‌కూడా వస్తుంది. దాంట్లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో దానికి సంబంధించిన మౌలిక సదుపాయాలు మొత్తం కూడా 50వేలకోట్ల రూపాయలతో ఆ పెట్టుబడులు గానీ ఆ రకమైన infrastructure అంతా డెవలప్ చేసి ఎక్కువ ఎంప్లాయిమెంట్ జనరేట్ అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయని చెప్పి ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేగాకుండా ఫుడ్ ప్రాసెసింగ్‌కి సంబంధించిన విషయాలు చూస్తే మన రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించిన పరిశ్రమలకు చాలా అనుకూలమైన వాతావరణముంది. ఈరోజు 24 x7 పవర్ సప్లై ఉంది. దాదాపు 974కిలోమీటర్లు కోస్టల్‌లైన్ ఉంది. మనకు Shrimp గానీ, fish గానీ, క్వాలిటీ ఫిష్ మన భారతదేశంలోనే ఎక్కువ క్వాలిటీ ఫిష్ దొరికేటువంటి అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ ఈ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ఎక్కువ అనుకూలం మన రాష్ట్రంలో ఉన్నాయని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. దీనికి సంబంధించి ప్రభుత్వం పరంగా రాష్ట్రంలో దాదాపు 2500కోట్ల రూపాయల పెట్టుబడితో 7 మెగా ఫుడ్ ప్రాజెక్టులు, 4 integrated food projects. వీటి ద్వారా 20వేలమందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి దొరికే అవకాశముంది. అదేవిధంగా 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు 14,973కోట్ల రూపాయల పెట్టుబడితో 1,65,840మంది ఉపాధికి 628 ప్రాజెక్టులను ఆకర్షించడం జరిగింది. వాటిలో ఇప్పటిదాకా 1546కోట్లరూపాయల పెట్టుబడితో 32,049మందికి ఉపాధి కల్పిస్తూ 147 ప్రాజెక్టులు ఇప్పటికే ఉత్పత్తి కూడా ప్రారంభించాయి. 6,088కోట్ల రూపాయల పెట్టుబడితో 59,243మందికి ఉపాధి అవకాశాలతో 138ప్రాజెక్టులు ఈరోజు వివిధ దశల్లో ఉన్నాయి. ఇవన్నీ కూడా ఫుడ్ ప్రాసెసింగ్‌కి సంబంధించి ముఖ్యమంత్రిగారు ఈ మధ్యనే మనం ఇక్కడ ప్రాసెసింగ్ చేసే టెక్నాలజీలు ఇక్కడ తీసుకొని పండించి ఉత్పత్తి, ఇక్కడ ప్రాసెస్ చేయలేక, ఇక్కడ నుంచి బయటకు పంపించి, అక్కడ ప్రాసెస్ చేసి, అక్కడ నుంచి మనం ఇంపోర్టు చేసుకునే పరిస్థితికి వస్తున్నాం. దానికే జర్మన్ లిండే గ్యాస్ కంపెనీ ఏదైతే ఉందో ముఖ్యమంత్రిగారి సలహా మేరకు ఈమధ్యనే మంగళగిరిలో లిండే ఫుడ్ ల్యాబ్‌ని ఓపెన్ చేయడం జరిగింది. ఈ ఫుడ్ ప్రాసెసింగ్‌కి సంబంధించి పారిశ్రామికవేత్తలందరికీ ఉపయోగపడుతుంది. వారికే గాకుండా ఈ అగ్రికల్చర్ యూనివర్సిటీల్లో చదివే వాళ్లకు, పిహెచ్‌డిలు చేసేవారికి కూడా ఆ టెక్నాలజీని తీసుకునేందుకు ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేగాకుండా ఈరోజు ఎంఎస్ఎంఈలకు సంబంధించి ఎక్కువగా Micro Small and Medium Enterprises ఏవైతే ఉన్నాయో దీనికి సంబంధించి ఈరోజు వ్యవసాయ రంగం తరువాత అతి ఎక్కువగా కూడా ఎంప్లాయిమెంట్ జనరేట్ అయ్యేటువంటి అవకాశం. ఈ సంస్థ ద్వారా ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అందుకే దీని పైన ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారు ఫోకస్ పెట్టి ఈ మూడు సంవత్సరాల్లో దాదాపు 26వేలకు పైగా ఈరోజు ఎంఎస్ఎంఈలకు సంబంధించి పరిశ్రమలను తీసుకురావడం జరిగింది. 11,779కోట్లరూపాయల పెట్టుబడితో 3,09,000మందికి ఈరోజు ఈ మూడు సంవత్సరాల్లో ఎంఎస్ఎంఈల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని

ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈరోజు 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను మంచి స్టాండర్డ్స్‌తో ఆ ఎంఎస్ఎంఈ పార్కులను తీసుకురావాలని ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. దానికి సంబంధించి ఇప్పటివరకు దాదాపు 96నియోజకవర్గాల్లో 8,926ఎకరాలు ఇప్పటికే గుర్తించడం జరిగింది.

మ.1.50

మిగిలిన నియోజకవర్గాలలో అవన్నీ కూడా గుర్తించి త్వరలోనే పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. అందుకోసం రూ.100కోట్ల కార్పస్ ఫండ్‌తో ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ద్వారా ఒక పాలసీని తీసుకువస్తున్నాం. దానికి సంబంధించిన విధివిధానాలు త్వరలోనే పూర్తిచేసే కార్యక్రమం ప్రభుత్వం తీసుకొంటున్నది. అలాగే పరిశ్రమలకు ఇచ్చే ఇన్సెంటివ్‌లను చాలా సులభతరం చేస్తున్నాం. గతంలో ఇన్సెంటివ్‌లకోసం రాష్ట్ర రాజధానికి వచ్చేవారు. ఈరోజు ఇన్సెంటివ్‌లు ఇచ్చే విధానం జిల్లా అధికారులకు ఇవ్వడమే కాకుండా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవడం, నేరుగా వారి బ్యాంక్ అకౌంట్‌లోకే ఇన్సెంటివ్ జమ చేసేలా లింక్ చేశాం. గతంలో వలె ఇన్సెంటివ్ కావాలంటే వారు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడే అవసరం లేకుండా, ఆ ఫ్యాక్టరీ ప్రారంభమైనప్పటినుంచి వారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే ప్రభుత్వం, వారి అకౌంట్‌లోకి పారదర్శకంగా పంపే పరిస్థితిలో ఈ కార్యక్రమం జరుగుతున్నది. ఇప్పటివరకు 2014నుంచి పరిశ్రమలకు సంబంధించి 1364 ఎంఎస్ఎంఈలకు రూ.3101కోట్లు ఇన్సెంటివ్స్ ఇచ్చాం. భారతదేశ వ్యాప్తంగా పారిశ్రామిక రంగంలో పరిశ్రమల వృద్ధి రేటు 8.31శాతం ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 10.16శాతం ఉంది. అదే విధంగా ఉత్పత్తి రంగంలో భారతదేశంలో 10.31శాతం ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 13.41శాతం ఉంది. కాబట్టి పరిశ్రమల రంగానికి సంబంధించి వృద్ధిరేటులో మనం ముందు ఉన్నాం.

రాష్ట్ర విభజన జరిగిన తరవాత మనకు ఇన్ని ఇబ్బందులున్నా కూడా మన రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ముఖ్యమంత్రిగారు గడచిన మూడున్నర సంవత్సరాలుగా అహర్నిశలూ దీనిపైనే కృషి చేస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మన రాష్ట్రం మొదటి స్థానానికి చేరుకోవడమే గాకుండా వృద్ధిరేటులో కూడా మనం ముందున్నాం. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలూ ఇండస్ట్రీస్ రావాలని పోరాడుతుంటే, ప్రధానమంత్రి కార్యాలయంనుంచి నేరుగా పారిశ్రామికవేత్తలతో మాట్లాడి ఇతర రాష్ట్రాలకు తరలించాలని పోటీపడుతుంటే, మన రాష్ట్రానికి ఇన్ని పరిశ్రమలు వస్తున్నాయంటే అదీ చంద్రబాబునాయుడుగారి నాయకత్వం మీద ఉన్న నమ్మకం. చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. రాష్ట్రానికి ఇన్ని పెట్టుబడులు వస్తే మరలా మీకెందుకు ప్రత్యేక హోదా ఇవ్వాలని, మీకెందుకు ప్రత్యేక అవకాశాలు ఇవ్వాలని అడుగుతున్నారు. ఇపుడే మిత్రులు విష్ణుకుమార్‌రెడ్డిగారు కూడా రెండు మూడు విషయాలు చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాకు, పరిశ్రమలు రావడానికి ఏమి సంబంధం ఉంది? రాష్ట్రానికి ఇన్ని పెట్టుబడులు తెస్తున్నాం కాబట్టి దానికి ఇన్సెంటివ్‌లు ఇచ్చేందుకు రాష్ట్ర

ప్రభుత్వం భరిస్తుంది కాబట్టి ఆ ఇన్సెంటివ్‌లు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తే ఆవిధంగా మిగిలే మొత్తాన్ని వేరే విధంగా ఖర్చు చేసుకోవడానికి మనకు అవకాశం ఉంటుంది. ఆవిధమైన ఆలోచన కూడా లేకుండా మాట్లాడడం బాధాకరం.

అదేవిధంగా ఉపాధికల్పన గురించి కూడా బయట చాలా మంది చాలా సార్లు మాట్లాడారు. ఎంప్లాయ్‌మెంట్ అంత రాలేదు, ఇంత వచ్చిందని ఇపుడు కూడా మాట్లాడారు. ఈరోజువరకు పరిశ్రమలలో ఎవరైతే ఉద్యోగం చేస్తున్నారో వారందరి వివరాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయి. ఇపుడు చూసినా కూడా ఆన్‌లైన్‌లో ఉద్యోగి పేరు, కులం, వయస్సు, ఈఎస్ఐ తదితర వివరాలన్నీ ఉన్నాయి. భారతదేశంలోని ఏ రాష్ట్రం కూడా ఉపాధికల్పన విషయంలో ఇన్ని విషయాలు ఇంత పారదర్శకంగా ఆన్‌లైన్‌లో పెట్టలేదు.

పార్టనర్‌షిప్ సమ్మిట్స్‌కోసం నేను, ముఖ్యమంత్రిగారు కొన్ని దేశాలకు, లోకేశ్‌గారు కొన్ని దేశాలకు వెళ్లారు. నేను కూడా ముఖ్యమంత్రిగారితో చాలా దేశాలకు వెళ్లాను. మేం జర్మనీకి వెళ్లినపుడు హాంబర్గ్‌లో సిఐఐ ద్వారా అందరు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించాం. వాటిలో స్కానియా సంస్థ ఒకటి. ఆ సంస్థ కమర్షియల్ వెహికల్స్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఆ సంస్థ వోక్స్‌వ్యాగన్‌కు అనుబంధ సంస్థ. మేం ఆ సంస్థను ఇక్కడకు తీసుకురావాలని సిఐఐ ప్రతినిధులతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్‌నుంచి పరిశ్రమల శాఖ మంత్రిగారు వచ్చారంటే ఆ సంస్థ ఉన్నతాధికారులు ఓయమ్మో, ఆంధ్రప్రదేశ్‌కు మేం రామని చెప్పారట. ఆంధ్రప్రదేశ్ అంటే ఎందుకు అంతగా భయపడుతున్నారని అడిగితే గతంలో వారికున్న అనుభవమని చెప్పారు. అపుడు కియా మోటార్స్ ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమ పెట్టాలని ఎలా ముందుకు వచ్చింది, ఎన్ని రోజులలో మేం వారికి భూమిని అప్పగించాం, ప్రభుత్వం ఏవిధంగా కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నది చెప్పగానే అందరూ ఇంప్రెస్ అయ్యారు. ఆరోజు ముఖ్యమంత్రిగారిని చాలామంది పారిశ్రామికవేత్తలు ప్రశంసించారు. ఆరోజు ఆ సదస్సుకు హాజరైన పారిశ్రామికవేత్తలలో భారతదేశానికి చెందిన మన రాష్ట్రం గురించి తెలిసిన ఒక వ్యక్తి కూడా ఉన్నారు. సుభాస్ చంద్రబోస్ గారి మనవడు కూడా అక్కడ హాజరైన పారిశ్రామికవేత్తలలో ఒకరు. వారు కూడా మెచ్చుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చాలా బాగుందని, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉండడంతో పెట్టుబడులు ఆ రాష్ట్రానికి బాగా వస్తున్నాయని చెప్పారు.

గతంలో పరిశ్రమలు పెట్టడానికి వచ్చిన వ్యక్తులను భయపెట్టి, బెదిరించి పంపించి వేస్తే మేం వెళ్లి బతిమలాడుకొని ఇక్కడకు పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలను తీసుకొస్తుంటే వీరు ఈవిధంగా మాట్లాడుతుంటే ఇంకా ఏమి చెప్పాలి? రాష్ట్ర విభజన తరవాత ముఖ్యమంత్రిగారి నేతృత్వంలోని ప్రభుత్వం ఇంత కష్టపడి పనిచేస్తుంటే దానికి సహకరించాల్సింది పోయి, మీరు ఎంతమందికి ఉపాధి కల్పించారు, మీరేమి చేపిస్తున్నారనే విషయాలపైననే దృష్టి పెట్టి మాట్లాడుతుంటే వారిని ఏమనాలో నాకు

అర్థం కావడంలేదు. చాలామంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. నిన్న, మొన్న కూడా ఒకాయన మాట్లాడారు. ఆయనకు అవగాహన ఉండి మాట్లాడారో, అవగాహన లేక మాట్లాడారో నాకు అర్థం కావడంలేదు. వారి గురించి మాట్లాడడమంటే వారు రంగు, వాసన లేని పూలు కాబట్టి వారిని అలా వదలివేసి మన పని మనం చేసుకుంటే సరిపోతుందని భావిస్తున్నాను. అలా చేయాలని నిర్ణయించుకున్నాం కాబట్టి ఎవరినీ విమర్శించదలచుకోలేదు. వారిని విమర్శించే సమయమూ, సందర్భమూ కాదు.

ఇపుడు మన రాష్ట్రానికి రాష్ట్ర విభజన తర్వాత ఉన్న ఇబ్బందులతోబాటు అటు కేంద్రంతోనూ ఇబ్బందులున్నాయి. ఈ సందర్భంలో మన రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి చేసుకోవాలా అని ఆలోచించి ముందుకు వెళితే బాగుంటుంది కానీ విమర్శలు చేసుకొంటే దానివలన వచ్చే ఉపయోగం లేదు. ఎన్నికల సమయంలో రాజకీయం చేసుకోవచ్చు గానీ ఇక్కడ రాజకీయాలు చేయాల్సిన అవసరం మాకు లేదు. గతంలో నాపక్కన కూర్చునే మిత్రులు చాలా సందర్భాలలో చెబుతుంటారు. విశాఖపట్నానికి ఏమీ రావడంలేదు, అన్నీ ఇతర జిల్లాలకు వెళ్లిపోతున్నాయని విష్ణుకుమార్‌రాజుగారు చెబుతుంటారు. పరిశ్రమలు అటూ పోలేదు, ఇటూ పోలేదు. రాష్ట్ర విభజనకు ముందు, తరవాత కూడా అవశేషాంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నంలో ఉన్నన్ని పరిశ్రమలు రాష్ట్రంలో మరెక్కడా లేవు. ఐటి పరిశ్రమ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు విశాఖపట్నం మీదనే దృష్టి కేంద్రీకరిస్తున్నాం. ఫార్మా పరిశ్రమలు కూడా అన్నీ అక్కడే ఉన్నాయి. శ్రీకాకుళంలో 497 ప్రాజెక్టులలో రూ.27,881కోట్లు పెట్టుబడి కాగా 64,661 మందికి ఉపాధి కలుగుతున్నది. విశాఖపట్నం జిల్లాలో 517 ప్రాజెక్టులలో రూ.1,63,828కోట్లు పెట్టుబడి కాగా 4,31,630 మందికి ఉపాధి కలుగుతున్నది. విజయనగరం జిల్లాలో 63ప్రాజెక్టులలో రూ.7,985కోట్లు పెట్టుబడి కాగా 34,293 మందికి ఉపాధి కలుగుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో అత్యంత పెట్టుబడులు విశాఖపట్నం జిల్లాలో పెట్టడమే గాకుండా రాబోయే ఎంఓయూలలో అక్కడికే ఎక్కువగా వస్తున్నాయి. ఉత్తరాంధ్రతోబాటు రాయలసీమ అంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే. ఆంధ్రప్రదేశ్ మొత్తానికి మేం బాధ్యత వహించాలి. కేవలం ఉత్తరాంధ్రకో, రాయలసీమకో, లేక చిత్తూరు జిల్లాకో బాధ్యత వహించి మాట్లాడడంలేదు. కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చేస్తాం. మొన్న మాట్లాడుతూ మీరు కోట్లు వేసుకొని వచ్చినవారికే చేస్తున్నారని చెప్పారు. అపుడు గోచీలవాళ్లను కూడా పిలుచుకురా ఇస్తానని చెప్పాను. మరలా కూడా చెబుతున్నాను. మీరు గోచీ కట్టుకొని వచ్చినా కూడా మీ అందరికీ ఇస్తాను. ఇబ్బంది పడాల్సిన పనిలేదని చెప్పాను.

2.00 PM

అధ్యక్షా, మంత్రి గారిని తప్పుదోవ పట్టిస్తున్నారని మాట్లాడారు. నన్ను ఎవరూ తప్పుదోవ పట్టించలేరు. నాకు దారులు బాగా తెలుసు. నాకు అక్కడి కంటే కూడా వైజాగ్‌లో ఉండే దారులు బాగా తెలుసు. ఆయన కూడా సక్రమమైన మార్గంలో నాతో వస్తే నేను కూడా సక్రమమైన మార్గంలో తీసుకుపోవడానికి

సిద్ధంగా ఉన్నానని తెలియచేసుకుంటున్నాను. ఈరోజు ఈ రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయంటే కేంద్ర ప్రభుత్వాన్ని చూసో, కేంద్రంలో ఉండే నాయకత్వాన్ని చూసో కాదు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నటు వంటి చంద్రబాబు నాయుడు గారిని చూసి ఈరోజు ఈ రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయి. ఆయన పైన నమ్మకంతో ఈ రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయి గానీ ఎవర్నో చూసి ఈ రాష్ట్రానికి వచ్చే పరిస్థితి లేదు.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

అధ్యక్షా, మొన్న కూడా కౌన్సిల్‌లో ఆరకమైన మాటలు మాట్లాడటం జరిగింది కాబట్టి సందర్భం వచ్చింది కాబట్టి నేను చెబుతున్నాను. కాబట్టి అటువంటిది ఏమీ లేదు. ఆ ఒక్క నాయకత్వం మీద నమ్మకం ఉంది కాబట్టే వస్తున్నాయి. ఇంకెవరు వచ్చినా వచ్చే అవకాశం లేదు. దయచేసి వాళ్లు ఈ రాష్ట్రానికి, ఈ రాష్ట్ర ప్రజలకు సహాయం చేయకపోయినా పరవాలేదు గానీ నష్టం చేయకుండా ఉంటే చాలని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, మంత్రిగారు పెట్టుబడుల గురించి, పరిశ్రమల గురించి చెప్పారు. ఒకసారి చూస్తే, ఎంత పెద్దయెత్తున పరిశ్రమలు వస్తే వాటివలన చాలా మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అదే సమయంలో సర్వీసు సెక్టార్ కూడా అభివృద్ధి చెందుతుంది. సర్వీసు సెక్టారు, పరిశ్రమలు రెండూ అభివృద్ధి చెందితే sustainability వస్తుంది. ఉదాహరణకు ఈ రాష్ట్ర ప్రభుత్వం గడచిన 4 సంవత్సరాలుగా అనేకమైన disadvantages ఉన్నాయి. విభజన జరిగింది. హేతుబద్ధత లేదు. కేంద్రం ఇవ్వాల్సిన సహకారం ఇవ్వలేదు. ఇప్పుడు కూడా మనం అడుగుతుంటే విభజన జరిగిన తరువాత కనీసం ఆరోజు చట్టంలో పొందుపరచిన అంశాలను, ఆరోజు రాజ్యసభలో పొందుపరచిన special status ని, మిగిలిన అంశాలను సమీక్ష చేయమని చెప్పినా కూడా సమీక్ష చేయలేని పరిస్థితిలో ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఉంది. కేంద్రం ఇవ్వలేదు కాబట్టి మేము ఏ పనీ చేయకుండా కేంద్రాన్ని నిందించుకుంటూ పోతే మనకు పనులు కావు అనే ఉద్దేశంతో కేంద్రాన్ని అడగవలసింది అడుగుతూనే 29 సార్లు ఢిల్లీకి వెళ్లానంటే అది రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి, మన హక్కులు రాబట్టడానికి వెళ్లాను తప్ప ఇంకొకటి కాదు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, అదే సమయంలో నేను ఒక బాధ్యతగా తీసుకుని మనకున్న వనరులను సమీకరించుకుని అభివృద్ధి పథంలో మనం ముందుకు పోయాం. నాలుగు సంవత్సరాల్లో మనం చూస్తే, యావరేజీగా జిఎస్‌డిపి గ్రోత్ రేటు 10.5 శాతం మనకు వచ్చింది. గుజరాత్‌లో గ్రోత్ రేటుకి సంబంధించిన సమాచారం రావలసి ఉంది. డబుల్ డిజిట్ సాధించిన ఏకైక రాష్ట్రం as on today

ఆంధ్రప్రదేశ్. కేంద్రం కూడా ఇవ్వవలసినవి ఇచ్చి ఉంటే ఇంకా మనం బాగా అభివృద్ధి చెంది, దేశాభివృద్ధి ఇంకా పెరగడానికి దోహదం చేసే వాళ్లం. గుజరాత్‌కు సంబంధించి 3 సంవత్సరాల గ్రోత్‌రేటు వచ్చింది. 4వ సంవత్సరం రావాలి. అది వస్తే ఇద్దరికీ ఎంత తేడా ఉందో అర్థమవుతుంది. కానీ ఈ సంవత్సరానికి మనం 11.20 శాతానికి వచ్చాం కాబట్టి వాళ్లు కూడా 11.20 శాతానికి వస్తేనే మనతో సమానంగా వస్తారు. మిగిలిన రాష్ట్రాల్లో దేశవ్యాప్తంగా యావరేజీగా 7.4 శాతం వచ్చింది. అంటే దగ్గర దగ్గర 3.1 శాతం దేశ యావరేజీగా కంటే ఎక్కువ అభివృద్ధి చెంది నెం.1 స్థానంలో మనం ఉండే పరిస్థితి వచ్చింది. ఏదో ఒక సంవత్సరం వస్తే, ఈ సంవత్సరం వచ్చిందని చెప్పుకోవచ్చు గానీ అట్లా కాకుండా consistent గా నాలుగు సంవత్సరాలు, మొత్తం యావరేజీగా చూసినా 4 సంవత్సరాలు రావడమనేది మన కష్టార్జితం. ప్రజలు చూపించిన సహకారం, ఇక్కడుండే మంత్రులు గానీ, అధికార యంత్రాంగం గానీ నిరంతరం చేసిన శ్రమ అని నేను మీకు తెలియచేస్తున్నాను. అయితే ఈ సందర్భంగా ఎందుకు నేను ఇంత పట్టుదల పడుతున్నాను అనేది ఒక ఐడియా ఉండాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఈ గ్రోత్ రేటు మనకు వచ్చిన తరువాత కూడా ఈ సంవత్సరం, ఈరోజుకి మన per capita income రూ.1,42,054లు. అదే తెలంగాణ రూ.1,75,534లు, కర్ణాటక రూ.1,74,551లు. అధ్యక్షా, ఒకసారి చూస్తే తెలంగాణకు 9 శాతం గ్రోత్ రేటు వచ్చింది. కర్ణాటకకు 7.70 శాతం గ్రోత్ వచ్చింది. ఆ రాష్ట్రాల కంటే దగ్గర దగ్గర 3 శాతం పైన మనకు గ్రోత్ వచ్చినా మనం ఇంకా తక్కువగా ఉన్నామంటే ఇది విభజన వలన వచ్చిన ఇబ్బంది. ఆరోజు దాని వలన మనం చాలా నష్టపోయాం. అదే విభజన, సరిగా జరిగి ఉంటే మనం ఈరోజు ఈ గ్రోత్ తీసుకుని ఉంటే అన్ని రాష్ట్రాల కంటే మనం ముందుండే వాళ్లం. Per capita income కూడా ఎక్కువగా వచ్చేది. అధ్యక్షా, నేను ఒకటి ఆలోచించాను. మన రాష్ట్రానికి డబుల్ డిజిట్ గ్రోత్ రావాలి. పరిశ్రమలు పెట్టాలంటే ఒకటి, రెండు సంవత్సరాలవుతుంది. ముందు పెట్టుబడిదారులు రావాలి. వాళ్లను కన్‌విన్స్ చేయాలి. పరిశ్రమలు ప్రారంభించాలి. పరిశ్రమలు ప్రారంభించిన తరువాత ప్రొడక్షన్ రావాలంటే కొన్ని కనీసం ఆరు నెలలు పట్టవచ్చు. కొన్ని పరిశ్రమలకు సంవత్సరం పడుతుంది. కొన్నిటికి రెండు సంవత్సరాలవుతుంది. కొన్ని మూడు సంవత్సరాలు కూడా అయ్యే పరిశ్రమలు ఉన్నాయి. అందుకే మొదటి ప్రాధాన్యతను వ్యసాయానికి ఇచ్చాము. పరిశ్రమల పట్ల శ్రద్ధ వహిస్తూనే వ్యవసాయం మీద ఒక స్ట్రాటజీ పెట్టుకుని వెళ్లాం. వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి, ప్రపంచమంతా ఆహారపు అలవాట్లు మారాయి కాబట్టి వ్యవసాయమే కాకుండా హార్టీకల్చర్‌కు ఎక్కువగా వెళ్లాం. మరోవైపు ఆక్వాకల్చర్‌కు వెళ్లాం. మరోవైపు లైవ్‌స్టాక్‌కు వెళ్లాం. దేశవ్యాప్తంగా గ్రోత్ రేటు వ్యవసాయంలో చాలా తక్కువ వచ్చింది. మొదటి సంవత్సరంలో మనది 3.5 శాతం అయితే దేశ వ్యాప్తంగా గ్రోత్ రేటు 0.2 శాతం, 2015-16లో మన రాష్ట్రానికి 7.78 శాతం వస్తే, దేశం మొత్తం మీద 0.6 శాతం వచ్చింది. 2016-17లో మనది 14.91 శాతమైతే, దేశం మొత్తం మీద 6.3 శాతం, 2017-18లో 17.76 శాతం మనకు వస్తే, దేశం మొత్తం మీద 3 శాతం వచ్చింది. అంటే ఈరోజు వ్యవసాయం మీద ఎక్కువ మంది ఆధారపడ్డారు.

వ్యవసాయాన్ని సుస్థిరం చేయాలనే ఉద్దేశంతో దృష్టి పెట్టాం. దానివలన బ్రహ్మాండమైన ఫలితాలు సాధించాం. ఈ సంవత్సరం ఆరు రెట్లు all India కంటే వ్యవసాయ రంగంలో పెరుగుదల మనకు వచ్చిందంటే అది ఈ ప్రభుత్వం చూపించిన చొరవ. దానిపైన పడిన కష్టం.

అధ్యక్షా, పరిశ్రమల రంగంలో మొదటి సంవత్సరం12.58 శాతం గ్రోత్ రేటు వచ్చింది. రెండవ సంవత్సరం 6.10 శాతం, మూడవ సంవత్సరం 7.40 శాతం, నాలుగవ సంవత్సరం 8.49 శాతం వచ్చింది. అంటే ఇది all India level కంటే ఎక్కువ. All India level లో మొదటి సంవత్సరం 7 శాతం వస్తే మనది 12.58 శాతం, వాళ్లది 9.8 శాతం అయితే మనది 9.61 శాతం, వాళ్లది 6.8 శాతం అయితే మనది 7.4 శాతం, ఈ సంవత్సరం 4.80 శాతం వస్తే, మనది 8.49 శాతం గ్రోత్ వచ్చింది. సర్వీసు సెక్టార్‌లో మనకు disadvantages ఉన్నాయని ముందే చెప్పాను. అయినా మనం ఎక్కడికక్కడ మెరుగుపరిచాం. మొదటి సంవత్సరం మనకు 8.98 శాతం వస్తే, all India level లో 9.8 శాతం, తరువాత సంవత్సరం 10.8 శాతం వస్తే, వాళ్లకు 9.6 శాతం, తరువాత 9.41 శాతం అయితే వాళ్లకు 7.5 శాతం, తరువాతి సంవత్సరం మనకు 9.11 శాతం అయితే all India level లో 8.11 శాతం వచ్చింది. అంటే ఇక్కడ నేను ఎందుకు ఇవన్నీ చెబుతున్నానంటే, నేను ఎన్నోసార్లు చెప్పాను. మనకు స్ట్రక్చరల్‌గా కొన్ని ఇబ్బందులున్నాయి. ఇక్కడ అర్బన్ ఏరియా లేదు. సర్వీసు సెక్టార్ చాలా తక్కువగా ఉంది. వ్యవసాయం ఎక్కువగా ఉంది. ఈరోజు వ్యవసాయం బాగా పెరుగుదల వస్తే, అగ్రికల్చర్‌లో ఆంధ్రప్రదేశ్ 34.5 శాతం జిఎస్‌డిపి కంట్రిబ్యూషన్ ఉంది. ఏ రాష్ట్రంలో లేదు. మనకంటే కాస్తో, కూస్తో మధ్యప్రదేశ్‌లో ఉంది. అదే సమయంలో తెలంగాణ గానీ, దక్షిణ భారతదేశంలో ఉండే అన్ని రాష్ట్రాలు 11 శాతం, 12 శాతం, 14 శాతం ఆ ప్రాంతంలో వచ్చే పరిస్థితి ఉంది. ఒకసారి మనం ఊహించుకుంటే వ్యవసాయం అభివృద్ధి చెందాలి, దానిని స్టెబిలైజ్ చేయాలి, రైతుల ఆదాయం పెరగాలి, అదే సమయంలో పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే పరిశ్రమలు కూడా రావాలి. Sustainability రావాలంటే పరిశ్రమలు, సేవా రంగం రెండూ పెరిగితే తప్ప sustainability వచ్చే పరిస్థితి లేదు.

2.10 PM

ఇంతవరకు దాదాపు ఇరవై నాలుగు, ఇరవై అయిదుసార్లు సిఐఐ పార్టనర్‌షిప్‌తో ఇన్వెస్టర్స్ మీట్‌ని కండక్ట్ చేస్తే అందులో ఆరు సార్లు నేను ముఖ్యమంత్రిగా ఉండి ఇన్వెస్టర్స్ పార్టనర్‌షిప్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించాము. ఇంతకు ముందు కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్‌లో గానీ నవ్యాంధ్రప్రదేశ్‌లో గానీ ఆ అయిదు, పది సంవత్సరాల్లో ఒక్కసారి మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించే పరిస్థితికి వచ్చారు. ఈరోజు చాలా డిజ్-ఎడ్వాంటేజస్‌తో ప్రారంభించాము. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పుడు మాట్లాడే నాయకులు ఆలోచించాల్సిందేమంటే, గడచిన పది సంవత్సరాల కాలంలో ఒక్క ఇండస్ట్రీ అయినా రాష్ట్రానికి వచ్చిందా? మీరు చెప్పగలుగుతారా? ఒక్క ఇండస్ట్రీ కూడా రాలేదు.

వచ్చిన ఇండస్ట్రీని కూడా వెనక్కు పంపించే పరిస్థితి వచ్చారు. మీరు చూస్తే ఆ రోజు న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ కర్నూల్లో వస్తుందన్నారు. అదీ రాలేదు. బిడిఎల్, హెచ్ఏఎల్, బీసిఐఎల్ అనంతపురంలో వస్తుందన్నారు, అవీ రాలేదు. హెచ్‌పిసిఎల్ రిఫైనరీ విశాఖపట్నంలో వస్తుందన్నారు. అది కూడా రాకుండా పోయింది. ఓక్స్‌వ్యాగన్ అండ్ పోర్షాన్, ఓక్స్‌వ్యాగన్ వాళ్లు ఆ రోజు అన్నీ రెడీ అయి విశాఖపట్నానికి వస్తే వీళ్ల అవినీతికి బలైపోయి అది పూనెకు పారిపోయిందంటే దాని కంటే సిగ్గుచేటైన విషయం మరొకటి లేదని మీకు తెలియజేస్తున్నాను. అది వచ్చి ఉంటే ఈరోజు ఆటోమోబైల్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ తయారయ్యేది.

పవర్ అధ్యక్షా, మీరు చూస్తే రూ.257లు per man day loss వచ్చే పరిస్థితి వచ్చింది. రూ.257 లు ఒక్కొక్క మనిషికి నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. కరెంటు సరిగ్గా ఇవ్వలేని పరిస్థితి. అదే మాదిరిగా All India Censes of MSME చూస్తే 64,000 యూనిట్లు అంటే 30.64 ఎమ్ఎస్ఎమ్ఇలు చేసేశారు. కొన్ని వేల మందికి ఉద్యోగాలు పోయాయి. ఎన్‌పిఏ 24 వేలు అయ్యింది. ప్రొడక్షన్ లాస్ రూ.6500 కోట్లు అయ్యింది. ఇంకొకప్రక్కన ఎక్కడ కూడా ఒక పద్ధతి లేకుండా ల్యాండ్ అలాట్ చేయడం, ఈరోజు అవన్నీ కోర్టుకు పోవడం, వ్యాన్‌పిక్ గానీ, లేపాక్షి గానీ, ఇవన్నీ అవినీతిలో కూరుకుపోయాయంటే ఆ రోజు వీళ్లు చూపించిన అవినీతి కారణం కాదా అని అడుగుతున్నాను. ఒకప్రక్క ఇండస్ట్రీస్ రాలేదు, మరోప్రక్క ఉన్న ఇండస్ట్రీస్ కూడా సిక్ అయ్యే పరిస్థితి వచ్చింది. అయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే అనేకమైన మార్పులను తీసుకొచ్చాం. ఒకటి రెండు మార్పులు కాదు. ఈ మూడు సంవత్సరాల్లో వివిధ ప్రాంతాల్లో నేను పర్యటించడం గానీ, ఇన్వెస్టర్స్ మీట్స్‌ని ఏర్పాటు చేయడం గానీ, కో-ఇన్వెస్ట్‌మెంట్స్ తీసుకోవడం గానీ, భావితరాల భవిష్యత్ కోసం, ఇప్పుడు చదువుకునే పిల్లల భవిష్యత్ కోసం, ఉద్యోగాల కోసం వారు బయటకు పోకుండా మన దగ్గరే ఉద్యోగాలను క్రియేట్ చేయాలనే ఒక పట్టుదలతో, ఒక దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకుపోయాం. దానివల్ల 2,536 ఎంఓయులు చేశాము. ఇవన్నీ వస్తే రూ.18 లక్షల 55 వేల కోట్ల పెట్టుబడులు మనకు వస్తాయి. దీనివల్ల 44 లక్షల 28 వేల 775 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. అదే మాదిరిగా ఏమైయ్యిందని ఇప్పటికిప్పుడు అడిగారు. ఇప్పటికే ప్రొడక్షన్‌ని ప్రారంభించిన పరిశ్రమలు 533 ఉన్నాయి. లక్షా 29 వేల 702 కోట్లను ఖర్చు పెట్టారు. ఈ 533 ఇండస్ట్రీస్‌లో రెండు లక్షల 64 వేల 792 ఉద్యోగాలు వచ్చాయి. విష్ణుకుమార్ రాజు గారికి గానీ మరెవరికైనా సందేహం ఉంటే పేరుతో సహా ఏ ఇండస్ట్రీలో ఎవరు పని చేస్తున్నారు? ఏ రోజు వారికి ఉద్యోగం వచ్చిందో అన్ని వివరాలను ఆన్‌లైన్లో పెడుతున్నాం మీరు చూసుకోవచ్చు.

(ఈ దశలో ట్రెజరీ బెంచీల సభ్యులు బల్లలు చరిచారు)

ఎట్లైతే పారిశ్రామిక వేత్తలకు "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" లో క్లియరెన్స్‌లన్నీ ఆన్‌లైలో ఇస్తున్నామో, అదే విధంగా ఈ వివరాలను కూడా పొందుపరుస్తున్నాం. ఇంకొకటి, Projects under advance stage. ఇవన్నీ మీరు చూస్తే 833 ఉన్నాయి. రూ.4,31,00,145 కోట్లు పెట్టుబడులు వస్తాయి. ఇది వస్తే 8,43,185 మందికి అదనంగా ఉద్యోగాలు వస్తాయి. ఈ రెండు ఉద్యోగాలు వస్తే, 11 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇది కాకుండా ఎమ్ఎస్ఎమ్ఇ. ఇవి కూడా 26,308 వచ్చాయి. ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.11,779 కోట్లు పెట్టారు. 3,09,659 మందికి ఎంప్లాయిమెంటు వచ్చే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు వచ్చినవన్నీ కలుపుకుంటే భవిష్యత్తులో, ఇప్పుడు ఏవైతే ప్రొడక్షన్‌కి వెళ్లినవి, ఉద్యోగాలు ఇచ్చినవి, ప్రొడక్షన్‌కి వెళ్లిబోయేవి, ఇప్పటివరకు స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌లో ఉద్యోగాలు వచ్చినవన్నీ కలుపుకుంటే, 14 లక్షల మందికి 100 శాతం ఉద్యోగాలను తెప్పించిన ఘనత ఈ ప్రభుత్వానిది. ఇది కాకుండా ఈరోజు నేను ఆలోచించేది, మిగిలిన ఇండ్రస్టీస్ మొత్తం కూడా రాష్ట్రానికి రావాలి. దీని కోసం వర్కవుట్ చేస్తున్నాం. పెట్టుబడిదార్లు ఎవరైతే హామీనిచ్చారో అవన్నీ ఫాలోఅప్ చేస్తున్నాం. ఈరోజు మీరు చూస్తే ఒకటి రెండు కాదు. ఇప్పటి వరకు వచ్చిన పరిశ్రమల వివరాలను చూస్తే, ఇసూజి వచ్చింది, బర్గర్ పెయింట్స్ వచ్చింది, ఫాక్స్‌కాన్, డిక్సా, సెల్‌కామ్, గమేషా, సుజలాం, వేల్స్‌పన్ ఎనర్జీ, సన్ ఎడిషన్, రామ్‌కో సిమెంట్, సెమ్‌కార్ పవర్, గ్రీన్ కో, ఎకోరెన్, యూరో ఎనర్జీ ఫీచర్స్, రెన్యూ పవర్, టాటా పవర్, పెప్సికో, క్యాడ్‌బరీ, కెలాగ్స్, రెకసమ్, హస్పిరా, లారెస్ ల్యాబ్, అరబిందో, డాక్టర్ రెడ్డీస్, దివీస్ ల్యాబ్, న్యాట్‌కో ఫార్మా, షెషీ ఎక్స్‌పోర్ట్స్, ఇండియన్ డిజైన్స్, ఇవన్నీ ఎస్టాబ్లిష్ అయ్యాయి, ప్రొడక్షన్‌కి వెళ్లాయి. అదే సమయంలో కియా మోటార్స్. చాలా గర్వంగా చెబుతున్నాను. ఎక్కడైతే అనంతపురం జిల్లా ఎడారిగా మారిపోతుందన్నారో ఆ జిల్లాకు నీళ్లు తీసుకెళ్లడమే కాకుండా హార్టికల్చర్ హబ్‌గా తయారు చేయడమే కాకుండా, ఒక ఇండస్ట్రియల్ హబ్‌గా తయారు చేస్తున్నాం. కియా మోటర్స్ వచ్చింది. కియా మోటర్స్ వల్ల నిన్ననే 16 auxiliary units వచ్చాయి. దాదాపు 6500 మందికి ఉద్యోగాలొస్తాయి. ఒక రూ.5 వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నారు. అపోలో టైర్స్ వస్తోంది. బ్రేక్స్ ఇండియా వచ్చింది. అశోక్ లేల్యాండ్ వస్తోంది. భారత్ ఫోర్జ్ వస్తోంది. ఇవన్నీ చూస్తే ఏదైతే తిరుపతి, చెన్నై అటు నెల్లూరు నుంచి ఇటు అనంతపురం వరకు ఒక ఆటో మొబైల్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా తయారయ్యే పరిస్థితి వస్తోంది. ఒక ఆటో మొబైల్ హబ్‌గా ఆ ప్రాంతం మొత్తం తయారయ్యే పరిస్థితి వచ్చింది. ఇంకా ఏషియన్ పెయింట్స్ పని చేస్తున్నారు. గ్రీన్ ప్లై, టాటా కెమికల్స్, గ్రాసెమ్ కెమికల్స్, శాస్కి బ్యాంక్ సోలార్, రిలయన్స్

ఇండస్ట్రీస్, పతాంజలి, జెయిన్ ఫుడ్ పార్క్, పార్లే, ఎస్‌సిఎల్ అండ్ కండ్యూర్, అధానీ, మైలాన్ ఫార్మా, ఆల్‌మైటీ రిటైల్, అరవిందా మిల్స్, జాకీ, మహింద్రా హాలిడేస్, విషాల్. ఈ ఇండస్ట్రీస్ అన్నీ కూడా ఈ రోజు మన రాష్ట్రానికి వచ్చే పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు సైన్స్ సిటీ అన్నారు అడ్రస్ లేదు. వ్యాన్‌పీక్ సిటీ, నేపాల్ నాలెడ్జ్ పార్క్ , ఇవన్నీ ఒకటి కాదు, ఒడిస్సీ ఇలా చాలా చెప్పారు. ఒక్కటి కూడా రాకుండా చివరికి వచ్చినవన్నీ వెనక్కు వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. ఇప్పుడే కొంత మంది సభ్యులు చెప్పారు. రాష్ట్రంలో ఇండస్ట్రియలైజేషన్ మీద నేనొక స్లోగన్ కూడా ఇచ్చాను. ఒక్కొక్క ఇంటికి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి. మన పిల్లలు ఏ విధంగా తయారు కావాలంటే ఉద్యోగం చేయడం కాదు, మీరొక ఇండస్ట్రీని పెట్టి మీరు ఉద్యోగాలిచ్చే పరిస్థితికి రావాలి. ప్రతి ఒక్క ఇంట్లో ఒక Entrepreneur తయారు కావాలనేది ఈ ప్రభుత్వం యొక్క ఆకాంక్ష. దీని కోసం 175 నియోజకవర్గాల్లో 175 ఎమ్ఎస్ఎమ్ఇ పార్కులను పెడుతున్నాం. 95 నియోజకవర్గాల్లో ఇప్పటికే ల్యాండ్ కూడా తీసుకున్నాం. దీనికి ప్రత్యేకంగా కార్పోరేషన్‌ను constitute చేస్తాం. అక్కడ నుంచి ఆ స్థానికంగా ఉండే యువత గానీ, ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ తరపున చేతివృత్తులు, కులవృత్తుల వారు గానీ అక్కడే ఇండస్ట్రీస్‌ని పెట్టుకుంటే, వాళ్లకు పూర్తిగా ఒక పద్ధతి ప్రకారం ఏమేమి చేయాలో అవి చేసే పరిస్థితి వస్తుంది. దీని వల్ల చిన్న చిన్న పరిశ్రమలు ఎక్కువ వస్తాయి. ఎక్కువ మందికి ఉద్యోగాలొస్తాయి. డీసెంట్రలైజేషన్ వస్తుంది. ఒక జిల్లానో, ఒక మండలమో, ఒక తాలూకానో కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో ఇండస్ట్రీస్ వచ్చే విధంగా ముందుకు పోతున్నాము.

2.20 PM

ఇప్పటి వరకు పరిశ్రమల స్థాపనకు గానూ ప్రభుత్వం ఇచ్చిన ఇన్సెంటివ్స్ చూస్తే, దగ్గర, దగ్గర రూ. 3 వేల కోట్లు first time 2014 వ సంవత్సరం నుంచి ఇన్సెంటివ్స్ ఇచ్చాం. అదే సమయంలో మీరు ఒకసారి చూసినప్పుడు, చాలా పాలసీలు ప్రభుత్వ పరంగా తీసుకువచ్చాం. ఈ పాలసీలు చూస్తే, Single Desk Policy, Industrial Development Policy, Aerospace Defence Manufacturing Policy, Automobile Auto Component Policy, Bio-technology Policy, Food Processing Policy, Textile and Apparel Policy, M.S.M.E. Policy వంటి వాటివన్నీ తీసుకువచ్చాం. దీని వల్ల ఈరోజున మీరు చూస్తే, ఇందాక నేను చెప్పినట్టుగా కియా మోటార్స్ 1.60 బిలియన్ అంటే రూ. 13 వేల కోట్లు ఖర్చు పెట్టి 11 వేల మందికి ఉద్యోగాలిస్తున్నారు. వాళ్ల accessories కనుక మీరు చూస్తే, ఇప్పటి వరకు 16 వచ్చాయి. రూ.4,890.00 కోట్లు ఖర్చు పెట్టి 6,583 మందికి ఉద్యోగాలు ఇస్తున్నారు. మొత్తం అనంతపురం జిల్లాలో South Korea Town Ship Automobile Hub అనంతపురం జిల్లాలో తయారవుతుందంటే, అదీ ఈ ప్రభుత్వం చూపించిన చొరవ అని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకో ప్రక్కన ఈరోజున రాష్ట్రంలో అనేక initiatives తీసుకున్నాం. మీరు ఇది చూస్తే, Mega Industrial Hub at Orvakal in Kurnool District. A.P.I.I.C. ద్వారా మొత్తం 9,455 ఎకరాల భూమిని అక్కడ రిజర్వ్ చేసి Nuclear Fuel Complex గానీ, Jayarajesh Park Steel Plant గానీ, N.S.L. Mining Resources గానీ, Naachu Corporation ద్వారా Steel Plant గానీ, Sigachi, S.B. Energy, R.K. Agri Industries వంటివాటివన్నీ అక్కడ వస్తున్నాయి. అక్కడనే మీరు చూస్తే, Mega Seed Park at Nandyal, Kurnool District నందు వస్తోంది. Ayova University తో దాన్ని పెట్టాం. అది కనుక తొందర్లో వస్తే అక్కడ International Seed Companies అన్నీ వచ్చే పరిస్థితికి వస్తుంది. ఓర్వకల్లు దగ్గర్లోనే ఒక ఎయిర్‌పోర్ట్‌ను కూడా తీసుకువస్తున్నాం. ఈ సంవత్సరమే జూన్ మాసాంతానికంతా ఆ ఎయిర్‌పోర్ట్ ద్వారా ఆపరేషన్స్ స్టార్ట్ అవుతాయని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. ఎప్పుడు కూడా ఎవరూ ఊహించని విధంగా ఈ విధంగా industrialization విధానాన్ని తీసుకువస్తున్నాం. ఇంకోప్రక్కన కడప జిల్లాలో Koparty Mega Industrial Park in Kadapa నందు ఏర్పాటు కాబోతోంది. దాన్ని కూడా మీరు చూసినప్పుడు కడప జిల్లా కొపర్తిలో 6,553 ఎకరాల భూమిలో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాం. ఇప్పటికే ట్రిమ్యాంగ్ అలైస్ వంటి ఒక ఇండస్ట్రీకి సంబంధించిన ల్యాండ్‌ను కూడా అలాట్ చేశాం. ఇంకో ప్రక్క తిరుపతి నగరాన్ని Electronic Hub గా తయారు చేస్తున్నాం. తిరుపతి అదే మాదిరిగా శ్రీసిటి, నెల్లూరు. ఇవన్నీ కలిపి పెద్దయెత్తున మీరు చూస్తే, హార్డ్ వేర్ అంతా కూడా అక్కడ manufacture చేసే విధంగా ముందుకు తీసుకుపోతున్నాం. ఇప్పటికే కంపెనీలన్నీ మీరు చూస్తే, Micromax, Celkon, Karbon, Lava, Dixon వంటి కంపెనీలు రావడం జరిగింది. మొన్ననే రిలయన్స్ కంపెనీ వాళ్లు కూడా ముందుకువచ్చారు. వాళ్లు కూడా అక్కడ పెద్దయెత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఇది దేశంలోనే గుర్‌గామ్ కంటే ముందుగా మన రాష్ట్రం Electronic Hub గా Hardware Hub క్రింద తిరుపతి, శ్రీసిటి తయారు అవుతుందని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకోప్రక్కన ఇవన్నీ చేయడానికి ఎక్కడికక్కడ మీరు ఒకసారి చూస్తే, విశాఖపట్టణం - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌ను తీసుకువస్తున్నాం. అదే విధంగా చెన్నై - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ వస్తోంది. కోస్టల్ ఎంప్లాయ్‌మెంట్ జోన్ వస్తోంది. కానీ, ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం కూడా దిల్లీ – ముంబయి ఇండస్ట్రియల్ కారిడార్‌కు ఏ విధంగానైతే డబ్బులిచ్చిందో ఆ విధంగా మనకు డబ్బులివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తోంది. కానీ, మనం మాత్రం A.D.B. నుంచి అప్పు క్రింద డబ్బులు తెచ్చుకుంటున్నాం. అక్కడ మాత్రం గ్రాంట్ ఇచ్చే పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం వస్తోంది. ఇది కూడా కరెక్టు కాదు. ఈ ద్వంద వైఖరి వల్ల మనం ఇంకా ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది. ఈ విషయాన్ని కూడా కేంద్ర

ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. ఈరోజున ప్రభుత్వం తరఫున చాలా key investments కూడా అన్ని జిల్లాల్లో వస్తున్నాయి. విశాఖపట్టణంలో H.P.C.L. రూ. 17 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. తద్వారా 3,500 మందికి ఉద్యోగాలు వస్తాయి. కియా మోటార్స్ అనంతపురంలో రూ. 13,500.00 కోట్లు పెట్టుబడి క్రింద ఖర్చు పెడుతున్నారు. తద్వారా 11 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. చిత్తూరు జిల్లాలో అమర్‌రాజ బ్యాటరీస్ వాళ్లైతే రూ. 5 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. తద్వారా 30 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. చిత్తూరు జిల్లాలోనే అపోలో టైర్స్ కంపెనీ లిమిటెడ్ రూ. 4,125.00 కోట్లు ఖర్చుచేస్తోంది. తద్వారా 1,400 మందికి ఉద్యోగాలు వస్తాయి. వెస్ట్ గోదావరి జిల్లాలో Vem Technologies Pvt. Limited రూ. 2,135.00 కోట్లు ఖర్చు పెడుతున్నారు. తద్వారా 2,150 మందికి ఉద్యోగాలు వస్తాయి. విశాఖపట్టణం నందు Asian Paints రూ.1,818.00 కోట్లు ఖర్చు పెడుతోంది. తద్వారా 700 మందికి ఉద్యోగాలు వస్తాయి. అదే మాదిరిగా చిత్తూరులో Hero Motors Corporation ఏర్పాటుకు సంబంధించి ఎల్లుండి అంటే 23వ తారీఖున నేను భూమి పూజను నిర్వహించబోతున్నాం. ఆ కంపెనీ యాజమాన్యం అక్కడ రూ. 1,600.00 కోట్లు ఖర్చు పెట్టబోతోంది. తద్వారా 2,500 మందికి ఉద్యోగాలు వస్తాయి. విశాఖపట్టణం నందు హస్పిరా హెల్త్ కేర్ కంపెనీ రూ. 1,500.00 కోట్లు ఖర్చు పెడుతున్నారు. తద్వారా 1,800 మందికి ఉద్యోగాలు వస్తాయి. చిత్తూరులో Isuzu Motors India Limited రూ.1,500.00 కోట్లు ఖర్చు పెట్టి 1,170 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. Krishma Ashok Leyland కంపెనీ రూ.1,000.00 కోట్లు ఖర్చు పెట్టి 2 వేల మందికి ఉద్యోగాలు ఇస్తుంది. కర్నూలు నందు Walmart India Pvt. Limited రూ. 750.00 కోట్లు ఖర్చు పెట్టి 30 వేల మందికి ఉద్యోగాలు ఇస్తుంది. చిత్తూరు గ్రీన్‌ప్లై కంపెనీ వాళ్లు రూ. 737.00 కోట్లు, 575 మందికి ఎంప్లాయ్‌మెంట్ కల్పిస్తుంది. విశాఖపట్టణం నందు లూపిన్ లిమిటెడ్ కంపెనీ రూ. 700.00 కోట్లు ఖర్చు పెట్టి 1,500 మందికి ఉద్యోగాలు ఇస్తుంది. చిత్తూరు నందు H.D.W. బెవరేజ్ కంపెనీ రూ.588.00 కోట్లు ఖర్చు చేసి 750 మందికి ఉద్యోగాలు వస్తాయి. అనంతపురం నందు బర్గర్ పెయింట్స్ రూ. 496.00 కోట్లు ఖర్చు చేస్తుంది. తద్వారా 1,425 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది. అట్లాగే శ్రీకాకుళం నందు రెడ్డీస్ ల్యాబొరేటరీస్ రూ. 300.00 కోట్లు ఖర్చు చేసి, 375 మందికి ఉద్యోగాలు వస్తున్నాయి.

అధ్యక్షా, ఈ యొక్క వివరాలను చూసినప్పుడు, నేను ఒకటే ఆలోచిస్తున్నాను. ఏదో ఒక్క జిల్లాకే పెట్టుబడులు పరిమితం కాకుండా అన్ని జిల్లాలకు ఈ విధంగా పెట్టుబడులు రావాలని కోరుకుంటున్నాను. ఆ విధంగా పెట్టుబడులు రావాలంటే, ఒక క్లైమేట్ ఉండాలి. ఇక్కడ పరిశ్రమలు రావాలంటే నీళ్లు ఇవ్వాలి, భూమి ఇవ్వాలి, కరెంటు ఇవ్వాలి. ఎక్సలెంట్ లేబర్ కూడా ఉండే పరిస్థితి రావాలి. అందులో కూడా స్కిల్డ్ లేబర్ ఉండే పరిస్థితి రావాలి. అదే మాదిరిగా గవర్నమెంట్ కూడా నీతి, నిజాయితీగా ఎక్కడ కూడా ఒక్క పైసా అవినీతి లేకుండా రియల్ టైమ్‌లో వాళ్లకు క్లియరెన్స్‌లు ఇచ్చే పరిస్థితి రావాలి.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

అప్పుడే మన రాష్ట్రానికి ఇండస్ట్రీస్ వస్తాయి. ఈరోజున కియా మోటార్స్‌లో కండీషన్ కూడా పెట్టాం. Transparency and also ఏదైనా corruption ఉంటే ఇద్దరు కూడా responsibility తీసుకున్నాం. ఆ విధమైన కండీషన్‌ను International Agreement లోనే పెట్టడం జరిగింది. ఎవరైనా సరే స్థానికంగా గానీ, ఎక్కడ గానీ ఒక్క పైసా కరప్షన్ గానీ వీళ్లు ఇవ్వడం గానీ, అలాగే ఎవరైనా అడగడం గానీ రెండూ కంట్రోల్ చేయాలని MoUలో పెట్టుకుని ముందుకు పోయాం. ఈరోజున రాష్ట్రానికి ఏ ఇండస్ట్రీ వచ్చినా ఎవరు కూడా ఎక్కడ ఏ ఆఫీసుకు వచ్చే పని లేదు. ఒకసారి అతని ఇంటెన్షన్ ఉంటే, నేను పెట్టుబడి పెడతానంటే, నేరుగా ఆన్‌లైన్‌లో అప్లికేషన్ పంపిస్తే, everything onlineలోనే క్లియర్ చేసి వాళ్లకు inform చేస్తున్నాం. మళ్లీ ఒకసారి confirmation కూడా తీసుకుంటున్నాం. నీకేమైనా ఇబ్బందులు వచ్చాయా అని కూడా అడుగుతున్నాం. అందుకే దేశంలో రెండవ సంవత్సరమే మనం second rank లో వచ్చాం. మూడవ సంవత్సరానికి No.1 Rank లో ease of doing business లో మన రాష్ట్రం ఉంటుంది. Ease of doing business, we are No.1, భవిష్యత్‌లో కూడా we want to become No.1.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ప్రపంచంలోనే best Countries ఏవి అని analyse చేశాం. మొన్న కూడా ease of doing పైన ఒక సెమినార్‌ను పెట్టించాం. ఆఫీసర్స్ సమ్మిట్‌ను నిర్వహించిన తరువాత మా ఆలోచన ఒకటే. Lee Kuan State in Singapore లో ఉంది. వాళ్లు చాలా బాగా చేస్తున్నారు. వాళ్లతో ఒక అలెయన్స్ పెట్టుకుని, అసోషియన్ పెట్టుకుని ఒక MoU చేశాం. వాళ్లు, మన గవర్నమెంట్ కలిసి Best in the World Top Five Countries ను తీసుకుని, వాళ్లు best practices ఏమి చేస్తున్నారు? మన కంటే బాగా వాళ్లు ఏమి చేస్తున్నారు? మనం అవన్నీ ఏ విధంగా అడాప్ట్ చేసుకోవాలో ఆ విధంగా అడాప్ట్ చేసుకుని రేపు రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు ఉత్సాహం ఉండే విధంగా చూడటం జరుగుతుంది. ఎవరైనా ఇండియాకు వస్తే, నేరుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టే విధంగా పాలసీలు తీసుకువస్తున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజున ఇంకోప్రక్క వ్యవసాయం డెవలప్ చేయడమే కాదు. Food processing కు ఎక్కువగా వెళ్తున్నాం. అందులో మీరు చూస్తే, 628 MoU లు చేశాం. తద్వారా మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1,500.00 కోట్ల పెట్టుబడులు వస్తాయి. ఇవి వస్తే, 1,66,000 మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే 147 units establish చేశారు. రూ.1,546.00 కోట్లు పెట్టుబడి పెట్టారు. తద్వారా 32,049 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. ఇంకో ప్రక్కన advance stageలో మరో 148 food processing units establish కాబోతున్నాయి. రూ. 6,088.00 కోట్లు ఖర్చు పెడుతున్నారు. తద్వారా 53,243 మందికి

ఉద్యోగాలు వస్తాయి. విజయనగర్ ఫుడ్ అండ్ న్యూట్రాసిటికల్స్‌కు శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాల్లో 17,546 హెక్టార్ల ఏరియాలో coconut cultivation చేసి 50 లక్షల nuts per month process చేసే విధంగా ఒక యూనిట్ వస్తోంది. Pathanjali Food and Herbal Park Pvt.Ltd, Visakhapatnam and Vizianagaram Districts నందు వస్తోంది. Jain Pharma Fresh and Foods Limited, Kurnool District లోని అవుకు దగ్గర ఒక యూనిట్ వస్తోంది. ఆ యూనిట్ ద్వారా banana, tomato, onion, mango, papaya, spices వంటివన్నీ రూ.2.00 కోట్ల పెట్టుబడితో అక్కడ ఏర్పాటు కాబోతోంది. తద్వారా tissue culture ను తయారు చేయడం జరుగుతుంది. అదే మాదిరిగా ప్రాసెసింగ్‌ను తయారు చేయడం జరుగుతుంది. అందు నిమిత్తం పెద్దయెత్తున ప్రభుత్వం ముందుకుపోతోంది. ఇంకో ప్రక్కన విజయనగరంలో పెట్టేది Herbal plants విషయంలో మీరు చూస్తే, చాలా వరకు millets, fruits, vegetables, cashew, jack fruit, pine apple, tamarind అదే మాదిరిగా forest produce నంతా తీసుకువచ్చి ఈ పతంజలి ఫుడ్ పార్క్‌లో ప్రాసెస్ చేస్తున్నారు. అదే మాదిరిగా ఒక ప్రక్క చిత్తూరులో మ్యాంగో పల్ప్ క్రింద పెద్దయెత్తున ఐదు వేల మంది ఫార్మర్స్‌కు 1 లక్ష 40 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడం కోసం ఒక ప్రాజెక్టు అక్కడకు వస్తుంది. ఇంకో ప్రక్కన ఈరోజున మీరు చూస్తే, ప్రకాశం జిల్లాలో మెగా ఫుడ్ పార్క్ ఒకటి ఏర్పాటు కావడానికి work out చేస్తున్నాం.

2.30 PM

అదే మాదిరిగా, చిత్తూరులో మ్యాంగో పల్ప్ క్రింద పెద్దఎత్తున 5 వేలమంది రైతులకు 1.40 లక్షల మెట్రిక్ టన్నులు చేయడం కోసం ఒక ప్రాజెక్టు ఇక్కడకు వస్తుంది. ప్రకాశం జిల్లాలో మెగా ఫుడ్‌పార్కు రావడం కోసం కూడా వర్కవుట్ చేస్తున్నాము. దీనికోసం రూ.115 కోట్లు ఖర్చుచేసి నిర్మాణం చేస్తున్నాము. రోజుకు 5 లక్షల గ్రుడ్లు, 2 వేల బర్డ్స్ మరియు 3 వేల గోట్స్‌ను ప్రాసెస్ చేయడం కోసం ఈ ఫుడ్‌పార్కు పనిచేస్తుంది. రాష్ట్రంలో 7 మెగా ఫుడ్‌పార్కులు వస్తున్నాయి. వాటికి అదనంగా రాష్ట్రంలో 4 ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్కులు వస్తున్నాయి. విజయనగరంలో పతంజలి ఫుడ్‌పార్కు, నార్త్ కోస్టల్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్కు, శ్రీ చందన ఫుడ్‌పార్కు, నార్త్ ఆంధ్ర ఫుడ్ పార్కు – శ్రీకాకుళం, అవీన మెగా ఫుడ్‌పార్కు – అనంతపూర్, స్పెషలైజ్డ్ ఎస్.ఆర్.కె.ఫుడ్ పార్కు – చిత్తూరు, వైష్ణవి మెగాఫుడ్ పార్కు – చిత్తూరు, వర్షా ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్కు – కడప, జైన్ ఫార్మ్ ఫ్రెష్ ఫుడ్స్ లిమిటెడ్ – కర్నూలు, ఎస్.హెచ్.ఫుడ్ ప్రాసెసింగ్ ప్రయివేట్ లిమిటెడ్ – ప్రకాశం, నెక్కంటి మెగా ఫుడ్‌పార్కు – నెల్లూరు ఈ విధంగా మన రాష్ట్రంలో మొత్తం 11 ఫుడ్‌పార్కులు వస్తున్నాయి. వీటిలో ముఖ్యమైన కంపెనీలు చిత్తూరులో బ్రిటానియా, పార్లే, సి.సి.ఎల్. ప్రాజెక్టు, ఐ.ఎఫ్.ఎఫ్.ఎల్., కెల్లాగ్స్, పెప్సీ, ఆర్వటో, టాటా ఫుడ్స్, మన్‌పసంద్ బెవరేజెస్, ఇన్నోవేటివ్ ఫుడ్స్ వస్తున్నాయి. ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్ – కర్నూలులో, బిగ్ బ్యాస్కెట్ – అనంతపూర్, విజయనగర్ ఫుడ్స్ – శ్రీకాకుళం, పతంజలి ఫుడ్స్, అవంతి ఫుడ్స్ –

తూర్పుగోదావరి, ఐ.టి.సి. – గుంటూరు, శ్రీనివాస హ్యాచరీస్ – ప్రకాశం, ఇమామి గ్రూప్ – నెల్లూరు వస్తున్నాయి.

అధ్యక్షా, ఐ.టి.సి. నేడు ఆగ్రో పరిశ్రమల క్రింద పెట్టడానికి బయట ఉండే హెడ్‌క్వార్టర్స్‌ను ఈరోజు గుంటూరుకు షిఫ్ట్‌చేసి దేశంలో ఎక్కడ ఆగ్రో ప్రాసెసింగ్ చేయాలన్నా ఈ హెడ్‌క్వార్టర్స్ ద్వారా చేస్తున్నారంటే, అగ్రికల్చర్‌కు అన్ని అవకాశాలు ఉన్నాయనే ఉద్దేశంతో వారు మన రాష్ట్రానికి వచ్చారని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, టెక్స్‌టైల్ రంగానికి కూడా మేము ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాము. 104 పరిశ్రమలకు ఇప్పటికి ఎం.ఓ.యు. కుదుర్చుకోవడం జరిగింది. రూ.16,120 కోట్లకు 1,68,973 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పటికే 35 సంస్థలు పూర్తయ్యాయి. వాటిలో 37 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. సుమారు రూ. 2,200 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. మరో 16 పరిశ్రమలు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. అవి పూర్తయితే 48 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. వాటిలో రూ. 2700 కోట్లు పెట్టుబడి పెట్టే పరిస్థితి వస్తుంది. ఇంకా చాలా పరిశ్రమలు వస్తున్నాయి. ఎ.కె.ఆర్. టెక్స్‌టైల్స్, షాహీ టెక్స్‌టైల్స్ రెండూ కూడా చిత్తూరులో వస్తున్నాయి. టెక్స్‌పోర్ట్ ఇండస్ట్రీస్, ఇండియన్ డిజైన్స్, నిష్ డిజైన్స్, ఎస్.ఏ.ఆర్. డెనిమ్ – అనంతపురంలో, మోహన్ స్పిన్‌టెక్స్ – కృష్ణాలో, కల్లం స్పిన్నింగ్‌మిల్స్ – ప్రకాశం, ఓల్టా ఫ్యాషన్స్ విశాఖపట్నం, S2 అప్పారెల్ – చిత్తూరులో వస్తున్నాయి. ఇవి కాకుండా key industries చూస్తే, గోకుల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్ – చిత్తూరు, షాహి అరవింద్ – చిత్తూరు, పేజ్ ఇండస్ట్రీస్ – అనంతపూర్, డోరై ఇండస్ట్రీస్ – చిత్తూరు, మోరల్ ఓవర్‌సీస్ – చిత్తూరు, మహారాణి ఇండస్ట్రీస్ – అనంతపూర్, విశ్వ అప్పారెల్స్ – చిత్తూరు, సాయి దివ్య అప్పారెల్స్ – అనంతపూర్, లోకస్ట్ అప్పారెల్ – చిత్తూరు, ఇండస్ ఇంటెక్స్ – అనంతపూర్ ఇలాంటి వివిధ పరిశ్రమలన్నీ ఈ జిల్లాలకు వస్తాయి.

అధ్యక్షా, మరోపక్క మైనింగ్‌పై ఎక్కువ దృష్టిపెట్టాము. 64 పరిశ్రమలకు రూ. 25 వేలకోట్లతో 31 వేలమందికి ఉద్యోగాలు ఇవ్వడానికి ముందుకు రావడం జరిగింది. ఇప్పటికే 1000 మందికి ఉద్యోగాలు వచ్చాయి. రెండు పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించాయి. 12 పరిశ్రమలు నిర్మాణంలో ఉన్నాయి. ఈ పరిశ్రమలు పూర్తయితే 5 వేలమందికి ఉద్యోగాలు వస్తాయి. రూ.7500 కోట్లు పెట్టుబడులు పెట్టే పరిస్థితి వస్తుంది. జిల్లాలవారీగా ఎక్కడైతే మైనింగ్ ఆపరేషన్లు ఎక్కువగా ఉన్నాయో, అక్కడంతా ఈ పరిశ్రమలు వచ్చే పరిస్థితి వస్తుంది. దీనికి ఇంతకుముందు కంటే పాలసీ మార్చుకుంటున్నాము. మైనింగ్ విషయంలో కూడా ఇక్కడే పరిశ్రమలను నెలకొల్పి ఉద్యోగాలు ఇప్పించి వ్యాల్యూ ఎడిషన్‌కు పోవాలనే ఉద్దేశంతో మనం ముందుకు వెళ్లే పరిస్థితికి వచ్చాము.

అధ్యక్షా, ఇంకొక పక్క 305 ఐ.టి. అండ్ ఎలక్ట్రానిక్ పార్కులు వస్తున్నాయి. ఈ కంపెనీల్లో మొత్తం 2.75లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. నేను చెప్పిన కంపెనీలన్నీ చాలావరకూ కార్యకలాపాలు కూడా ప్రారంభించే పరిస్థితికి వచ్చాయి. విశాఖపట్నం నాలెడ్జ్ ఎకానమిలో మీరు చూస్తే, ఐ.టి. అండ్ కమ్యూనికేషన్స్ శాఖ సెల్‌కాన్ కంపెనీ, కార్బన్ మొబైల్స్, లావా ఇంటర్నేషనల్, డిక్సాన్ మొదలైన కంపెనీలతో మొత్తం 30 ఎం.ఓ.యు.లను కుదుర్చుకుంది. విశాఖపట్నం మరియు చిత్తూరులో 51 కంపెనీలు ఎం.ఓ.యు.లను కుదుర్చుకున్నాయి. అవి గ్రౌండ్ అయ్యాయి. అవి మొత్తం పూర్తయితే 12 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. విశాఖపట్నం, తిరుపతి మరియు అనంతపూర్‌లో 3 ఇంక్యుబేషన్ సెంటర్లు కూడా వచ్చాయి. నాస్కామ్ సంస్థ కూడా దీనికి సహకరిస్తోంది. ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ టెక్నాలజీ సంస్థ తిరుపతిలో వస్తోంది. దీనివల్ల 12500 మందికి ఉద్యోగాలు వచ్చాయి. నాలుగు సంవత్సరాల్లో అడ్వాన్స్‌డ్ డిజిటల్ కోర్సుల్లో కూడా వారు శిక్షణ పొందడం జరిగింది. భాగస్వామ్య సదస్సు, 2018 సంవత్సరంలో 26 ఐ.టి. మరియు ఐ.టి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలు వచ్చాయి. రూ.7061 కోట్లు పెట్టుబడులు పెట్టి 50,905 మందికి విశాఖపట్నం మరియు చిత్తూరులో ఉద్యోగాలు వస్తున్నాయి. ఎ.ఎన్.ఎస్.ఆర్., కాండుయెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ వంటి పెట్టుబడి సంస్థలన్నీ విశాఖపట్నానికి వస్తున్నాయి. తేది.27.03.2018 నాడు నేను విశాఖపట్నానికి వెళ్లి ఈ పరిశ్రమల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా నేను మీకు తెలియజేస్తున్నాను. విశాఖపట్నంలో బి.పి.ఓ. క్రింద హెచ్.ఎస్.బి.సి., డబ్ల్యు.ఎన్.ఎస్., కన్‌సర్ట్రిక్స్, ప్యాట్రా ఇండియా, ఐ.బి.ఎమ్. వంటి కంపెనీలు కూడా ముందుకు వచ్చాయి. Kevin Capital Group of Singapore has started a pilot incubator facility in Sunrise Towers, Visakhapatnam to incubate under start-ups and nurture 1000 students as first generation technocrat entrepreneurs over the period of 5 years.

అధ్యక్షా, ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫాక్చరింగ్ హబ్ క్రింద ఐ.టి., మొదలైన వాటన్నింటి కోసం పెద్దఎత్తున నిధులు ఖర్చుచేస్తున్నాము. రూ. 100 కోట్లు ఈ బడ్జెట్‌లో కూడా పెట్టడం జరిగింది. ఇటీవల కేంద్రప్రభుత్వం Atal tinkering labs in backward districts లో మొత్తం 131 పెడితే, మన రాష్ట్రానికి 91 ల్యాబ్‌లు వచ్చాయంటే, అది ఇక్కడ ఉండే ప్రతిభ, మన పిల్లల్లో ఉండే ఉత్సాహం, మెరిట్ ఆధారంగానే ఇవన్నీ వచ్చాయి.

అధ్యక్షా, విశాఖపట్నం నగరాన్ని ఫిన్‌టెక్ హబ్‌గా తయారుచేస్తున్నాము. జోహో కార్పోరేషన్, హెచ్.ఎస్.బి.సి., డల్లాస్ టెక్నాలజీస్, పీపుల్ టెక్, ఫై-డేటా సెంటర్, టెక్ మహీంద్ర, ఫాక్స్‌కాన్, డిక్సాన్, సెల్‌కాన్, పేటిఎమ్, ఎస్.సి.ఎల్., ఏజెస్ హెల్త్‌కేర్, కండూయెంట్, ఎ.ఎన్.యస్.ఆర్. కన్సల్టింగ్ లాంటి కంపెనీలన్నీ వచ్చే పరిస్థితి వస్తుంది. ఈ కంపెనీలన్నీ వస్తే మన పిల్లలకు కొన్నివేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం వస్తుంది. ఇవి మాత్రమే కాకుండా టూరిజం మీద కూడా ఎక్కువ శ్రద్ధపెట్టాము. ఒక ప్రక్క టూరిజానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నాము. ఎక్కువ ఉద్యోగాలు రావాలంటే సర్వీసు సెక్టార్లు రావాలి.

అవి వస్తే, తక్కువ పెట్టుబడి, ఎక్కువ ఉద్యోగాలు వస్తాయి. అందుకే టూరిజంలో 199 ప్రాజెక్టులకు ఎం.ఓ.యులు కుదుర్చుకోవడం జరిగింది. రూ. 15200 కోట్లు పెట్టుబడితో దాదాపు 82 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే రూ. 600 కోట్ల పెట్టుబడులతో 39 కంపెనీల కార్యకలాపాలు ప్రారంభమై మొత్తం 3500 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఇంకా 45 ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు ఉన్నాయి. దాదాపు రూ. 3400 కోట్ల పెట్టుబడులు వస్తాయి.

2.40 PM

దీని వలన 1038 మందికి ఉద్యోగాలు వచ్చే పరిస్థితి వస్తుంది. ఇటీవల చాలా ఇనీషియేట్ తీసుకున్నాం. మన స్టేట్‌కు third rank in the domestic tourist arrivals మనం ఇప్పుడు ఉన్నాం. ఇంకొక పక్కన Food Parks అయితే 2014 కు 9కోట్లా 33లక్షల మంది ఉంటే, 2014 తర్వాత బాగా పెరిగి 16కోట్లా 57 లక్షల మందికి... అంటే 19 per cent yearly tourism మన రాష్ట్రంలో పెరిగిందంటే, అది ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి ఇన్‌సెంటీవ్స్ అని మీకు తెలియజేసుకుంటున్నాను.

(చప్పట్లు)

అవార్డ్స్ వచ్చాయి. మీరు చూస్తే, Comprehensive Development Tourism Award from Government of India మొన్ననే సెప్టెంబర్ 2017కు వచ్చింది. Emerging Tourist Destination, Aqua during ITB, Berlin 2017-2018 కు వచ్చింది. ఇంకొక పక్కన చాలా వరకు River End Destination of India, Konaseema Award, Safari India Award ఇలాంటి అవార్డ్స్ చాలా వచ్చాయి. ఇంకొక పక్కన Pilgrimage Destination of the Year Award received from the International Travel Mart of Kolkata, Tourism Policy Leadership Award was received from the 4th Edition of the World Travel and Tourism Council, India Initiative to achieve a State rank Survey, India 39 Favourite City. మీరు చూస్తే 2017 కు విశాఖపట్నంకు రావడం. ఇవన్నీ కూడా మీరు చూసినప్పుడు ఎక్కడికక్కడ బెస్ట్ అవార్డ్స్ వస్తున్నాయి. బెస్ట్ ఫర్ఫార్మెన్స్ వస్తుంది. అయితే ఇంకా మనం చేయాల్సింది అనంతపురం కేంద్రంగా తీసుకుని చాలా టూరిజం ప్రాజెక్ట్స్ వస్తున్నాయి. కడప, కర్నూలు, శ్రీకాకుళం విజయనగరం కేంద్రాలుగా తీసుకుని చాలా టూరిజం ప్రాజెక్ట్‌లు వస్తున్నాయి. అదే మాదిరిగా ఈ రోజు శ్రీకాకుళం వంటిది.. కళింగపట్టణంలో ఏదైతే మహేంద్ర హాలిడేస్ కూడా దాదాపు పనులు ప్రారంభించి inauguration కు వచ్చే పరిస్థితికి వచ్చారు. ఇంకొక పక్క అనంతపురంలో అయితే Nidhi Marceau One Motors Private Limited పెట్టే పరిస్థితికి వచ్చారు. ఇంకొక పక్కన Sun ray Beach Resorts, Visakhapatnam లో వచ్చింది. ఇంకొక పక్కన Adventure Sports Academy గండికోట కడపలో వస్తుంది. SPI Cinemas విశాఖపట్నం ,

తిరుపతిలో వస్తుంది. Frontline Enterprises విశాఖపట్నంలో వస్తుంది. Vaishali Hydro Project విశాఖపట్నంలో వస్తుంది. వివిధ ప్రాజెక్ట్స్‌తో మనం ముందుకు పోతున్నాం. ఇంకా Energy Infrastructure..... Energy projects అయితే we are number one. అన్ని అవార్డ్స్ మనకే వచ్చాయి. ఎయిర్ పోర్ట్స్ కూడా ఓర్వకల్లు, దగదర్తి, బోగాపురం ఇవన్నీ కూడా ఆపరేషన్‌లోకి తీసుకు వస్తున్నాం. బోగాపురం అయితే గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ సిటీ వస్తుంది. అదే విధంగా పోర్ట్‌ల్లో భావనపాడు, మచిలీపట్నం ఈ రెండూ పోర్టులు వస్తాయి. ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కు కూడా వెళుతున్నాం. దుగరాజపట్నం అధ్యక్షా. ఏదైతే యాక్ట్‌లో పెట్టారో ఆ పోర్టు కూడా ఇంత వరకు కేంద్ర ప్రభుత్వం పని ప్రారంభించే పరిస్థితి లేదు. ఆరు నెలలులో ప్రారంభిస్తామని నాలుగు సంవత్సరాలు అయినా ఇంత వరకు పని ప్రారంభించ లేదు అంటే చాలా బాధాకరం అనిచెప్పి కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను. గ్యాస్ గ్రిడ్ వస్తుంది, ప్రతి ఒక్క ఇంటికీ గ్యాస్ ఇస్తున్నాం. ఫైబర్ గ్రిడ్ వస్తుంది. కనెక్టివిటీ తీసుకువెళుతున్నాం. కన్వెన్షన్ సెంటర్ విశాఖపట్నం. అధ్యక్షా ఆ కన్వెన్షన్ సెంటర్ వస్తే భవిష్యత్తులో 80వేల food parks ఒక్క కన్వెన్షన్ సెంటర్‌కు పర్ డే వస్తుందంటే విశాఖపట్నానికి LooLoo group one of the best Convention Centres shopping mall విశాఖపట్నానికి వస్తుంది. దీనిపైన టూరిజం కూడా అట్రాక్ట్ అవుతుంది, ఎంప్లాయ్‌మెంట్ కూడా క్రియేట్ అవుతుంది. అదేమాదిరిగా సోలార్ పార్క్ అయితే one of the best solar parks establish చేసే పరిస్థితికి వచ్చాము.

ఇవన్నీ చూసినప్పుడు మనకు ఎన్ని సమస్యలు ఉన్నా, ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఒకప్పుడు గత పాలకుల వలన జరిగిన అవకతవకల వలన.. ఇప్పుడే అమర్‌నాథ్‌రెడ్డి గారు చెప్పినట్లుగా మేము వెళ్లిన చాలా చోట్ల ఆంధ్రప్రదేశ్ అంటే భయపడే పడే పరిస్థితి నుండి కాదు.. రివర్స్ చేసి మేము అన్ని విధాలా మీకు అందుబాటులో ఉంటాం, ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటాం, మీరు ఎక్కడా ఒక పైసా ఇవ్వవలసిన అవసరం లేదు అని ఒక నమ్మకాన్ని కలుగజేసి మళ్లా ఈ రోజు ప్రభుత్వం క్రెడిబిలిటీ ఎస్టాబ్లిష్ చేసి ఈ రోజు ప్రభుత్వం ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం. ఇవన్నీ కూడా దేనికి చేశాం అంటే పిల్లల భవిష్యత్తు కోసం. పిల్లలకు ఉద్యోగాలు రావాల్సిన అవసరం ఉంది. ఈ ఉద్యోగాలు రావాలంటే మనం మాటల్లో చెప్పడం కాదు అధ్యక్షా, మనం ఆచరణలో చేసి చూపించాల్సిన అవసరం ఉంది. ఆ పనినే ప్రారంభించాం. వ్యవసాయంలో స్థిరత్వం తెచ్చినా వ్యవసాయం నుండి next level industrialisation service sectorకు వెళితే అది కూడా అధ్యక్షా ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉన్నాం ఇప్పటికే 10.05 శాతం నాలుగు సంవత్సరాల్లో గ్రోత్ తెచ్చాం.

మూడు సంవత్సరాలు తీసుకుంటే 11 శాతంకు వచ్చాం. ఈ ప్రభుత్వం ఉద్దేశం రాబోయే 10–20 సంవత్సరాల్లో దగ్గర దగ్గర 12 per cent ***Compound*** Annual ***Growth*** Rate (***CAGR***) చేరుకుని ఆ గ్రోత్‌తో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తయారు కావడానికి ఏమి చేయాలో ఆలోచిస్తున్నాం. 2022కి భారతదేశంలోని మూడు అగ్ర రాష్ట్రాల్లో ఒకటిగా, 2029కి భారతదేశంలో నంబరు వన్ స్టేట్ ఏదీ అని అడిగితే, దానికి అడ్రస్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండాలని not only economic activity with happiness, 2050లో అత్యున్నతమైన స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉండాలని వర్కౌట్ చేస్తున్నాం. దాని ఫలితాలు నాలుగు సంవత్సరాలు ఊరికే రాలేదు. వివిధ దేశాలకు, వివిధ ప్రదేశాలకు వెళ్లాం. నేను అయితే .. ఒక్కొక్కసారి చైనాకు వెళ్లినప్పుడు అక్కడ ఫాక్స్‌కాన్‌తో మాట్లాడి తీసుకువస్తే, 15వేల మందికి శ్రీ సిటీలో ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఏర్పడింది.

ఈరోజు మీరు చూస్తే ఒక ఫోన్ పర్ సెకన్ ప్రొడక్ట్ పెంచే పరిస్థితికి వచ్చారు. ఇంకొక ప్రక్కన USA, UK, Switzerland, Russia ఇవన్నీ తిరిగాము. దీనివలన చాలా కంపెనీలు ఇక్కడకు వచ్చే పరిస్థితికి వచ్చారు. మన రాష్ట్రంను గురించి మనం ప్రమోట్ చేసే పరిస్థితికి వచ్చాం. అదే మాదిరిగా విశాఖపట్నంలో మూడు సంవత్సరాలు, దేశంలో ఎక్కడా పెట్టని విధంగా మనకు మౌలిక సదుపాయాలు లేకపోయినా పరవాలేదు, పది రూపాయలు ఖర్చు అయినా కష్టపడదాం, మన రాష్ట్రాన్ని ప్రమోట్ చేద్దాం, ఎట్టి పరిస్థితుల్లో పరిశ్రమలు వస్తే తప్ప మనకు భవిష్యత్తు లేదు అనే ఉద్దేశంతో మూడు సంవత్సరాలు కంటిన్యూగా మీటింగ్స్ పెట్టాం. ఇంకొక పక్కన World Food India, Textile India, Make in India, India Chem, Aero India ఇలాంటి ఎగ్జిబిషన్స్‌లో పార్టిసిపేట్ చేశాం. ఇంకొక పక్కన World Economic Forum. ఇవన్నీ కూడా ఎక్కడికక్కడ వివిధ దేశాలకు వెళ్లాం. దావోస్‌కు వెళ్లాం, ఇవన్నీ ప్రమోట్ చేశాం.

ఇం కొక ప్రక్కన స్కిల్ డెవలప్‌మెంట్‌కు కార్పోరేషన్ పెట్టిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. Government of India తరువాత స్కిల్ డెవప్‌మెంట్ కార్పోరేషన్ ఉందంటే ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే ఆ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఉంది. ఇప్పటి వరకు మీరు చూసినట్లైతే 9,76,714 మందికి స్కిల్ డెవలప్‌మెంట్ చేయడం జరిగింది. ఈ విధంగా various organizations కూడా తీసుకువచ్చాం. అలాంటి World best organizations తో collaborate తెచ్చి స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తున్నాం.

ఈ మధ్య కాలంలో textile policy revision తీసుకువస్తున్నాం. Electric mobility కింద పాలసీ తీసుకు వస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (EoDB) కింద గ్లోబల్ బెంచ్ మార్కింగ్ చేసుకుంటున్నాం. ఒకటే అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉండే యువతకు ఉద్యోగాలు రావాలి. అందుకే యువతను దృష్టిలో ఉంచుకుని ఎవరైతే యూత్ ఉన్నారో వాళ్లను దృష్టిలో ఉంచుకుని Youth first - అదే మాదిరిగా – Industry first ఈ రెండూ గనుక మ్యాచింగ్ చేయగలిగితే మన వాళ్లకు

బ్రహ్మాండమైన భవిష్యత్తు ఉంటుంది. దానికోసం ముందుకు పోతున్నాం. అదే సమయంలో ఈ రోజు కేంద్రం గురించి మాట్లాతున్నాం.

ఆరోజు మీరు పెట్టినవి నేను లెక్కలు చెప్పి చూపించాం. నాలుగు సంవత్సరాలుగా కష్ట పడుతున్నాం, రాత్రి పగలూ కష్ట పడుతున్నాం. ఇప్పటికీ కూడ 30– 32 లేదా 35 వేల రూపాయలు పర్ క్యాపిటా ఇన్‌కం తమిళనాడు, కర్నాటక, తెలంగాణాకు గాని, కేరళా కంటే తక్కువుగా ఉన్నాం. ఎవరి తప్పు అని నేను అడుగుతున్నాను. మనం తప్పు చేయలేదే. ఆ రోజు మీరు విభజన చేశారు. విభజన చేసిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోజు ఒక చట్టాన్ని తీసుకు వచ్చింది. ఆ చట్టం వచ్చిన తరువాత రాజ్యసభకు వస్తే ఆనాడు రాజ్యసభలో ఉండే పెద్దలు అరుణ్ జైట్లీ గారు, వెంకయ్య నాయుడు గారు గట్టిగా పట్టుబడి ఇది చాలదు, హైదరాబాద్ ఫైనాన్షియల్ క్యాపిటల్ పోయింది, మళ్లీ ఈ రాష్ట్రం బాగుపడాలంటే ఒక సుస్థిరత రావాలంటే మీరు కచ్చితంగా స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని పట్టుబడి ఆరోజు పెట్టారు. అధ్యక్షా నేను ఈ సభ ద్వారా అడుగుతున్నాను. ఎందుకు స్పెషల్ స్టేటస్ ఇవ్వరూ అని నేను అడుగుతున్నాను. స్పెషల్ స్టేటస్ అనేది మన హక్కు అని మీకు తెలియజేస్తున్నాను.

(చప్పట్లు)

మీరొక మాట అంటున్నారు, ప్రత్యేక హోదావల్ల industrial incentives ఇస్తారని.. Yes ప్రత్యేక హోదా ఇచ్చిన రాష్ట్రాలకు separate గా Iindustrial incentives ఇచ్చారు.

2.50PM.

నేను ఆ మాటే మిమ్మల్ని అడుగుతున్నాను. వారికి ఇచ్చినప్పుడు మాకు ఎందుకు ఇవ్వరూ అని అడుగుతున్నాను. 5 సంవత్సరాలు (కేంద్రప్రభుత్వంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీని ఉద్దేశించి) మీరే అడిగారు. మీరు 5 సంవత్సరాలు కాదు 10 సంవత్సరాలు అని అడిగారు. 10 సంవత్సరాలు అడిగిన మీరు ఈరోజు దేశమంతా కూడా సహకరిస్తున్నారు. ఒక రాజకీయ పార్టీ కాదు, అన్ని రాజకీయ పార్టీలూ సహకరిస్తే, మీరూ మేము కలిసి పొత్తు పెట్టుకుని ఎన్నికలకు పోయి ఎన్నికల్లో కూడా చెప్పిన మనం ఈరోజు ఎందుకు వెనక్కిపోతున్నారని నేను అడుగుతున్నాను. ఎందుకు వెనుకంజ వేస్తున్నారని అని నేను అడుగుతున్నాను. దానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీకు లేదా అని అడుగుతున్నాను. వాళ్లు ఒప్పుకోలేదు వీళ్లు ఒప్పుకోలేదని వేరే పార్టీలపైన నెపం చెప్పొచ్చు. ఈరోజు అన్ని రాజకీయ పార్టీలు కూడా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగింది, ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయమని ముక్తకంఠంతో పార్లమెంట్‌లో పోరాడుతున్నారు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

పోరాడినప్పుడు మీకు బాధ్యత లేదా అని నేను అడుగుతున్నాను. ఎందుకు చేయరూ అని అడుగుతున్నాను. ఇది మన హక్కు అవునా కాదా అని నేను అడుగుతున్నాను. మన హక్కు అని నేను అంటే, నామీద మీరు ఎగబెట్టి ఒక్కొక్కరిని పంపించి నామీద మీరు దాడి చేపిస్తారా? ఇదెక్కడి వితండమండీ. ఎందుకండీ దాడి? నేను అడిగింది ఏమి అడిగానండీ? ఈరోజు కూడా అడుగుతున్నాను. మీరు చెప్పండి. విభజన చట్టం, అదే సమయంలో ఆరోజు ఇచ్చిన హామీలు. ఈ రెండూ రెవ్యూ చేసి ఇవన్నీ మీరు చేశామని చెబితే I will be very happy. నేను అడిగే పరిస్థితే లేదు. కడాంతైనా నేను కష్టపడతాను. రాత్రింబవళ్లూ కష్టపడతాను. రాష్ట్రాన్ని నంబరు-1 గా చేసి భారతదేశంలోనే మొదటి రాష్ట్రం ఏదంటే అది ఆంధ్రప్రదేశ్‌ను కేరాఫ్ అడ్రెస్‌గా చేస్తాను.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

దానివల్ల కేంద్రానికి కూడా లాభం. ఈరోజు 10.5 శాతం గ్రోత్ రేటు వచ్చింది. నాలుగు సంవత్సరాలు వచ్చింది. All India 7.4% గ్రోత్ రేటు వచ్చింది. ఆ మూడు శాతం పెరిగిందంటే ఎవరి వల్ల అండీ? 3.2 శాతం మన వల్ల వస్తే ఆల్ ఇండియా లెవెల్లో పాయింట్ 1 శాతమో, రెండు శాతమో పెరిగింది. ఈరోజు ఈ దేశ ఆర్థికాభివృద్ధికి మనం కూడా దోహదం చేస్తున్నాం. మనకు అండగా ఉండమని కోరుతున్నాం. మన హక్కుగా అడుగుతున్నాం. ఇన్ని రోజులుగా పార్లమెంట్‌లో కనీసం చర్చకు కూడా రానీయకుండా మీరు అడ్డుపడే పరిస్థితికి వచ్చారంటే ఏంటి అధ్యక్షా ఈ దురుద్దేశం? ఇది న్యాయమా అని నేను అడుగుతున్నాను. పోలవరం ప్రాజెక్టును నేనే తీసుకున్నానని తెలిసీ తెలియకుండా నిన్న ఒకాయన మాట్లాడతాడు. నేను తీసుకోలేదు. నేను రాకమునుపే పోలవరం కాంట్రాక్టు ఇచ్చారు. ఆ పోలవరంలో పనులు చేయలేక మనము ఇచ్చే డబ్బులకి, ఆయనకు వచ్చే డబ్బులకు అడ్జెస్టు కాలేకుండా ఆయన చేయలేకపోతే కేంద్రంలో ఉండే మంత్రి ముందుకొచ్చి, కడాన నవయుగ అనే కంపెనీ అయితే బాగుంటుందనే ఉద్దేశంతో సజీషన్ చేస్తే ఆ కంపెనీ ద్వారా ఈరోజు పనులు చేపిస్తున్నాము తప్ప ఇంకొకటి కాదు. అదీ కూడా పాత రేట్లకే చేస్తున్నారు. అలాంటిది చేస్తే ఏదో డబ్బులు కోసం చేస్తున్నారు, అందుకనే వీళ్లకు రాత్రికి "కల" వస్తే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. వీళ్ల దురుద్దేశం నాకు అర్థం కాలేదు. లేకపోతే వాళ్ల సొంత తెలివా నాకు అర్థం కాలేదు. రిహాబిలిటేషన్, ల్యాండ్ అక్విజిషన్ డబ్బులు పెట్టుకుంటానని నేను చెప్పానంట. ఎక్కడిది అధ్యక్షా ఈ చోద్యం? ఈ రాష్ట్ర ప్రయోజనాలను ఆకాంక్షించే ప్రతీ ఒక్క వ్యక్తి గుర్తు పెట్టుకోవాలి. ఇలాంటి విషయాలు వచ్చినప్పుడు, సున్నితమైన విషయాల పైన ఎవరి ఇష్టం ప్రకారం వాళ్లు మాట్లాడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. నేను పదే పదే ఈ సభలో చెప్పాను, బయట చెప్పాను, ఏమి చెప్పాను? ఈ ప్రాజెక్టుకు ఆరోజు రూ.16,000 కోట్లు పెట్టారు. లాస్ట్ కేబినెట్,

డా. మన్మోహన్‌సింగ్ కేబినెట్‌లో డిస్కస్ చేశారు. ఆరోజు దీనిని National Project గా తీసుకున్నారు. AIDP నుంచి నేషనల్ ప్రాజెక్టుగా తీసుకుని ఆరోజు చెప్పింది.. 2013 ల్యాండు అక్విజిషన్ వచ్చింది, R&R Act వచ్చింది. దీనికి escalation వస్తుంది, రేట్లు పెరుగుతాయి, అవన్నీ మేమే భరిస్తాం, ఇప్పటివరకూ ఖర్చు పెట్టిన డబ్బులు రాష్ట్ర వాటా కింద పెట్టుకుని మిగిలిన డబ్బులు మేమే ఖర్చుపెడతామని ఆరోజు కేంద్రమే చెప్పింది. ఈరోజు వచ్చిన NDA చేయటం కాదు ఇది. ఆనాటి యుపిఎ ప్రభుత్వం లాస్ట్ కేబినెట్‌లో ఈ విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పింది. ఈరోజు వచ్చిన NDA Government ను ఆరోజు నేను గట్టిగా అడిగాను. ఏమి అడిగాను. 7 మండలాలను ఇవ్వమన్నాను. మీరు 7 మండలాలు మాకు ఇవ్వకపోతే నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినా లాభం లేదు. నేను ప్రమాణస్వీకారం చేయను. మాకు అన్యాయం జరిగింది. ఎట్టి పరిస్థితిలో ఏడు మండలాలను ఇవ్వమని పట్టుబడితే మొదటి కేబినెట్‌లో ఆరోజు తీర్మానం పాస్ చేసి ఆర్డినెన్స్ తీసుకొచ్చారు. దానికి ధన్యవాదాలు చెప్పాను, అభినందించాను. ఆ తర్వాత మీరు... నేను ఒకసారి ప్రధానమంత్రి దగ్గరికి వెళ్లి ఒక మెమొరాండం ఇస్తే మీరు నేరుగా నీతి ఆయోగ్‌కు పంపించారు. నీతి ఆయోగ్ చర్చించారు. ఇది ఒక రాష్ట్ర ప్రాజెక్టు అని, వాళ్ల కోసం కట్టే ప్రాజెక్టు. దిల్లీ నుంచి మనం చేయలేం, ఆ రాష్ట్రం కూడా ఇంట్రస్ట్‌గా ఉంది. ఇది ఆ రాష్ట్రానికే ఇస్తే అనుకున్న సమయం ప్రకారం పూర్తవుతుందని నీతి ఆయోగ్ రికమెండేషన్ ప్రకారం ఈ ప్రాజెక్టు మనకు ఇచ్చారు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ప్రతీ సోమవారం నేను పోలవరంగా మార్చుకున్నాను. మూడు, నాలుగు గంటలు కష్టపడుతున్నాను. ఏం మీరు పూర్తి చేయవచ్చుకదండీ. నేను ఇంకా హ్యాపీగా తీసుకునేవాన్ని. నేను అడుగుతున్నాను. దీంట్లో నాకేం స్వార్థం లేదు. ఈ ప్రాజెక్టుపైన మూడు, నాలుగు గంటలు ఎందుకు కష్టపడుతున్నానంటే పోలవరం తెలుగువారికి జీవ నాడి.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ పోలవరం పూర్తి కావాలి. ఇది ఐదు కోట్ల ప్రజానీకం యొక్క ఆకాంక్ష. ఇందులో ఎవరైనా చేతులు పెట్టారంటే మాత్రం చేతులు కాలిపోతాయి తప్ప ఎవ్వరూ ఏమీ చేయలేరని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. నేను ఆరోజు చెప్పాను, ఈరోజు చెప్పాను, ఇదే సభలో నేను ఒకసారి చెప్పాను. మీకు కావాలంటే రేపే ఇస్తానని సంవత్సరం ముందు చెప్పాను. కానీ 2019 లోపల, ఇప్పటికే ఒక సంవత్సరం ఆలస్యం అయింది. ఆరోజు కూడా ఆ మాటే చెప్పాను. మీరు పని చేయమని. అవన్నీ

ఉంటే, ఇప్పుడు కొత్త ఆలోచన రేకెత్తించే విధంగా వీళ్లు మాట్లాడుతున్నారంటే ఎంత దుర్మార్గం అధ్యక్షా. రూ.33,000 కోట్లు దగ్గరదగ్గర ఆర్ అండ్ ఆర్‌కి, ల్యాండ్ అక్విజిషన్‌కు అవుతుంది. ఇంకా రూ.25,000 కోట్లు మనం ఖర్చు పెట్టాలి. అక్కడ గిరిజనులున్నారు, పేద ప్రజలున్నారు. వాళ్ల మీద ఖర్చు పెట్టాలి. ఇది చట్ట ప్రకారం చేసే కార్యక్రమం. ఎవరికీ discretion లేదు ఇది. అలాంటిదానిపైన వక్రీకరించి మాట్లాడుతూ మనమే పెట్టుకుంటామన్నాం, ఏదో ప్రాజెక్టు తెచ్చుకోడానికి మనం లాలూచీ పడ్డామని అపవాదం నాపైన వేస్తారా మీరు? నేను చెప్పానా? ఎక్కడ చెప్పానండీ మీకు? కల వచ్చిందా మీకు? కల వచ్చినా ఇంత చెడు కలలు రాకూడదు. (సభలో నవ్వులు)

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎంత దుర్మార్గం అండీ ఇది? మీరు కేంద్రానికి ఏవిధంగా సపోర్ట్ చేస్తారండీ? ఈ రాష్ట్రం అంటే మీకు పడదా? లెక్కలేనితనమా మీకు? ఒకాయన ఇష్ట ప్రకారం మాట్లాడతాడు. వీళ్లద్దరూ కలిసి నన్నే తిడతారు. ఇప్పుడు వీళ్లు (సభలో ఉన్న బిజెపి సభ్యులనుద్దేశించి) కూడా నన్నే తిట్టే పరిస్థితికి వచ్చారు. నేను ఫ్రెండ్లీ పార్టీగా ఆరోజు మీతో కలిసిన దానికి మీరు నన్ను తిడుతున్నారు. ఏమడిగానండీ నేను? అడగరానిది అడిగానా? ప్రతీ ఒక్కరూ నేనేదో ఎక్కువ అడిగానని అంటున్నారు. నేను ఎక్కడ ఎక్కువ అడిగానండీ? నేను ఆరోజు, ఈరోజు ఒకటే మాట చెప్పాను. మొన్న కూడా ఒక మాట చెప్పాను. జపాన్ తరహా అభివృద్ధికి ఆందోళన చేద్దామని చెప్పాను. ఆందోళన అంటే కేంద్రం పైన భారం వేసి, రోడ్ల మీదకు వచ్చి ఆస్తులను నాశనం చేసుకోవడం కాదు. నిరసన చేద్దాం, హక్కుల్ని కాపాడుకుందాం, అదే సమయంలో ప్రత్యేక హోదా సాధించుకుందాం. అదే సమయంలో కష్టపడితే భారతదేశంలో నంబరు -1 రాష్ట్రం ఏదంటే కేరాఫ్ అడ్రెస్‌గా మనమే ఉంటాము.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇప్పటికైనా కోరుతున్నాను. కష్టపడే మనస్తత్వం ఉండే జాతి మనది. క్రియేటివ్‌గా కష్టపడతాం. రాత్రింబవళ్లూ కష్టపడతాం, తెలివితేటలతో కష్టపడతాం. అదేమారుగా మనోభావాలు దెబ్బ తీస్తే మాత్రం, ఇంతవరకే చాలా చూశాను. August crisis చూశాను. అదేమారుగా Bifurcation చూశాను. ఇప్పుడు మళ్లీ మూడవ క్రైసిస్ చూస్తున్నాను. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ జాతి చాలా నష్టపోయింది. Madras Presidency లో ఉండటం, చెన్నై నుంచి కర్నూలుకు వెళ్లడం, కర్నూలు నుంచి హైదరాబాదుకు వెళ్లడం, అరవై ఏండ్లు కష్టపడడం, కట్టుబట్టలతో అప్పులను నెత్తిన పెట్టుకుని మళ్లీ ఇక్కడికి రావడం. ఇప్పుడిప్పుడే కుదుటుపడే సమయంలో సహకరిస్తారనుకున్న పార్టీ, సహకరిస్తారనుకున్న మిత్రపక్షం

ఈరోజు మనల్ని అన్యాయం చేసే పరిస్థితికి వస్తే అదే బాధ అధ్యక్షా. ఒక్కొక్కసారి చాలామంది నాతో అంటారు. నిన్న, ఈరోజు స్టేట్‌మెంట్లు చూస్తే, నేను అడుగుతున్నాను. నాతో యుద్ధం చేస్తారంట. అంటే రాష్ట్రంతో. ఎవరితో అధ్యక్షా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అండీ ఇది. ఈ రాష్ట్రంతో మీకు ఎందుకండీ పగ? ఎందుకండీ ఇవన్నీ? యుద్ధం ఏంటండీ. ఏమి అడిగామండీ మేము? Okay, undue గా ఏమని అడిగితే చెప్పండి. కాదు మీరు అడిగేది తప్పు అని చెప్పి డిబేట్ చేయండి. ఇప్పుడే అన్నారు మీరు. ఇవన్నీ రాదూ అని అంటున్నారు. వాళ్లకి ఎట్లా ఇచ్చారో చెప్పమన్నాం. అంతేకదా మనం అడిగింది. వాళ్లకు ఇచ్చింది మాకు కూడా ఒక ఐదు సంవత్సరాలు.. వాళ్లకు ప్రతీ ఒక్కసారి ఇస్తున్నారు. తప్పు లేదు. ఎందుకంటే అక్కడ ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయి. మాకు ఒక ఐదేళ్లు ఇవ్వండి నిలదొక్కుకుంటామని అడిగితే, నిలదొక్కుకుంటామని మన హక్కుల కోసం అడిగితే మనమీద పోరాడతాం అనటం ఎంతవరకు న్యాయమో మీరే గుర్తు పెట్టుకోవాలి. అందుకే ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మళ్లీ మళ్లీ కోరుతున్నాను. ఈరోజు ఇబ్బందుల్లో ఉన్నాం. అవమానాలకు, అన్యాయానికి గురయ్యాం. ఇప్పుడిప్పుడే కష్టపడి మనం పనిచేసుకునే పరిస్థితికి వచ్చాం. ఈ సమయంలో మళ్లీ మనల్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయొద్దండీ. అవమానాలు చేసే పరిస్థితి చేయొద్దండీ. దానివల్ల నష్టం... ఎవరైతే అలాంటివి చేస్తారో వారికే నష్టం ఉంటుంది. మనం నష్టపోతాం. ఆ పరిస్థితి రాకూడదని మరొక్కసారి మనస్ఫూర్తిగా కోరుకుంటూ తొందర్లో మనకు రావలసిన హక్కులకు సంబంధించి Bifurcation Act లో పెట్టినవన్నీ, ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా నెరవేర్చి Industrial development కు దోహదం చేయాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటూ, చేస్తారని చెప్పి ఆశిస్తూ, మీకు నమస్కారాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

MR. SPEAKER: The House is adjourned to meet again tomorrow at 9.00AM.

(The House then adjourned at 3.00 p.m. to meet again at 9.00 a.m. on Wednesday, the 21st March, 2018)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”